naj Foundation Ch

[illegible]

in. Gurukul Kangr

ఆంధ్ర జానపద సాహిత్యము

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



DONATION

రామాయణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'I consider that the most valuable part of the Thesis is the chapter on

'RAMAYANA IN ANDHRA FOLK LITERATURE'

(JĀNAPADA SĀHITYA)

This chapter covers more than 170 pages and contains, so far as I am aware, the most exhaustive treatment of the subject. The development of comparatively minor characters like Kausalya, Sumitra, Urmila, Srutakirti, Shantha and others, in this class of literature is particularly interesting.'

Dr. P. V. RAJAMANNAR
Chairman-Board of Adjudicators
7th Oct. 1971

9, Victoria Crescent Road
MADRAS-8

'The candidate has particularly given new information and original interpretation in the subsection titled Janapada Sahityamu–Ramayanamu'

Professor G. N. REDDY
4th Nov. 1971

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
D-7485

ఆంధ్ర జానపద సాహిత్యము

రామాయణము

07485

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

DONATION

మలయవాసిని

Forwarded free of cost and with the
Complements of,
THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA
NEW DELHI

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ : జనవరి 1986

ప్రతులు : 1000

వెల : రూ॥ 25-00

ప్రాప్తిస్థానము :

మలయవాసిని
ప్లాటు నెం. 63
లాసన్స్ బే కాలనీ
విశాఖపట్టణం-17

ముద్రణ :

శర్వాణి ప్రింటర్స్
48-13-20 జానకిరామ స్ట్రీట్
విశాఖపట్నం-16

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

	పేజీ నెం
తొలిపలుకు	i
ఆంధ్ర జానపద సాహిత్యము-రామాయణము	1
1. కథా ఘట్టములు	5-66
సీతారామ కల్యాణము	5
సీతా కల్యాణము	6
రాఘవ కల్యాణము	8
శ్రీరాములవారి అలక	13
సీత అప్పగింతలు	15
సీతాదేవి ఆటలు	18
సీత వామనగుంటలు	20
సీత దాగుడుమూతలు	22
సీతాదేవి ఊదరగుప్పిలు	23
సీత వసంతము	24
సీత సమర్త	26
సీత గడియ	28
సీత చెర	33
సీతాదేవి ఆనవాళ్లు-సీత ముద్రికలు	38
సీత అగ్నిప్రవేశము	42
సీత సురటి	48
సీతాదేవి వేవిళ్లు	54
లంకాయాగము	61
2. పాత్ర చిత్రణము	67-254
లక్ష్మణుడు	67

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	పేజీ నెం.
భరతుడు	104
శత్రుఘ్నుడు	114
ఋష్యశృంగుడు	120
కుశలవులు-లవకుశులు	127
హనుమంతుడు	153
ఊర్మిళ	166
మాండవి	179
శ్రుతకీర్తి	181
శాంత	189
కౌసల్య	209
సుమిత్ర	218
కైక	226
మంధర	233
శూర్పణఖ	239
3. పక్షులు-వృక్షములు	255-276
పక్షులు	255
వృక్షములు	267
గురువచనములు	i
మిత్రవాక్యము	xi

చిత్రపట సూచి

అట్టమీది బొమ్మ -
లక్ష్మన్న నేర్పుతో జడలల్లెను

అట్ట మూడవపుట
సీత సురటి కొలువు

అట్ట నాల్గవపుట
కుశలవులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలిపలుకు

"నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్మునిపుంగవమ్"

సంస్కృతమున రామకథావతరణము వాల్మీకి నారదుని వేసిన ప్రశ్నతో. ఆంధ్రమున జానపద రామాయణ ప్రారంభముకూడ అట్లే ప్రశ్నతోనే అనవచ్చు.

ఉత్తముని పేరేమి? ఊరు పేరేమి?
సత్యపురుషుల గన్న సాధ్వి పేరేమి?

అని ప్రశ్న. సమాధానముగా రామాయణకథా సంగ్రహము పసికందుల కొఱకు—తెలుగుతల్లినోట ఊయల పాట.

"ఉత్తముడు దశరథుడు—ఊరు అయోధ్య
సత్యపురుషుల గన్న సాధ్వి కౌసల్య
ఇల్లాండ్రు ముగ్గురే ఆదశరథునకు
పిల్లాండ్రు నలుగురే పేరుగలవారు
అయోధ్యలో వారు అందరున్నారు
అయోధ్యలో వారు సరిలేనివారు
శ్రీరామ జయరామ శృంగారరామ
కారుణ్య గుణధామ కల్యాణరామ
జగతిపై రామయ్య జన్మించినాడు
సత్యంబులో కాన స్థాపించినాడు
ఇల్లాలితోపాటు హింసపడ్డాడు
తల్లిదండ్రులమాట చెల్లించినాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏడేడు ఏండ్లూ పదునాలుగేండ్లు
ఎట్టులుంటివి నీవు నట్టడవిలోన ?
లక్ష్మన్న నామరవి రక్షిస్తు ఉంటే
నాకేమి భయమమ్మ నట్టడవిలోన
రాముడంతటివాడు రబ్బుపడ్డాడు
మానవులకెట్లమ్మ మాటపడకుండ
దేవుడంతటివాడు జననిందపడెను
మానవులకెంతయ్య మాటపడకుండ "

అమలోదాత్త భావసంపద ప్రతి తెలుగుతల్లినోట ప్రతి తెలుగు ఇంట రామగాథ యిట్లా ప్రశ్నోత్తరరూపపు ప్రతిధ్వానము. అక్షర గేయమది.

శిష్టులు సంప్రదాయముగ రామాయణమును పారాయణము చేసి కృతార్థులు కాగా, జానపదులు రామకథ నిట్లు జోలలుగా పాడుకొని చరితార్థులైరి.

"రామలాలీ! మేఘశ్యామాలాలీ!" అని జోల పాడుట, కొంత ఎదిగిన పిల్లలచే 'రామన్న రాముడోయ్ రాంభజన' అంటూ రామభజన చేయించుట, కాస్త జ్ఞానం వచ్చే వేళలో

" ఏనుగు ఏనుగు నల్లనా
ఏనుగు కొమ్ములు తెల్లనా
ఏనుగుమీదా రాముడూ
ఎంతో చక్కని దేవుడూ—"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ బాలలకు రాముని చక్కని రూపును చూపించుట మున్నగునవి సంప్రదాయ జనిత సంస్కారమున చేసే పనులు.

ఆటప్రాయములో బాలికలు పరవశంతో పాడే

'సీతమ్మవాకిట సిరిమల్లెచెట్టు
సిరిమల్లె చెట్టేమొ చితకబూసింది
చెట్టుకదలకుండ కొమ్మవంచండి
కొమ్మవిరుగకుండ పూలుకోయండి
కోసినపూలన్ని రాసిపొయ్యండి
అందులో పెదపూలు దండగుచ్చండి
దండ తీసుకువెళ్లి సీతకివ్వండి
దాచుకో సీతమ్మ రాముడంపాడు
దొడ్డి గుమ్మంలోన దొంగలున్నారు
దాచుకోకుంటేను దోచుకుంటారు

సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు నాటి చితక బూయించినారు ఆంధ్ర జానపద కవులు. ఆచెట్టు కదలకుండ, ఆకొమ్మ విరగకుండ అతిభద్రంగా ఆ పూలన్నిటిని కోసి, అందులోని పెద పూలుదండగుచ్చి-ఆదండను సీతకే భక్తితో సమర్పించారు. అది తాము సమర్పించినట్లుగా కాక, రాముడంపినదన్నారు. పూలుకోసి దండ కట్టినది తామే అయినా ఆదండను రాముడంపేడనడంలో ఉండే గౌరవం, మర్యాద వేరని వారు గుర్తించారు. జానపదుల భావ సంపద అంతటి ఔచితీసంపన్నమయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతమ్మ వాకిటలో వలెనే జానపదుల వాకిటగూడ సీతకు సంబంధించిన సిరిమల్లె చెట్టు చితక బూసింది. లెక్కకు మిక్కిలి గేయాలు బుల్లివి, చిన్నవి, పెద్దవి తెలుగు నాట వ్యవహారంలో నిలదొక్కుకొని ఉన్నాయి. అయితే ఆ గేయాలలో పెద్దగేయాలను మాత్రమే ఇందు 'దండాన్వయంగా' విశదీకరించాను.

జానపద సాహిత్తికి పంటపొలాల పొలిమేరకు చెందిన పల్లెపట్టులో బాల్యపాయంగడవడం, ఇంట మాబామ్మ అమ్మల నోట పౌరాణికపు పాటలు నిత్యపారాయణములై చెవులో పడడం, ఈ పాటలమీద నాకు అభిరుచి పుట్టడానికి కారణాలు. మా నాన్నగారు సేకరించిన పుస్తకాలో ఉన్న రామాయణపు పాటలు, కృష్ణశ్రీగారి స్త్రీల రామాయణపు పాటలు, మా బామ్మ దగ్గిర. బామ్మకోసం వచ్చే బామ్మగార్ల దగ్గర వ్రాసుకున్నవీ ఈ రచనకు ఆధారాలు

వాల్మీకి రామాయణానికి భిన్నమయిన కథాఘట్టాలను, పాత్ర చిత్రణాలోని వైవిధ్యాన్ని ఇందులో వివరించడం జరిగింది. రావణుడు, మండోదరి మున్నగు కొన్ని పాత్రలను గురించి ప్రత్యేకంగా వ్రాయలేదు. సీతారాముల విషయం కథాఘట్టాలన్నిటా తక్కిన పాత్రల వివరణలలో, పక్షులు-వృక్షములు అనే శీర్షికలో వివరించాను.

" అయోధ్యరామన్న అన్నయ్యమాకు
వాలుగన్నులసీత వదినమ్మమాకు ! "

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ రాముణ్ణి అన్నగా, సీతను వదినగా ప్రేమించిన జానపదుల రసభావ నిర్భరములయిన ఈ గేయాలో కవితా మాధుర్యాన్ని వివరించడానికి చేసిన చిన్న ప్రయత్నమిది.

సీతమ్మ వాకిట పూసిన గేయ కుసుమాలలో పెద్ద పూలతో కూర్చిన ఈ వ్యాసమాలను సీతారాములకే భక్తితో సమర్పిస్తున్నాను.

సీతారాములు ధరించిన ఈ దండలోని భావసౌగంధ్యాన్ని ఆంధ్ర పాఠకలోకంచేత ఆఘ్రాణింపజేయడానికి కొంత యత్నించాను.

పరిముల్లు వాసేనా కృతకృత్యనయ్యానా ? చదువరులు చెప్పాలి. వ్రాత ప్రతిదశలోనూ, అచ్చుఫారాల దశలోనూ ఉండగా ఈ గ్రంథాన్ని చదివి అభిప్రాయాలిచ్చిన గురుజనులకు మిత్రులకు భక్తితో నమస్కరిస్తున్నాను.

ఈ పుస్తకానికి ముచ్చటయిన చిత్రాలు అనతికాలంలో వేసి యిచ్చిన చిత్రకారులు శ్రీ ఎ. నరసింహమూర్తి గారికి వందనాలు.

'మైటిల్సు' వ్రాసిపెట్టిన చిరంజీవి కె. రామ్‌చంద్‌కు ఆశీస్సులు.

అతిత్వరలో అందంగా ఈ గ్రంథాన్ని అచ్చు తీర్చిన శర్వాణి ముద్రాపకులకు నా కృతజ్ఞతలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రజానపద సాహిత్యము
రామాయణము

సంస్కృతమునుండి వివిధ దేశభాషాసారస్వతముల లోనికి రామాయణ మెట్లనువాదితమగుచు వచ్చిన దో వివరింపబడి యున్నది. తొలుత రామాయణకథను దేశ ప్రజలకు చెప్పుటకు ప్రయత్నము జరిగినది. ఆ మీద రామాయణ కథను యథావాల్మీకముగ రచించు ప్రయత్నము జరిగినది. ఇది కావ్యకవులు చేసినపని.

జానపదకవులు యథావాల్మీకమునకై యవస్థపడిన వారుకారు. రామాయణ కథాసరణి తమప్రాంత సంప్రదాయములకు మార్చియు, రామాయణ పాత్రలను తమ ప్రాంత వ్యక్తుల తీరునకు అనుసంధించియు జానపదకవులు స్వతంత్ర పథమును త్రొక్కిరి.

రామకథ భారత దేశమున నన్నిప్రాంతములందును మారుమూలలందును పరిచయమైయున్నది. పరిచయమైయున్న ఆ కథను అందలి పాత్రలను ఆయాప్రాంతములకు ననువు పడునట్లు జానపదకవులు మలచిరి. ఇట్లు మలచుటవలన రామాయణకథ ప్రజాహృదయమున మరింత ప్రగాఢముగ పాదుకొన్నది.

పాదుకొనుటవలన పరమప్రయోజన మొకటి సాధిత మైనది. రామాయణ కథను ఎల్లవేళల స్మరించుటవలన, రామాయణకథాఘట్టమును సతతము మననము చేయుచుండుట వలన, రామాయణ పాత్రల చర్యలను తమ అనుదినచర్యలతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోల్చుకొనుచుండుటవలన కుటుంబ జీవితమున ఒకవిధమైన ఔన్నత్యము, నైతికస్థాయి కలుగుచువచ్చినది. ఈ విషయమున కావ్యకవుల ప్రభావము కంటె జానపదకవుల ప్రభావము ప్రగాఢము. కావ్యకవుల రచనముకంటె జానపదకవుల రచనము ప్రజాబాహుళ్యమున ముఖ్యముగా స్త్రీ లోకమున బహుళ ప్రచారమందియుండెను.

స్త్రీలు తాము కైకమంథర వలె అపదూఱు పడకుండ నుండవలెనను జాగరూకతతో తమప్రవర్తనము దిద్దుకొనుచుండిరి. తాము కష్ట సహనమున సీతవలె, పాతివ్రత్యమున ఊర్మిళ వలె, అణుపణుచుదనమున శాంతవలె నుండుటకు అనుక్షణము జాగరూకత ప్రదర్శించుచుండిరి.

యథావాల్మీకములు కాకపోవుగాక ! స్థానిక సంప్రదాయములను గర్భిత మొనర్చుకొనుచు జానపదకవులు చేర్పులు మార్పులు చేసి చెప్పిన రామాయణ కథ స్త్రీలకు, పిల్లలకు మంచి ఒరవళ్ళు పెట్టినది. ఈ జానపద కవుల రచనములు కొన్ని వాల్మీకి ఔన్నత్యమును అందుకొనజాలక పోయినను కొన్ని వాల్మీకి కూడ ఆహా ! అనజాలినవిగానున్నవనక తీరదు.

ప్రాంతీయవాతావరణముకు అనువు పడునట్లు మారిజాలు వారిన జానపదసాహిత్యము వాల్మీకి ప్రభృతులు చెప్పిన రామాయణమును లాఘవ పఱుచునదిగా కాక దానియందు గురుభావము కలుగుటకు, బుద్ధిక్రమవికాసము నొందినపిమ్మట దానిని చదువుటకు కుతూహలము రేకెత్తించుటకును అక్కఱకువచ్చినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద సాహిత్యములో ఆయా రామాయణ పాత్రలు ఆయా ప్రాంతపు వ్యక్తులగుదురు.

సీతారామ కల్యాణములో ఆయా ప్రాంతపు వైవాహికా చారములు చోటు చేసుకొన్నవి.

ఒక నిదర్శనము :- వంగదేశమున పెళ్ళిలో పెళ్ళికూతును పెళ్ళికుమారుడు వెదకికొనుట ఒకతంతు. పెండ్లికూతురు ఆమె చెలికత్తెలతో కలిసి యొక చీకటి గదిలో కూర్చుండును. పెండ్లికుమారుడు వెళ్ళి ఆ చీకటి గదిలో చెలికత్తెల నడుమ తన వధువును గుర్తించి తీసికొని రావలెను. వంగ రామాయణము ఈ తంతు వర్ణితమైనది. రాముడు తన్ను గుర్తించుటకై ఆ చీకటి గదిలో సీత తగు సమయములో తన ఎడమచేతినెత్తి గాజులు చప్పుడు చేసినదట సవ్వడిని బట్టి సులభముగ గుర్తించి సీతను రాముడు తెచ్చికొని వివాహపుతంతు జరిపించుకొనినాడట. కన్యావరణసందర్భమున పెళ్ళి కూతురు పాదాలయొద్ద పెరుగుపోయుట, తలమీద గరిక పోచలు, బియ్యము ఉంచుట వంగరామాయణమున కలదు.

వివాహమై అయోధ్యకు పోవుచుండగా పరశురాము డెదురై శివుని చివుకు విల్లు కాదు - ఇదిగో నేనిచ్చిన ఈ విల్లు విరువుమని రాముని నిర్బంధించును. రాముడందుకు పూను కొనును. ఆదృశ్యము చూచుచుండిన వంగ రామాయణపు సీత మిధిలలో శివుని విల్లు విరిచి రాముడు నన్ను పెండ్లాడినట్లే ఇచ్చట ఈ విల్లు విరిచి రాముడు మరియొకతెను వివాహ మాడునా అని భయపడినదట. పరపురుషునివనమున బహు వారములున్న సీతను రాముడు తిరస్కరించినాడు. వాల్మీకి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీత ముక్తసరిగ బదులిడినది. వంగరామాయణములోని సీత ఆట ప్రాయమున సయితము నేను మగవారగు చంటిబిడ్డలను కూడ నెత్తుకొని యెరుగను అట్టి నాకా యిట్టి సవ్వాది అని ముదల కించును.

అశోకవనమున రాక్షసుల చేతి ఆహారమును తినుటకు సీత నిరాకరింపగా ఇంద్రుడు స్వర్గలోకమునుండి చారు మున్నగు నవి తీసుకొని వచ్చునట.

వంగ రామాయణములోని విభీషణుడు రాముని ఒక చిత్రప్రశ్న వేయును. "కుంభకర్ణుడు, అతికాయుడు మున్నగు వారు నిన్ను ఎదిరించి యుద్ధముచేసి మరణించి అప్పుడే స్వర్గ లోకమును పొంది యున్నారు. నిన్ను శరణు చొచ్చి నేను బావుకొనునది యేమి"?

దుర్గ ఒకసారి సీత వేషము వేసికొనివచ్చినదట. రాముడు వెంటనే ఆ ప్రతారణమును కనిపెట్టినాడట.

ఇట్టి విషయములు తెనుగు జానపద సాహిత్యమున కోకొల్లలు. తెలుగువారి జానపద సాహిత్యమున రామాయణ మునకు సంబంధించిన పాటలు పెక్కులు కలవు. వాటినెల్ల సమీక్షించుట ఆంధ్ర రామకథను సమీక్షించుటయగును.

1. జానపద సాహిత్యము : రామాయణకథాఘట్టములు

2. జానపద సాహిత్యము : రామాయణపాత్రలు

3. జానపద సాహిత్యము : రామాయణమునపశుపక్ష్యాదులు

అనుమూడు శీర్షికలుగ విభజింపవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథాఘట్టములు

సీతారామకళ్యాణము, వివాహమై సీత అయోధ్యకు వచ్చినక్రొత్తలో జరిగిన ఉదంతములు కొన్ని (సీతఆటలు, సీత వసంతము, సీతసమర్త, సీతగడియ).

వనవాసకాలములో జరిగినసంఘటనలుకొన్ని (సీతచెఱ, సీతాదేవిఆనవాళ్ళు, సీతముద్రికలు, సీతఅగ్నిప్రవేశము.)

వనవాసానంతరము ఆమెతిరిగిఅయోధ్యకువచ్చినపిమ్మట జరిగినసంఘటనలుకొన్ని. (సీతసురటి, సీతాదేవివేవిళ్ళు,)

జానపదకవులు సీతారాముల జీవితములోని వివిధఘట్టములను ఇత్యాదిశీర్షికలతో కీర్తించిరి. ఇక వానివివరణము.

సీతారామకల్యాణము

వాల్మీకి రామాయణమున సీతావివాహఘట్టము విశేష వర్ణనములులేక సంక్షిప్తముగ రచింపబడినది. జనకుడు సీతను రామునకు అగ్నిసాక్షిగా కన్యాదానము చేయుట, శ్రీరాముడు పాణిగ్రహణము చేయుట, జనకుడు ధన వస్తు వాహనాదులను అరణమిచ్చి సీతను అత్తవారింటి కంపుటమాత్రమే కలదు.

జానపద వాఙ్మయమున సీతారాముల వివాహము కడు శ్రద్ధతో పలురకములగు వేడుకలతో జరిగినట్లు వర్ణింపబడెను. సీతాకళ్యాణము, రాఘవకళ్యాణము, శ్రీరాములవారి అలక, సీత అప్పగింతలపాట, సీతను అత్తవారింటికి పంపుట అను శీర్షికలతో ఆరుపాటలు ప్రత్యేకము సీతారాముల వివాహవినోదములతో రచింపబడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతా కల్యాణము

ఈపాటలో సీత 'బాలప్రాయమునాడు నాతిపాడుచునూ, వేలుపు లెత్తగలేనివిల్లు తానెత్తె' నట. ఆదృశ్యమును గాంచి జనకు డావింటినెక్కిడిన వానికే సీతనిత్తునని ప్రతినజేసెను. 'శిలను పావనజేసి శ్రీపాదములమునుకొని హరువిల్లు మువ్మారు వంచీ గుణ ధ్వనులు జేసెను కోదండధరుడు'. జనకుడు సంతసించి దశరథులకు వార్తనంపగ దశరథాదులు వసిష్టులతో ఏతెంచిరి. వారందరు ఘనముగా లగ్నము గట్టిగాచూచి మీన లగ్నము మంచిదనిరి. కౌసల్య, సుమిత్ర. కైక లగ్నపత్రికను చూచి విఘ్నేశ్వరుని పూజించి పెద్దముత్తైదువులను రాముని పెండ్లికి పసుపుకొట్టమునకు పిలిచిరి. వారి సంరంభములు–

"పట్టంచు చీరతో పడతి, రావమ్మా
మట్టెల గిల్లేళ్ళ మగువ, రావమ్మా
నేలంచు చీరతో చెలియ రావమ్మా
నీలంచు చీరతో నెలత, రావమ్మా
కరకంచు చీరతో, కలికి రావమ్మా
చెరకాకు చీరతో చెలియ రావమ్మా
మల్లెపూవు చీరతో మగువ రావమ్మా
ఉల్లిమల్లె చీరతో ఉవిద రావమ్మా
గోరంచు చీరతో కొమ్మరావమ్మా"

చీరెల రెపరెపలతో వచ్చిరి. వారితోపాటుగా వారిజాక్షులు, నీలవేణులు, బాలరో నువ్వు రావె పసుపు దంచేము అని అందరును కూడిరి.

పసుపు దంచిన దండ కడియముల చేతులతోడనే వారు వివిధ ధాన్య విశేషములను "సువ్వీ సువ్వన్నలార" అనుచు నాటరాగములో పాడుచు కొట్నము లుదంచిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దొడ్డ పెద్దలందరు తోరణాలు కట్టిరట. పూర్ణ కలశములు పిండిపూతతో నిలిపిరి.

ముప్పదివేల ఆది దేవతలతో దశరథుడు తరలివచ్చెను. విందు భోజనముల వర్ణన, రాముని పెండ్లికొడుకుగా ముస్తాబుచేసిన విధానము విపులముగ వర్ణించిరిజానపదకవులు. రామునితోపాటు వివాహము కావలసిన లక్ష్మణ భరత శత్రుఘ్నులు శ్రీరామునకు సందిట నిలచి –

"తమ్ముడూ సౌమిత్రి తాంబూలమియ్యా – చామరంబులు భరత శత్రుఘ్నులేరయా" రాముడు పెండ్లికి వచ్చినట్లు వర్ణన. ఈజానపదకవికి రాముని వివాహ విషయమేగాని తక్కిన సోదరుల విషయము స్ఫురింప లేనట్లున్నది. బాణాసంచాతో ఊరేగివచ్చిన రామునకు జ్యోతులు వెలిగించి ముమ్మారు దిగదుడిచినగాని దృష్టిదోషముపోదని జానపదుల భావన.

వివాహమునకుముందే దశరథుడు వివిధములగు ఆభరణములు సీతకుకానుకగాపంపెను. ఆనగలనన్నిటినిసీతకలంకరించిరి.

ఆ సమయమున అరుంధతి అడ్డాలనుండి యొడిలోని పువ్వులుతీసి సీతకందించినది. దశరథుడు ఇచ్చిన ఏడువారముల నగలకంటె మిన్నగ ఎంచవలసినవి అరుంధతి చేతి అలరులు. అరుంధతికి సీతపైగల ప్రేమను భవభూతి-'సీతలేని అయోధ్యకు నేనురానని' అరుంధతిచే అనిపించి వ్యక్తము చేయగా, ఈ జానపదకవి వివాహమునాడే అరుంధతి ప్రత్యేకము పూలను సీతకలంకరింప జేసినట్లు వర్ణించెను.

బ్రహ్మముడి వేయుట, ముసుగు బెట్టుట, సంకల్పము చెప్పి సమిధలుంచుట, లాజహోమము, కాళ్ళు కడిగి కన్యాదా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నము చేయుట, పెళ్ళి జందెమువేయుట వర్ణించి, పుణ్యావనితల చేత పుస్తె ముట్టించి సన్నుతాంగికి కట్టించిరి.

విధాత, ఈశ్వరుడు, విఘ్నేశ్వరుడు ఎదుట కూర్చుండి వేదాలు పఠించిరి.

'నాలుగో దినమున' 'నాగవల్లి' /నాకబలి/'

ఆరోక్కదినమున హస్తకంకణములు, బ్రహ్మముడివిప్పిరి.

అయోధ్యలో- గడపదగ్గఱనిల్చి కాంతలందరు కాంతా రత్నముచేత కుడిపాదముపెట్టించి గృహప్రవేశము చేయించిరి.

సూక్ష్మాతి సూక్ష్మములగు ఇట్టిమర్యాదలనన్నిటిన జాన పదులు శ్రద్ధాళువులై వర్ణించిరి.

రాఘవ కల్యాణము

ఈ రచన కొంత ప్రబంధ ధోరణిలోనుండును.

హరునివిల్లు విరువవచ్చిన రామచంద్రుల చెలువమును చెలికత్తెలు సీతతో వివరింతురు. ఉప్పరిగ మేడలో సీత గవాక్ష ములనుండియు చూచినది. అష్టదిక్కుల చూచినది. శ్రీరాములు పొడగానలేదు.

విసిగి చివరకు వనవిహారము చేయవచ్చినది. అగ్గలమైన విరహబాధలో శారికా పిక కీర కూజితములను భరింపలేక పోయినది. ఆ అవ్యవస్థను చూచి చెలికత్తెలిట్లు విచారించిరి.

["చిలుకాల కాహారమూ యిడకున్న పలుకనేరకయుండునూ
కోవెలల గొంతులూ కుడియించి పట్టితే నాదమ్ములే మానునూ
ఏమిచేసిన మానునా వోచెలీ చెలుకు వింటీవాడికి
యెరిగికాదానాడు హరుడు శిక్షపెడితె మారుడు మానడాయెగా"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ భావమును మించిన భావము మఱియొకటి ప్రసన్న రాఘవ నాటకమున రామునిపరముగా చెప్పబడినది. ఇక్కడ సీతయెడల వర్ణింపబడినది. ప్రసన్న రాఘవమునందలి "స్వామి త్రినను సేవ్యతా" మనునది. సీత వెన్నెలలో యిసుకతిన్నెలపై పవళించి

"ఇంతయుగ్రిములతోడనూ ఈసూర్యరశ్మెల్ల కాయగానూ
ఇందేల సెజ్జవాల్లమర్చిరే చెలులార ఇంతమాత్రంమేటికే
రవిరశ్మి కాదోయమ్మాసీత ఇది నిండుపున్నమచంద్రుడు
నన్నింత వేచేటి మన్మాథుని బట్టి సంకెళ్లు వేయింతామూ".

జనకుడు హరుని విల్లెక్కిడిన వారికే సీతనిత్తునని నియమముచేసి నాడు. సీతకు రాముడు విల్లు విరువలేడేమో, తనకు భర్త కాడేమో అను భయము కల్గినది. వెంటనే మొక్కులు ప్రారంభించినది.

"... ... ... గణనాయకా
లెక్కలేనీ టెంకాయలునీకిస్తు హరివిల్లు విరచీననూ
హరుడు పార్వతీదేవికి మరియనో గంగాదేవానికి
నవరత్నములతోను పూజల్లు చేయిస్తు హరివిల్లు విరచిననూ"

మొక్కుబడులతో ఆమె శాంతించలేదు. తుమ్మెదను, చిలుకను, హంసను, మేఘమును - రామచంద్రుని తన్ను పెండ్లాడ వలసినదని చెప్పుడని బ్రతిమాలుకొనినది.

"తుమ్మెదరో జెప్పవే నీచందందు తిరుగాడుచూ
హరుని విల్లూవిరచి శ్రీరామచంద్రులను తన్ను పెండ్లాడుమనవే
కలికి చిలుకరో చెప్పవే కారుణ్య విభునితోనూ
హరుని విలూ విరచి ఆ రామచంద్రులను తన్ను పెండ్లాడుమనవే
రాజహంసలో చెప్పవే మీ రాజీవనాభునితో
హరుని విలూ విరచి ఆ రామచంద్రుఁతో తన్ను పెండ్లాడమనవే
నీలమేఘమ జెప్పవే మీనీలవర్ణునితోడనూ
హరుని విల్లూ విరచి ఆ రామచంద్రుఁతో తన్ను పెండ్లాడమనవే ..."

సీత స్థితి ఇట్లున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇకరాముడు జనకుని కొలువులో చుక్కల్లో చంద్రుని వలె ప్రకాశించినాడు. శివుని వింటిని చూచి ఇది చివుకువిల్లు దీనిని పిడికిట బట్టి విరువగలను. కావున ఓ లక్ష్మణా ! జానకీ దేవి రూపు రేఖలెట్టివో చూచిరమ్మ్మ అనిచెప్పుచు ఆమె పాదములు, కురులు, నడుము చూచిరమ్మనుచున్నాడు.

''భోజన మొప్పకుంటె దినమెల్ల వృథా
అలి ఒప్పకుంటె జన్మమెల్లా వృథా''

అని అనుభవజ్ఞులమాటను కూడ గుర్తు చేసినాడు.

''చూచిరావోయి లక్ష్మణా ! ఆ సుదతి జానకీదేవిప
రూపలావణ్యములు సరిగాను యిప్పుడు శీఘ్రమున చూచిరమ్మీ
భోజన మొప్పకున్ననూ సౌమిత్రి దినమెల్ల వృథా సుమ్మీ
అలి ఒప్పకున్న జన్మమెల్లా వృథ చూసిరావో లక్ష్మణా
నడుము సన్నము చూడుమీ అయింతి నలుపు కాకుండ చూడుమీ
కురులు నలుపులు చూడుమీ అయింతి చిన్నపాదము చూడుమీ
చిన్న పాదము చూడుమీ అయింతి గొప్పకన్నులు చూడుమీ
చూచిరమ్మీ లక్ష్మణా ఆ సుందారి రూపమంతా
కడువేగిరము చూచి కదలి రమ్మని పలికె'

శ్రీరాముడిట్లు చూచి రావలసిన వన్నియు వివరించినాడు. లక్ష్మణుడు అన్న అనుజ్ఞ మేరకు అంతఃపురము జేరినాడు. సీత నవరత్న పీఠమున కూర్చుండి యున్నది. లక్ష్మణుడు

''ఒప్పుచూనుండగా తప్పక లక్ష్మణుడు లక్షణమ్ములు చూసెనూ
సోమకళలా బోలేటి ఆసీత పాదపద్మములు చూసీ
తగునను సంతోష చిత్తాన పొంగుచు చదురులో కేతెంచెను
చూసి వస్తిని దేవరా సుదతి జానకిదేవినీ
హరిహరాదులు పొగడగా నలవికాదయ్య ఆ బ్రహ్మకైనగానీ''

అనుచు అన్నతో విన్నవించినాడు. లక్ష్మణుడు చూచినది సోమకళలబోలు త పాదపద్మములను మాత్రిమే. సన్నని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడుము, గొప్పకన్నులు, కురులనలుపు లక్ష్మణుడు చూచినట్లు జానపదకవి వర్ణించలేదు. జానపదుల ఔచిత్యమిట్టిది. పాద పద్మములను మాత్రము చూచి ఆమె సౌందర్యము లెక్కలేనిదని పలికినాడు లక్ష్మణుడు. లక్ష్మణుడు సీతపాదముల ధరించిన ఆభరణములను తప్ప అన్యమెరుగడని వాల్మీకి వర్ణనము. "నాహం జానామి కేయూరే ...." వివాహమునకు పూర్వము కూడ లక్ష్మణుడు జానకిపాదములను తప్ప అన్యమెరుగడని జానపదుల భావన.

తమ్ముడు చూచి వచ్చిన పిదప రాముడు విల్లు విఱచినాడు. రామునితోబాటు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులకును తమ పుత్రికలగు ఊర్మిళ, మాండవి, శృతకీర్తుల నిత్తుమని జనకుడు శుభలేఖలు అయోధ్యకంపినాడు. వివాహమునకు దశరథుడు సతులతో ఏతెంచినాడు. మహామునీశ్వరులు, లక్ష్మి, పార్వతి, అరుంధతి, అహల్య, అనసూయ మొదలయిన వారెల్ల రేతెంచిరి.

పెండ్లికూతురు – గౌరి తపసుచేయుట, కన్యాదానము, సూత్రధారణ, ఆణిముత్యల తలంబ్రాలు, సప్త పాదములు త్రొక్కుట, అరుంధతీ దర్శనము, నాగవల్లి, అప్పగింతలు మున్నగునవి వర్ణింపబడినవి.

అయోధ్యకేతెంచిన వెనుక సతిపతుల శృంగారసన్నివేశ మొకటి సుకుమారభావసంపదతో వర్ణించినాడు కవి.

శ్రీరాముడు స్వయముగ సీతకు
... ... కురులు నున్నగ దువ్వుచు
అలకపంక్తుల బట్టియో కస్తూరితిలక మపుడు దిద్దెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాతికీ విశాలనయనముల సన్నపు కాటుకలే దీర్చెను
... ...
అంతట వక్కనాడూ శ్రీరామచంద్రులు వేడుకతో
నవ్వుతు శ్రీరామచంద్రులు అద్దమ్ము నాతి చూడుమనెనూ
చూచి అద్దమ్ములోనా ఆదేవి తనరూపు తెలియలేక
ఎంత మాయలుగలవూ శ్రీరామచంద్రుడా పరసతిని తేతగునా
నేను కానకుండనూ పరసతిని ఇందులో నిలిపినావా
యేకపత్నివ్రతుడవని మాతండ్రి యిచ్చె మాయలూ యెరుగడాయె
ఎంతమాయలుగలవూ శ్రీరామచంద్రుడా మీకిప్పుదూ"

అద్దములోని తన ప్రతిబింబము చూచి సీత పరసతియని భ్రమ పడినది. పరసతిని అద్దములో దాచెనని అపోహపడినది. రాముడు ఏకపత్నీవ్రతుడని తనతండ్రి నమ్మిక వమ్మయినదని బాధపడినది. రాముడు మాయలుగల మనిషిఅని భావించినది. అద్దములోనిది తన ప్రతిబింబమని యెరుగని ముగ్ధ ఆమె. ఆమె ఆభావమును శ్రీరాముడు ఎట్లు పోగొట్టినాడో చూడుడు. అద్దములోనిది నీప్రతిబింబమే అని అతడు చెప్పలేదు. మరొక నిలువుటద్దము తెచ్చి సీత చిటికెనబట్టి నిలచినాడు.

''పతిలేని సతిని జూచి ఓ సీత ! మదిలోన కోసిస్తివీ
పతిజూపితే అంకడాసునా నీకిప్పుడు పద్మాక్షిరో! జెప్పవే
నిలువుటద్దము తెచ్చియూ శ్రీరామ సీతచిటికేన బట్టెనూ"

పతిలేని సతిని జూచి పరసతియని భ్రాంతిపడితివి. ఆసతి పతిని చూపిన నీ అలుకతీరునా అని నిలుపుటద్దముఎదుట సీతచిటికెన బట్టి నిలిచినాడు. అప్పటికిసీతకు వారు సతిపతులన్న నమ్మకము కుదిరినది కాని – వారెవరో తెలియరాలేదు. వెంటనే శ్రీరాముని వారెవరో వివరముగ చెప్పుమని వేడినది.

చిరునవ్వునవ్వుతూ శ్రీరాముడు–వారు "శ్రీరాముడూ సీతా నీవులదియెపుడు యెరుగవటవే" అనినాడు. సీత సిగ్గుతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిరసు వంచినది. లజ్జింప నేటికి ననుగూడి రాజ్యమేలుమని శ్రీరాముడు సీతను బుజ్జగించినాడు. సీతముగ్ధత్వమున కిది జానపదకవి కల్పనము.

శ్రీరాములవారిఅలక

"శ్రీరాములవారిఅలక" అనుశీర్షికలో వివాహానంతరము జరుగు వివిధములగు వేడుకలు వర్ణింపబడినవి.

మొదట దొంగవేలము వర్ణింపబడినది.

"దొంగబంటని అవటి చెలులు నవ్వుదురు
ఋషిపల్లి వీధిలో దొంగజొచ్చాడు
ఈదొంగనెవ్వరు పట్టేవారనీరీ
జనక చక్రావర్తి నగరిలోపలనూ
యీదొడ్డదొంగను బట్టుకొమ్మనిరీ"

దొంగవేలము తరువాత శ్రీరాముడు అలక సాగించినాడు. సీతను సకలాభరణ భూషితను గావించి రాముని యొద్దకు తెచ్చిరి రాముని అలకమాని లేచి రమ్మను తీరుతీయములు గమనింపదగినవి.

''గురత్రిముయెక్కి యీకొమ్మవచ్చినదీ
గోత్ర చింతామణి లేచి రావయ్యా
అందలము యెక్కి ఈ యతివ వచ్చినదీ
అందమయినా పెండ్లికొడుకా లేచిరావయ్యా
మట్టెలు పిళ్ళేళ్ళ మగువ వచ్చిందీ
మదనకందర్పుడ లేచి రావయ్యా
సూడిదమ్మురల పెట్టి సుదతి వచ్చినదీ
చుక్కల్ల చంద్రుడా లేచి రావయ్యా
వేళ్ళవుంగరాల వెలది వచ్చిందీ
వేల్పుచింతామణి లేచిరావయ్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కంకణంబులు బెట్టి కాంత వచ్చిందీ
కలవారి అల్లుడ లేచి రావయ్యా
అగ్నిసొమ్ములు బెట్టి అతివ వచ్చిందీ
ఆ సీతనాథుడా లేచి రావయ్యా!"

అని పలువిధముల పడతి సౌందర్యమును వర్ణించి లేచిరమ్మని వేడినారు. కాని ఆ అలక పెండ్లికొడుకు అభ్యంతరము చెప్పినాడు. ఎన్నెన్నో వస్తువులు అరణమడిగినాడు.

"అధిక సంపన్నుడే మామ జనకుడు ఇచ్చేను శ్రీరామ లేచిరమ్మనిరి". కోరిన వాటికెల్ల తలవగ్గినారు. శ్రీరామునిచే జానపదకవి అరణమడిగించిన వస్తువులువినతగ్గవి.

ధర్మ సరకులు, రెండు జారిచెంబులూ,
మంచి గంధపుచెక్క, చుక్కల్లసాన,
తమిడిసున్నపకాయ, చిలుకలడకత్తెరా,
బంగారు గొలుసుతో పావురముపెట్టె.
వెండి కాగులు, మంచి తమిడి గోలెములు,
పచ్చలపతకములు- బోదధనాలు,
పట్టెమంచము, పరుపు, భటులు, దాసీలు,
తూర్పు పడమరలన్ పాడావులమంద,
ఉత్తర దక్షిణముల ధర్మావులమంద,
పంటభూములు మరియు జోడుశాలువలూ
అరణమిస్తేగాని లేచి రానవెను.

గంధపుచెక్క, సాన, సున్నపుకాయ, అడకత్తెర, జోడుశాలువలు ఒకనాడు ఆంధ్రదేశమున అపురూపవస్తుజాలమై ఉండియుండును. కావుననే అల్లుని కోరికలైనవి.

అల్లుని కోరికలు విని
అరణమ్మ లిచ్చేను అతివ నిష్టిని
ఆ సీతపతి నీవు లేచి రావయ్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుచు "వెండితాళ్ళు పసిడితాళ్ళు" రామునిమెడనువేసి లాగిరి.

ఆణిముత్యాల అమరపతకము ఆసీత వేసెను రాముని మెడను
రంజిల్లుచును సీతదగ్గరకు వస్తె సిగ్గున శ్రీరాముడు దిగ్గునలేచే"

అలకతీరిన రాముడు సీతతో విడిదికి చేరినాడు. అలకపాన్పు ముచ్చట నేటికిని తెలుగునాట వ్యాప్తిలో నున్నది. దానిని రామునికి ముడిపెట్టి ఆనందించినారు జానపదకవులు.

సీత అప్పగింతలు

సీత అప్పగింతలను శీర్షికతో ప్రత్యేకము రెండు పాటలు కలవు.

జనకుడు సీతను కౌసల్యాదుల కప్పగించుచున్నాడు. ఆ సందర్భమున జానపదకవి జానకి అయోనిజ అనిమరచి

"తొమ్మిదినెలలూమోసి తొలిగర్భమునను
అమ్మరో నినుగన్న భాగ్యమేమమ్మా"

అని వర్ణించినాడు. ఆతరువాత కౌసల్యకు, కైకకు, సుమిత్రకు సీతనప్పగించి సీత నేయి కాచ నేరని నెలతయని, ఆటపాయపు చిన్నదని వివరించినాడు. శ్రీరాముని భార్య నేయి కాచ నేర్వ నవసరములేదు. మహారాణి నెయ్యికాచవలసిన అవసరమే మున్నది? కాని కవి దృష్టిలో జానకి సామాన్యసంసారుల ఇంటి ఆడుబిడ్డ. కావున నేఅతడు జానకికి నెయ్యికాచరాదని వర్ణించెను

"నెయి కాచనేరదు నెలతసుమి వదిన
నేర్పుతో పనులెల్ల నేరుపావమ్మా
కుడుపనేరదు చిన్న పసిదానసుమ్మీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెరుగా నవనిజ తా నొరగిందదు
చల్లచేయనేరదు సఖియసుమి వదిన
మీదాలలలోను నొక్క బాలగాచూడు
బుద్ధులెరుగదు మంకుబుద్ధులే కాని
బుద్ధివచ్చిన దాక దిద్దుకోవమ్మా
... ...
ఆకలెరి గన్నంబు పెట్టిన దాక
అడుగనేరదు నీవు యడిగిపెట్టుము
అన్నాన బెంచుమీ అమృతాన బెంచు
చిన్నపిల్లను నీచేతికంటిస్తి
ఆడబోయినచోట అట్టెయుండేను
మెల్లగా నేర్పుతో పిలువవే యమ్మా
కోడలు మీసొమ్ము కొడుకు మీసొమ్ము

అని అప్పగించి మీరు కొమ్ముమేనుగు వంటి కొడుకులనే గాని ఆడపడుచులగన్న అలపెరుగరు అనగా వెంటనే సుమిత్రి

"దశరథు కూతురు శాంతగిరి కన్యా
కౌసల్యగారాబుపట్టిసుమి వదిన
మీసీత మాశాంత సమముగానుండు
నమ్ముమా పూబోణి నలినాయతాక్షి"

అని సమాధానముచెప్పినది. సుమిత్రి వచనగాంభీర్యము ఇట వాల్మీకి రామాయణమునందు వలెనే ప్రసరించినది.

అప్పగింతల వెనుక పొన్నపూవడికట్టు, బొమ్మవడి, ముత్యాలవడి, కందవడి, పసిడిగిన్నెవడి, జీలకఱ్ఱవడి, అరటి పండ్లొడి, అరిసెలొడి కట్టి గడపలుదాటించి ఆరాత్రి "బూజము బంతి" గావించి సీతకు బుద్ధులు కరపి అత్తవారింటికంపినారు.

మరొకపాటలో సీతను మత్స్యావతారుల దేవిరానమ్మా ఇత్యాదిగా అవతారముల నన్నిటిని పేర్కొని అప్పగింతలు-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వసిష్ఠునకు అరుంధతికి, లక్ష్మితో గూడిన నారాయణునకు, పార్వతితో కూడిన పరమేశ్వరునకు అప్పగించి ఆ వెనుక - దశరథాదుల కప్పగించినట్లు వర్ణించెను. శాంతకు అప్పగించునపుడు జనకమహారాజునకు కన్నీరు ఆగినదికాదు. ఆడబిడ్డ కదా! ఆరళ్ళు పెట్టునేమోఅని కాబోలును. కాని శాంత వెంటనే —

జనకుడా మీబిడ్డ కేమికొదువయ్యా
అలరుపాన్పుమీద ఆమరుండగలదు'

అని ధైర్యము చెప్పినది. ఈ అక్కమాటలనే రఘురాముడు జనకునితో మరల పలికినాడు.

ఈ పాటలో సీతామహాదేవి తల్లి ప్రత్యేకము కౌసల్యను గౌరవించి అప్పగించిన ఘట్టము వియ్యపురాలి గౌరవమును, మర్యాదను వ్యక్తము చేయుచున్నది.

'సీతామహాదేవి తల్లిఅప్పుడును
వియపరాలు కౌసల్యను చెయిపట్టిపిలచి
కుర్చీపీటలువేసి కూర్చుండబెట్టి
చేతిలో చెయివేసి తాకౌగిలించె
కుసుమవరగంధి తాకూతునొప్పగించి
నీకు తమ్ముని పట్టి నిజము సుమి వదినె
నీకిస్తి పాలలో ముంచెత్తవమ్మ
పాలనే ముంచెత్తు నీటముంచెత్తు"

అని కౌసల్యకు ప్రత్యేకము అప్పగించినది సీత తల్లి. అప్పగించుటతోడనే ఆమెకు దుఃఖము ఆగినదికాదు. తమ ఇంట బొమ్మరిళ్ళలో బొమ్మలనిడి ఆడువారెవ్వరు, బొమ్మలకు సొమ్ములు తెమ్మని పోరువారెవ్వరు, వేకువజామున వెలదులను పిలచి తద్దెవ్వరుండెదరు తల్లినాయింట, ఉయ్యాలలేడూగుదము రమ్మనువారెవరు, అనుచు అన్నిటికి కిమించి-" బంతినారు పోసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
మాదొడ్డినిండ చెల్లెవరు పెంచెదరు చేడెరో సీత" అని విల పించినది.

అత్తవారింటికి పయనమైపోవుచున్న సీతను ఆతల్లి ముత్యాలభాషిక మల్లాడగానూ - పడతిరో మాసీత తిరిగి చూడవే అని కోరినది. ఈ తల్లి తెనుగు తల్లి. ఈ భావన తెలుగు తల్లిది. ఈ కవిత తెలుగు వారిది.

సీతాదేవి ఆటలు

సీత శ్రీరామునికి సతియై అయోధ్యలో పన్నెండు సంవత్సరములు మహానందముతో దినములు గడపినది. ఈ విషయము ఆమె ఆంజనేయునితో చెప్పుకొన్నది. ఆపుష్కర కాలము ఆమె ఏయే తీరులో ఆనందించినదో వాల్మీకి వర్ణించి యుండలేదు.

జానపదకవితలో సీత జీవితమున ప్రతిఘట్టమును వర్ణింపబడినది. సీత జీవితములో ప్రతిక్షణము జానపదకవులకు కవితావస్తువైనది. ఆమెఆడుకొనిన ఆటలు, ఆమె ఆడిన మాటలు వారు ముచ్చటపడి కవితగా మలచుకొని కంఠస్థమగునట్లు చేసిరి. అశోకవనమున సశోకముతో మాత్రమే వాల్మీకి సీతను పాఠకులకు చూపినాడు. జానపదకవులు సీత సంతోషముతో సరసములాడు మూర్తిని కూడా పాఠకులకు చూపినారు.

'అయోధ్యరామన్న అన్నయ్యమాకు
వాలుగన్నుల సీత వదినమ్మ మాకు'

అనుకొనినారు ఆంధ్రజానపదులు.

సీతకు మొక్కలనిన ప్రీతి. సీతనత్తవారింటి కంపునపుడు సీతతల్లి నీవు వెళ్ళినవెనుక "బంతినారు పోసి మాదొడ్డినిండా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెల్లెవరు పెంచెదరు చేడగో సీత'' అనితలచి తలచిపలవించినది.

సీత సమర్త అయోధ్యలోనని జానపదకవులవర్ణన. ఆటలాడుచున్ సీత సమర్త. కౌసల్య ఆనందముతో పంచాంగ ములు చూపించినది. చూచిన మునులు

"మంచిది హస్తనక్షత్రము
పంచమి సోమవారమ్మా
మంచిదైన నభిజిత్తు మంచి ముహూర్తమె
పరమ పతివ్రతయై యుండును
పలువురు పుత్రులగనును
పట్నపురాణై రాజ్యముపాలించును రామచంద్రా !

అని సీత సమర్తలాడిన వేళకు ఫలమును చెప్పిరి. ఈ ముహూర్త మును పెట్టినది జానపదకవులే. అంతచక్కని ముహూర్తమును పెట్టుటలో వారికిగల ఓర్పు నేర్పు మెచ్చదగినది. అత్తింట సీతకు పేరంటముచేసిరి. నాల్గవనాడు స్నానముచేయించిరి. నాడు శోభనము. సీతను సర్వాభరణభూషితురాలిని చేసిరి. సీతా రాములచే హోమములు వేల్పించినాడు వశిష్టుడు.

"సతిపతులచేతను అపుడూ ఫలదానములిప్పించ్రీ
అతివలు అతివ ఆశీర్వదింపుచు హారతులిత్తురు"

ఫలప్రదానములిప్పించు ఆంధ్రుల వేడుకను సీతారాములచే కూడ చేయించిరి. శయ్యాగృహమును చక్కగ అలంకరించి సతిపతులనంపిరి. సీత శోభనమును సుకుమారముగ వర్ణించినారు జానపదకవులు.

సీతకు ఆటలనిన ఆసక్తిమెండు. శోభనమునాడు రాము డామెను సొగటాలాడుదము రమ్మనెను అంతవరకు బిడియ పడుచున్న సీత ఎంతో ఉత్సాహముతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తిత్తికితీమంథామది చక్క పొగడ ధారాయనుచు
ధారభి।తీదుగయని తొమ్మిది పది యనుచును
తగువాదెను పందె లు ఆటఆడను రాముడు
సీత గెలిచే"

సీతకు ఆటలపై ఆసక్తియేకాదు, నైపుణ్యమునుగలదు. తరచుగా ఆమెకు గెలుపేగాని ఓటమిలేదు. గెలుచుటే కాదు ఆమె గెలిచినందుకు బహుమానమునకై కూడ పట్టుపట్టునది.

గెలిచిన సీత "కోటి ద్రవ్యము తెమ్మన్నది". ఆ సీతతో రాముడు –

"సకలరాజ్యవైభోగము సతి నీవాడనుగానా
సకలము నీదేయనుచును సతిలాలించెను"

లాలించుటేకాదు సీతతో అట్లు ఆటల ప్రొద్దుపుచ్చుటలో ఆకలి దప్పికలుండవనియు, అలసటలే తోచవనియు అనినాడు. పాఠకులకే అట్లుండ ప్రత్యక్షముగ ఆడిన రామునకుండుటలో వింతలేదు.

"సీతా నీవంటిస్త్రీలతో రాత్రిపగలు కూడున్నా
ఆకలిదప్పికలయును అలసటలే తోచవు"

సీతాదేవి వామనగుంటలు, సీత డాగుడుమూతలు, పూదరగుప్పిలు – అను నామములతో ప్రత్యేకము గేయము లున్నవి. సీతజీవితములో ఆటలకింతటి ఉన్నతస్థానమిచ్చి గౌరవించిరిజానపదకవులు.

సీత వామనగుంటలు

సీతాదేవి వామనగుంటలను పాటలో సీత వామనగుంటలాడుకొనుటకు శ్రీరాముడు వామనగుంటలపీటలు వజ్రాలు తాపినవి, కెంపులుతాపినవి, రత్నాలుతాపినవి, పచ్చలుతాపినవి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీలాలు తాపినవి, ముత్యాలుతాపినవి ప్రత్యేకముగ చేయించి నాడు. ఏడువారాల నగలవలె, నవరత్నాభరణములవలె వామనగుంట పీటలును రకమునకొకటి చొప్పున చేయించినాడు

ఆటను మొదలుపెట్టిరి సీతారాములు. ఆ ఆట ఆడు త్వరలో శ్రీరాముని కర్ణకుండలములు కదలినవట. సీతకు పచ్చల బావిలీలు కదిలినవట. ఆటసాగినది. ఒకమారు జానకి ఓడినది. మరొకమారు శ్రీరాముడు ఓడినాడు. ఇక ఆట చాలింతమని శ్రీరాముడు సీతతో తమకు ఆటపీటలు అఖిల బ్రహ్మాండమని గుర్తు చేసినాడు.

"అఖిల బ్రహ్మాండములె ఆట పీటలూ
ప్రజల పక్షి ఘట పసిడి డిబ్బెలతో
సఖియ సీతతో ఆట నేడు సంబరమాయెను
ఆటచాలనికస్తా తెలియ పీటకట్టుమనె"

07485

అఖిల బ్రహ్మాండములె ఆటపీటలని శ్రీరాముడు ఆట చాలించ లేదు. ఓలినీయక (ఓడినందుకు ధనమునీయక) పీట కట్టుమని నాడు. విషయము గ్రహించిన జానకి

"పీటకట్టుమనీ బొంకిపారిపోదురా
ఆట కరవై వేలు ఇవ్వలెక్కలున్నవి
వోలిగట్టక అడుగుదాటికదలనివ్వను
నిలువు నిలువుమనుచు సీత అజ్ఞచేసెను"

ఆడిఓడినందుకు ఓలిగట్ట నిలువుమని సీత ఆజ్ఞచేసినది. కాని రాముడు నిలువక చనబోయెను. సీత రామునిపై "ఓశిపట్టి ఆపెనూ". ఆటఓడిన కాసువీసమిత్తురు గాని వేలనిత్తురా? నేను గెలిచినా, వోడినా నీసొమ్మేగాదటే. నీవుగెలిచితేను నాసొమ్ము గాదటే. "భరత లక్ష్మణులు వింటె గేలిసేతురు" అనుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తప్పించుకొనజూచినాడు. జానకి పట్టువదలినది కాదు. తన యొద్దగల ముప్పదివేల ముత్యపు పతకము, పదివేళ్ళనున్న బంగారు బొటువులు, కిరీటము, మామగారు నాగవల్లినాడిచ్చిన ముద్రిక, పడకటింటిలోన పదిలక్షలూ జేయు పానుపుతీసికొనుము. ఇక నాయొద్ద కోసలరాజ్యమేలుకొమ్మనినాడు. సీతారాముల ఆటల చిత్రములు జూచి కౌసల్యాదులెల్లరు ఆనందించిరి. సీత తన చెల్లెళ్ళతో రాముడు ఓలిగట్టక పారిపోవుచున్నారనగా భరత శత్రుఘ్నులు పరిహాసించిరి.

సీత దాగుడుమూతలు

'సీత దాగుడుమూతలు' - గేయములో శాంతపాత్ర ప్రధానమయినది. సీత చెల్లెండ్రతోకలసి దాగుడుమూతలు ఆడుచున్నది. తాము ఓడినచో శాంత యొద్దనుందుమని కట్టడి చేసిగొనిరి. ఆట ఆడుచుండగ రాముడు చూడవచ్చినాడు. శాంత రాముడట్లు వచ్చుటకు కోపగించినది.

'అక్క! నీమరదళ్లు ఆడుచుండగా
ఎక్కువైన ముద్దుచేత చూడవస్తినీ'

అనినాడు. బావగారి రాకతో మరదళ్ళు మరలిపోగా సీతా రాములతో ఆడించినది శాంత. సీతకు కనుసంజ్ఞలు చేసి రహస్య మును చెప్పి సీతను గెలిపించినది. మరలఓడిన ధనమీయ మని నది సీత. రాముడు కోపగించినాడు. కోపించిన రామునితో సీత

'ఆడనేల తమరు మాతో? వోడనేటికి?
ఓడినా ధనములడుగ కోపమేటికి?

అనినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతాదేవి ఊదరగుప్పిలు

'సీతాదేవి ఊదరగుప్పిలు' అను ఆటయందు సీతయే ఓడినది. సీతఓడినప్పుడు రాముడొక్కొక్క-పరి రత్నములతో, పగడములతో, పచ్చలతో, వజ్రాలతో, నీలాలతో మొత్తము నవరత్నములతో ఆడినాడు.

ఇట్లు ఆమె పేరిట వెలసిన ప్రత్యేకమైన పాటలేగాక - ఎచ్చనగాయలలో ఒకరమైన దానికి 'సీతాదేవి ఉప్పిలు' అను పేరు ప్రసిద్ధమైయున్నది. సీతాదేవికి ఆటలనిన అంతప్రీతి. ఆమె ఆటలభ్యాసలో ఆరగించుటకు డ మరచెడిది.

అరణ్యవాసానంతరముకూడ లక్ష్మణుడు సీత ఒకపక్షము, శ్రీరాముడు శాంత ఒకపక్షముగ నుండి ఆడెడివారు.

'కుశలవుల యుద్ధము' అను గేయమున కుశలవులను కన్న వెనుకకూడ సీత సొగలాడుచున్నట్లు జానపదకవుల వర్ణన.

ఆటకూటమిలోన అయోధ్యలోన సీతమ్మ ఇట్లు చెలగి ఆడు చుండెడిది.

పర్ణశాల వాకిట సొగటాలాడుచునే సీత మాయలేడిని జూచినది. ఆ మాయలేడినికూడ ఆమె 'ఆడుకొందును తెమ్ము ఓ అవనినాథా!' అనియే కోరినది.

పట్టాభిషేకమయిన పిమ్మటికాలములో ఆమెసొగటాలాడుచుండగనే యతివేషపుశూర్పణఖప్రవేశము.

మునికాంతలతో వామనగుంటలు ఆడుచుండగనే లవుడు మూర్ఛిల్లినవార్త ఆమెకందినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీత వసంతము

వసంతము జల్లుకొనుట ఒకనాడు శృంగార రసాధి దేవత నారాధించుట. ఆప్రక్రియను సీతారాముల యెడల నిరూపించి వర్ణించినారు జానపదకవులు. వసంతము జల్లుకొనుటయు ఒక విధమగుక్రీడయే. అయ్యది సరసక్రీడ.

సీతాదేవి చెల్లెండ్రితో కలసి బొమ్మరిల్లుకట్టుకొని ఆడుకొనుటలో నిమగ్నురాలైనది. శ్రీరాముడు కొలువు చాలించి రంభాది అప్సర స్త్రీల నృత్యము నేర్పాటుగావించి చూచి వినోదించుచుండెను. అచ్చటికేగిన సీత బంగారు తలుపు పక్కన నిలిచుండి ఆనాట్యమును తిలకింపదొడగినది. అంతలో రాముడామెను చూచుటతటస్థించినది. వెంటనే సీత సిగ్గుపడి అచ్చట నుండి వెడలినది. ముచ్చటపడి చూడవచ్చిన సీత తన్నుగాంచి భయమంది మరలినది. శ్రీరాము డామెను పిలువనంపినాడు. ఆమె అత్తమరుగుదానను రాననినది. అంతలో శ్రీరాముడే రాగా చెల్లెండ్రు అక్కకు సైగచేసిరి. అతడు తనసతి జడబట్టి ముత్యాలహారములతో, పచ్చలపతకములతో ఆమెను 'భమిడి స్తంభముల' కు ముడివేసెను. ఆమె సిగ్గుతో తలవంచగా

> 'ఇవ్వన్ని బూటకాలిందీవరాక్షి
> విల్లువిరువా మేమువచ్చినా నాడు
> విరహతాపమ్ములు మేము యెరుగనివె'

అనుచు పలుక ''పద్మాక్షి కరములు వణకదొడగినవి''. అప్పుడు నీలవర్ణుడు నెలత జడవిప్పగా ఆమె కట్లనన్నిటిని విప్పుకొనినది. ఆమె భయము తీర్చుట కాతడు ఆమెను అంతఃపురములోని తనపాన్పునకు కొనిపోయి వణకు తగ్గువరకు జానకికి సేవలు జేయదొడగెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ముత్యాల వీవన మురవైరి విసరె
కర్పూర తాంబూలం కాంతకందిచ్చె
కనక మేడలలోను కరుణాకరులు"

ఇట్లు జానకికి సపర్యలుచేసి సరసములాడుచు పూలబంతిని పడతిమీదికి విసరినాడు. పూబంతి తాకునకు ఆపూబోణే మూర్ఛిల్లినది. పడిన సతినిజూచి భీతిల్లి తొడలపైనుంచి సేవింప మొదలిడినాడు. ఇంతలో కౌసల్య ఆటలలో మునిగి ఆకలి మాటయే మెరుగని కోడలిని భోజనమునకు కొనిపోవచ్చినది. కౌసల్యతో వెడలిన సీత ఆరగించి లేచి కర్పూరతాంబూలమును సేవించుచు శ్రీరామునిగూర్చి తలపోయ దొడగినది.

రాముని చూడవలెనని తలచి అంతఃపురములో, ముత్యాల పందిళ్ళలో, రత్నాలచవికలో, మానికంబుల చవికెలో, పగడాలచవికెలో వెదకినది. ఎచ్చటను శ్రీరాములు కానరాలేదు. ఘనమైన దివ్యమేడలు వెదకుచుండెను. "జపమంటపములోను జగదేకరాము కనులు మూసుకు జపం చేయుచుండగను" చూచినది. చూచిన ఆసతి 'పాదమున అందెలు కదలకుండగను బంగారు చెంబుతో వసంతములుదెచ్చి చల్లి యాపద్మాక్షి' శ్రీరాముడు కనుదెరచి చూచునంతలో పంజరములోని చిలుకవలె పారిపోయినది. ఆపరుగు పరుగామె అత్తను కౌగలించుకొనినది. ఆమెకు గుండెలదురుచున్నవి. ఆ అదుటుచూచిన కౌసల్య సీతతో, నీతో కూడిఆడువారు కొట్ట రాగా పరిగెత్తి వచ్చితివా? అని ప్రశ్నించినది. సీత సమాధానము చెప్పునంతలో శ్రీరాముడు కొప్పెర్లతో వసంతము చేయించి కుంకుమ జవ్వాది కస్తూరికలిపి మున్నూరు చిమ్మన గోవులతో సీతయొద్దకు వచ్చినాడు. ఆకోడలు అత్తమరుగున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నున్నది. సీత ఎదురుగ రాకున్నది. అప్పుడు రాముడు "ఓయమ్మ మామీద వసంతములు జల్లి ముచ్చువలెనే వచ్చి దాగ యున్నాది అంపుమని శ్రీరాముడటు పలుక" కౌసల్యా అంప ననినది. అంతలో అటుగా వచ్చిన సుమిత్ర విషయము తెలిసి కొని వసంతములు జల్లుకొను వేడుక జూచెదము సీతను పంపు మని సీతను తన అంతఃపురమునకు కొనిపోనిచ్చగించినది సీత బయటకు వచ్చుటే తడవుగ రాముడు అడ్డమునిలిచి వసంతము జల్లినాడు. ఇంతలో దశరథుడు కొలువు చాలించివచ్చి వసంత ముల వేడుక చూచి బంగారు బిందెలతో వసంతము చేయించు నాడు. "ముత్యాలపందిళ్ళలో బంగారు చెంబు అర్ధాంగి చేతి కిచ్చి ముంచగా పొయ్యగా రఘురాముడు తీసి దశరథుడు చూచుచుండగా తాపొయ్యెదలచెను." "పయిడి స్తంభాల" మరుగున నిలుచుండి భరత శత్రుఘ్నులు అన్నావదినలు వసంతము జల్లుకొనుట మాని పోసికొనుట చూచి ఆనందించిరి.

దశరథుడు కూడ అంతఃపురపు వేడుకలలో పాల్గొని ఆనందించిన ఘట్టమిది. ఈ ఒక్క ఘట్టముననే దశరథుడు జానపద గేయములలో కానవగును. జానపద గేయములు చాలవరకు సీతారాముల అరణ్యవాసానంతర కథాభాగములకు సంబంధించినవి. ఆనాటికి దశరథుడు జీవించియుండ లేదు. అరణ్యవాసమునకు ముందటి వానిలో దీనియందే దశరథుడు కూడ పాత్ర వహించెను

సీత సమర్త

జనకునికూతురు జానకి సమర్త అత్తవారియింట. ఆట కూటమిలోన అయోధ్యలోన జానకి చెలులతోకూడి యాడుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమర్త ఆడినది. అత్తకౌసల్య చూచి అమర పంచాంగములు విప్పిచూపించినది. వారు పంచాంగములు చూచి "పాడ్యమి నాడయితే పడతి సుఖపడును, విదియనాడయితేను విదిశాలి యగును, తదియనాడయతేను తగుశ్రేష్ఠకర్త, చవితినాడయితేను వనితకు చింత, పంచమినాడయితే పరమపతివ్రత...." ఇత్యాదిగా తిథులన్నిటికిని ఫలితములు చెప్పిరి. వారములకును ఫలములు చెప్పిరి "ఆదివారంబయితె అతివ రోగిష్టి, సోమవారంబయితె పరమ పతివ్రిత, మంగళవారంబయితె మగువకు చింత, బుధవారంబయితె బుద్ధిశాలియగును, గురువారంబయితె గురుకు సంపదలు, శుక్రివారంబయితె సుదతి సుఖపడును, శనివారంబయితె సతి పేదరాలు". ఇత్యాదిగా పంచాంగములు వివరించిరి.

జానకి పంచమి, సోమవారమున, హస్తానక్షత్రమున శుభలగ్నమున సమర్తాడినది.

పంచమి, సోమవారము రెండును పరమపతివ్రితయగు లక్షణములు.

సీతకు నలుగుపెట్టి బంగరు పట్టుచీరగట్టి పాటలుపాడుచు చిమ్మిలి, కొబ్బరి, బెల్లము కోరిదంచిరి. పేరంటములు చేసిరి.

నాల్గవనాడు స్నానము చేయించి శోభనము గావించిరి.

రాముని కేళి గృహామును కౌసల్య వేడుకతో అలంకరించెను. ఫలప్రిదానములయిన వెనుక కొడుకు, కోడలు వచ్చి కౌసల్యకు మొ్రిక్కగ "తనకు మనుమల గనమని దీవించె కోడల్ని" – దీవించుటేగాక హెచ్చరికలు కొన్ని చేసినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఓకాంతామణి సీతో నీకాంతుడు పలికినను పరకాంతల కెరిగించకు ఓకాంతామణి నీవు' అని మంచిమాటలు చెప్పినది.

సీతారాములు సొగటాలాడిరి. సీత గెలిచినది. రాముని కోటి ద్రవ్యము తెమ్మనినది. శ్రీరాముడు సీతతో 'సకల రాజ్యవైభోగము సతి నీవాడను గానా, సకలము నీదేయనుచు సతిని లాలించి, సీతా నీవంటి స్త్రీలతో ర్యాతిపగలుకూడున్నా ఆకలిదప్పికబాయును అలసటలే తోచవు అనినాడు. సీతాదేవి వంటి స్త్రీలకథలతో కూడియుండిన పాఠకులకును ఆకలి దప్పులుండవు.

సీత సమర్త పాటలవలన సమర్తసందర్భములో తెలిసికొనవలసిన విషయములెన్నియో స్త్రీలకు తెలియును. ఈ విషయమును జానపదకవులు కావ్యవస్తువుగా స్వీకరించుటవలన సాధితమైన ప్రయోజనమిది. శిష్టవాఙ్మయమున సమర్త వర్ణన విస్తరమందలేదు. ముద్దుపళని రాధికాస్వాంతనమున ఇళాదేవి సమర్తనను, శోభనమును వర్ణించినది. కాని అక్కడ సాధితమయిన ప్రయోజనము ఇందుకు భిన్నమైనది. జానపదకవుల సీత సమర్తపాట వినోదాత్మకముగనే కాక విజ్ఞానదాయకముగ కూడనున్నది.

సీత సమర్తపుట్టినింటనే జరిగినట్లొక జానపదగేయమున గలదు. కాని అయోధ్యలో జరుగుటయే సంభావ్యము. వివాహానంతర మామె అయోధ్యకు చేరినదికదా!

సీత గడియ

తలుపుదగ్గర పాడుటకు ప్రత్యేకపు పాటలు తెనుగు వాఙ్మయమున నెన్నియో యున్నవి. తలుపు బిడాయించిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాంతను అనునయించి తలుపుతీయునట్లు కాంతుడు చేయుట ఆరీతి పాటలలోనే ప్రధానధోరణి. ఈధోరణి కొలదిగా ప్రబంధ కవుల రచనకు కూడ నెక్కినది. గోగులపాటి కూర్మనాథకవి లక్ష్మీనారాయణీయము, చాటుపద్యమణిమంజరిలోని "చెన్న రాయాధిపా!" మున్నగునవి యిందులకు నిదర్శనములు.

ఈరీతి వాఙ్మయమున తలుపుతీయుమనునది సాధారణ ముగా నాయకుడై యుండుట తెలిసికొనియే యున్నాము. సీతారాముల విషయమున ఒకజానపదకవి రచనమున సీతయే తలుపుతీయుమని యడుగునదియైనది.

ఒకనాటిరాత్రి రాముడు జవ్వాది అలది, జాజులపానుపున పండి సీతాదేవి రాకలకు ఎదురు చూచుచుండెను. ఆనాడు ఆమెవచ్చుట తడవైనది. కౌసల్యాసుతునకు కోపమువచ్చి పడక గది తలుపు లోపల గ్రక్కున గడియపెట్టినాడు.

మామకు, ముగురత్తలకు సేవచేసి, పన్నీట మజ్జనంబాడి, ముస్తాబై, పరిమళ విడెములు చేతపట్టి "అందెలుమోయ, హారములుకదల" ఆమె వచ్చినది. ఆసవ్వడికి అతడు తలుపు తీయవలసినదేకదా! తలుపు లోన వేసియుండుట గమనించి యామె –

'గడియ ఆలస్యమైన గడియబెట్టితిర
తప్పులు పట్టక తలుపు తీయండి'

అని ప్రార్థించుచునే

'ఒంటిగా ఒకనిద్ర ఓరామచంద్ర
నీలవర్ణ:ననుబాసి నిద్రెట్లుపట్టె?'

అని ప్రశ్నించినదికూడ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముడు ఆమె ప్రార్థనమును పాలించలేదు. ఆమె ప్రశ్నకు ఇట్లు ప్రత్యుత్తరమిచ్చినాడు.

''నాకేమి ఒంటిలేదే నలినాక్షి! సీత!
అలదిన గంధంబు అదితోడునాకు
పరచిన పారిజాతములన్నితోడు
వెలిగేటి కానుదివ్వెలవి తోడు'

తన్ను నేమియు ఒంటితనము బాధించుటలేదని మగబింకముతో రాముడిట్లు పలుకగా సీత

'ఒంటొంటి చినుకున ఒళ్ళెల్ల తడిసె
పరిమళంబులుబాసె పైకొంగుతడిసె
ఓరామచంద్రామా! తియ్యండి గడియ"

అన్నది.

తనకు స్వేదము పుట్టినదనియు, ఆలస్యమగుచుండుటచే గుబాళింపు తగ్గుచున్నదనియు, కన్నీటితో పైకొంగు తడిసినదనియు చెప్పుచు గడియ తీయుమని ఆమె ప్రార్థించినది.

'ఇంతసేపు చేసావు. ఇక నే తలుపుతియ్యను' అన్నాడు రామచంద్రుడు. అప్పుడు చేయునదిలేక సీత

'అందెలుమోగియ హారములుగదల' అత్తయొద్దకు వెళ్ళినది.

సీత అలికిడి వినుచునే కౌసల్య తలుపుతీసినది. 'ఇల్లాంటి వేళ తలుపు ఎందుకు తీసెద' వని దశరథుని ప్రశ్న. 'సుమిత్రకు తమలపాకులు ఇచ్చుట మఱచినాను. అవి యిచ్చినచ్చెద''నని కౌసల్య చిన్నబొంకు బొంకినది. 'సుమిత్రి అప్పుడే తననగరికి వెళ్ళినదా! ఇక్కడికి రమ్మనవే' అని దశరథుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మామలకు తెలియకుండ అత్తలు కోడళ్ళపనులు చేయుట మామూలు సంసారములలో తరచు జరుగుచుండును. సీతవచ్చినట్లు కౌసల్య దశరథునికి తెలియనీయలేదు. తాను సుమిత్రి నగరికి వెళ్ళుచున్నట్లు బొంకినది. దశరథుడు కూడ రాకుండుటకు ఇది ఒక మెలకవ.

కౌసల్య ఒంటిగా కోడలిని వెంటబెట్టుకొని పట్టివాకిటికి వచ్చినది. ఇట్లు అన్నది.

భూదేవల్లుడా! యిది బుద్ధిగాదు
పొదుగానివేళ సీనంపుదురా
బుద్ధిలేదా నీకు ఓరామచంద్ర

తల్లి మందలింపుకు రాముడు నిద్రినుండి లేచినట్లు నటించుచు "పూలపానుపు మీద పడుకున్నానేమో ఇట్టె నిద్ర పట్టేసినది. కాస్త గట్టిగా పిలిస్తే లేవనా ?" అనినాడు.

"కాముడు ఆడేటి కందువమాటలు" సీత విన్నది.

ఇక్కడ కాముడు అను శబ్దప్రియోగము అర్థమహిత మైనది. రాముడు చిన్న అబద్ధమాడినాడు. ఆ సంగతి వెల్లడి కాకుండ అప్పుడు సీత అత్తతో "వారేమన్నా నాకు పడక తీరదు. మామగారు మీ కోసము ఎదురుచూస్తూ ఉంటారు. ఇక మీరు వెళ్ళిరండి" అన్నది. అత్త యింకను అక్కడ యుండిన గొడవ పెరగవచ్చును. కాగా ఆమెను సీత పంపివేసినది.

కోడలి గుణములను మెచ్చుకొనుచు కౌసల్య వెడలినది. ఇంతలో రాముడు గడియతీసెను. సీత శీఘ్రముగాలోన ప్రివేశించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గంటవలె దీపము వెలుగుచున్నది.

గడియను తీసెను కాని రామునికి కోపమింకను పూర్తిగా తగ్గలేదు. 'పట్టెమంచంమీద పరుపదిగో నీవు పడుకో నేను ఈరత్నకంబళిమీద పవ్వళించెదను' – అనుచు రాముడు క్రిందపడుకొనెను.

'పట్టెమంచమేల పరుపేల నాకు
ప్రాణేశ ! మీరులేని పానుపదియేల ?'

అన్నది సీత.

అప్పుడు రామచంద్రుడు పూలబంతి పుచ్చుకొని ఆమె వక్షస్థలమున పడునట్లు వేసినాడు. పూవులబంతి దెబ్బకు పొలతి మూర్ఛిల్లినది. అందుతో రామునికి కోపముపోయి జాలి పుట్టినది. "నేరక వేశాను" అనుచు అమృతభాషలతో నామె నాదరించుచు నతడామెతోపాటు పట్టెమంచముమీద పవ్వళించినాడు.

ఆ మీద నడచిన విషయము.

మల్లెలు పరచిన పానుపుపైన
అలకతో ఆదేవి అటుమోములాయె
సబ్బరమదిలేక నిలువజాలకను
సీత అలుకలుతీర్చి సంతోషపరచె.

ఈ చిన్నిపాటకు తగిన ఫలశ్రుతికూడ కలదు.

'సీతమ్మ గడియలు పాడిన విన్నా
ఎప్పుడు దంపతులు ఎడబాయకుంద్రు'

సీతారాముల దాంపత్య జీవితములోని యొకానొక మధుర క్షణమునకు సంబంధించిన చక్కని పాట యిది. ఆలుమగల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలుకలు అద్దముమీద పెసరగింజ నిలిచినంతసేపనికదా అను భవజ్ఞులనెదరు. పూజ్యదంపతులైన సీతారాముల ఈ ఏకాంతము మననము చేసికొను సామాన్యదంపతుల మనస్సులు సరస సంస్కృతీసంపన్నము లగును.

సీత చెఱి

జానపద గేయములలో సంభాషణాచాతురి మెఱయు నట్టిది సీతచెఱి. నాటకీయ సంభాషణమిందు చక్కగ నడిపింపబడినది. సంభాషణయేకాక భావసంపదయు ఇందు బహు రమణీయమై యున్నది.

తన్ను చెఱగొన్న రావణుని సీత తొలుత నిందింపలేదు. గౌరవించి సంభాషించుచున్నది. ఇప్పట్టున సీతశీలము పరాకోటినందినది. రావణుడు సీతయొద్దకే తెంచి 'నిన్ను నే చెఱగొన్న వార్తలను విన్న సమ్మతిగ జనకులకు సంతోషమనెను' జనకులకు అనుమాటను రావణుడు జనకమహారాజను అర్థమున పలికెను. సీత తండ్రియను అర్థమును గ్రహించి సమాధానమిచ్చుచున్నది. 'ఈ వార్త నా తండ్రి జనకుడే విన్న తలలు కొట్టించుమని చాటించునన్న' – నీ జనకునకు సంతోషమగునేమో? కాని నా తండ్రి జనకుడు వినినచో ఒక్కతలను కాదు 'తలలు' అన్నిటిని కొట్టించుమని చాటించును – అన్నా! అనినది. తన యెడల నీచమతితో వ్యవహరించుచున్న వ్యక్తి నామె అన్నా! అని సంబోధించి దుష్టబుద్ధిని మాన్పనెంచినది. అన్నా! అనిన పిలుపు వినిన ఏ వ్యక్తి ఎదుటగల స్త్రీని మరొక భావముతో దర్శింపగలడు? సీత యిట్లు రావణుని అన్నా! అని గౌరవించి పలుకుట తోడనే రావణునకు చిత్తశాంతినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అన్న అన్ననియేవు ఆ భ్రిమలు మాను
నీమీది మోహమున నిను దెస్తి చెఅలు'

అన్నా! అని సీత నోరార సంబోధించినను రావణుని నీచపు తలపు మాసిపోలేదు. నీమీద మోహము గలదని సిగ్గువిడచి చెప్పినాడు. సీత వెంటనే

'ఒకరి భామను నీవు ఒనగోరి తెస్తే
గొట్టవలె నీ గొంతు కోసురా యముడు'

పరసతిని కోరినవారి తలను యముడు గొఱ్ఱెతల నరికి నట్లు నఱుకుననినది. యముడనిన రావణునకు భీతియా? ఆ మాటనే అతడు

'యముడు యముడనుచు నీవేల వెరపించేవు
యముడు మా లంకలో చెఅలపుచున్నాడు'

యముడని వెఅపింపబోవుచున్నావా? యముడు మా లంకలో నీవలెనే చెఅలోనున్నాడు అని రావణుడు ధీరుడై పలికినాడు. అంతకుమించిన ధైర్యముతో సీత

ఇటువంటి చెఅలన్ని విడచి తునకలు చెయ్య
చక్రధరుడొచ్చేను క్షణముతాళన్న'

అనినది.

'ఏ వేళ చూచిన ఏల చింతించేవు సీతరో మా లంక ఏలుస్తు నిన్ను' అని ఆశ చూపినాడు రావణుడు.

'అన్నరో! మీ లంకయేల మా కేటికి
మక్కువతో మా వదిన మండోదరేలు'

ఎంత చక్కని సమాధానము! జానపద కవుల భావనా సంపద జాలువారిన పలుకులివి. 'మా వదిన మండోదరేలు'. మండోదరిని వదినగా, రావణుని అన్నగా స్వీకరించి సమాధాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిచ్చిన సీత సంస్కారము జానపదులు కూర్చినది. ఈ మాటతో రావణుడు సీతకు పసుపు కుంకుమ యిచ్చి భర్త యింటికి అంపవలసినది. కాని ఆ కామాంధుని కీపలుకులు ములుకులైనవి.

కన్నెత్తి చూడుమని, మాటాడుమని రావణుడు లంచ మిత్తునని యెన్నో రీతుల బ్రతిమాలినాడు. శ్రీరామునితో అరణ్యావాసమునకు వచ్చిన నీవు, నా లంకారాజ్యములోనికేల రావని నిలదీసినాడు. సీత యిక రావణుని మోరకుతనాన్ని భరింపలేకపోయినది. లంకలోనికి వచ్చేదను - ఎప్పుడు

'వచ్చేను శ్రీరాము చొచ్చేను లంక
పది తలలు నరుకంగ అపుడు చూసేము'

శ్రీరాముడు వచ్చి నీతలలు నరికి నిన్ను చంపిన వెనుక తప్పక లంకలోనికి వత్తునన్నది. ఎంతటి ఆత్మ స్థైర్యము! జానపదుల జానకి కావుననే యీ మాట పలుకగలిగినది. జానకి ఈ పలుకులకు పాఠకులే కాదు యముని చెఱలోనుంచిన రావణుడును ఆశ్చర్యపడినాడు. ఆ మాటను ఆమెనే అడిగినాడు.

'వెరపకే నాతోను ఇట్లు మాట్లాడ
దిక్కెవ్వరే నీకు ఈ వనములోను'

అనినాడు.

'దిక్కుమారాము లు జగదీశ్వరులు వచ్చు
ఘళ్లు నిమిషముగాను గడుచునోయన్న'

శ్రీరాముడు వచ్చినతరువాత సీతకు ఘడియలు నిముషముల వలె గడచునట. రావణుని అన్నా! అనుట ఆమె మరువ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేదు. శ్రీరాముడే నాకు దిక్కని చెప్పిన సీతతో రావణుడు

" లక్షకుమాళ్ల మరి లక్ష సైన్యములు
నాకంటె నీవిభుడు బలముగలవాడ
ఇట్టి సాహవాసమ్ము ఎట్లువిడనాసేవు
పగయేల రామునికి తపసంటెచాలు
చెఱపోయినదాన్ని చెయిబట్టునా వాడు
రాముకెదురుగ నిలిచి రణమందు యుద్ధమున
ఓడించి రాముణ్ణి తెస్తి నీకిచెలలు, "

ముందుగా రావణుడు తన సంపదను చూపినాడు. ఆతరువాత రామునికి తపసు చాలును భోగములను కూర్చలేడని వివరించినాడు. చివరగా " చెఱపోయిన నిన్ను చెయిబట్టునా, అని భయపెట్టినాడు. ఎట్లును రాముడు నిన్ను స్వీకరింపడు. కావున నన్ను స్వీకరింపుము. రాముని యుద్ధములో జయించి నిన్ను చెఱ తెచ్చితిననినాడు. రావణుడు సీత నెట్లు తెచ్చెనో సీతకు తెలియదా ? వెంటనే ఆమె సమాధానమునిచ్చి తల ఎత్తుకొనకుండ చేసినది.

' దొంగకుక్కవలె చొచ్చి తెచ్చితివి '

కొంతవరకు సీత అతనిని అన్నా అని గౌరవించినది. ఆగౌరవము నాతడు నిలుపుకొనలేదు. రాముని గెల్చితినని అసత్యమాడినాడు. సీతకు రావణునిపై క్రోధము మిన్నంటినది. "దొంగకుక్క" వలె చొచ్చి తెచ్చితివననది. కుక్క యనుటే చాలు. ఇంకను "దొంగ" యని విశేషణముతో ఛీయనుట తలతీసినట్లేగదా !

' అగ్నిమీదను ఈగలువాలునా యన్న '

చెఱలున్న నిన్ను రాముడేలునా ? అన్నమాటకిది సమాధానము. అగ్నివంటి స్త్రీని నేను. నీవంటి ఈగలు నా సమీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పమునకు రాజాలను. అని ఆమె సమాధానము. ఇంకను ఆమె వాగ్ధాటి ఆగలేదు.

"చీంబోతలెన్నయిన ఏనుగులా సరియౌన
కుక్కలెన్నయినాను కరుచునా సింహము
సింహము పిల్లలు కొంగ కలుసౌనా
పట్టిపారదోలి విడునో యన్న
ఘుప్ప నిముషముగాను గడచునోయన్న"

నీకు లక్షల సైన్యముండుగాక ! నారామునితో సరిరాజాలరని పలికినది. అన్నా ! అన్నా ! అని ఆమె పిలచినకొలది ఆత నిలో మార్పు రావలసినదిపోయి కోర్కె హెచ్చయినది.

'నీరూపు చూచితే నేనివ్వజాలను
పొందకా ఓపుడియ పోనివ్వనేను'

ఈ మాటతో సీతకు భీతికలిగినది. దుఃఖ తీవ్రత పెరిగినది. ఆదినారాయణా యిట్టి దుర్మార్గునెట్లు మరచితివని విలపించినది. ఇక రాముని కనులచూతునా, ఈచెలి తీరునా అని పలపించి నది. మాయామృగమును గాంచిన నాటి విషయములను తలచుకొని దుఃఖంచినది. ఎవరైన నావార్త రాముని కెరి గింతురా ? అని శోకించినది.

అంతలో ముద్రికను గొని హనుమంతుడు వచ్చినాడు. శ్రీరాముడు సేనతోవచ్చి సీతను గొంపోవునని చెప్పినాడు. 'సృష్టంత ఏలేటిస్వామి ఇంత చింతింపదగదమ్మ జానకీ'–అని ధైర్యము చెప్పినాడు. అయ్యో సీతకు ధైర్యము చాలినది కాదు. 'సీతా ! యని పేరపిలుచునా ? మా శ్రీరామునీ మరల చూతునా ? వైదేహి ! యని పేరపిలుచునా ? మా వైకుంఠవాసునీ చూతునా ? ' శ్రీరాముడు తనను నోరార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిలువగా చూతునా అని దుఃఖించిన సీత-లక్ష్మణుడు, 'రంగారు వీధిని రాగానూ మాబంగారుమరదిని చూతునా ? ' అని విలపించినది. లక్ష్మణుని "బంగారు మరది" గా భావించినది సీత. మొల్ల ' సౌమిత్రి బంగారు ఛాయవాడు ' అని వర్ణించగా, జానపదులు ఛాయయేగాక శీలమును స్వర్ణమయమని వర్ణించినారు.

ఈనాటి తనస్థితికి కైకయే కారణమనుమాటను సీత మరువలేకపోయినది. కష్టములయెడకంటె కష్టకారణముల యెడ కోపించుట సహజముకదా ! ' కైకమ్మ మమ్మింత చేసెగా ! ' అనుకొన్నది.

సీత యింతగా దుఃఖించిన ఈగేయము జానపదకవి ఔచిత్యము మెరయ

" వసిష్ఠమహామునులు వచ్చిరీ
అప్పుడు వైదేహి పట్టముకట్టిరి "

అని ముగించినాడు.

కష్టములలో మునిగిన సీతను గట్టెక్కించి పట్టము కట్టినారు జానపదకవులు.

సీతాదేవి ఆనవాళ్లు - సీత ముద్రికలు

వాల్మీకిరామాయణమున కాకాసురవృత్తాంతము సీతారాములకు అభిజ్ఞానముగ వర్ణింపబడినది. అచ్చట ఒక్క ఆనవాలు మాత్రమే చెప్పబడినది. జానపదకవులట్లుగాక పెక్కింటిని కల్పించుకొనిరి. సీతకు ఆనవాలేమని చెప్పుదును ? ఆమె నెట్లు గుర్తింతును ? అని ఆంజనేయుడు శ్రీరాముని ప్రశ్నించగా రాముడు చెప్పిన ఆనవాళ్లే ' సీతాదేవి ఆనవాళ్లు '.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

" శ్రీకాంత రూపంబు మాకు యెరిగించి
అతివమెచ్చేటట్టు ఆనవాలిమ్మీ "

అని ప్రశ్నించిన ఆంజనేయునకు శ్రీరాముడు సీతను గుర్తించుట ఎట్లో వివరించినాడు. అతడు చెప్పిన మొదటిగుర్తు చాలును సీతను గుర్తించుటకు.

' ఎప్పుడూ శ్రీరామాయని తలచుచుండు '

సీత సర్వకాలసర్వావస్థలయందు తన్ను స్మరించుచుండుననువిషయము శ్రీరాముని నిశ్చయము.

ఇక భౌతికరూప విషయమున

" తలంటు అడకే ఆడినట్లుండు
పెట్టక కాటుక పెట్టినట్లుండు
ఆలదక పరిమళము అలదినట్లుండు
దిద్దక తిలకమ్మ ధిద్దినట్లుండు "

ఇవన్నియు ఆమెకు అనసూయాదేవి వరములు. " పాయనీ శృంగారము, మాయనీ కుడతా, కందనీ భూషణములు కాంత తానిచ్చే "-అనసూయ ఇచ్చిన వరముల ప్రసంగముకూడ రాముడు ఆనవాలుగా తెలిపినాడు.

శ్రీరాముడు వివాహాత్పూర్వము సీత చూడవచ్చుట. శోభనపురాత్రి ముద్రిక నెగురవేయుట, అద్దమున తనరూపము గాంచి సీత రాముడు పరసతీలోలుడయ్యెనని భ్రాంతిచెందుట, నీటిలో తనరూపుగని సీతమింట చంద్రుడు వచ్చి కొలని నున్నవాడని భావించుట, ప్రణయకోపమున పరాఙ్ముఖియైయున్న సీత రాముడు తుమ్మగా కోటంత ఆయుస్సు గోవిందుకనుచు చెవిని కమ్మధరించుట, కాకాసురవృత్తాంతము మున్నగునవి ఇందలి ఆనవాళ్ళు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతాదేవి అద్దమునెఱుగకుండుట, నీటిలోని ప్రతిబింబము నెఱుగకుండుట - సీతాదేవి ముగ్ధయని తెలియజేయుటకై జానపదకవులు వర్ణించియుండిరి. కాని సీత అంత విమూఢయగునని భావింపజాలము. మహాకవుల ఊహాకందని భావపరంపరను వెలువరించిన ఈ కవులు ఈగేయమున పేలవమగు భావములను వర్ణించిరి. తక్కిన గేయములతో పోల్చిచూచిన రసాస్వాద తత్పరులకు ఈ గేయమునందలి ఈ భాగము మాత్రము అంతగా రుచింపదు.

ఇక సీత ముద్రికలు. శ్రీరాముడు సీత కంపిన వస్తురూప అభిజ్ఞానము ముద్రిక. మఱియు అది రామనామాంకితమైనది. దానిని కొనివచ్చిన హనుమంతుడు, కని మెచ్చిన సీతయు ధన్యులు. శ్రీరాముని ముద్రికను గాంచుటతోడనే సీతకు కొండంత సంతోషమైనది. శ్రీరామునే గాంచినంత సంబరమైనది. ముద్రికతో తనగాథనంతయు చెప్పుకొన్నది. చేతనాచేతనముల భేదము తెలియని స్థితియది.

“ వినవె ముద్రిక నాటివింతలూ ” అనుచు ఆమె ఒకనాటి ముచ్చటలను ముద్రికలకు వివరించినది. ఈగేయమున ఆంజనేయుడు శింశుపావృక్షాగ్రమునుండి ముద్రికను సీతముందు పడవేసెననిగలదు. రామనామాంకిత ముద్రికను చూచుట తడవు సీతమూర్ఛిల్లినది. ఆనందాతిశయముచే గలిగిన మూర్ఛ గావున ఆమె వెనువెంటనే తెప్పరిల్లినది. తెప్పరిల్లి లేచి ఆమె ముద్రికను చూచి ముద్రిక నొక వ్యక్తిగా భావించి, రాముని గౌరవించురీతిలో దానినిగూడ గౌరవించి పలుకుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

' అరుదుగ మిమ్ముజూడ
అద్భుతంబాయె నేడు "
సుదినముకద నేడు చూచినానమ్మ నేడు
తనపతిపంపినారా నీవే తావచ్చినావా ?

అని ప్రశ్నించి-తన వివాహమాదిగ, పట్టాభిషేకభంగము, అరణ్యావాసము, మాయామృగ సందర్శనము, లక్ష్మణదూషణము, రావణుని భిక్షాటనము, జటాయువు యుద్ధము, లంకలో రావణు సేవకుల దౌష్ట్యము ముద్రికతో వివరముగ చెప్పుకొనినది. ఈకథనమువలన సీతను గుర్తించుట ఆంజనేయునకు సులభమైనది. ఆవృత్తాంతమంతయు వినిన వెంటనే ఆంజనేయులు చెట్టుదిగి రాముని వృత్తాంతమెఱిగించినాడు. రావణుడు తనకొక నెలమాత్రమే గడువు పెట్టెనని సీత చెప్పినది. లక్ష్మణుని దూరిన ఫలమును అనుభవించుచుంటినని ప్రత్యేకముగ లక్ష్మణునితో చెప్పుమనినది. జానకి శిరోరత్నమును తీసికొని ఆంజనేయులు లంకను గాల్చి రామసన్నిధిని చేరి సీతవిషయమును తెల్పి —

' ఇహ ఒకనెల సుమ్మా ! ఇచ్చెసుమ్మా
అనిపల్కెనుభామా అర్కవంశాబ్ధిసోమ '

" అనియిచ్చె పతికి శిరోమణి " - శిరోమణిని కాంచిన రాముడు మూర్ఛిల్లినాడు. పరస్పరము సీతారాములిద్దఱు ఆభరణ దర్శనమాత్రముననే మూర్ఛిల్లుట వారి పవిత్రప్రేమకు నిదర్శనము.

ఎన్నడు రాక్షసుని సంహరింతు ఎన్నడు సీతను కాంతునని సౌమిత్రితో చెప్పుకొని శ్రీరాముడు బహుధావిలపించినాడు. శ్రీరాముని దుఃఖతీవ్రతను తగ్గించుట లక్ష్మణునకే తెలియును. వెంటనే ఆతడు -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[illegible]
తోడితెస్తువు వైదేహిని సంశయమేల
కూడియుందువు వైదేహిని

లక్ష్మణుని ఈమాటలతో రామునకు ధైర్యము కలిగినది. రామునకు ధైర్యము కల్గించుట సౌమిత్రికే సాధ్యము. వెంటనే రాముడు కర్తవ్యపరాయణుడై సుగ్రీవాదులను హెచ్చరించి, విభీషణునికి శరణిచ్చి, రావణుని సంహరించి "పుడమీ సుత గూడి పుష్పకంబెక్కి అయోధ్య జేరినాడు". ఇది 'సీత ముద్రికలు'.

"ఈసీతా ముద్రికాదరిశనంబు" చదివిన వ్రాసినవారికి రఘుపతి రాజ్యభోగములు, ధనము, తనయులు, ధాన్య భోగములు కల్పించునని ఫలశ్రుతి.

సీత అగ్నిప్రవేశము

ఈపాట–సీతారాములు జూదమాడుకొనుచుండ మాయ లేడి ఆప్రాంతమునకు వచ్చుట, ఆలేడి సొగసుకు ముచ్చట పడి సీత శ్రీరాముని లేడిని తెమ్మనుటతో ప్రారంభమగును. శ్రీరాము డాలేడిని చూచుటతోడనే

'లేడిగాదే సీత రావణుని మాయ' అని చెప్పి అది వలదనినాడు. కాని సీత అవి దనుజమాయలు కావన్నది.

" బ్రహ్మెట్లు జేసెనో బంగారులేడి
ఆడుకొందును ఇవ్వు ఓ అవనినాథ !

అని అడిగినది. కాదనలేక బాణ తూణీరములతో బయలు దేరినాడు. ఆతరువాత కథ లేడి మరణించుచు 'హా లక్ష్మణా! అని యురచుట, సీత లక్ష్మణుని దూరుట, లక్ష్మణుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిరిగీసి అన్నకై వెడలుట మున్నగునవి యథాతథముగ నున్నవి. రావణ సంహారానంతరము శ్రీరాముడు విభీషణునితో సీతను లంకనుండి తీసికొని రమ్మనును. సీతను శృంగారించి రప్పించుటయో, ఉన్నరూపుతో రప్పించుటయో విభీషణునకు తెలిసినదికాదు. " ఇప్పటి రూపమున దెత్తు మాదేవ ? పూర్వంపు రూపునమే దెత్తుమ " అని శ్రీరామునే అడిగినాడు. ఇప్పుడెట్లున్నది సీత అని రాముడడుగ ఆవిభీషణుడు

" కారెను కన్నీరు కట్టినవి జడలు
మాసినవస్త్రములు మరి మురికిలోళ్లు
హృదయమున మొలిచింది ఒకవెదురుమొలక"

అని చెప్పగా — 'తొల్లింటిరూపమున సతిని దెమ్మనినాడు'.

విభీషణుని పత్ని సరమ నేర్పుతో సీతకు స్నానము గావించి పట్టుచీరలు, అద్దాల రవికెలు, ఆభరణములు అందించినది. ఆభరణములు ధరించి సీత నిలువుటద్దముతో చూచుకొని

" రారాజు తన్నింక నమ్మడని పల్కె
నాకు ఆభరణాలు యేలఇచ్చితిరీ
దేవర నమ్మించవచ్చునో లేదో !
రతనాల సొమ్ములు విడిపింతు ననెను "

విభీషణుడే వలదని వారించినాడు. సర్వాభరణభూషితురాలగుటకు సీత యేల సందేహించినదో ? రాముడు నమ్ముట ఎట్లని ఏలచింతించినదో ?

దివ్యరథముపై సీత రామునిచేరవచ్చి పాదములపై బడి నమస్కరించినది పాదములపైనున్న పణతినటుదీసి తూర్పు ముఖముగ తిరిగినాడట రాముడు. దేవియు అటుతిరుగ ఉత్తర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొగమైనాడట. అట్లే పలుపర్యాయములు జరిగినది. చివరకు శ్రీరాముడు కోపముతో

" క్షేమమా కుశలమా ఇందీవరాక్షి
ఆపాపరావణుని వశములో నీవు
వసియించియుంటివా వైదేహి నీవు "

అనుచు అనరానిమాటలాడుటతో ఆమె మూర్ఛపోయినది. మూర్ఛిల్లిన సతిని వదలి రాముడు రథము కదలించినాడు. సీత తెలివొంది "పోబోకు శ్రీరామా! సీతమ్మలపై ఆన" అనినది. ఆగలేదు శ్రీరాముడు. చివరకు నాపై ఆన అనుకొన్నది. రథము ఆగినది. సీత రాముని ఎదుట నిలచి నాతప్పు లేదనుచుండగనే శ్రీరాముడు లక్ష్మణునితో "కుక్కముట్టినకుండ కుదరదుమాకు. రాజ్యము వదలి జోలైన కట్టుదు కాని ఈ సతిని ఏల" ననినాడు. సీత అప్పుడు

' ఆరునెలలు చెరలోన నేనుంటి గాని
ఆపాపరావణుని నేజూడలేదు '

అని నమ్మబల్కినది.

రాముడు పలుకలేదు. లక్ష్మణుని పిలిచి " లక్ష్మణునితో సత్యంబుచేయమని పల్కె " సీతకు ఆగ్రహాము అవధి దాటినది. నిలదీసి అడిగినది.

' ఇదేమి చోద్యంబు యినకులాధీశా!
మరదులతో సత్యాలుచేయుదురా భువిని
ఆడజన్మముబుట్టి అజ్ఞానినైతి
గుఱ్ఱాలలోనయిన పుట్టనైతి '

నని బహుదా విలపించినది.

అగ్నిగుండమేర్పాటు చేయుడని వానరుల కాజ్ఞ చేసినాడు శ్రీరాముడు. నిముషములో చింతచెట్లు, నేరేడుచెట్లు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మారేడు, దబ్బలు, పనసలు, నారికేళములు అన్నియు పీకి తెచ్చి అగ్నిగుండము జేసి 'సీతాదేవిని అగ్ని గుండానికి వేంచేయవమ్మా! అని పిలచిరి. ఆస్థితిలో సీత బెదరక నిలిచినది.

'అనియిట్లు వానరులుభూసుతను బిల్వ
తొలకరి మెరుపువలె తాకదలివచ్చె'

సీత అట్లు తొలకరి మెరుపువలె చూచుటకే అశక్యమైనంతటి కాంతితో రాగా చూసిన

'గడగడ వణకెను మరది లక్ష్మన్న'

శ్రీరాముని స్థితిని జానపదకవి వర్ణించలేదు. లక్ష్మణుడు మాత్రము గడగడవణకి నాడట. ఆ వదినగారియెడల ఆమరిదికిగల భక్తిభావము గుర్తించినాడు కవి. వణకుచున్న మరిదితో సీత పలికిన పలుకులు లక్ష్మణుని శీలమును, సీత ఆత్మస్థైర్యమును వ్యక్తము చేయునట్టివి.

" లక్ష్మణుని వణకులు ఆవదినజూచి
చింతించుచూ బల్కె శ్రీమహాలక్ష్మి
హడలుకుమి లక్ష్మణా! జడుపేల నిపుడు
మిమ్మన్నమాటలు అనుభవంబయ్యె
చేసినపాపమ్ము వండినచద్ది
కుడవక పోవయ్య కొంతకాలమునకు
అగ్నిజొచ్చి నేనువోడితినైనా
నెలమూడు వర్షాలు కురవ వెన్నటికి
... ...
శ్రీరాముసతిగాను శ్రీలక్ష్మణుండ
... ...
జనకుని కూతురనేగాను అనెను "

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంతరిక్షమున బ్రహ్మరుద్రులు విష్ణుమూర్తి, దశరథుడు మొదలైన పితృదేవతలు, ఇంద్రాదిదేవతలు, ఇనుడు, సోముడు, ముగ్గురు శక్తులు ముందర నిలచి "సీతకు" పరిభవమని చింతించుచుండిరి.

భూమి గడగడ వణకినది. ఆకాశ మదరినిది. దశదిక్కులెల్లను చాల కంపించినవి.

'సీతాదేవి గుండమ్ము కెదురుగా నిలచి ముమ్మారు ప్రదక్షిణముచేసి దోసెడు ముత్యాలు గుండానపోసి ముందు శ్రీరాములను హృదయమున తలచి–వేయికోట్ల జన్మములు ఎత్తినగాని గోవిందుడే పతిగావలెను, లక్షవేల జన్మలు ఎత్తినగాని లక్ష్మణుండెనాకు మరది కావలెను అనిపల్కి, కొలను జొచ్చినట్లు" అగ్నిలో జొచ్చినది. వెంటనే

" కణకణల నిప్పులూ కుంకమ్ములాయె
పరచున్న నిప్పులూ పన్నీరుఆయె
దాచిన నిప్పులూ చందనండాయె
మండేటి నిప్పులూ వడగళ్లు ఆయె
చిలుకలు కోవెలలు హంసలు గుమిగ
సీతకు తోడుగా కొలనాడుచుండె
ఒకచక్రివాకము ఒకభేరుండ పక్షి
సీతకుతోడుగా కొలనాడుచుండె
సింహాసనముమీద సీతగూర్చుండె
శ్రీరామునితో సీత భాషింపదొడగె
జయిస్తి శ్రీరామ జయిస్తినగ్ని
దశరథుల తనయుడా జయిస్తినగ్ని
రాఘవుల తమ్ముడా జయిస్తినగ్ని
లక్షణదేవరా జయిస్తినగ్ని
అనియిట్లు పలికేటి పల్కులువిని
అన్నతో లక్ష్మణుడు అడలుచు పల్కె "

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీత యిన్ని విధముల జయించితి ననుచున్నను రాముడు కిమ్మనలేదు. అది నిశ్చేష్టతయో, నిరాదరమో తెలియరా కున్నది. లక్ష్మణుడు మాత్రము అడలుచు అన్నతో

'ఇదియేమి చోద్యమో అన్నరాఘవుడా
మంటలో మాపదినె మాట్లాడుతుంది'

అని ఆశ్చర్యముతో పలకగా శ్రీరాముడు

'అటులనకు లక్ష్మన్న అటులనకుమయ్యా
ఆడవారికిగలవు అగ్నిమంత్రములు
అలికేరు తుడిచేరు ముగ్గుబెట్టేరు
మండేటిమంటలు మారుమసిలేరు
కాగేటి యెసరయిన కలియదీసేరు
అని అట్లు పలికెడు శ్రీరాములకును'

శ్రీరాముని పలుకులిట ఉదాత్తతను కోల్పోయినవి. స్త్రీ జాతినే ఎత్తి పెట్టినాడు. శ్రీరాముని పలుకులకు పాఠకులకే గాక అగ్నిహోత్రునకును ఆగ్రహముకలిగినది.

'అగ్నిహోత్రునకపుడు అహంకారమొచ్చి
ఆకాశమంతటా పెరిగినే అగ్ని
అంతలో భూదేవి అతివేగవచ్చి
సీతనుయెత్తుకొని తొడలపైనుంచి
కొమ్మలకు నింతింత తెగువగున చెపుమ
కోమలి మాసీత కొండికగాదా
సీతయు శ్రీరాముతోగూడ కుంటె
యింతను జలనిధులు యిదినిజముసుమ్మి
సీతయు శ్రీరాములొప్పువినకుంటే
ధరమీద పంటలు పండవెన్నటికి'

అని అగ్నిదేవుడు స్వయముగ తెల్పినాడు. సీత తెగువకు ఆశ్చర్యపడి 'కొమ్మలకు నింతింత తెగువగున చెపుమ' అని మందలించినాడు. అంతలో దశరథుడుకూడ సీత పతివ్రత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని పల్కినాడు. సీతను చేకొనుమని శ్రీరామునికి హిత బుద్ధులు చెప్పినాడు. సీతను చేకొనకున్న మాకు పరలోకములు లేవు. సీతను నిందించకు మనుచు చెప్పినాడు.

సీతనురావణుడు చెరనుంచుమొదలు
వరకవాస ఇనందు మేముంటిమయ్య
దుష్టరావణనీవు ద్రుంచినదిమొదలు
సురలు మేమందిగా సుఖముగంటిమి
భూలోకమాతను పురుషోత్తముడా
చేకొంటివా మాకు క్షేమంబుసుమ్మా "

అని తనయునికిని తమస్థితికి సీతస్థితికిగల సంబంధమును వివరించినాడు. అదే సమయమున సీత పతివ్రిత అని ఆకాశవాణియు పల్కినది. పుష్పవర్షము కురిసినది. భూదేవి సీతను తెచ్చి రాముని తొడలపై ఉంచినది. సీతరాములనట్లు కలిపి దశరథుడు, భూదేవి అంత ర్హితులైరి. సీతారాములు సంతోషము నంది అయోధ్యకు వచ్చిరి.

ఈ రీతి అగ్నిప్రవేశము, అగ్నిహోత్రుని ఆగ్రహము, దశరథుని పలుకులు, భూదేవి సీతను రామునికందించుట జానపదకవి భావనలే. ఆడువారికి అగ్నిమంత్రములు గలవను మాటయు జానపదకవి మాటయే.

సీత అగ్నిప్రవేశమునిట్లు మహనీయముగా మలచికొనిరి జానపదకవులు.

సీత సురటి

సురటి అనునది అచ్చ తెనుగుపదము. పదజ్ఞులు దానిని "సుర+అంటు+ఇ" అని విడదీయుదురు. సుర అనగా గాలి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుడిగాలి అని అర్థము. గాలిని కలిగించునది సురటి. వట్రువ-విసనకర్రకు అదిరూఢముగ వాడబడుచున్నది.

ఆంధ్రప్రదేశమున సత్యవేడుతాలుకాలో సురటిపుర మనుజనపదమొకటి కలదు. ఆపేరు వచ్చుటకు కారణము ఆగ్రామ దేవాలయమందు పార్వతి పరమేశ్వరునకు సురటి వేయుచున్నట్లున్న శిలావిగ్రహమే.

సురటివేయుట ఒక విధముగా సేవకధర్మములో చేరి నను ఎంత హోదాలోనున్న వారైనను తమకు ఆప్యాయతకల వారికి, అధిక గౌరవముగలవారికి వీవనవేయుట ఒక మర్యాద మైనది. పాండురంగ మహాత్మ్యములో నిగమశర్మ అక్కకు నిగమశర్మభార్య పసిమిపసిడి వీవన విసరినట్లుకలదు. పారిజాతా పహరణములో కోపనయగు సత్యను అనునయించుటలో శ్రీకృష్ణుడు చెలికత్తె చేతినుండి తాళవృంతము పుచ్చుకొని తానే విసరును. ఇదియొకవిధమైన ఆప్యాయతతో కూడిన సేవ.

జానపదకవి యొకడు సీత, సీతతోబుట్టువలు శాంతకు వీవనవేయు ఘట్టము నొకదానిని కల్పించుకొని వనవాసానం తరము అయోధ్యలో జరిగిన విందువినోదములను వివరించును.

ముందు మగవారి పంక్తి లేచును. ఆమీద ఆడువారి పంక్తి. విందుకు ఆహ్వానితులైన వారిని కవి గడుసుతనముగ చెప్పును. ఎవరెవరు ఎక్కడ కూర్చుండినది చెప్పును. ఆంజ నేయులు రాముడు ఇచ్చిన కబళము పట్టుకొని, అన్నపు పళ్ళెము పట్టుకొని అవిసిచెట్టు ఎక్కుట, భోజనవేళలోపుట్టిన ఇతర పరి హాసములు వర్ణితములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ఆంధ్ర గృహములలో వివాహాదిశుభ కార్యములప్పుడు జరుగు సంతర్పణసమయసన్నాహ సౌందర్యమంతయు ఈ పాటలో కనిపించును. వంటకములన్నియు తెనుగునాటివి.

భోగాలవారి నాట్యముతో పాట ప్రారంభమగును. తరువాత జలకములు. ఆమీాదవిందు బ్రహ్మ, ఇంద్రుడు, జనకుడు, వశిష్ఠుడు, ఋష్యశృంగుడు, సుగ్రీవుడు మున్నగువారు ఎందఱెందరో వచ్చినారు.

పంక్తులు తీరినవి. వడ్డన ప్రారంభమైనది, ప్రథమముగ పాయసాన్నములు, రకరకముల పాయసములు, సిరిసేవ పాయసము, సజ్జపాయసము మున్నగునవి. పరిమళబియ్యముతో వండిన అన్నము రాజాన్నము, కాకరకాయతో గారవడియము, పనసకాయ పాకపుకూర, అచ్చంగ కాచిన ఆవునెయ్యి. ఇంకను ఎన్నియో !

వడ్డనపూర్తియైన తరువాత భరతుడు ఆపోశనమిచ్చును. మాతోబాటు నీవును పదునాలుగేడులుగా తిండితిన్నగ తినక యేయుంటివి కావున భోజనమునకు కూర్చుండుమని రాముడు భరతుని బలవంతముచేయును. భరతుడు కూర్చుండును. శత్రుఘ్నుడు, కౌసల్య, సుమిత్ర, కైక వడ్డన నందుకొందురు. అరటిపండ్లు, పనసతొనలు వడ్డనకు రాగా రాముడు, బావ ఋష్యశృంగునికి "అడవిలోకాచిన ఆములగపండ్లను" తెమ్మని పరియాచకమాడును. ఆంజనేయుని పిలిచి "ఇట్లు ఈరాజ్యమేలుట నీకతమ్మునకదా" అనును. అందుమీాద ఆంజనేయులు –

"మెడబలిమి తలప కొమ్మలవాడికాక
సీతేశ్వర ! మాకు యెక్కడిది బలిమి
మీరుకలుగగ మాకు సకలకార్యములు"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుచు అన్నపు పళ్ళెముతో అవిసె చెట్టుకున్నను.

మగవారివిందు ఈవిధముగా ముగియగా ఆడువారివిందు ఆరంభమగును. ఈపాటలోని రసకందాయపుపట్టు ప్రారంభమగును.

పార్వతి, సరస్వతి, అరుంధతి, దేవకన్యలు, ఋషిపత్నులు చంద్రునిభార్య రోహిణి, సూర్యుని దేవేరి ఉష మున్నగువారు ఎందఱెందఱో వచ్చిరి. అందఱికిని కనకపీఠములు. శాంతను రత్నపీఠమున కూర్చుండ చేసి సిత ముత్యాలగద్దెపై కూర్చుండెను. మాళవి, ఊర్మిళ, శ్రుతకీర్తి సీతపంక్తికి వచ్చిరి. తల్లులు, చుట్టాలు తదితరులు సీతకి, శాంతకి ఇరుప్రక్కల కూర్చుండిరి.

" బంగారు చెంబులలో గంగాజలములు
అప్పడమ్ములు వడియమ్ములు మంచి
ఒప్పయిన వరుగులతో ఊరుబిండీ
పాలతిమ్మనమ్ములే బూరగుమ్మళ్ళ
కీలుకుడకలనేయి మీగడాపెరుగు
పాలిండ్లుగదల వడ్డింతురంగనలూ "

భోజనసమయములో శాంతవచ్చిన ముత్తయిదువులతో

'రాముపట్నము నిమిత్యార్థ భావమున
చూడగలిగెను సుదతులారా! మిమ్మనెను'

అపుడు గిరిజ అందుకొనినది. "శాంతమ్మగారూ! మీమూలమున ఋష్యశృంగులవారు వచ్చినారు. వారి రాకమూలముగ రాముడు పుట్టినాడు దీనికంతకును మూలకారణముమీరే" అనినది.

శాంతకు మొలకనవ్వు వచ్చినది. గుసుగుసనముగా ఆసరోమ్మక్కలనుండి విడివడుచుకుగాను ఊర్మిళతో సరసముననకు దిగినది. 'ఊర్మిళా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సంతుష్టిగా కుడిచి సరయునది నీళ్ల
వాంఛతో తాగవే వచ్చెలక్ష్మణుడు
నిర్విచారము నిద్రలేదు ఈరాత్రి
సంసమాడవలె సౌమిత్రితోను"

అని శాంత నర్మగర్భముగ పలికినది. నవ్వి ఊర్మిళ ఊరుకున్నది. ఆమె తరపున వకాలతుపుచ్చుకొని సీత వదినతో 'సతులరూ పెఱుగని సత్యకాలపు మనిషి మాఅన్న ఋష్యశృంగుడు ఆయనను మోహపెట్టిన ముగ్ధరాలవు నీవు. ఈవిషయములో నీబుద్ధితపవాతది మరదళ్లబుద్ధి' అనుచు శ్రుతకీర్తి చేయి ఊత గొని భోజనమైలేచి చేయికడుగుకొనినది. ఆమెతో బాటు అతివ లందఱు ఆరగించిలేచి హస్తములు కడిగినారు.

భవనములో పఱచిన రత్నకంబళముమీద పేరంటాండ్రు కూర్చుండిరి. శాంత సురపుష్పములు తెచ్చి సుదతులకంద ఱకు కురులతుఱిమినది. ఊర్మిళ కస్తూరికలిపిన చుక్కబొట్టులు పెట్టెన. భరతుని భార్య ఉవిదలందఱకు గంధమలందినది.

ఈ సందడిలో సురరాజుసతి సీతకు ఆలపుతీరగ సురటి వేయప్రారంభించినది. సీత ఆసురటి తీసికొని సురరాజు సతికి కర్పూరపు విడెమిచ్చినది. తాను తీసికొనిన సురటిని శ్రుతకీర్తి కిచ్చి శాంతకు విసరుమని చెప్పినది. శాంతకును, సీతకును గాలి సోకునట్లు శ్రుతకీర్తి సురటి వేయుచున్నది. మాళవి సీతపాద ములు ఒత్తుచున్నది. ఊర్మిళ తమలపాకులు మణచి యిచ్చు చున్నది.

'కొలువిచ్చేటి సుతులు కొలిచేటి సతులు
సరసమాడేటిసతులు సౌభాగ్యవతులు
కొమ్మలు తురిమినా కొప్పులలోను
విరులు వికసించిన పరిమళముతావి"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీత అంతఃపురము ఎంతయు వింతమై యొప్పినది! రాముని పట్టపుకోలువుతో దానిని జతపరుచుచునే జానపదకవి వేదాంత భేరి చిన్నగ మోగించినాడు.

"కుప్పలుగ రాక్షసాకప్పలను మ్రింగి
ఒప్పుచున్నా కాలసర్పమ్ము వలెను
రాముడనే మంత్రివేదికి చిక్కి భమిడి
మేననెడి పెట్టెలో మెలగుచూనుండె"

జానపదకవికి సీతకోలువు వేదాంతధోరణి కలగజేయగా దశరథుని ఇల్లాండ్రకు మాత్రము కడు వేడుక కలిగించినది.

సీతకోలువున్న వేడుక ముందు సుమిత్రతకళ్ళపడినది. ఆమె ఆనందము పట్టలేక కౌసల్యను పిలిచిచూపించినది.

"శాంతకూతురుగాను, సీతకోడలుగా
నోచిన నోములన్ని సఫలమాయె"

నని కౌసల్యను కొనియాడినది. సుమిత్ర సౌహృదయమును కౌసల్య యిట్టె గ్రహించినది.

"చల్లని చూపుల సౌమిత్రిగన్న
చెల్లెల నినుబోలగలరె? చెల్లెలు"

అని ఉప్పొంగినది. స్థితిచూచి కైక పశ్చాత్తాపముతో కుమిలినది. ఆ తల్లులు ముగ్గురు శత్రుఘ్నుని పంక్తిని భోజనములు చేసిరి.

ఆమీద రాముడు ఋష్యశృంగునితో వేళకోళములాడుట ప్రస్తావితము. రాముడు ఋష్యశృంగుని కొమ్మును పురస్కరించుకొని అతనిని సాదెద్దు అనును. ఆసాదెద్దు సీత అగ్నిపరీక్ష మనసులోనుంచుకొని రాముని నరపశువు అనును. అంతతో నాగక రాముని కర్రెద్దుఅని, భరతుని బర్రెద్దని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌమిత్రిని వాడెద్దని; ముద్దు శత్రుఘ్నుడు ఎద్దులకు తమ్ముడని పరియాచకమాడును.

రాముడు నవ్వి ఊరుకొనెను. రాముడు నవ్వగా లక్ష్మణుడు నవ్వెను. భరతుడు నవ్వగా ప్రజలందరు నవ్వినారు.

ఆ ఆనందమును పాఠకులును పంచుకొనుచున్నారు. ఈ పాటలోనున్న వ్యక్తులు రామాయణములోనివారే. కాని వాతావరణమంతయు తెలుగుల యిండ్లలోనిది. వంటకములు, వడ్డనపద్ధతి, పేరంటము తీరు, ఆడబడుచు పెత్తనము, వదినె మరదళ్ల సరసము, బావమరదుల పరియాచకములు.

అన్నిట ఆంధ్రగృహసంప్రదాయము ప్రతిబింబించినది.

సీతాదేవి వేవిళ్లు

ఆంధ్రస్త్రీలు అతి ఆప్యాయముగా పాడుకొను రామాయణపు పాటలలో సీతవేవిళ్లు అను రెండుపాటలున్నవి. 'సీత సురటి' సమీక్షకు పూర్వము సమీక్షించిన పాటలు సీతక్రొత్తగా కాపురమునకు వచ్చినప్పటివి, వనవాసకాలము నాటివి. సురటితోబాటు ఈవేవిళ్ల పాటలు ఆమె ఉత్తర జీవితమునకు సంబంధించినవి.

ఇందలి ఒకపాట అతి సాధారణముగనున్నది.

గర్భిణీ స్త్రీలకు వేవిళ్ళుసామాన్యము. కాన ఆసమయమున వారెంతట అసామాన్యమగు వస్తువును వేడినను తెచ్చి యిచ్చుట ఆచారము. సీతయెడల రామునకు గల ప్రేమను వివరించుటకు జానపదకవులు సీత అపురూపమగు వస్తువుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడిగినదనియు, రాముడు వానినవలీలగా తీర్చినాడనియు వర్ణించిరి.

సీతకు లోకమునగల ఆవుజున్ను, గేదెజున్నులుగాక పులిజున్ను మనసైనది.

" పుట్టమీదడొన్నాగ్గి పులినిపడగొట్టి
మోదుగాకులు తెచ్చి దొన్నెలుకుట్టి
దొన్నెలో ఆపాలు పితికె రామన్న
ఏరుపిడకలు తెచ్చి దాయలువేసి
ఎండలో పులిజున్ను వండెరామన్న
వండిన ఆజున్ను పళ్ళెన బెట్టి
పుచ్చుకో పులిజున్ను పుచ్చుకోమనెను "

ఆవెనుక ఆమె " నట్టేటి నడుమనడుగడ్డలోను ఉసుకు మానుల జుంటి తేనెమనసాయె " ననినది. రాముడక్లే తెచ్చియిచ్చినాడు. ఈ వింత కోరికలు వినిన కౌసల్య - దోర చింతకాయ, దొగ్గలికూర, పుల్లచల్ల, మామిడిపండు, కోరితిమి మేము.

" ఈసీత బూసట్లు మేమెఱుగమమ్మ
పులిజున్ను మనసౌట బుద్దెరుగమమ్మ
జుంటితేనె మనసౌట జూడలేదమ్మ "

అని విస్తుబోయినది.

ఇక రెండవపాట ఇంపుసెంపార నొప్పుచున్నది.

పాట ప్రారంభమున సీతాదేవి వాయినీళ్ళు ఎక్కువకాగా ఓకిరింతలతో పొడగట్టును.

' తలవాల్చి కుడిచెయ్యి తలకిందనుంచి
పాన్పుమీద పవళించె పద్మాయతాక్షి '

గర్భవతియైన ఆమెకు మధురమైన మామిడిపళ్ళు, పుల్లనైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చింతచిగురు మున్నగు వానిమీదికి మనసుపోయినది. వాంఛలు ఈతీరుననుండగా నామె మిక్కిలి చిక్కిపోయినది. పట్టెడ, వడ్డాణము, బాజుబందులు మున్నగు ఆభరణములు బాగుగ సడిలిపోయినవి.

ఆస్థితిలో రాముడు ఆమెవద్దకు వచ్చినాడు. పరికించి ఆమెనుచూచినాడు. ఆమెస్థితికి నతనికి "రణభీతి' కలిగినది. రణభీతి యనగా యుద్ధభయమనిగదా "ముక్కశ్చముక్కకు" అర్థము. కాని యాఅర్థము ఇచ్చట పొసగదు. అతివేగమునకు ఈనాడు వాడుకలో 'యమస్పీడు' అనుటకద్దు. ఇక్కడ యమశబ్దమునకు అర్థము పెద్దయని. అట్లే "రణభీతి" అనుచోట రణ శబ్దమునకు అర్థము గొప్పయని చెప్పుకొనవలెను. గొప్ప భయముతో ఆతడు సీతను ఈవిధముగా అడిగినాడు.

"కారడవి తిరిగావు కష్టపడ్డావు
ఆనాడు ఈరీతి వడిలుండలేదు
ఎండలోనేయెండి వాననేతడిసి
ఆనాడు యీరీతి వడిలుండలేదు
పండుటాకులవలె పాలివున్నావు
పారుటాకులవలె పవ్వళించావు
ఏమేమి జనకసుత ! నీవున్నవిధము ?"

సీత యేమని చెప్పును ? రామునికి యే మి యు తోచినదికాదు.

"ఈవిధము లక్ష్మన్నకెరిగింపవలెను" అనుకొనినాడు. మామూలుగా నుండిన లక్ష్మణునికై కబురుపెట్టియుండును. ఇప్పుడు ఆతురతతోనున్నాడు. కాగా రాముడే రామానుజునికై వెడలినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

''అన్న ! మీవదినెంతో వడిలియున్నది
నాచేతిదొక్కటి మిద్దెటుంగరము
ము నిచేత దొడగొచ్చు శ్రీలక్ష్మన్న! "

అని చెప్పినాడు.

లక్ష్మణమూర్తికి విషయమంతయు నవగాహనమయినది. ఆయింతి యంతర్వత్నియని యతడు గ్రహించినాడు. అయినను అవిషయము నతడు వెంటనే రామునకు చెప్పడు. తానుపోయి చూచివచ్చెదనని బయలుదేరి వెళ్లినాడు. వచ్చిన మరిదికి మర్యాదలు చేసినది ఆమె.

" అమ్మ ! మేము పోతాము ఆజ్ఞయివ్వండి " అని యర్థించినాడు.

భర్త వచ్చితనస్థితినిచూచి లక్ష్మణమూర్తికి చెప్పెదన నుచు పోయియున్నాడు. అన్న ! రణభీతినితగ్గించ గలవాడు తమ్ముడు లక్ష్మణుడే. కాగా ఆమె "వేగిరం మీా అన్నకడకు పొండయ్యా !" అన్నది.

లక్ష్మణుడు వేగిరమే అన్నవద్దకు వెళ్లినాడు. సీత గర్భిణి యని యతడు నేరుగా రామునకు చెప్పలేదు. ఆశుభవార్త నిట్లు శుచిప్రాపకముగ, నాగరికముగ నతడు చెప్పినాడు.

''మీకంటె ఘనులు పుట్టనున్నారు
మీరేలురాజ్యంబు లేలనున్నారు
మీ మొక్క సింహాసనమెక్కనున్నారు
మీచేతి ఆయుధం పట్టనున్నారు"

నాగరికముగ తమ్ముడు చెప్పిన నయవార్త వినిన రామునకు నక్షత్రపర్యంతము నడిచినంతగా ఆనందము పుట్టినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది సీత లేతగర్భిణిగానున్నప్పటి ముచ్చట. ఆపాట యందే ముదురు గర్భిణిముచ్చటకూడ చెప్పబడినది. ఉన్నట్టుండి యొకనాడు,

''పాదాల చప్పుడు పణతి వినకుండ
పాన్పుమీది కొచ్చిరి పద్మనాభులు''

చప్పుడుకాకుండ రామచంద్రుడు వచ్చినాడు. అప్పుడు సీత దాసీలతో సొగటాలాట ఆడుచున్నది.

అదాటుగావచ్చిన రాముని చూచి
కూర్చున్నదాసీలు నిల్చుండిరంతా

అప్పుడు సమయోచితముగ రాముడు

''అడఃలె ఓడఃలె గెః లె గాని
ఆటపిడివిమీరు లేవపనిలేదు''

అనినాడు. అప్పుడు దాసీలందరు చిరునవ్వునవ్వినాడు. విడి మనుష్యులుకాన దాసీలు చటుక్కున లేచినారు.

సీత నిండుగర్భిణి. ఆబరువుమనిషి దాసీలవలె చటాలున లేచి నిలబడలేకపోయినది. నెమ్మదిగా

''ఉత్తరం దక్షిణం చూచెనాదేవి
తూరుపూ పడమరా చూచెనాదేవి
అదేటిసొగటాలు అటుపొంవేసి
పాన్పుమీదికొచ్చెనూ పద్మాయతాక్షి !''

సద్దుకాకుండ చల్లగవచ్చి చమత్కారము నెఱపిన రఘురాముడు మఱెంత ప్రాకృత పురుషుడై

''నీసుతలు నీవూను పైనపవ్వళిస్తే
పాదాలకిందనే నేపవ్వళిస్తు''

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనినాడు.

ఏకాంత సేవాచతురయగు సీత వెంటనే

'రాజాధిరాజులకు విన్నపమయ్యా!
రాజు అల్లుళ్ళకు విన్నపమయ్యా
ఆమాటమీరేం ఆజ్ఞచేశాడు?
మామీద దయవుంచి మమ్మురక్షించు
దండంబు దండంబు మీకు రఘురామ!

సాధ్వియగు సీత స్తవనీయమగు సాధువచనము పలికినది. రాముడు రాజాధి రాజగుట, రాజు లల్లుడగుట జ్ఞప్తికి ఎలయించినది.

సగరచక్రవర్తి సంతతివాడు రాముడు. తాను నిమి చక్రవర్తి సంతతికి చెందినది. కావుననే ఆపతిభక్తిపరాయణు రాలు చల్లగ, మెల్లగ అట్టిమాటలు మీారు సెలవీయ చెల్ల దన్నది. తనకు కావలసినది యతని కృపయన్నది.

రామాయణపు పాటలలో సీతాదేవి వేవిళ్లు అనియున్నట్లే భాగవతపు పాటలలో రుక్మిణిదేవి వేవిళ్లు అనినొకపాట గలదు. నామసాదృశ్యమునుబట్టి సజాతీయ మనుకొననగు రుక్మిణీదేవి వేవిళ్ళు ఈపాటధోరణికి భిన్నముగనున్నది. ఆ పాటలో పురుషపాత్రల ప్రవేశములేనేలేదు. గౌరి, సరస్వతి అరుంధతి మున్నగువారు వేవిళ్లుతలుచైన రుక్మిణీదేవి వాచవి కోసము నువ్వుపొడము - పుల్లని పెరుగుపోసి పొంగి పొడుము వేసి కలిపిన చారలేని బియ్యపుటన్నము-నిమ్మపండ్ల రసము, ఇంగువవేసి కలిపినచద్ది-తెచ్చెదరు. పాట్టలో బుర్రిగాని ప్రస్తావన చేసెదరు. చలికుట్టు, పులికుట్టు జాగ్రత్తలు తీసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొందురు. ఇంతలో పురుడు వచ్చును. పుట్టినవానికి పేరు పెట్టు ప్రియత్నములు. కందర్పుడనిన కాని పనులు చేయునట. మన్మథుడనిన మగువలకోర్వనట. ఇట్టిపేరు పేచీ ప్రస్తావనతో పాట ముగియును.

పదునాలుగు సంవత్సరములు వనవాసాయాసక్లేశము లనుభవించిన సీత పట్ట మహిషియైనను ఆమె వేవిళ్ళపాటలో ఆకుల, పండ్ల ప్రస్తావన మెందుకొని యుండునట్లుగా చెప్పిన జానపదకవి జాగరూకత, ఉచితజ్ఞత మెచ్చదగియున్నది. పాటలోని

" ఉత్తరం దక్షిణంచూచెనాదేవి
తూరుపు పడమర చూచెనాదేవి "

అనుమాటలు చదువునపుడు

ప్రాచ్యదిశా :
కాలాయనమో ...
... ...
దక్షిణాయ దిశాహః
ప్రతీచ్య దిశాహః
ఉదీచ్య దిశాహః
... ...

అను అథర్వణ వేదోక్తి స్మృతి పథమున తట్టితీరును.

' సృష్టంత ఏలేటి శ్రీరామచంద్రులూ '

అను చరణముతో ఈట ప్రారంభమగుచున్నది. "సృష్టంత ఏలేటి శ్రీరామ చంద్రుడు" సుతుల కోసము ప్రకృతి పురుషుడై ఎంతటి తహతహ కనపఱచినాడో !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్టి తహతహ లేనిచో జగదవిచ్ఛిన్నత చెడును గదా!

సీతపరమైన ఈపాటలుకాక లంకాయాగము, గుహ భరతుల అగ్నిప్రవేశము మున్నగు కొన్నిపాటలు ఈకథాఘట్టముల శీర్షికలలో తడవ తగినవే. కాని వానిలోని విషయములు పెక్కు పాత్రపోషణ శీర్షికలో ఆయాపాత్రల వివరణమున ప్రస్తావితమైనవి. కాగా వానిని గురించి విపుల విమర్శ ప్రత్యేకము చేయుటలేదు. కాని లంకాయాగములోని కొన్ని విచిత్ర సన్నివేశములు వివరింపదగియున్నవి.

లంకాయాగము

లంకాయాగమను పేరుగల ఈగేయమున శ్రీరామాదులు అరణ్యవాసమున కేగుటాదిగా రావణసంహారాంతము వరకుగల కథాభాగముకలదు. ఇందు వాల్మీకి రామాయణకథా రీతికి భిన్నమైన కథారీతి అధికముగాగలదు.

శ్రీరామునితో వెంటవత్తుననిన లక్ష్మణుని జూచి రాముడు "సీతల్లితో చెప్పిరమ్మా" అనిచెప్పెను. తల్లితో చెప్పి అనుజ్ఞనందివచ్చిన తమ్మునితో "ఒప్పగా నీభార్య ఊర్మిళాతో బోయి వొకమాటచెప్పిరమ్మా" అని పలికినాడు. ఈభావము మెచ్చతగినది. లక్ష్మణుడు ఊర్మిళనగరికి వచ్చుసరికి ఆమె జాలరిగుంటలో జలకమ్ములాడుచున్నది. పతికి ఎదురువచ్చినది. విషయమెఱిగించినాడు లక్ష్మణుడు. తానును వెంటవత్తునన్నది. "బావ నడచినమార్గాన నడువతగదందురూ" అనుచు "పచ్చని పోకలూ పండు తెల్లాకులూ గాలించినా సున్నమూ పట్టుమని ఊర్మిళదోసిటబోసెనూ ఏడుగిరులే వ్రాసెనూ".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఊర్మిళ వారు వచ్చునంతవరకు ఒకవ్రతము పట్టినది. నిద్రాహారములుమాని పాన్పుపై పవళించినది. ప్రాణమై యున్నదట.

సీతాలక్ష్మణులతోగూడి రాముడు అరణ్యమున కేగినాడు. అరణ్యమున సీత ఒంటిగా ఎంతకాలమిట్లు, చెలికత్తెలను తెమ్మన్నది. కారడవిలో చెలికత్తెలనెట్లు తేగలను. ఇది అయోధ్య అనుకొంటివా ! అని సమాధానమీయగా-సీత మీరు తేలేక పోయినచో మాతంౕడి సముద్రుడు కలడు. 'చిన్ననాడాడినా పగడశాలలున్నవని తెప్పించమనిపలికెను'. రాముడు కాకులను పిలిపించి కమ్మలు వ్రాయించి కాకి కాలునకు కట్టెను. ఆకాకి సముద్రునియొద్దకేగి పగడాలశీల తెచ్చినది. సీతారాములు ఆనందముతో దానితో నాడుకొనుచుండిరి. తాము నిలుచున్న చోటికి, కూర్చున్నచోటికి 'హాజరు' కావలసినదని ఆజ్ఞాపించిరి. పగడాలశీల స్వరూపమెట్టిదో తెలియరాకున్నది.

లక్ష్మణుడు కందమూల ఫలములను తెచ్చి సీతారాముల కర్పించగా వారు ఒక్క ఫలమైన లక్ష్మణునకిచ్చెడివారు కాదట.

ఒకనాడు లక్ష్మణుడు చుప్పనాతికుమారుని పొద అని మెంచి కత్తి పదును చూచుకొనుటకు తెగవేసినాడు. ఈ విషయము రంగనాథరామాయణము ననుసరించియున్నది.

శ్రీరాముడు మాయామృగము వెంట నేగుచు 'అసుర మృగమది అరిచితే నీవురావద్దని పలికెను'. ఆమృగము అరచును, అనువిషయము రామునకు ముందే తెలిసియున్నట్లు జానపదకవి వర్ణనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతాదేవిని రావణుడు అపహరించుకొనిపోవుటకు పేద బ్రాహ్మణునివలె వచ్చెను.

రావణుడపహరించుకొని పోవుచుండగా సీత 'మున్నాటరువది నోములు నోచితి, విష్ణుకాంతానోచితి, సంధ్యల వెన్నెలా జ్యోతిగావించుకొనివడిగట్టుచూ నోచితీ' నని విలపించును. ఈభావనపూర్తిగ ఆంధ్రజానపదకవులదిమాత్రమే కాగలదు. ఏనోముఫలమోయని విలపించినసీత తెలుగింటి ముత్తైదువ.

జటాయువు ఈగేయమున "వైనతేయుడని" పేర్కొనబడెను. రావణునితో పోరి కొనఊపిరితోనున్న ఆపక్షిని సీతదీవించినదట.

> "బొందిలో ప్రాణాలుపోకుండవుండుమని జానకీదీవించెనూ
> శ్రీరామచంద్రులకు వేగమే చెప్పుమని జానకీతాఁబలికెనూ"

విభీషణు పుత్రితో సీత తనదుఃఖగాధను వివరించుట-అప్పట్టున సీత తాను "వంటిభూషణాలు సుగ్రీవుపర్వతాన వేసివచ్చితిని, శ్రీరామలక్ష్మణులకిచ్చునో ఇవ్వడో ఆకబురు తెలియదాయె, జటాయువునకు ప్రాణాలునిలిపి తావచ్చితిని ఆకబురు తెలియదాయె" అనిచెప్పుకొనును. సీతకు సుగ్రీవుని పేరు తెలిసినటుల శిష్టవాఙ్మయమున కానరాదు. ఇందు తెలిసినట్లు వర్ణితమైనది.

ఆంజనేయుడు సీతను ఆ వనములోని పండొక్కటి తీసికొన ఆనతీయవేడును. అవన్నియు విషముష్టిపండ్లు. ఒక్కపండు మాత్రము కోసికొనుము అనినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంజనేయుని తోకకు చీరలు చుట్టి నిప్పంటించుటకు సీతచీర తెండని రావణుడనుటతోడనే తోకను చిన్నదిగా చేసెనట.

"సీతచీరాయని రావణుడు తలచితే చివుకునాతోక ముడిచె"

రావణునకు హితము చెప్పు సందర్భమున విభీషణుడు "సీత బుట్టంగానే లంకచెడుతుందని చిన్ననాడే చెప్పినా" మాట వినలేదా అని ప్రశ్నించును. ఈమాట రామాయణకథ రచనము వెనుకపుట్టినది. రామాయణమునందలి పాత్రలు ఆమాటవినుటకు అస్కారము లేదు. అయ్యు జానపద కవులిట్టి భేదమును పాటింపరు పదునాలుగేండ్లు పానుపుపై పవళించియున్న ఊర్మిళ లక్ష్మణునితో "ఒకడాలికోరిగాదా ఇంద్రునకు ఒడలెల్ల హీనమాయె; అనుమాటతో బాటు "పరసతిన కోరిగాదా రావణుడు మూలముతో హతమాయెను" అనును. పూర్వాపర సందర్భసమాలోచనము జానపదకవులు గమనించి నట్లు లేదు.

లంకాయాగ, లంకాసారథి గేయములలోగల విచిత్రములలో మండోదరి కలయొకటి. ఇది వాల్మీకమున త్రిజట స్వప్నముకాగా జానపదులు ఇట్లుమలచికొనిరి.

శ్రీరామచంద్రుడచ్చట యుద్ధసన్నాహముతో విడియు వేళకు లంకలో మండోదరి కలగనినది. కలగంటినని లేచిన సతితో రావణుడు ఏమికలగంటివి-

"రఘురామ సి బలమువనతునని గంటివా రమణి దక్కాగంటివా
పగరాజులకలలు పగల కలగంటివా పణతి దక్కగంటివా
మాత్స్వవంశము వారు అణగిరనిగంటివా మగువ దక్కాగంటివా
అర్కావంశమువారు అణగిరనిగంటివా అతివ దక్కాగంటివా 7

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ఉత్సాహముతో ప్రశ్నించినాడు. కాని ఆమె కల అది గాదు. " ఇంటికెదురుగ నున్న ఒంటి స్తంభముమేడ కూలె నని, చేతిలోకడియాలు విరిగెనని, ముత్యాలనత్తు మణిగెనని, మంగళసూత్రాలు జారెనని " కలగంటిని. అంతమేకాదు. " నిన్ను జంపివేసి విభీషణునికి పట్టమని కలగంటిని " అని వాపోయినది.

లంకాసారథియను గేయములో మండోదరి సీతను అంతః పురములోనికి రమ్మని రావణుని ఒత్తిడిపై దోసిలొగ్గిప్రార్థించి నట్లునుగలదు.

ఇంద్రజిత్తును సంహరించుటకు "అన్నాహారము నిద్ర" పదునాలుగేండ్లుగా లేని ఆచారవంతుడు కావలయునని విచా రించుచుండగా లక్ష్మణుడు "అన్నాహారము నిద్ర పదునాలు గేండ్లులేని ఆచారవతిని నేను" అని పలికినాడు. రాముడు "అలనాడిచ్చిన యమృతపాణ్ులను తేవోయి లక్ష్మణుడా అని అన్న అనుపగా అట్టె తొడతీసి అమృతపాణులు చూపెను". అప్పుడు రాముడు ఇంద్రజిత్తుతో యుద్ధము చేయుమని లక్ష్మణుని యాజ్ఞాపించెను.

రాముడు రావణునితో యుద్ధము చేయుచుండగా ఎన్ని పర్యాయములు కొట్టినను రావణుని తలమొలచుటగాంచి రాముడు అలసిపోయి విభీషణునితో

"ఏమోయి మీ యన్న కెన్నిమాయలు
గలవో ఎప్పటికి చావలేదు"

అనిప్రశ్నింపగా "ఆదేవతలగొట్టి అమృతంపు బానపుడు తెచ్చుకొని నాభియందు పెట్టుకున్నాడు", అని రహస్యమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పినాడు. ఇచ్చట రాముడట్లు పరిశ్నించుటయు, విభీషణు డిట్లు రహస్యభేదనము చేయుటయు అనుదాత్తముగనున్నవి.

విభీషణుడు అన్నచే తన్నులుతిని తల్లి వద్ద కేగుటాది విషయములు ఇందు రంగనాథరామాయణానుసారులై యున్నవి

కైకసి రాముని గొలువబోదుననిన విభీషణునితో నీవు ఎచ్చటికోపోనేల నీ భాగమునీకు పంచియిప్పించెదను అని ధైర్యముచెప్పినది విభీషణునకు లంకాసారథి అనుగేయములో. ఈగేయమునందే ఇంద్రజిత్తు తనమీద మాయాశక్తిని ప్రయో గించగా విభీషణుడు లక్ష్మణుని మాటుచెందగా ఆశక్తి లక్ష్మ ణునికి దాకి అతడు మూర్ఛిల్లెను. వాల్మీకి చిత్రణమున విభీషణుడిట్టి కుటిలుడుగాడు.

లంకయందలి వృత్తాంతమునెల్ల నొకయాగముగా భావించి జానపద కవులీ గేయమునకు లంకాయాగమని పేరు పెట్టియుందురు.

లంకాసారథి : లంకసారథిగా గలిగి నడిచిన కథగావున లంకాసారథియనియు పేరు పెట్టియుందురు.

Forwarded free of cost and with the
Complements of,
THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA
NEW DELHI

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. పాత్ర చిత్రణము

లక్ష్మణుడు

రామాయణకథలో రాముని పాత్రతో బాటు లక్ష్మణుని పాత్రకుకూడ అధిక ప్రాముఖ్యముగలదు. వాల్మీకి రామాయణ మున అరణ్యవాసమున కేగినది మొదలు లక్ష్మణుని సేవ, పాత్ర ప్రత్యేకము వర్ణింపబడినవి. బాలకాండమున తాటకవధ కేగు సమయము మొదలు రామలక్ష్మణులు జంట బాయకున్నారు.

లక్ష్మణుడు రాముని వెన్నంటి నీడవలె యెట్లు మెలంగె నో వాల్మీకియు వర్ణించెను. లక్ష్మణునిభాతృ సేవాతత్పరతను మరింత రమణీయముగా తీర్చిదిద్దినారు జానపదకవులు.

నిద్రాముద్రితులయిన సీతారాముల పర్ణశాలవాకిట కంటిమీదకు కునుకురానీయక నిలచినాడు లక్ష్మణుడు. ఈ విషయమును ఋషుల ఆశ్రమమను గేయమున-

"శ్రీరాముడు సీతచెలగి నిద్రించ
సర్వభూతంబులు సద్దుగాకుండ
వలెనంచు శాసించి వరలు లక్ష్మణుడు
భాతృభక్తికి నితడు పరమైనవాడు"

అన్నావదినల నిద్రకుభంగముకాకుండ సర్వభూతములను సద్దుసేయకుండుడని శాసించినట్టివాడు లక్ష్మణుడు. కాళిదాసు కుమారసంభవకావ్యమున నందీశ్వరుడు శివునకు తపోభంగము కలుగకుండుటకై సర్వజంతుజాలమును శాసించినట్లు గలదు. భాతృ సేవాతత్పరుడగు లక్ష్మణుడును ఇక్కడ అట్లే చేసినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావుననే జానపదకవి ఆతనిని 'భాతృభక్తికి నితడు పరమైన వాడు' అని ప్రశంసించినాడు.

అరణ్యావాసకాలమున అగ్రిజునకు సర్వకార్యముల తోడునీడై నిలచినాడు లక్ష్మణుడు. రామునకు పొడసూపు సందేహములను తనపరిశీలనాపాటవమున తీర్చుటయు అతని పనిగ జానపదకవుల జతనము.

"లంకాసారథి" అను గేయమున రాముడు వాలిని బాణముతో కొట్టగా అదితిరిగి ఆతని అమ్ములపొదికివచ్చి చేరినదికాదు. కారణమేమా అనిరాముడడుగగా, లక్ష్మణుడు- "రామా ! ఆవాలి మీ పాదములను శరణుజొచ్చినాడు, శరమురానీదు" అని సమాధాన మిచ్చినాడు.

వెంటనే రాముడు "గర్వించి మనశరము రానీకబట్టినా ఘనునిజూతము లక్ష్మణా ! అనగా-లక్ష్మణుడు" అటకుపోతేను వాలి చాలాదూరు అటుపోకతగదు స్వామీ ! " అనెను.

"వాలివధ" ఘట్టము వాల్మీకమున పలువిమర్శలకు గురియైనది. ఇప్పట్టున జానపదకవుల ఈ వ్యాఖ్యఅతిశయ మనోజ్ఞమనిపించక మానదు. జానపద సాహిత్యమున రాముని దృష్టిలో వాలిఘనుడు. ఈ ఘట్టమున లక్ష్మణుని జతనము మెచ్చతగినది. ఇట్లు నిరంతరసేవాప్రవణుడగు లక్ష్మణుడు యుద్ధరంగ మున మూర్ఛిల్లగా రాముడాతనిని తనతొడల మీదికి చేర్చు కొనినాడు. వాల్మీకమున రాముడు-

దేశే దేశే కళత్రాణి దేశే దేశే చ బాంధవా
తం తు దేశం నపశ్యామి యత్రభ్రాతా సహోదరా !

యుద్ధ. 102. 12.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని తమ్ముని కై శోకించినాడు.

ఈశ్లోకభావమునకుతోడు మరికొన్ని నూతన భావములను జోడించిరి జానపదకవులు.

ఎదుటనున్నవారితో తనస్థితిని చెప్పుకొని దుఃఖించుట కష్టములలోనున్న వారికి పరిపాటి ఆరీతినేరాముడు-

"ఉప్పుకోసమువచ్చి సుగ్రీవుడా ! నేనుకర్పూరము గోలుపోతీ
అలికోసమువచ్చి జాంబవంతుడా ! అనుజుణ్ణికోలుపోతీ:
ధరణి సుతకయివచ్చినీలుడా ! నేనిపుడు తమ్ముని గోలుపోతీ
ఏలోకానికి పోతివో తమ్ముడా ! ఆలోకమునకునన్ను
గొంపొమ్ము లక్ష్మణా ! గూడివచ్చితిమి మనము కూడి యుండుట ధర్మము
నినువిడిచి యొక గడియ నిలిచినేనుండలేను నీ వెంట వచ్చెదను
నన్నువిడువాలేక నాతోయడవులకు చనుదెంచినట్టి తండ్రి
అయోధ్య కేనిపుడు నేనొంటిగాబోతేను యా ప్రజలకే మందును"

అని దుఃఖించినాడు.

సంజీవినీస్పర్శతో తెలివివచ్చుట తోడనే లక్ష్మణుడు పలికిన తొలిపలుకులు ఆతనిశీలమును మరింత ప్రకాశవంతము చేయునట్టివిగా నున్నవి జానపదసాహిత్యమున.

''తొలినిద్ర బోతిని యేమి యెరుగక నేను తొడలమీదికి చేరితీ
మీకుభారము మోపి అపరాధినైతిననుచూ''

అన్న తొడమీదికిచేరి ఆతనికి భారము మోపితినేయని, తొలినిద్రబోతిననియు, అపరాధము చేసితిననియు విలవిలలాడినాడు. స్పృహలేనిపట్టునను తాను అన్నకు బరువుకారాదని ఆ తమ్ముని లోతలంపు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri లక్ష్మ
ణునిపాత్రకు ప్రాముఖ్యమును కూర్చుకొనినారు జానపదకవులు, లక్ష్మణదేవరనవ్వు అనుపేర నొకపాటను మధురకావ్యముగా మలచినారు. రాఘవకల్యాణము, ఊర్మిళాదేవి నిద్ర, సీతాదేవి అలుక-ఈశిరిషకల పాటలలో లక్ష్మణునిదే ప్రధానపాత్ర. కుశలవుల కుచ్చెల కథలో లక్ష్మణునిపాత్ర కరుణరసమిశ్రమై కమనీయమైనది.

సీత సౌందర్యమునుగూర్చి వినికాని, చూచికాని రాముడు విల్లువిరచినట్లు వాల్మీకి రామాయణమున లేదు. కొన్ని సంస్కృతనాటకములలో (మహావీరచరిత్ర, ప్రసన్నరాఘవము, బాలరామాయణము, జానకీపరిణయము) శ్రీరాముడు ధనుర్భంగమునకు ముందే సీతనుగాంచినటుల వర్ణింపబడినది. రాఘవకల్యాణమను గేయములో విల్లువిఱచుటకుమున్ను శ్రీరామునకు సీత సౌందర్యమెట్టిదోయను శంక కలిగినది. భోజనమొప్పకున్న రోజంతయు వృథా, ఆలిమొప్పకున్న జన్మమెల్ల వృథాయని తమ్మునిని బిలచి సీతాదేవినిచూచిరమ్మనెను. నడుము సన్నము, కురులనలుపు, గొప్పకన్నులు, చిన్నపాదములు ప్రత్యేకముగ చూడమని రాముడాజ్ఞాపించినాడు. లక్ష్మణుడు అంతఃపురమునకేగి నవరత్నపీఠముపైనున్న సీతాదేవి చిన్న పాదములను, సోమకళనుబోలెడి వానిని మాత్రము చూచి వచ్చినాడు. లక్ష్మణుడంతటి ఉచితజ్ఞుడు. వివాహాత్పూర్వము-కన్యయగు జానకిని సైతమతడు పూర్తిగ చూడలేదు. ఆమె పాదములను మాత్రము చూచినాడు. ఆమె సౌందర్యము హరిహరాదులు కూడ పొగడ అలవికానట్టిది అని నిర్ణయించుకొనినాడు. ఆవిషయమే అన్నతో విన్నవించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాంత కాలివేళనుపట్టి కాపురముఎట్లు చేయునో చెప్ప వచ్చునెవరు సాముద్రికశాస్త్రమర్మజ్ఞులు లక్ష్మణుడిట్టి మర్మజ్ఞుడా? జ్ఞానపద, వాల్మీకి, జైనరామాయణములందు పాత్రల పాదముల ప్రస్తావన పరువముగ చేయబడినది. స్థలాంతరమున సందర్భానుసారముగ ఆ విషయము ప్రస్తరణ మందును. ప్రస్తుతమునకు ప్రకరణమందుకొననగును.

"సీతమ్మవారి అలక" అను గేయమొకటి జానపదుల సుకుమార భావసంపదకు నిదర్శనమైనట్టిది.

గరిడిసాధన చేసివచ్చిన శ్రీరాముని చెమటలార్చలేదని సీతపై శ్రీరాముడు కోపించి పూబంతితో ఆమెను కొట్టగా ఆమె మూర్ఛిల్లినది. మూర్ఛ తెలసి అలగినది. ఆ అలకలో ఆమె పెంపుడు చిలుకనుకూడ దరికిచేరనివ్వలేదు. ఆ చిలుక రాముని యొద్దకేగినది. ఆతడు నాతప్పేమిలేదు పొమ్మనినాడు. అమ్మవారిని, అయ్యగారిని కూర్చుట ఎట్లో వారిఅలక తీర్చుట ఎట్లో ఆచిలుకకు బోధపడినదికాదు. అంతలో లక్ష్మణుడుగుర్తు రాగా వేటకై యేగిన లక్ష్మణుని దారికాచినది చిలుక. లక్ష్మణుని గాంచుటతోడనే చిలుక

"మీ వదిన జానకి మించలకనుండె
మీయన్న రాఘవుడు మించలకనుండె
వారియలకలు దీర్చ నెవ్వారికితగదు
బుద్ధిశాలివినీవు బుద్ధనూహించి
వీరైనతెరగున చాలయోచించి
అలకతీర్పగా దగు"

అని అలకతీర్చవలసినభారము లక్ష్మణునిమీద పెట్టినది. కాని లక్ష్మణుడు వెంటనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వా రాలుమొగుళ్ళకు వాదమైనాదా
ఇరుగుపొరుగువారు యింతులందరును
సీతమ్మ అలకలు తీర్చనేరైరా
నావలనగాదమ్మ నావశముగాదు !"

అని సమాధానమిచ్చినాడు. చిలుక బ్రతిమారినది. నువ్వుకాదనరాదనినది. అయిన నీవుపోయి సీతతో రఘురాము వంట్లోను లఘువు తప్పిందని మాత్రమనుము. సీత నిన్ను బ్రతిమాలుకొనును. సీతను తీసికొని రాముని వద్దకు రమ్ము. నేను రాముని అలకతీర్చి సిద్ధము చేయుదును, అని ఉపాయము చెప్పినాడు. సీత అలకతీరుటకదియే సరియైన మార్గము. ఆ మార్గము తెలిసినది ఒక్క లక్ష్మణునకే.

లక్ష్మణుడు రాముని అలక ఏరీతిగా తీర్చెనో ఇందు వివరింపలేదు.

సీత లక్ష్మణునితోగలసి రాముని చూడవచ్చుసరికి రాముడు లక్ష్మణునితో మాటలాడుచునుండి మగువరాగా తొలగబోయి నాడు. సీత వెంటనే

"నేమూర్ఛపడి మేనునేమెఱుగకుండ
అలసియున్న యుపచారముచేయ
సిగ్గుపడి పలుకాడ చెల్లకనుచచ్చి
పడుకుంటినని తప్పుబట్టగానేమి ?"

అని ప్రశ్నించినది. దానికి సమాధానము లక్ష్మణుడు చెప్పినాడు.

"మాయన్న యుపచారమహిమ నెఱుగవుగా
మాయన్న భూలోక మాంత్రికుండనెను"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాలన్న భూలోకమాంత్రికుడు. ఇచ్చటనుండియే నీకు ఉపచారములు చేసినాడని సమర్థించినాడు. సీత సిగ్గుపడి శిరసు వంచగ, రాముడు చెలగినవ్వినాడు. ఆసతిపతులను చూచి చిలుక కిలకిల నవ్వినది.

ఆనవ్వుతో సీతకు రోషమువచ్చి రామునికి వంట్లో లఘువుతప్పిందని అబద్ధమాడితివా అని గద్దింపబోగా లక్ష్మణుడడ్డుపడి నవ్వులకనినది, మన్నింపుము. నీవు పెంచిన చిలుక నీపక్షమే అనిసద్దిచెప్పినాడు. అంతఃపురములోని ఆలుమగల అలకలు తీర్చుటకుకూడ లక్ష్మణుడే సమర్థుడైనాడు జానపద కవితలో. లక్ష్మణుని పాత్రకుగల ప్రాముఖ్యమిట స్పష్టముగ వెల్లడియగుచున్నది.

సీతారాములయెడల లక్ష్మణునకు భయభక్తులతో బాటు చనువుకూడకలదు.

అరణ్యవాసమునకేగుతఱి లక్ష్మణుడు ముందునడచుచు

“ తలగన్నడాళ్లన్ని తొలగద్రోయుచును
పయిగలడాళ్లని పారద్రొక్కుచును
పద్దరాళ్లనేరి దాగుచేయుచును
పన్నపురాళ్ళను చదునుచేయుచును
లక్ష్మణస్వామి ముందరసాగుచుండి ”

నట్లు ఋషుల ఆశ్రమమును గేయమున వర్ణితము.

ఆగేయముననే మార్గమధ్యమున సీతారామ లక్ష్మణులు నడచుచుండగా ఒకనాడు చీకటి పడబోగా

“ రవిపడువెత్తంగ రమణుడు గూడ
కడువడినడచెను కాంతతోగూడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అడుగడుగునకు సీత యడుగులుగాంచి
లక్ష్మణుడు చాలగవిచారించె,

సీత అడుగులను అడుగడుగునకు కాంచినాడు (అక్షరాలా) లక్ష్మణుడు. ఆ తల్లి పాదములట్లు నొవ్వగా ఆమరది మనసెంత నొచ్చినదో.

లంకాయాగమను గేయములో లక్ష్మణుడు రాముని ఆజ్ఞతో అరణ్యమున కేగుచుంటినని ఊర్మిళతో చెప్పవచ్చి ప్రేమతో "పచ్చనిపోకలూ పండు తెల్లాకులూ గాలించిన సున్నమూ పట్టుమని ఊర్మిళదోసిటబోసెను". అంతేకాదు. ఏడుగిరులు వ్రాసెను. అరణ్యములో సీతను ఒంటరిగా విడిచి వెళ్లునప్పుడు పర్ణశాలకు చుట్టు ఏడుగిరులను గీయుటయేకాదు- తన భార్యనొంటిగా అంతఃపురమున డించి పోవునపుడును ఏడు గిరులం వ్రాసినాడట. అతని జాగ్రత్త అట్టిది. భర్త గీసిన గీటు ఊర్మిళదాటలేదు. మరదిగీసిన బరులు సీతమ్మదాటి నది. దాటినందుకు ఫలమనుభవించినది. "లంకాయాగ మను" గేయములో ఇంద్రజిత్తును చంపుటకు పదునాలుగేండ్లు "ఆహారనిద్రలు" మానిన నియమావతిగావలెననగా లక్ష్మణుడు తాను సంహరింతుననగా రాముడాశ్చర్యపడి నేనిచ్చిన అమృతఫలములు తినలేదా? ఏవని ప్రశ్నింపగా "అట్టె తొడ తీసియో యమృతఫలములూచూపెను" లక్ష్మణుని వ్రతదీక్ష మెచ్చవలసినది.

ఊర్మిళాదేవినిద్ర అను పాటలో లక్ష్మణుని పాత్ర "విద్యుద్దండమునిల్చి పొల్చినగతి" జీవముపోసికొన్నది.

భాతృసేవలో మునిగిన లక్ష్మణునకు ప్రాణపత్ని విష యమే గుర్తునకు రాలేదో లేక రాముని ఆజ్ఞయేకాలేదోగాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరణ్యావాసము పూర్తియై అయోధ్యకు వచ్చిన వెనుకకూడ ఆతడు ఊర్మిళయొద్దకేగినాడుకాదు. శ్రీరామునకును ఆవిషయమంతగా పట్టినట్లులేదు. కాని జానకికి చెల్లెలి విషయము గుర్తు వచ్చినది. తన ప్రభునితో చిన్నమనవి కద్దని పలికి "ముందు మనమడవులకును పోగాను ముద్దు మరదీ వెంటనూ" రాగా ఊర్మిళకూడ పయనమైనది. వద్దని లక్ష్మణుడు మన వెంట వచ్చినాడు. నాటినుండి ఆనాతి శయ్యాపైకనుమూసి యున్నది. ఇకనైన ఆనతి యిచ్చి తమ్ముని ఇందుముఖికడకు పంపుడు అనినది. ఆమాటకు రామునకు ఆశ్చర్యముకలిగినది. వెంటనే లక్ష్మణుని బిలిచి "తడవాయె ఇకనైన ప్రియురాలి దగ్గరకుబోయి సరస సల్లాపములచే దుఃఖోపశ్రమలెల్ల మాన్పు" మనినాడు.

లక్ష్మణుడు వాకిళ్ళు గడచి కేళిగృహముచేరుసరికి ఊర్మిళ అస్తవ్యస్తముగ పవళించియున్నది. కోకసవరించి, చల్లనీతళ్లుపూరించినాడు. నెమ్మదిగ కదలిన ఊర్మిళ ఆపురుషుని గుర్తించలేక పోయినది. "అయ్యమీరెవ్వరయ్యా" అనుచు అంతఃపురమున ప్రవేశించినందుకు అతనిని అడిపోసినది.

లక్ష్మణునికేమియుతోచినదికాదు. రాము తమ్ముండనని యు, సీతమరదిననియు, జనకునల్లుడననియు చెప్పుకొనినాడు. నీపేరు ఊర్మిళకదా ! ఈవిషయమున అబద్ధమాడకుమనెను. చివరకు "కత్తివరతీసి యపుడు లక్ష్మణుడు తావేసుకొందు ననెను" ఆమాటతో ఊర్మిళ దద్దరిల్లి లేచినది. లక్ష్మణునిగాంచి దుఃఖపరవశమైనది. ఆమె నోదార్చుచు లక్ష్మణుడు –

" తరుణీ పదునాలుగేండ్లూ. నినువిడచి ధరియిస్తినే ప్రాణము
ఆహారనిద్రలను మెరుగనే, అతివ నీమీదయాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుణ్యపురుషులస్త్రీలను యెడబాపి, పూర్వజన్మమున మనమూ
ఎన్నెన్ని యుగములైనా ఇదిమనకు, అనుభవించకతీరదు"

పాణిపత్నియగు ఊర్మిళను విడిచి పదునాలుగేండ్లు ప్రాణములు ధరించిన మొండివాడనని లక్ష్మణుడు చిన్నబోయినాడు. ప్రాణములు ధరియించితినేకాని-ఆహారనిద్రలెఱుగను-నీమీద ఆనఅని ఆమెతో పల్కి- ఆమెయెడల తనకుగల అనన్యమైన ప్రేమను వ్యక్తముచేసినాడు. పూర్వజన్మమునందలి పాప మిపుడు అనుభవించవలసివచ్చినదని వివరించినాడు. ఇచట సౌమిత్రికి ఊర్మిళయెడలగల ప్రేమాభిమానములు వ్యక్తము లగుచున్నవి. మాటలచేతనే కాదు చేష్టలచేతను తనప్రేమను వ్యక్తముచేసినాడు లక్ష్మణుడు.

నాటిరాత్రి మల్లెపువ్వులగాలి విసరగా శయ్యపై కూర్చుం డిన సమయమున లక్ష్మణుడు-ఊర్మిళ "కీలుకొప్పమరవిడిచి లక్ష్మణుడు నేర్పుతో జడలల్లెను - బొడ్డుమల్లెలు, జాజులూ జడపైన శృంగారముగజుట్టెను. తనప్రియసతికి కీలుకొప్పు కంటె వాలుజడయే అందమని లక్ష్మణుని భావమై యుండును. కావుననే నేర్పుతో తానే జడలల్లి-జడపైన శృంగారముగ జాజులు బొడ్డుమల్లెలు చుట్టినాడట. తాంబూలములు సేవించుచు ఊర్మిళ-సింహవిక్రములు మీరుండగా సీతెట్లు చెఱబోయెను అని ప్రశ్నించినది. సింహవిక్రముడగు తనపతి యుండగ సీత చెఱబోవుట ఎట్లు ? అది అసంభవమని ఊర్మిళ నమ్మకము. కావుననే ప్రశ్నించినది. సమాధానముగ లక్ష్మణుడు జరిగిన కథనంతయు వివరించినాడు.

'తాబడ్డ క్లేశమ్ములు ఊర్మిళతో తప్పకుండా జెప్పెను. ఆసతిపతుల అన్యోన్యమట్టిది. ఇంతవరకు లక్ష్మణుడు తన క్లేశముల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెవరికిని చెప్పికొనలేదు. అతనికి బాధోపశమనము ఊర్మిళ చెంతనే. కావుననే తప్పకుండా చెప్పినాడు. ఊర్మిళాసౌమిత్రుల ప్రణయకావ్యమిది పలువుర పాశ్చాత్య విమర్శకులచే ఆహా యనిపించినది.

"శ్రీరామపట్టాభిషేకమను గేయములో పట్టాభిషేక సంరంభమునకు మూడు లోకములవారురాగా ఊర్మిళమాత్రము నిద్ర లేవలేదు. ఆవిషయము తెలిసిన రాముడు లక్ష్మణుని పిలిచి "ఊర్మిళకు పతివచ్చినను నిద్రతెలియలేదా" లేపిరమ్మ అనినాడు. సౌమిత్రి సంతోషముతో నేగి ఊర్మిళను మేల్కొలిపి మంగళ స్నానమాచరించి పట్టాభిషేకమును చూడరమ్మని ఊర్మిళతో చెప్పి శీఘ్రముగా మరల కొలువునకు వచ్చినాడు. ఆవచ్చు లక్ష్మణుని ముఖారవిందమునుచూచి హరుడన్నమాటలు ఔచితీశోభితములు.

> "ఇన్నాళ్ల వలెగాదు ఇనకులోత్తముడా,
> సౌమిత్రి చేసేటి సంభ్రమ్ము చూడూ
> సతిలేపుకొనిరాగ సౌమిత్రి ముఖమూ
> పొంగుచూనున్నదీ పుండరీకాక్ష?
> పదునాలుగేండ్ల బడలికలు దీరా
> లక్ష్మన్న ముఖారవిందము చూడా!"

ఈమాటలువిని లక్ష్మణుడు చిరునవ్వు నవ్వినాడు. పదునాలుగేండ్లబడలికలు లక్ష్మణునకు సతిని లేపుటతోడనే తీరినవి. ఊర్మిళయెడల లక్ష్మణునకుగల ప్రగాఢ ప్రణయమున కిది పరమనిదర్శనము.

ఇక లక్ష్మణదేవరనవ్వు.

అయోధ్యకు తిరిగివచ్చిన శ్రీరామునకు పట్టాభిషేకము సంరంభమైయున్నది. పలువురు పట్టాభిషేకము కాంచు వేడుకతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చివిడిసిరి. ఆనాడే రామపట్టాభిషేకము. పండువెన్నెలలో శ్రీరాముడు నిండుకొలువున్న సమయము. విభీషణుడు వీడెము లందించుచుండగ, సుగ్రీవుడు శ్రీరాముని పాదములు వత్తుచుండగ కొలువుకూటము సందడిగానున్న సమయములో శ్రీరాముతమ్మునకు బద్ధకము జనించినది. లక్ష్మణునకు శరీరమున "జాడ్యమైతోచి" నది. "మెలమెల్ల మేలుకుని కునికీ తనలోనతలయూచి తలవంచుకొనెను". తలవంచిన తమ్ముడు అన్నకొలువులో ఆవులించి లేచినవ్వినాడు. కిలకిలమని లక్ష్మణుడు నవ్వుసరికి కలతలు బుట్టెను కపులందఱికి. రాజు ఖిన్నుడాయెను. నిండిన కొలువెల్ల కడుచిన్నబోయినది. అందరి చిత్తమ్ములు పరిపరివిధముల పోయినవి. వారి వారిచిత్తవృత్తములను కవి చమత్కరించినాడు. ఎవరికివారికే తమనుజూచియే లక్ష్మణుడు నవ్వెననుభావము కలిగినది. ముందుగ శంకరునకు

"జాలారివీధులా నీలకన్యకను
జడలెత్తిశిరసునా ధరియిస్తినన్నీ
తలచి లక్ష్మణ నేడుతానవ్వెనన్నీ
శంకరుడు కొలువులో తలవంచుకొనెను"

గంగాదేవి జాలారివీధుల నీలకన్యకయని కవివర్ణన. తరువాత జాంబవంతుడు-

"జాంబవంతుడు తనలోను తలచియిట్లనెను
ఈశ్వరునిపెండ్లికి ఈజగమంతా
పిలువసంపిరితన్ను ప్రేమతోడుతను
గునగున నడువగా కురుచజంఘలనడువ నడుము విరిగె

అది తలచి లక్ష్మణుడు నవ్వెనని జాంబవంతుడు భావించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎల్లకాలము రాజునకు (విష్ణువు) పాన్పుగానుండి పగవానికి (శివునికి) వీడు భక్తుడాయెనని శేషుడు సభలో తలవంచినాడట.

రాళ్లనీళ్లలోపలాముంచి నిండంగ బట్టీ తేలకుండ బట్టి చెప్పకుండెనని నీలుడు సభలో తలవంచినాడు.

సాహసమ్మైన తండ్రి (వాలిని) చంపిన రాజును తలచి వేడుకకూడు కుడిచెవీడనచూ తలచి లక్ష్మణుడు నవ్వెనని అంగదుడు కొలువులో తలవంచినాడు.

తన వెనుక తనఅన్న ఆవాలిజంపి తనవదినను సతిచేసి కొని కానకయున్నాడు కపీంద్రుడనుచు-లక్ష్మణుడు నవ్వెనని సుగ్రీవుడు కొలువులో తలవంచుకొనినాడు.

ఆయువులుదెలిపి యుపాయమమరించి, అక్షౌహిణి బలగములుచంపి లంకకు పట్నపురాజయితినని విభీషణుడు లక్ష్మణుడు తన్నుచూచి నవ్వెనని తలవంచినాడు

పెద్దవాడినెంతయును పేరులకుపెద్ద పడుచువానిచేత (ఇంద్రజిత్తు) పట్టుబడితినని లక్ష్మణుడు నవ్వెనేమోయని హనుమంతుడు కొలువులో తలవంచినాడు.

భరతశత్రుఘ్నులు ధరనెల్లబుచ్చుకొని యిష్టసంపదలతో నుంటిమని తలలువాల్చిరి.

దశకంఠునిచే పట్టుబడ్డ సతినితొడమీద ధరియిస్తినని లక్ష్మణుడు నవ్వెనేమోయని రాఘవులనుకొనిరి.

"రఘురామునిబాసి ప్రాణములు మెట్లుండె మోకోమ లాంగి, ఆడరాని మాటలాడితివనుచు, ఆడువారీమాట నమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాదనుచూ" తలచి లక్ష్మణుడు నవ్వెనని జనకసుత సభలోన శిరసువంచినది.

సతిముఖము చిన్నబోవుటతో శ్రీరామునకు చిన్నతన మనిపించినది. కపులలో కలకలము బుట్టినది. కొలువులో నవ్వుటకు కోపించినాడు రాజు. తల 'తెగవేతు' నని ఖడ్గమెత్తినాడు.

నిరంతర భాతృసేవాపరాయణుడగు లక్ష్మణునిమీందనే శ్రీరామునికింత కోపము వచ్చినది. నిండుకొలువులో నవ్వి నందుకు తల "తెగవేతు" ననినాడు.

వెంటనే పార్వతీపరమేశ్వరులు అడ్డుపడినారు. 'భూమీశ! లక్ష్మన్న బాలుండుగాడా ? ధరణీశ ! తగదయ్యా సౌమిత్రి నరుక" కారణమేమో వివరముగ అడుగరాదా ? ఆ వెనుక శిక్షించరాదా ? అని కోపోపశమనము గావించినారు.

లక్ష్మణుని కారణమడిగినాడు రాముడు. వివరించి చెప్పి నాడు లక్ష్మణుడు.

"ముందు మనమడవులకు పోయున్ననాడు, నేను మీసేవ యందుండగ రెండుజాముళవేళ నిదరియే తెంచినది. వాలేటి అంబులను లక్కబంతులనుకొని వచ్చినది. సతిరూపుతో నేతెంచినది. అతివ ! నీవెవ్వరేయని నేను ప్రశ్నించితిని. తాను నిద్రాదేవిననియు అష్టదిగ్గజములను, ఆదిఋషులను, సప్త సాగ రములను, పారేటినదులను, పక్షిజాతులను, పర్వతములను, వృక్షములను నిద్రకు వశము చేయుచుందును. నరులెవ్వరును ననుగెల్వలేరు. నీవిట్లు మేల్కొనియుండుటకు ఆజ్ఞలేదనినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
నేనప్పుడు ఆమెకు ముమ్మారు ప్రదక్షిణమాచరించి, సాష్టాంగ దండ నమస్కారములుజేసి మాఅన్న రఘుపతికి, మావదినెకు, ఈపర్ణశాలకు నేనుకాపు. కావుననీవు నన్ను ఆవహించుకాలము అయోధ్యలోగల నాభార్యను ఆవహింపుము. అయోధ్యా నగరమునకు కాకుత్థ్సతిలకుడు పట్టాభిషిక్తుడై ననాడు, సేనలు మంత్రులు కొలువై యుండగ నన్ను పొందుమంటిని. ఆనాడు నేనుచెప్పిన రీతిగా-

> ''తప్పక యొక ఘడియ తడబడకుండ
> తను నిద్రపొందుతే నవ్వితిననెను''

ఒక్కఘుడియ తప్పకుండ, తడబడకుండ కొలువుకూట మునగల నను చేరవచ్చుట గాంచి నవ్వితిని. అంతకుమించి కారణము లేదనెను.

తమ్ముని పల్కులు వినుటతోడనే శ్రీరామునకు "అర చేతి కన్నీరు అతిసహస్రమైనదట" తాను కత్తియెత్తిన పాపము పరిహరించు ఉపాయమేమియని రాఘువులు తల్లడపడ జొచ్చెను.

లక్ష్మణుని నవ్వునకు కారణమునువిని శ్రీరాముడు కలతపడియుండవచ్చును. కాని కారణము తెలియకమున్ను సభలోని మహాత్ముల మనస్సులు వారివారి తప్పులను తలంపునకు తెచ్చుకొని తలలు వంచుకొనిరను వర్ణన మహాకవుల భావనకు తట్టనిది. అది నిండుకొలువు. లక్ష్మణుడు-శ్రీరాముని తమ్ముడు-సామాన్యుడా ? శ్రీరాముని జంటబాయని సేవకుడు. ఉన్నటులుండి యేకారణము ఇతరులకు అగుపించని సన్నివేశము లో చిరునవ్వు గారు-కలకల నవ్వినాడు. చిరునవ్వుకూడ చెదరుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
నవ్వునట్టివాడు నిండుసభలో కలకల నవ్వినాడు-పెద్దల మనస్సులలో కలకలము పుట్టుట సహజము. ఆభావము స్వాభావర మ్యము. కావ్యకవులందఱు జేజేలు పట్టవలసిన మహనీయ భావన.

శ్రీరాముని పాపము పరిహారమగుటకు వశిష్ఠుడు లక్ష్మన్నకు నిద్రిపటమమర్చి, పాదములు వత్తుమని పలికెనట. అన్న వదినలకై పదునాల్గు నిండు వత్సరములు కంటిమీద కునుకులేని తమ్మునికి ఒక్కనాడు పాదములొత్తుట తప్పుకాదు. చేయతగిన దని వశిష్ఠుని అభిప్రాయము. పాదములొత్తుటయేకాదు ఊయెలలోపెట్టి ఊచి జోలపాడినను అతమ్ముని ఋణము ఆఅన్నకు తీరునదికాదు.

వెంటనే పాన్పు నేర్పరచి దానిమీద నేత్రావళి పచ్చడము పరచినారు. అచ్చచామంతులు, అభ్యాంగనలు, పొద్దుపోయి పూసిన బొడ్డుమల్లెలు, పందెళ్ల బూసిన పారిజాతములు, ఘడియపోయి పూసిన కనకరత్నములు, కావిళ్ల దెచ్చిన కలవలు, మోపులతెచ్చిన మొగలిపూలు, ఝూమోయి పూసిన జాజిపువ్వులు, ఆమంచిపాన్పున చాలగాపరచిరి. మొగలి పువురేకుల తలగడలుంచిరి. పాన్పు సిద్ధమైనదని రామునకెఱిగించిరి. తమ్మునకు నిద్రించుట కనుజ్ఞయిచ్చినాడు. అంతటి నిద్రమత్తులోకూడ లక్ష్మణుడు అన్నకు ముమ్మారు ప్రదక్షిణముచేసి, సాష్టాంగదండప్రమాణములు చేసినాడు. ఆహా ! ఆతమ్ముని భ్రాతృభక్తి కొలది యిడరానిదికదా !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పాదములపై నున్న తమ్ముణ్ణి మెత్తి అలసితివి నాతండ్రి నిద్రబోవయ్య' అనినాడు. ఇన్నాళ్లకు ఆఅన్నకు తమ్ముడు అలసినాడని గుర్తు వచ్చినది. ఆఅన్న తమ్ముడు-సీతమ్మ మరిది- వద్దనూ నిలుచున్న వదినెకు మ్రొక్కినాడట. లక్ష్మణునివంటి మరదికి నోచి పుట్టిన వదినె అదృష్టమే అదృష్టము.

లక్ష్మణుడు శయ్యా గృహమును చేరినాడు. సభలోని కలకలము, తన భర్త నిద్ర విషయము ఎఱుగని ఊర్మిళ ఆటకలి తలగడిగి, పీతాంబరము గట్టి, నాలుగువేలు చేయు నానుమెడవేసి కైసేసి ఒయ్యారముగ పాన్పువద్ద నిలుచుండె నట. ఊర్మిళ భావము తెలిసి లక్ష్మణుడు ఇంతి నీవు రాను వేళ గాదని నిద్రలో మునిగినాడు.

తమ్ముడు నిద్రించుట ఆ అన్న కెఱుక లేదు కదా! ఏక్షణములో పిలచినను ఓయనుటయేకదా లక్ష్మణుని లక్ష్యము. ఈనాడు ఆ తమ్ముడు ఒక ఘడియ నిద్రించుసరికి జామాయె నని, ఒక జాము నిద్రింప రోజాయెనను భావము కలిగినది అన్నకు. ఇదేమి తమ్ముడు తడవు నిద్రించెనని శ్రీరామునకు తోచినది కాదు. ఒకవేళ నిద్ర మేల్కని 'చేడెతో జలక్రీడ లాడుచున్నాడో, ముద్దియతో ముచ్చటలాడుచున్నాడో,' చూచి రమ్మని హనుమంతునంపినాడు. హనుమంతు డొక్క గెంతులో చూచి ఆ పరిసరములో నెక్కడ చేడెలేదని విన్న వించినాడు. శ్రీరామునకు చేడెలేని తమ్ముని పాన్పు చూడ వలెనను అభిలాష పుట్టినదట. అతడు శత్రుఘ్నుని తోడుకొని 'శీఘ్రాన' వచ్చినాడు. తమ్ముని పాన్పుపై కూర్చొని 'తమ్ముని పాదములు తొడలపై నుంచి దొయ్యన పాదములు వత్తుచున్నాడు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్ష్మణుడు గాఢనిద్రిలో నున్నాడు. మొదటిసారి పత్తుసరికి యేమియు తెలియక యూరకుండెను. రెండవమారు వత్తుసరికి కలగంటిననుకొనినాడు. మూడవమారు వత్తుసరికి కనువిప్పిచూచి కలకాదు నిజమని కడు భీతినొంది ధరణీశుని జూచి కాళ్లపై పడి

'మీ అడుగులొత్తేటి ప్రాయము వాణ్ణి
అహా ! పాప మైన అడుగు మీ అడుగు
ఇలి శిరసునున్నదీ అడుగు మీ అడుగు'

అనుచు వినమ్రుడై నిలచినాడు. నిలచిన తమ్ముని 'కనక సింహాసనమున' కూర్చుండబెట్టి

'తమ్ముడా ! నీవులేని సభ నాకు
చంద్రుడులేని రాత్రియెట్లదట బోలు
తమ్ముడా నీవులేని సభయట్ల బోలు'

అని మొదలిడి దీపమ్ములేని ఇల్లు వలెను, పతిలేని సతిలాగునను, ఉదకమ్ములేని కలశము భంగిని, చిలుకలేని పంజరము వడువున నున్నదనియు – ఇప్పుడు నీవు సభకు ఏతెంచుమనియు చెప్పి, తమ్ముడు తానును సభకు విచ్చేసినారు.

ఆ తరువాత శాంతను పిలువనంపుట పదునాలుగేండ్లకు పూర్వము బాల్యప్రాయమున చూచిన మరదళ్ల రూపులను తిరిగి జూడవలెనను కోర్కెను శ్రీరాముడు వెల్లడించుట, మరదళ్లకు కానరాకుండా వారిని చూడవచ్చునని వశిష్ఠు డంగీకరించుట, సీతాదేవి చెల్లెండ్రకు బోధించుట, శ్రుతకీర్తి ఆగడము, విందుభోజనములు – ఇత్యాది వర్ణనలతో పాట పూర్తియగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమ్ముని నిద్రలేపి రాముడు నభలోనికి తీసికొనిపోవు ఘట్టమువరకు అదియొక నూతన కల్పనము. వినూత్న కావ్యము. మధురభావ భరితము. లక్ష్మణదేవర అట్లు నవ్వుట–ఎంతటి కలకలమునకు దారితీసినదో వర్ణించిన ఆ జానపద కవి భావనకు కవులందరు కైమోడ్చవలసినదే.

ఇక కుశలవుల కుచ్చెలకథలో లక్ష్మణుడు – సీతారాములతో గలిసి సాంగటాలాడుటతో అతని పాత్రకు ప్రవేశము. శాంత రాఘవులొకవంక, సీతాదేవి లక్ష్మణుడు మరియొక వంక, ఆట ఆడుదురు. ఆటలో సీతాదేవి పక్షమే నెగ్గినది. జానకితోబాటు లక్ష్మణుడును నెగ్గినాడు.

ఆట పాటలతో ఆనంద డోలికల తేలియాడుచున్న సీతా రాములను విడదీయుటకు శూర్పణఖ పంతము పట్టినది. రావణుని పటమునకు ప్రాణము పోయించి సీత కాపురము కూలద్రోసినది. సీతకు రావణునిపై మోహము గలదని భావించి శ్రీరాముడు సీతను సంహరించి రమ్మని లక్ష్మణున కాజ్ఞాపించినాడు.

సీతను పరిత్యజించినట్లేగాని ప్రాణములుతీయ సంకల్పించి నట్లు కావ్య వాఙ్మయమున గానరాదు. సీతను అరణ్యమునకు గొనిపోయినది మాత్రము అక్కడ, ఇక్కడ లక్ష్మణుడే. ఈ సారి లక్ష్మణుడు సీతను అడవికి గొనిపోవుచు దారిలో రాయి రప్పలయిన తొలగించని కఠినుడు. సీత మున్ను నాథునితో అరణ్యవాసమున కేగినపుడు

'దోవలో రాళ్లు తొలగద్రోయుచు
వలుకంపలు పారగవేయుచును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సన్నపురాణ్లను సరిగవత్తుచు
ఎన్నో విధముల చేసెను యితడు '

ఈనాడు

' పతి నన్నడువుల చంపబంపి కీ
క్లేశపుతోవలు తీసెను ఇతడు
ఎంత నిర్దయుడె యీ లక్ష్మణుడు '

అనుకొనినది. సీతయే నిర్దయుడు అనుకొన్న కాదనగల వారెవరు ?

లక్ష్మణునిపాత్రకీఘట్టము కొంత చిన్నతనము తెచ్చి పెట్టినదనవలసియుండును.

సీతస్థితి యెట్లున్నదోగూడ ఈమరది గమనించుటలేదు. కారణము దుఃఖమో, పరాకో- కవి వ్యక్తపరచలేదు. అదే నడక నడచుచున్న లక్ష్మణుని పిలిచి సీతాదేవి "ఇచ్చట దూరము యికనేనోప" అని చెప్పుకొన్నది. అన్న ఆజ్ఞ ప్రకారము అచ్చటనే సీతను వధింపబూనినాడు లక్ష్మణుడు. ఎత్తిన ఖడ్గము పూలమాల అయినది. అంతలో భూదేవి లక్ష్మణుని నిలదీసినది-జానకి తప్పేమికలదని. ఇట్లు నిలదీసి అడుగవలసినది శ్రీరాముని. లక్ష్మణుడిట సేవకప్రాయుడు. రాజాజ్ఞాపాలకుడు.

భూదేవి యడిగిన ప్రశ్నకు సీతాదేవి సమాధానము చెప్పినది. జరిగినకథ వివరించినది.

లక్ష్మణుడు మారుమాటాడక నిలచినాడు. ఎంతకాలము గడిచినను కత్తి యెత్తు ఆలోచనయే లేకపోయినది. చంపుతలంపే లేనట్లు నిలచినాడు. అట్టి లక్ష్మణునిగాంచి సీత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'లక్ష్మణుడా! నన్ను చంపకపోతే
లక్ష్మణ నీ వెంటానేవెళ్ళివత్తును
ఇద్దరి సందున యుద్ద పెడుదు
అన్నకు ఆనవాలేమని పలికె'

వెంటనే లక్ష్మణుడు తల్లీ!

'వాదికి వదినవు వరసకు తల్లివినీవు
మాకు సెలవిపుడు యియ్యవె అమ్మా'

అని ఆమెయందు తనకు గల మాతృ భావమును వ్యక్తము చేసి సెలవిమ్మని దోసిలొగ్గినాడు. తల్లి యనుటతోడనే సీతకు తాను గర్భవతినని గుర్తు వచ్చినది కాబోలు.

'మీ అన్న రాఘవులకు యేడు నెలల గర్భిణియని చెప్పు
మఱచిపోకుమీ లక్ష్మణ నీవు మాటలుముందరి పుట్టును సుమ్మీ'

గర్భిణి అని చెప్పుట మరచిపోవలదని ఆమె హెచ్చరిక. మరచినచో మాటలు ముందర పుట్టును సుమ్మి' అని అనుభవ సారముతో చెప్పినది. వదిన గర్భవతి అని వినుటతోడనే లక్ష్మణునకు – కన్నుల జలములు గ్రక్కున కురిసినవట. కాని కర్తవ్యము తప్పదు కావున ఆమెకు హారిబుపిపల్లెను యతివకు చెప్పి, పారేటికుందేటిబట్టికొట్టి కత్తికి రక్తము పూసికొని కట్టిన కొంగుముసుగు బెట్టుకొని అయోధ్యలో ప్రవేశించినాడు.

వచ్చిన లక్ష్మణుని చుట్టుముట్టి కౌసల్యాదులు రాముడు వివిధములగు ప్రశ్నల వర్షమును కురిపించిరి. రాముడు చంపి వచ్చితివనిన లక్ష్మణునితో 'నా యుగ్రముకంటె నీకు న్యుగ్రమూ జానకిని తెగటార్చి వచ్చితివా' అని విచారించినాడు. సీతను సంహరించి యేడునాళ్ళయినదని చెప్పగా శ్రీరాముడు దినవారములకు పూనుకొనినాడు. సీత క్లిష్టమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
సన్నబియ్యము, చాయ పప్పులు తెప్పించుమని ప్రత్యేకముగ లక్ష్మణుని కాజ్ఞాపించినాడు. ఇంకను లక్ష్మణుని చేరబిలిచి మునికాంతలపై సీతకు ప్రేమ గావున వారిని తీసికొని రమ్మని లక్ష్మణుని మునిపల్లెకంపినాడు. లక్ష్మణుడు ఉత్సాహముతో మునిపల్లెకు చేరినాడు. సీతయు మరదినిచూచి ఎదురువచ్చినది వచ్చిన వదినకు నమస్కారము చేసి పాదములపై బడినాడు లక్ష్మణుడు.

'పాదములపై మరిదిని యెత్తి
దీర్ఘాయుః ని దీవించె తాను
పుత్ర పౌత్రవంతుడవు గమ్మని
చాల దీవెనలు దీవించినది'

ఆవదినామరదుల అన్యోన్యాదరాభిమానములు జానపములు తీర్చిదిద్దుకొనిరి. చెలికత్తెలనిచ్చి పంపుమని వేడిన మరదిని దినవారములు నాకేనా ? అని అడిగినది సీత. అవుననుటకాతని మనస్సంగీకరించలేదు. కాదు "పీడ పరిహారమని కామేశ్వరీ ముత్తైదువలుగ" పిలుచుచుంటిననినాడు. కాని సీత నాదినవారములకే అని మరల పలికినది. కాదనలేక పోయినాడు లక్ష్మణుడు. ఎదురుగానున్న వదినెతో నీదినవారముల మెల్లనగలడు? పాపము లక్ష్మణుని మనస్సెంతగా చింతిల్లినదో!

మునికాంతలను తోడుకవచ్చినాడు. పిండివంటలు లక్ష్మణుడు దగ్గఱ నిలచి చేయించినాడు. సీతకిష్టమని రాముని పురమాయింపు. లక్ష్మణుని మనస్సు ఆపట్టున నెట్లుండియుండునో

జానకిబుద్ధులు తలచి తలచి శ్రీరాముడు పాదములొత్తుచున్న లక్ష్మణునితో చెప్పుకొనినాడు. శ్రీరామపాదములను భజించు భాగ్యము లక్ష్మణునకు దక్కినది. కాని అన్నవిల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పనము, అసలు విషయము - ఎంత గంభీరుడై నిలచినాడో లక్ష్మ ణుడు. ఏమాత్రము నోరుజారినను కథయేలేదు. అర్థరాత్రి పాదములొత్తుచున్న తమ్మునిజూచి, అంతఃపురములో స్త్రీలను ఓదార్చిరమ్మని పలికినాడు రాఘవుడు.

అంతఃపురమున కేతెంచిన లక్ష్మణునకు ఎదురు నిలచినది ఊర్మిళ. నిలచి ఆమె పలికిన పలుకులకు లక్ష్మణుడేకాదు పాఠకులును ఆశ్చర్యపోవలసినదే. లక్ష్మణుడేమిచేయగలడు ? రామాజ్ఞ శిరసావహించినాడు. అందులకు అలిగిన అర్థాంగి ఆర్భాటము ఎదకదలించురీతిగ నున్నది.

''నీదే అర్కునివంశంబయితే, నీదే క్షత్రియధర్మంబయితే
నీచేతిదిచాపంబయితే, అన్నకు తప్పని తమ్ముండయితే
అక్కనుచంపిన ఆయుధమ్మునా నన్నుజంపుమీ దశరథతనయా''

అర్థాంగి యీతిరుగుబాటును ఆనాథుడుఒక్కమాటలో శాంతింపజేసినాడు.

సీతను చంపలేదనినాడు. అవి దినవారములు కావని నాడు. వాల్మీకి ఆశ్రమముననున్నది సీతోడని పలికి ఆమెను నమ్మించినాడు. ఆమె కానందము అగ్గలమయినది.

ఊర్మిళను వీడ్కొని శాంతవద్దకు వచ్చినాడు లక్ష్మ ణుడు. ఆఅక్కయు-అక్కకు తప్పని తమ్ముడవయితే సీతను చంపినకత్తితో తన్నుచంపమన్నది. అక్కకు కూడ నిజము చెప్పినాడు. తల్లికి తెలియనీయకనినాడు. ఈతడు దాచిన ఈరహస్యము సీత కుశలవులను కనిననాడు భరతుడు గ్రహించి నాడు. లక్ష్మణుడు మాయచేసెనని వచ్చిశాంతతో చెప్పెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కైకకొడుకు సీత తనయులను చూచెనని శాంత భయపడినది. లక్ష్మణునకు చెప్పినది. లక్ష్మణుడు భరతుడు తాను నొకట్టే యని చెప్పి ఆమెకు ధైర్యము కలిగించినాడు.

పురిటిస్నానమునాటికి లక్ష్మణుడు భరతుని తోడ్కొని మునిపల్లెకు వచ్చెను. బాలునిచూచి రూపురేఖలు చూచి సంతసించిరి. వదిననుగాంచి నమస్కరింపగా, దీవించి ఆవదినె-లక్ష్మణునితో హాస్యమాడినది-భరతుని తోడుతీసికొని చంప వస్తివా అని ? ఆమాటకు భరతుడు కన్నీరు నింపినాడు. వదిన చిత్తమెఱిగి సౌమిత్రి చిరునవ్వు నవ్వినాడు. వనములో విందారగించి "పుణ్యాహవాచనపు జలకము బట్టుకుని" అయోధ్యకే తెంచగా రాము డిదియేమని ప్రశ్నించినాడు. గృహములో మైల సోకునేమోయని "పుణ్యాహవాచనపు" జలము తెచ్చితినని సమర్థించినాడు లక్ష్మణుడు.

"కుశలవుల కుచ్చులకథలో లక్ష్మణుని పాత్రయిది. ఇక కుశలవుల యుద్ధమున" అతనిపాత్ర విషయము.

"కుశలవుల యుద్ధము" పాట శ్రీరామునికలతో నారంభమగును. శ్రీరామునకు కలలో సీతాదేవి ఇద్దరు పుత్రులతో కానవచ్చెను. మేము అరణ్యములో పెరుగుచుంటి మని పలికిన బాలకుల పలుకులు విని రాముడు దిగ్గునలేచి లక్ష్మణుని ప్రశ్నించగా కలనిజమగునా ? సీతయేనాడో మరణించినది కదా ! అనినాడు. ఆ కలలోని దోష నివారణకు అశ్వమేధయాగము తలపెట్టి లక్ష్మణునిచే వసిష్ఠుని పిలిపించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యజ్ఞమారంభమయినది. కలవిషయ మెఱిగిన శాంత శిరసంట పిలువ వచ్చిన లక్ష్మణునితో - ఆనాడు

"జానకియేమనియన్నదీయంటే
యేమియెఱుగనని యంటివిగాని
సుఖముగ జానకివున్నది అనుచు
జెప్పితివ లక్ష్మణ ఒక్కనాడయిన
ఆరగించగా హడలుతూవుంటె
అక్కరో వద్దని యంటివ నీవు"

అని శాంత ప్రశ్నించినది. కుశలవకుచ్చల కథలో లక్ష్మణుడు శాంతకు సీత విషయ మెఱిగించినట్లున్నది. ఇందు అందుకు భిన్నముగ నున్నది. భిన్నకర్తృక మగుటచే నిట్లు భావభేదము కలిగినది.

శాంత కోపతీవ్రతకు లక్ష్మణుడు బెదరినాడు. ఇక మారుమాటాడక అన్నయొద్ద కేగి "ఎవరిని పిలచిన వత్తురుగాని అక్కను పిలిచితె రాదనిపలికె". మరి అక్క కూర్పవలసిన పనులు నేడు తమ్ముడే చేయవలసివచ్చినది. గంధమలదుట, మల్లెలు ముడుచుట, పట్టు పీతాంబరము కట్టబెట్టుట లక్ష్మణుడు స్వయముగ చేసినాడు. శ్రీరామునకు స్త్రీలు చేయవలసిన సేవనుకూడ సౌమిత్రి నేర్పుతో చేసినాడు. ఊర్మిళకు నేర్పుతో జడలల్లిన లక్ష్మణుడు కదా !

యజ్ఞమునకు మహర్షులనందర నాహ్వానించినారు. వాల్మీకిమహర్షి శిష్యులతో కుశలవులతో వేంచేసినారు. ఆయజ్ఞశాలలో కొలువైయున్న కోదండరాముని సన్నిధిలో "కుశరాజు రామాయణము చదువ" లవుడు అర్థ ప్రసంగము చేసినాడు". వారి రూపురేఖావిలాసములు జానకిని, జనకుని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌసల్యను, సుమిత్రను, శాంతను, ఊర్మిళను, మాండవిని, శ్రుతకీర్తిని బోలియుంట గాంచి రాముడు వారిపై మోహాకలితుడైనాడు. ఈబాలురు ముని బాలురేనా నిజము తప్పక చెప్పుడని వాల్మీకిని అడిగినాడు. వాల్మీకి ఒక్క-క్షణము గడగడలాడి మా ఆశ్రమమున జనించిరని సమాధానమిచ్చెను. ఆ పట్టున లక్ష్మణుడా సంభాషణ అట్లేసాగిన యేమగునోయని-అన్నను చేరి మెల్లగ ఇట్లు పలికెనట-

"విప్ర బాలురజూచి మోహము
తగదు సుమీ రాఘవ మీకనెను"

దానితో సంభాషణ మార్పు నొందినది. ఇట్లు ఎప్పటి కప్పుడు క్లిష్టమగు సన్నివేశములను చాకచక్యముగా అనుకూలముగా మార్చు నేర్పు ఆ సౌమిత్రికే చెల్లినది.

చింతచే చిన్నవోయిన రామునికి ధైర్యము చెప్పుట లక్ష్మణుని వంతు. యుద్ధరంగమున శత్రుఘ్నుడు మూర్ఛిల్లిన సమయమున శ్రీరాముని మనస్సు హడలినది. కడుపులోపల మంటలు కరకరమనినవి. లక్ష్మణునితో చెప్పుకొనగా - యుద్ధరంగమున శత్రుఘ్నుడుంటచే మీకట్లున్నదంతియే అని సర్ది చెప్పి ధైర్యము కలిగించినాడు.

శత్రుఘ్నుడు, భరతుడు ఇద్దరును యుద్ధరంగమున మూర్ఛిల్లిరి. లక్ష్మణుని యుద్ధసన్నద్ధుడవగుమని శ్రీరాముడు హెచ్చరించినాడు. "వెళ్లర సౌమిత్రి వాదముకి" అనుటతోడనే సౌమిత్రికి గుండెలో రాయి పడినది. తాను యుద్ధము చేయవలసినది సీతా తనయులతోనని ఆతనికి తెలియును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావున కాళ్లు, చేతులాడినవి గావు. అన్నతో ఇట్లని చెప్ప దొడగినాడు.

''పిచ్చిక పిల్లపై బ్రహ్మాస్త్రము లా
పసిబాలలతో కయ్యంబేలా
యెరుగని బాలలా తెలియని శౌర్యము
యెందుకు రాఘవ మనకని పలికె
పిచ్చికలపై చంద్రాస్త్రయుధము
శౌర్యముచూపగ యేంని మనకు''

ఏవిధినైన యుద్ధము తప్పింతమని శతవిధముల ప్రియత్నించినాడు. ఆమాటలకు శ్రీరాముడుగ్రుడై నీవయోధ్యలో నుండుము నేనే పోయి సంహరింతుననినాడు. అన్న యట్లనగ సౌమిత్రికి యిక తప్పినది కాదు. బాలలను చంపుట బ్రహ్మ యజ్ఞమా ? ఒంటిగ నేనే సంహరింతునని సైన్యము నేమియు తోడుగొనక ఒంటరిగా యుద్ధమున కేగినాడు లక్ష్మణుడు.

ఋషిపల్లె ప్రవేశించిన లక్ష్మణునిగాంచి కుశలవులు తమలో ననుకున్న మాటలు లక్ష్మణుని శీలమును వ్యక్తము చేయునట్టివి. పాప పుణ్యముల వాసనలేని పసిబాలుర పలుకులు లక్ష్మణునకు కీర్తి వైభవమును కొనితెచ్చినవి. సౌమిత్రి అన్నకు తప్పని తమ్ముడు, వదినెను గాచిన వీరుడని వారికి తెలియును. వారి మాటలలో కావలెనన్న

''ఇతడురా సౌమిత్రిఅనగాను
యన్నకు తప్పని తమ్ముడు యితడు
సత్యవాక్యములు దప్పనివాడు
అమ్మనునాడు అడవిలో విడిచె
మనలను గాచిన మన్మథుడితడా
రణుడాత్తమా శ్రీలక్ష్మన్నకు
కయ్యము చేతమ అన్నరో అనెను''

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌమిత్రి చేసిన మేలునకు శరణుజొచ్చుటయో ? యాగాశ్వము విడువక యుద్ధము చేయుటయో ఆ అన్నదమ్ము లకు ఆలోచనీయాంశమైనది. ముందు "వారతీసిన కత్తులటు ఉంచి" సౌమిత్రిని చేరవచ్చి పాదములకు నమస్కరించిరి.

నమస్కరించిన పుత్రుల నెత్తి కూరిమితో గూర్చుండ బెట్టుకొని, దీర్ఘాయువులరగుడని దీవించి, మాడపట్టు ఆఘ్రాణించి సౌమిత్రి కన్నుల నీరు నింపెను. అట్టి సౌమిత్రిని బాలకులు 'వరు సతో మమ్ము చూడవచ్చితిరా ? వదినను కొంపోవస్తిరా ? ఏమిపనికై వచ్చితి 'రని ప్రశ్నించిరి.

వారి అమాయకపు మాటలను విని లక్ష్మణుడు దుఃఖ ముతో మేము రాజ్య భోగములనుభవించుచుండగ మీరిట్టి యిడుములు పడుచుంటిరా "మమ్ము గన్న మాతండ్రులారా ! మిమ్ము అడవులాపాలు చేసినాపాపాత్ముండ నేనే సుమ్మీ" అని విచారించి వారల చేరదీసి శ్రీరాములతో కయ్యము వలదని హెచ్చరించినాడు. కాని ఆ బాలకులు హరిని సంహ రించి అయోధ్య యేలుదుము లేదా యుద్ధమున మరణింతు మనిరి. వారి పలుకులు విని లక్ష్మణుడు వీనులను మూసికొని నాడు. తన్ను సంహరింపుడనినాడు. మిమ్ము సంహరించి, అందరిని సంహరించి మేము అయోధ్య నేలుదుమా అని సమాధానప్రశ్నము. ఆ సమయమునకు శ్రీరాముడు లక్ష్మణ సహాయార్థమంపిన సేన కానవచ్చినది. శ్రీరాముని సేన తాను బాలలతో మంతనమాడుట గాంచుట తగదని తొడపయినున్న బాలలను దింపి లక్ష్మణుడు యుద్ధసన్నద్ధుడైనాడు. కాని ఆతడు యుద్ధము చేయగలడా ? ఆతని స్థితిని జానపదకవి వర్ణించినతీరు జనరంజకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఘూరక చూచుచు తానిలుచుండే
తనచే బాణము పట్టగలేదు
తనయులమీదను వెయ్యగలేదు
తగిలేటి పోటుల కోర్వగలేదు
తప్పించుటకు అలసిపోలేదు
అటు ఇటు తిరుగుచు సందడిచేయుచు
ఇదిగో బాణము వేసెదననుచు
నరమర పాంతమ్ముగ వెయ్యగను
గూలెను సౌమిత్రి లవునిచేత
లక్ష్మణుడు గూలిన గూలెను విల్లు"

ఆ బాలకుల రూపురేఖలు గాంచియే మోహపడినాడు రాముడు. బాలకులు సీతా తనయులు, పాలుగారు ప్రాయము లోనివారు. వెడతొక్కు పల్కుల పిన్నలు. వారిని యెత్తి ముద్దాడ గలడు గాని లక్ష్మణుడు బాణము పట్టగలడా! కావుననే వారెన్ని బాణములు ప్రయోగించినను ఉలకక పలుకక స్థిరుడై నిలచినాడు. యుద్ధ సన్నద్ధమే లేకుండిన రాముని సైన్యము అనుమానింతురని "అటు ఇటు తిరిగి సందడి చేయుచు ఇదిగో బాణము వేసెదనని" సందడి చేసినాడు. చివరకు లవునిచేత గూలినాడు. అది లక్ష్మణుని కెంతటి ఆనందము కలిగించినదో వర్ణించుట కవులకు శక్యముకాదు. రాముడు, భరత శత్రుఘ్నులు బాలురెవరో తెలియక, యుద్ధము చేసి మూర్ఛిల్లగా లక్ష్మణుడు యుద్ధము చేయక కూలినాడు. అతనికది బ్రహ్మానంద సబ్రహ్మచారి యగును.

బాలకులు వెంటనే విషయము తల్లి కెరిగించిరి. సీత హడలిపోయినది. పినతల్లికి శోకము తెచ్చిరని నిందించినది. లక్ష్మణునిగూర్చి ఆమె మాటలు ఇట స్వభావోక్తి రమ్యములు సత్యసమ్మతములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అనేక యిడుములు బడి లక్ష్మణుడు అడవులలో మమ్ము రక్షించె. యటువంటి లక్ష్మణు నేలవేస్తిరి. అజ్ఞానులు మీవలె యెవ్వరు కలరు; యెంత సుజ్ఞానుడు సౌమిత్రంటె మీరు గర్భమున కలిగియుండగా, చంపక విడిచిన చతురుండ తడు, మనప్రేమను మరి కలవాడు"–అని వాపోయినది.

"ఎంత సుజ్ఞానుడె సౌమిత్రింటె" అనునది జానకి యిచ్చిన బిరుద మతనికి. కాదనగలవారెవరు ?

"చంపక విడచిన చతురుండతుడు"–చతురుడు కావు ననే ఈనాడు ఎదురగుచున్న పెక్కు కష్టములకు, విచిత్రి సన్ని వేశములకు తగిన సమాధానములనిచ్చి రహస్యమును దాచి యుంచినాడు. నిండు గర్భవతిని చంపించుట శ్రీరామునకుకు మనస్సొప్పినదిగాని, సౌమిత్రికి చేయాడలేదు.

అట్టి సౌమిత్రికై సీత గంగలో స్నానముచేసి దశరథ పుత్రులకు రామతనయులకు దుర్లోపములు లేకుండ చల్లగ ఉంటే ఆవుపుట్ల అవునేతితో అఖండ జ్యోతి పెడుదునని మొక్కినది.

అచట శ్రీరాముడీ లక్ష్మణుడు మూర్ఛిల్లిన వార్త వినినాడు. ఇంద్రజిత్తును కూల్చిన సౌమిత్రేమి ? కూలు టేమి ? రామునకు తలతిరిగిపోయినది. సౌమిత్రి కూలిన ప్రకృతి యిట్లుండుటయేమి ? అని ఆశ్చర్యమునొంది, చింతా సముద్రమున మునిగిననాడు. ఋష్యశృంగు డేతెంచి అవి మరణము:లు కావు మూర్ఛలని తెలిపి యుద్ధమున కేగుమనెను. యుద్ధరంగమున తమ్మునిగాంచి రాముడు బహుధా విలపించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాడు. ఇటువంటి సహోదరుడు గలడా ? అనుచు ఆతడు గావించిన మేళ్ళను తలచుకొని తలచుకొని చింతించినాడు. ఆహారము నిద్రలేకుండ సేవ చేసినాడనియు జానకిని బాసి యతిగా పలవించుచుండ ధైర్య స్థైర్యములు చెప్పినాడనియు- ఇత్యాదిగా అతని గుణ గణముల కీర్తించుటలో

'పద్మగంధిని యగ్నిలో తోక్కస్తే
వలదని యెన్నివిధముల వాదించె'

ననుటలో లక్ష్మణుని శీలము వ్యక్తమగుచున్నది. అయో నిజపై అనుమానమా ? అగ్నినే శుద్ధిచేయగల సీతకు అగ్ని పరీక్షయా అని వలదని వారించిన సహృదయుడు లక్ష్మణుడు.

లక్ష్మణుడు కూలిన వెనుక-"అశ్వం పట్టుకు పోరగనేలా? బాలురతో రణ కయ్యము లేలా, లక్ష్మణుడు గూలిన వెనుక అయోధ్య యేలా, రాజ్యంబేల ? యజ్ఞములేలా, యాగము లేలా ?" అనుకొనినాడు రాముడు. సౌమిత్రి కూలిన వెనుక సర్వమును అనవసరమనిపించినది రాఘవునకు. సౌమిత్రితోడి రామునకు గల అనుబంధమట్టిది. రాఘవునకే కాదు పాఠకున కును సౌమిత్రి కూలినవెనుక-ఇక కథ యెందులకనిపించునట్టి మహోదార పాత్రి లక్ష్మణుడు.

లవకుశులతో శ్రీరాముడు తీవ్ర యుద్ధమొనర్చిన వెనుక బాలలను మీ తలిదండ్రులెవరని ప్రశ్నించగా లక్ష్మణు డప్పుడు బాలురను చేరదీసి చిఱునవ్వుతో 'బాలులార మీరు భయపడవలదు, జడియగవలసిన పని లేదిపుడు అనేక విధముల అడుగుతుయుంటె యాపగా నిలుచుండెదరేమి?' అని ఉత్సాహ పరచినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరాముడొకపరి వారల చంపబూనగా లక్ష్మణుడు వేగమె చేరవచ్చి 'బాలల చంపగవలదని చాల బ్రతిమాలెను లక్ష్మణుడపుడు'

లవ కుశులు అశ్వమును విడువ వలయుననిన శ్రీరాముడు తమకు మ్రొక్కవలెనను చిత్రమయిన కోరిక కోరిరి. కౌసల్యా దశరథులను తలచుకుని నమస్కరింపుమని ఆలోచన చెప్పగా రాముడట్లే చేసెను. ఆ సన్నివేశములో సౌమిత్రికి 'నయనమున బాష్పములు' రాలగా బాలలాతనిని గాంచిరి. వారిని గాంచి సౌమిత్రి సంజ్ఞలు చేసెనట.

'నయనపు సంజ్ఞల రమ్మని పిలిచె
హయమును విడిచి హరి పాదములకు
మ్రొక్కమనుచు సంజ్ఞలు చేసె
హయముతోడుకు హరి సన్నిధికి
పరుగున వచ్చిరి బాలలు తమరు'

పినతండ్రి కనుసన్నలలో మెలగుట-ఆపని బాలురకెవరు నేర్పిరో? లక్ష్మణుడనిన బాలలకు ప్రాణము. బాలలనిన లక్ష్మణునకు ప్రాణాధికము. కుశలవుల జీవమునకు కారణ భూతుడు లక్ష్మణుడు. ఇంతటి రహస్యమును దాచి అన్న సమక్షములో, పుత్రుల సమక్షములో సమర్థించుకొనగల శక్తి లక్ష్మణునకే గలదు.

చివరకు శ్రీరామునకు లవకుశులు సీతా తనయులని తెలియవచ్చినది. తన సుతులట్లు అరణ్యములో చిక్కులు బడుటగాంచి చింతింపగా లక్ష్మణుడు మీరు మాత్రమడవులలో జీవింపలేదా? వగవ నేటికని ఊరడించగ శ్రీరాముడు లక్ష్మణునితో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అవును లక్ష్మణా అవును యనుచు
సంతోషించిరి శ్రీరాఘవులు
వనములో మా జానకినుంచి
జెప్పవైతివి తమ్ముడా నాతో
యెందుకు యుద్ధంబంటివిగాని
యెరిగించవయితివి లక్ష్మణా నాతో'

అని సంభ్రమములో మునిగినాడు. లక్ష్మణుడే యెరిగించినచో మాట తప్పినందులకు లక్ష్మణునకే శిక్ష విధించునో, సీతనింకే హింసలపాలు చేసియుండునో? కావుననే లక్ష్మణుడు గంభీరుడై రహస్య గోపనము చేసినాడు.

వాల్మీకి ఆశ్రమమున విందు భోజనములు గావించిరి. సీతతో రాములకు ఏకాంత గోష్ఠ గావించి సకల సౌఖ్యములలో సంతోషవారధిలో తేలియాడుచు శ్రీరాముడు అయోధ్యకు ప్రయాణమై కుశలవులను పిలువగా వారు తల్లి గర్భమున నుండ చంపింప నంపనేల నేడు రమ్మనుటేల మేము రామనిరి. ఎందరెన్ని విధముల బుజ్జగించి బోధించి చెప్పిననువారి తల కెక్కినది కాదు. శ్రీరాముడు చింతాక్రాంతుడై చివరకు బాలలను విడిచి అయోధ్య కేగజాలను ఈ అరణ్యముననే యుందును. లేదా ఇచటనే ప్రాణము విడుతుననినాడు. శ్రీరాముని స్థితిగాంచి లక్ష్మణుడు బాలకుల దరికేతెంచి చేర దీసి తన తొడల నుంచుకుని చిరునవ్వుతో

'మిమ్ముల గూంవేసిన వెనుక
యెందుకు రాజ్యంబని పలికితిరీ
పూర్వజన్మ పుణ్యఫలముచేత
బ్రతికితిమి మిమ్ము చూచుటకు
ఆదిమూర్తి యారామునిచె
అందరము ప్రాణం విడిచెదము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విడనాడి మమ్ముల నందరిని
వొంటిగనుండుట కోరిక గలదా?'

అని ప్రశ్నించినాడు. ఈమాట నేర్పు మఱి యెందే గంటిమే! ఈరీతిగా జాలిగొనునట్లు లక్ష్మణుడు సత్యము నెఱిగింప బాలకులు మారాడ వెరచిరి. లక్ష్మణునిపై వారికిగల గౌరవము కొలలేనిది. ఆగౌరవమునకు ఆమాట నేర్పు తోడయినది. లక్ష్మణుని మాటకు మారాడ వెరచిరట. ఆనాడు సౌమిత్రి సీతను సంహరింపకుండుటచేత నే కాదు. ఈనాడు లక్ష్మణుడు కలుగజేసికొననచో లవకుశులు అయోధ్యకు చేరెడివారు కాదు.

లక్ష్మణునిపై ఆబాలకులకు గల భక్తిభావమునకు వారి యీపలుకులే యుదాహరణములు.

"మాజీవంబులు నిలిపిన వారు
ప్రాణ ప్రతిష్టలు జేసినవారు
మీమాటకు మారాడ వెరతుము
వచ్చెద . అయోధ్యకు ననిరీ"

వారి మాటల కందరును ఆశ్చర్యపడిరి.

"సురులు గురువులు జెప్పినకంటె, సౌమిత్రిని ఘనత చేశారు. సెలవొసగు శ్రీరామా యనుచు వేడుకొనిరి వచ్చిన వారంత".

సురులు గురువులేకాదు వాల్మీకుని మాటకును వారు ఈ సందర్భమున విలువనిచ్చిరి కారు. వారు విలువ నిచ్చినది సౌమిత్రి మాటలకే! ఎవరి రచనమయినను రామాయణమున సౌమిత్రి మాటలు సదా విలువ నొసగ యోగ్యములయి నట్టివి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానకితో కూడి యెక్కిన రాఘవుని తేరును లక్ష్మణుడు స్వయముగ నడపినాడు. వాల్మీకాదుల రామాయణములో శ్రీరాముని జీవిత నౌకను నడిపినది సౌమిత్రియే. జానపద రామాయణమున రాముని జీవితనౌకను ఆలంకారిముగనే కాక యథార్థముగ కూడ లక్ష్మణుడే నడిపినట్లు కలదు.

లక్ష్మణుని మాటపై కుశలవులతో గూడి శ్రీరాముడు సీతా సమేతుడై అయోధ్యకే తెంచినాడు. వీధులలో రాణువ పట్టగపోగా ఇరుప్రక్కల నిలచి చూచువారలను పేకబెత్తముతో దండింపబూనినాడు లవుడు. వెంటనే లక్ష్మణుడు

"వద్దు వద్దనుచు వారించెనుగా
మమ్ముజూడ మహోత్సవములు
చూడ వచ్చిరి వేడుకచేతా
హింస జేయుట ధర్మంకాదు"

లక్ష్మణుడు బాలకులను వేయి కనులతో కనిపెట్టి యున్నాడనుటకీయొక్క యుదాహరణము చాలును.

అంతఃపురములో విందారగించిన తరువాత రాముడు లక్ష్మణుని దగ్గఱకు బిలిచి తమ్ముని హస్తము బట్టుకొని "చంపి రమ్మని సీతను బంపితిని నేను, చంపకను సకలంబులు సమకూడెను యిపుడు, వేడుక సుఖములు పొందితి యనెను. సీతను చంపనందులకు శ్రీరాముడు నేడు సౌమిత్రి నభినందించినాడు.

సౌమిత్రి నేటికిని తనసేవ నెట్లు చేయుచున్నాడో వివరించుచున్నాడు.

ఆనాడు పదునాలుగేండ్లు ఆహార నిద్రలు లేకుండ యడవుల
యిడుముల బడితివిమాతో మేము సుఖంబు యుంటిమిగాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీ వుండగ సతితెచ్చుకొని అనేక వైభవములు బొందితి నాడు
జానకి నెడదాసిన మొదలు నాసేవలు జేస్తివి సతినెడబాపి
యికనయిన నీవు సతితో గూడి యిష్టభోగములవుండుము తండ్రి"

జానకి నెడబాసిన రాఘవులను కొలుచుటే సౌమిత్రి దినచర్య. ఇట్టి తమ్ముడుగల రాముని జన్మమే ధన్యము.

అన్న ఆనతిచ్చిన వెనుక లక్ష్మణుడు వదినకు అన్నకు మొ్రొక్కి కేళీ గృహమునకు వచ్చి ఊర్మిళను జేరి సరసము లాడుచు, కలకల నవ్వుచు " అక్కను జూస్తివ యతివరో నీవు తనయుల జూస్తివ తరుణిరో యనెను " - సౌమిత్రికింత ఆనందముగ నున్నదో-కావుననే కలకల నవ్వినాడు. నాడు సభలో అన్నప్రకారమే తెంచిన నిద్రాదేవిని గాంచి కలకల నవ్వి కలకలము పుట్టించినాడు. నేడు అత్యుత్సాహముతో కల కల నవ్వుచు సీతాతనయుల విషయము ప్రియురాలి నడిగినాడు. ఆ సతియు మీ కృపవలన గాంచితిమి. అందఱము కలసితిమి. కాని మీ రేక్షణమున చంపింతురో మాకెవ్వరు దిక్కని మెఱుపు దెబ్బ కొట్టినది. అన్నదమ్ములు మేముండగా దిక్కు యెక్క డని తలచెదవా? అని సమాధానము చెప్పినాడు సౌమిత్రి. 'నమ్మరాదు మీ అన్నదమ్ముల నవ్వుతును చంపించె రాఘవులు' అని ఊర్మిళ ఉన్న విషయమునే యెత్తి పొడిచినది. ఊర్మిళ మాటలకు లక్ష్మణుడు చిరునవ్వు నవ్వినాడు. ఆమె మాటకు సమాధానము చెప్పుట ఆ శ్రీరాముని తమ్మునికి అలవికాలేదు. ఉన్న మాటను కాదని యెట్లనగలడు? చిరునవ్వు నవ్వి.... చెలిని గెలిచినట్లో? సమాధాన పఱచినట్లో?

ఈ రీతిగా లక్ష్మణుడు అంతఃపుర విషయములలో, అరణ్యవాస సమయములలో, యుద్ధరంగములో, గర్భవతిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చంపుటలో, బాలురతో కయ్యమొనర్చుటలో, బాలుర నయోధ్యకు కొనివచ్చుటలో అడుగడుగున రామునకు దక్షిణ హస్తమై, ప్రాణమున ప్రాణమై మనసున మనసై పాఠకుల మనోవీథిలో మనోహరముగా నిలిచినాడు.

శ్రీరాముని అంతరంగికు డతడు జానపదుల కవిత కాలంబనమై నిలచిపోయినాడు.

జానపదులు లక్ష్మణున కిచ్చిన ప్రాముఖ్యము మరి యితర పురుష పాత్రల కిచ్చినట్లు లేదు.

జైన రామాయణములలో వీరత్వ విషయమున రాముని కంటె లక్ష్మణునిది పై చేయిగ ఉండును. రాముని చరిత్రమగు రామాయణమున ఉపపాత్రకు ప్రధానపాత్రకంటె ప్రాధాన్య మిచ్చుట ఔచితీభంగ మనక తీరదు. జానపదుల రామాయణ మున లక్ష్మణుని పాత్రకిచ్చిన ప్రాముఖ్యము ఔచితీ మహితము గను, సంధానచాతురీపూర్ణముగను నున్నది.

జానపదరామాయణమున లక్ష్మణుడు వినయసంపన్నుడు. సీతారాముల యెడలనే గాక అతడు మునుల ఎడలను వినయము చూపువాడు. పెద్దల సమక్షమున కొన్ని పనుల నతడు చేయ నిచ్ఛగింపడు. 'లక్ష్మణదేవర నవ్వు' అను గేయములో, లక్ష్మణుని అశ్వము నెక్కి రాజద్వారమునకు రమ్మనిన రామునితో

ఈ మునులు యుండగా మీరు యుండగనూ,
అశ్వముల నెక్కుటా ధర్మమా యనెను.

అప్పుడు— వివాహసమయమున వేడుకవేళల అందు తప్పు లేదని అన్న సర్దుబాటు చేయవలసివచ్చినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మాధర్మ వివేచన సందర్భమున లక్ష్మణుని నిక్కచ్చి అట్టిది.

జానపదుల సౌమిత్రి సహృదయరంజకుడు. జైన రామాయణములలో వలె అన్నను మించినవాడు కాడు. సంధాన చాతురిచే, సమయోచిత కార్య దీక్షచే అన్నకు ఆనందము, సమష్టి కుటుంబమునకు సంతోషము కూర్చినాడు.

"ఏదేడు ఏండ్లు పదునాలుగేండ్లు
ఎట్టులుంటివి సీత నట్టడివిలో."
"లక్ష్మనన్న నా మరది రక్షిస్తు ఉంటే
నాకేమీ భయమమ్మ నట్టడవిలోన."

భరతుడు

సుమిత్రి పుత్రుడుగా సౌమిత్రి గౌరవనీయుడు కాగా, కైకసుతుడుగా భరతుడు నిందనీయుడైనాడు. కైక పుత్రుడగుటతక్క భరతునిలో దోషము గాని, లోపము గాని కానరాదు.

భార్యానుజులు తోడుగా రాముడు అరణ్యవాసము చేయగా ఒంటరిగా నందిగ్రామములో భరతుడు నాతిగల బ్రహ్మచర్యము నడిపినాడు. శ్రీరామ భక్తులు పెక్కురుండవచ్చు గాక ! శ్రీరామపాదుకలనే శిరోధార్యము గావించుకొనిన భక్తుడు భరతుడు. శ్రీరామ పట్టాభిషేకము కంటె భరతుడు గావించిన పాదుకాపట్టాభిషేకమే పరువము గలది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పాదుకాపట్టాభిషేకప్రస్తావనసందర్భమున రామాయణములోని ప్రధానపాత్రల పాదముల ప్రసక్తియు వినదగినది.

జానపదసాహిత్యమున ధనుర్భంగమునకు పూర్వము లక్ష్మణుడు సీతావధువు పాదములు చూచి వచ్చిన ముచ్చట లక్ష్మణుని పాత్రచిత్రణమున వివరింపబడినది.

రామాయణమున "ఓంప్రథమముగా" పాదములప్రసక్తి గౌతమాశ్రమమున వచ్చును. రామపాద స్పర్శతో అచటి రాయి రమణి అయినది. అహల్యాశాపవిమోచనము రామపాదస్పర్శ మహిమ మూలకమని వాల్మీకి వచనము.

వాల్మీకి ఈ వచనమునకు అధ్యాత్మరామాయణకర్త మరియొక మెఱుగు జతచేసినాడు. రామునిపాదరజము సోకి రాయి రమణి అయినదికదా! ఆ రాముని పాదరజముసోకి నాకొయ్యపడవ ఏమి అగునో అని గుహుడు ఆందోళితుడై రామపాదములను భక్తితో కడగి తన నావనెక్కించుకొనినాడు. జనకుని కంటె ముందుగా రామునిపాదములు కడిగెడి భాగ్యము గుహునకబ్బినది. ఈ అధ్యాత్మరామాయణ భావము తెనుగుకవులలో కవయిత్రి మొల్ల ఒకతియే చేకొని తెలుగువారికి తెలియజెప్పినది.

రామపాదముల తేజస్సు విషయము—తిరిగి పాదుకాప్రదాన సందర్భముననే ప్రస్తావితమయినది.

పాదుకా పట్టాభిషేక సంఘటనము అపూర్వమయినది. ప్రపంచమందలి మరియే సారస్వతమునను ఇట్టి సంఘటనకానరాదేమో!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వనమున రాముని చేరి రాచరికపు రేఖల తో ఒప్పునట్టి ఆతని పాదాలపై పడి ప్రార్థించి అతనిని తిరిగి అయోధ్యకు తీసుకొని వచ్చుట తన సంకల్పమని భరతుడు శతృఘ్నునితో చెప్పెను.

భరతుడు ఎంతగా ప్రార్థించినను రాముడు గడువు గడవకమున్న అయోధ్యకు వచ్చుటకు అంగీకరించలేదు. అప్పట్టున భరతుడు వశిష్ఠునితో ఆలోచన చేసినాడు. ఆ ముని మాట మేరకు బంగారు పాదుకలు తెచ్చి అన్నయెదుట నుంచి ఆపాదుకలమీద అన్న పాదముల నొకపరి మోప ప్రార్థించి నాడు. పద్మచిహ్నాంకితమయిన రాముని పాదస్పర్శతో రాజో చితమయిన తేజము వానికి ఎక్కినది. సంతోషముతో తల దాల్చి వానిని కొనిపోయి సింహాసనము మీద ఉంచి వాని పేరు మీదుగా రాచఱికము నెఱపినాడు.

ఈ సందర్భమున తెలుగువారి జానపదగాథయొకటి ఒక వింత జతనమును కథితము చేసినది. తాను రాజ్యకార్యము లలో చేయవలసిన ప్రతి పనిని భరతుడు పాదుకులకు నివే దించువాడట. చెయ్యకూడనిపని అగుచో ఆపాదుకలు అన్యో న్యము నెట్టుకొని సద్దుచేసెడివట. చేయదగు పని అగుచో గమ్మని యుండెడివట. ఓహో ! అనతగ్గ సన్నివేశసంరంభ సంఘటనకదా !

భరతుడు పాదుకలుకొనిపోయిన క్రొత్తలో సీతా రాముల నడుమ నడచిన ఒక ఉదంతమును ఋషులఆశ్రమ మను గేయమున జానపదకవి వివరించుచున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పర్ణశాలలో నొకనాడు సీత రాముని పాదములొత్తుచు అందు పద్మముల చిహ్నము లుండుట చూచి రామునితో

' సరగ నీపాదములు శంఖ పద్మములు
యాలక్షణములు మీకెంతైననొప్పు
అయోధ్య విడిచి మీరడవులకు రాగ
ఇడుములు పడమీకు విధియెట్లు వ్రాసె
పాదరక్షలు తొడిగి పైనడపకుండ
భరతుడుగానె మీదు పావుకోళ్లు '

అన్నది. అందుమీాద రాముడు సీతతో

' యోచించిలివె పరియాచకము చేయ
మా పాద మహిమ మగువరో వినవె
మా పాదములసురుల కాపదలు సుమ్మ
ధరణి భారము తీర్చి దేవతలకు సుఖము
లొడ గూర్చ పుట్టినవి తడవేల యింక '

అనుచు తని పాదములెందులకై పుట్టినవో వివరించినాడు. రామపాదములు అసురులకాపదలు.

రామపాదములంతటి మహిమాన్వితములగుటనే సంక్షేప రామాయణమును గేయమున లక్ష్మణుడు

' అచ్యుతుని పాదముల కొత్తకుడిరాళ్లు '

అని రాళ్ళను హెచ్చరించినాడు.

శ్రీరాముడు అరణ్యావాసము పూర్తిగావించుకొని పంచమినాటికి తిరిగి రానిచో అగ్ని ప్రవేశము చేయనెంచిన సహోదరుడు భరతుడు. పంచమినాడట్టి ప్రియత్నములో నుండ కౌసల్య అడ్డుపడిన గాని ఆగని వ్రతనియమ మతనిది. కౌసల్య ' నీ వుండగా నాకేమి లోటననది ' భరతునితో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భరతునిపాత్రి గొప్పతనమునకు కౌసల్య అనిన ఈ ఒక్కమాట చాలును.

రామునికి ఎదురు వచ్చు భరతుని సేనను జూచి గుహుడు రామునికి హెచ్చరికగా

'క్రూరుడు భరతుడు కోపుడు సుమ్మా
కైక సుతుడూ వీడు కల్లరుడు దేవా
శత్రుడు వీడు సహోదరుడు గాడు'.

అని సేన నెదిరింప అనుజ్ఞ వేడినాడు. రాముడు ఉలకకపోగా లక్ష్మణుడు విల్లందినాడు. ఆ సంరంభమును జూచి రాముడు లక్ష్మణుని వారించి భరతుని విషయము వివరించినాడు. రాముని దృష్టిలో భరతుడిట పాఠకులకు గోచరము కాగలడు.

'తగదు సుమి లక్ష్మణుడ తగదుడగవయ్యా
భావించి కృపఎజూడు భరతునిమీద
చింతించి చూడవే చిత్రికూటమున
జడలల్లుకొనిపోయి వటవనము క్రింద
మనతోటి అయోధ్య మటిబాసినాడు
నంది గ్రామమునందున విడిసున్నవాడు
నంది గ్రామమునందు మందిరము లోను
వసియించి అయోధ్య వాకిటికి రాడు
వసిష్టులతోగూడ సంధ్యలు వార్చు
ప్రాతః స్నానముచేయు ప్రతి వశిష్టయనగ
భుజియించదన్నంబు భూమిశయనించు
మూల ఫలములుగాని ముట్టడేన్నడును
భరతుని చర్య యిదిభావించి వినుమా!'

అని భరతుని జీవనము గుర్తించి వివరించినాడు రాముడు.

సేతు మాహాత్మ్యమను గేయమున, రామాదులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయోధ్య కేతెంచుచుండిరను వార్తను హనుమంతుడు భరతున కెరిగించగా ఆతడానందముతో

'హారములు పతకములు రత్నంపు మణులు
పవమానసుతునకూ బహుమాన మిచ్చె'

అంతేకాదు, వెంటనే తమ్ముని శత్రుఘ్నుని పిలచి అయోధ్యా పురమును శృంగారింపుమని ఉల్లాసముగా పలికినాడు. ఇన్నాళ్లకు ఉల్లాసముగ భరతుడు పలికెనని జానపదకవి మాట.

శ్రీరాముని రాక యెరిగింప నేగిన హనుమంతుడు తిరిగి వచ్చి

'భూనాధ! చూస్తిని భూమి లోపలను
భరతుని బోలినా భక్తుదేలేడు'

శ్రీరామ భక్తాగ్రగణ్యుడు హనుమంతుడిచ్చిన యీ బిరుదము భరతుని భక్తికి తార్కాణము.

శ్రీరామునికి భరతునిపైగల వాత్సల్యమును జానపద కవుల-వర్ణనలో-మ్రొక్కిన తమ్ముని యెత్తుకొని కౌగలించుకొని

'బాహుల విడువడే భాతృమోహమున
శ్రీరాఘవేశ్వరుల నయన జలములను
కైకాత్మజుని కభిషేకమ్మ లాయె'

నని వర్ణింపబడినది.

లక్ష్మణునితో రాముడు 'అవనిజ మనమున్న అడవి లోపలను కాలములు పుచ్చుటకు క్షణమాయె సుమ్మా ఏకాంత భరతుడు యెట్లుండె నొక్కొ' అని భరతుని గూర్చి బహుధా చింతించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భరతునకు అక్క శాంత అనిన అభిమానము హెచ్చు. లవణాసురుని చంపబోయిన రాత్రి సీతాదేవికి కుశలవులు జన్మించుట మున్నగు విషయము లెరిగినాడు. లక్ష్మణుడు సీతను చంపక తమను మర్మము చేసినందుకు ఎంతగనో సంతోషించినాడు. వెంటనే నదీతీరమున కేగి

"తానే స్నానంబులు గ్రక్కున జేసే
గోదానంబులు భూదానంబులు
సాలిగ్రామములు సమముగ జేసే
కన్యాదానంబులు గజదానమ్ములూ
అశ్వదానములు చక్కగ జేసే
అన్నదానములు స్వర్ణదానములు
శయ్యాదానములు క్షణములో జేసే
పంచదారలు మునులకు నిచ్చెను
అయోధ్యకు గ్రక్కున జనుదెంచెను"

శ్రీరామునకు పుత్రులు గలిగిరను విషయము ముందు తెలిసినది భరతునకు. ఆ ఉత్సాహముతో దానములను క్షణములో చేసినాడట. అయోధ్యకు వచ్చుట తోడనే భరతుడు అక్క నగరికే తెంచినాడు. భార్యమాండవికంటె ముందు అక్క శాంత గుర్తుకు వచ్చుట, ఆ తమ్ముని కామెపైగల అభిమానమే కారణము.

"అక్కరో మేలొక్కటి చెప్పెదను
యేమి కట్నము నిచ్చెదవనినాడు"

సకలాభరణభూషితురాలైన మాళవిని స్త్రీని గదా ? అని చమత్కారముగ బలికినది శాంత. ఇంకేమిచ్చెదవనుచునే లక్ష్మణుడు జానకిని చంపలేదని పుత్రుని గని ఆమె సుఖముగా నున్నదని సంతోషముతో ఉప్పొంగుచు చెప్పినాడు. ఆవార్త తెచ్చిన తమ్మున కేమి కట్నమిచ్చినను శాంత ఋణము తీరదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కట్నమిచ్చుటలేదు సరికదా క్షణము నిలువక చిన్నబోయిన వదనముతో అటనుండి శాంత లక్ష్మణుని చెంత కేగినది.

"కైకకొడుకుగా భరతుడు నేడు
జూచివచ్చెరా తమ్ముడ ఇని"

హడలిపోయినది. "తాను భరతుడు వక్కటే" యని లక్ష్మణుడు చెప్పువరకు శాంత మనస్సు చల్లబడలేదు. భరతుడు కైక కొడుకని శాంతయే భయపడగా ఇకతక్కినవారు శంకించుటలో నాశ్చర్యమేమున్నది ?

శాంతయేకాదు సీతయు అతనిని హాస్యమాడినది. సీతకది హాస్యమనిపించినది గాని భరతునకు మాత్రము మనసుపై సమ్మెట వ్రేటై కంటనీరు కురిపించినది.

సీత పురిటి స్నానము నాటికి లక్ష్మణుడు, భరతుడు మునిపల్లెకు వచ్చిరి. వచ్చి నమస్కరించిన మరదులను దీవించి సీత —ఈసంగతి రామునితో చెప్పి భరతుని తీసికొని చంపగ వస్తివ అని లక్ష్మణునితో మేలమాడినది. ఆమాట వినుటతోడనే భరతునకు కన్నుల నీరు గ్రమ్మినది. విషయమంతయు వివరించినాడు.

"పలుకులు విని భరతుడు తాను
కన్నుల జలములు గ్రుక్కునదెచ్చె
యిక్కడనున్నా చందముఅంతా
రాముకు జెప్పాలేదని బలికె
రాముకు జెప్పి నన్ను తీసుక
చంపగ రాలేదు వదినరో యనెను"

లవణాసురుని చంపబోవుటాదిగా విషయమును జెప్పి — "అక్కకు మేలొక్కటి చెప్పితి" నని అక్కకు తప్ప అన్యు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లకు తెలియజెప్పలేదని చెప్పినాడు. ఆ మాటలు విని జానకి సంతసించినది.

అక్కయెడలనే గాక మామగారి యెడలగూడ భరతునకు గల గౌరవము ఎనలేనిది. కార్యసానుకూల్యమెట్లు చేయవలెనో అతనికే తెలియును. రాముని తొందరపాటును దిద్దిన తమ్ముడు భరతుడు.

అశ్వమేధమును తలపెట్టిన రాముడు జనకునకు ఆహ్వానము నంపును.

" ఇచటకి మీరేతెంచకుంటిరా
మారు వివాహంపొందుదునని "

వ్రాయించినాడు. రామునిపాత్రకిది తీరని అవమానము. ఆలేఖ గొనిపోవుచున్న అంగదుని సింహద్వారము చేరువలో చూచి భరతుడు – ఈవిధముగా వ్రాసితె జనకుడు వచ్చునా? ఏకాంతమున నేను వ్రాసి యిత్తునని. తాను స్వయముగా

'చంద్రవంశజా! జనకరాజా!
సూర్యవంశజుడు రాము తమ్ముడు
అనేక నమస్కారములనెను
మీ సుతను వధించినామని
మనస్సునందున క్రోధం వద్దు
మీ సుతను వధించగలేదు
ఋషిపల్లెలో స్థిరముగ నుండె
వాల్మీకుల ఆశ్రమమందు
సుఖముగ నున్నది సుతులనుగూడి
యాగము సంపూర్ణమయిన మీదట
కార్యమ్ములు చేకూరుననెను
సపరివారముగ మీరు
ఇచ్చటికి వేంచేయండి'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని వ్రాసి యిచ్చినాడు.

కుశలవులతో యుద్ధము చేసినప్పుడు మాత్రమితడు లక్ష్మణునివలె ప్రవర్తించలేదు. అన్నగారి ఆజ్ఞను యథావిధిగా నిర్వర్తించినాడు.

శ్రీరాముడు అయోధ్యలో ప్రవేశించునపుడు వంది మాగధులు

'అన్నకంటె వ్రతము అధికమ్ముగ సలిపిన
పుణ్యమూర్తి భరత దేవుని దాడిరి'

సీత సురటి అను పాటలో పెద్దయెత్తున విందు జరుగుచున్నది. రాముడు అయోధ్యకు చేరిన దినమది. రాజుల నందరిని కూర్చుండ బెట్టి నవకాయ పిండివంటలు వడ్డించినారు. భరతుడు వారికి నేయి వడ్డించినాడు. రాజులకందరకు భరతుడు ఆపోశనము వడ్డించుచుండగా రాముడు చూచినాడు. మావలె యితడుకూడ ఈ పదునాలుగేండ్లు భోజనములేక కంద మూలాదులతో దినములు గడిపినాడు కదా! మేము భరద్వాజుని విందయిన ఆరగించితిమి. ఇతడిట్లు వడ్డన సేయు టేమి యనిపించి భరతుని చేరబిలచి

"ఆపోశనములు వడ్డించిన అనుజుణ్ణి చూసి
ధీరుడా శ్రీరామవిభుడానతిచ్చె
నీవున్ను మాయట్లు పద్నాలుగేండ్లూ
ఆరగించవు అన్నపానాదులుడిగి
మేమైన భారద్వాజులాశ్రమమ్ము నను
కుడిచితిమి గావి కుతికలు తడపవలెను
వివేక భరత నాపంక్తి గూర్చుండి
భుజియింపుమనిరి పురుషోత్తములు"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్న ఆనతి ప్రకారము "కూర్చుండి భరతుడు కుడువ కడి యెత్తే" ఎత్తు సరికి భమిడిచట్లాతోను పాయసము తెచ్చి అతివ కౌసల్యాను ఆసుమిత్రాను పరగగా కైకమ్మ అరసి వడ్డించా." భరతునికి వడ్డించుటకు తల్లులిట్లు పోటీలు పడి నారు. భరతునకు పాయసము ప్రియమో, తల్లులకు భరతుడు ప్రియమో ఇప్పట్టున తెలియ వీలులేని గడుసుతనము చూపి నాడు జానపదకవి.

సీత సురటి అనుపాటలో "భరతుడు నవ్వగా ప్రజలందరు నవ్విరీ" అని జానపదకవి వర్ణన. ప్రజలకు భరతునిపై గల ఆదరమున కీ యొక్క ఉదాహరణము చాలును. అన్న అయోధ్యకు తిరిగివచ్చినాడను సంతోషముతో పదునాలు గేండ్లకు భరతుడు నవ్వినాడు. తమ ప్రభువు నవ్వగా ప్రజ లును నవ్వగలిగిరి.

ప్రజలకు భరతునిపై గల యాదరము కొలలేనిది.

శత్రుఘ్నుడు

రామునకు లక్ష్మణునివలె భరతునకు శత్రుఘ్నుడు సైదోడు. రామునకు, లక్ష్మణునకు, భరతునకు రామాయణ మున ప్రత్యేకమైన స్థానము కల్పింపబడినది. ఆయా పాత్రలు శ్రద్ధగా పోషింపబడినవి. శత్రుఘ్నుని పాత్రకంతగా ప్రాముఖ్యము లేకపోయినది. శిష్ట కవితలోనేకాక జానపద కవితలోకూడ అతనికంతగా చోటు లేకపోయినది.

శత్రుఘ్నునికంటె అతని భార్యయే జానపద కవితలో ప్రత్యేక స్థానము నందినది. ఆమె రూపు అందినంతగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శత్రుఘ్నుని రూపు పాఠకుల కందకున్నది. అట్లని అతని ఊసు అసలే లేదవరాదు. సేతు మహాత్మ్యమను పాటలో-శత్రుఘ్నుని పాత్రము పరువముమీర తీర్పబడినది.

భరతుడు రామాదులు అయోధ్య కేతెంచు విషయమును శతృఘ్నునికి చెప్పి, "శీఘ్రముగ అయోధ్య పట్నానకు" పోయి 'శృంగార మొనరించు బంగారు తండ్రి' అనినాడు.

ఆ బంగారు తండ్రి పరమానందభరితుడై అతివేగముతో సాకేతపురమునకుచేరి ముందుగా తల్లులకు మ్రొక్కి ఈ శుభ వార్త చెప్పి, ఇంతటి ప్రియమగు వార్త చెప్పినందులకు పెక్కు దీవెనలు పొందినాడు. కోటపేటలు, మేటిసావిళ్లు, మేడలు, మహళులు, పట్నపువీధులు, ప్రాకారములు అలంకరింప చేసినాడు. సాధారణ రీతిలో కస్తూరి కళ్ళాపులు, ముత్యాల ముగ్గులూ, నీలాలస్తంభాలు, మరకతముల తోరణాలు మాత్రమేకాక శత్రుఘ్నుడు తన నేర్పు మెఱయ ప్రత్యేకముగ చేయించిన అలంకరణ మొకటి ఆతనికి నామసార్థక్యము కూర్చునట్టిది.

తన సోదరులు రామలక్ష్మణులు, రావణ కుంభకర్ణాది మహావీరులను సంహరించి విజయశ్రీలతో వచ్చుచున్నారు. శత్రువులను వారెట్లు చీల్చి చెండాడిరో శత్రుఘ్నుని భావనా వీధిలో చక్కగా భాసించినది. ఆతడు చిత్రకారులను పిలిపించి —

రామ రావణ కథ రచ్చసావిళ్ల
చిత్రముగ వ్రాయించె చిత్రకారులచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచ్చసావిళ్ళలో రామరావణ కథలు చిత్రముగ వ్రాయించి నాడట. ఇక్కడ 'చిత్రముగ 'అనుటలో బొమ్మలుగ అను అర్థముతోబాటు విచిత్రముగ అను అర్థమును స్ఫురించును.

'కుంభకర్ణుని బట్టి కూల్చినావిధము
రాక్షసు తమ్ముని రక్షించు విధము
లక్ష్మణుండతికాయు నణగించు విధము
ఈ రీతి వ్రాయించె యినకులేశుండు'

అయోధ్యా నగరవాసులకు లంకలోని యుద్ధ విశేషముల నిట్లు కనులపండువగునట్లు చేసిన 'బంగారు తండ్రి' శత్రుఘ్నుడు.

రామ లక్ష్మణులు పితృవాక్య పరిపాలనార్థులై అరణ్యమున కేగినారు. రాముడులేని అయోధ్య నాకేల నేనును మునివృత్తినే ఆశ్రయింతునని భరతుడు నందిగ్రామములో నిలచినాడు.

అయోధ్యానగరమున మంచిచెడ్డ లరయవలసిన బాధ్యత శత్రుఘ్నునిపై బడినది. అతడా బాధ్యతను జాగరూకుడై నిర్వర్తించినాడు. అతడా యా విషయముల యందెంటి శ్రద్ధాళువై యుండెనో వివరించుటకు గుహాభరతుల అగ్నిప్రవేశమను పాటలో జానపదకవి ఒక ఉదాహరణమును చూపినాడు.

అయోధ్యకు తిరిగివచ్చిన వెంటనే రాముడు గజశాలకు అశ్వశాలకు వచ్చి చూచినాడు. అశ్వసంపద, గజసంపద వృద్ధి నొందియున్నది.

కుంజరంబులు కోటికోటానకోటి
ఈనంగజూచెనే యిక్ష్వాకు గురుడు
అడవులకు విజయము చేసినది మొదలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అశ్వములు చెడకుండ అరసినారెవరు?
గజములు చెడకుండ కాచినారెవరు?

అని ప్రశ్నించినాడు. వెంటనే అక్కడి జనులు

'సౌమిత్రి తమ్ముడూ శత్రుఘ్నుడనిరీ'

అనగా రాముడు – 'అన్ననీపని మేలుయిందరీలోను' అనుచు 'తమ్ముణ్ణి గుచ్చెత్తి తాకౌగలించె'.

వనవాసమున అన్నను వదినను జాగరూకుడై సంరక్షించినవాడు లక్ష్మణుడు. రాజధానిలో అశ్వములను గజములను జాగరూకుడై అరసినవాడు శత్రుఘ్నుడు. ఆ అన్నదమ్ములకు ఇట్లు చక్కని పోలిక అమరినది.

దానిని గుర్తించిన జానపదకవి శత్రుఘ్నునకు 'సౌమిత్రి తమ్ముడు' అను విశేషణమును ఔచిత్యము మెఱయ ప్రయోగించినాడు.

'సీత సురటి'లో రాముడు భరతుని వడ్డనమాని భోజనమునకు కూర్చొండుము. ఇన్నాళ్లనుండి భోజనము లేదు కదా,

'తగినవారికి తగిన వరస వడ్డించా
శత్రుఘ్నుడున్నాడు'

అని వడ్డించుటలో శత్రుఘ్నుడు నేర్పరియనినాడు.

అన్నపరికారముగా శత్రుఘ్నుడు వడ్డన గావించినాడు. చివరలో – తల్లులతో కూడి భుజించినాడు.

'కౌసల్య కైక సుమిత్రి మహాదేవులు శత్రుఘ్నుని పంక్తిని ఆరగించిరి'. లక్ష్మణదేవర నవ్వులో శత్రుఘ్నుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాత్రకు కొంత ప్రత్యేకత కలిగి ఉన్నది. ఏనాడో చూచిన మరదళ్లను చూడవలెనని కోరిక కలిగినది రామునకు. శత్రుఘ్నుని సరసనుంచుకొని శాంతకు వీవన విసరునది, చందనము పూయునది ఎవరని ప్రశ్నించగ - ఊర్మిళ, మాండవి అని సమాధానమిచ్చినాడు. తన సతినిగూర్చి ప్రశ్నించగా చిరునవ్వు నవ్వి ఊరకున్నాడు. శత్రుఘ్నుని భార్యను జూచి

'ముందు నీవు జేసిన ఫలమేమొగాని
యింత చక్కని దేవి సతికలుగుటకు'

అని అతని అదృష్టమును కొనియాడి - మీ వదినె అష్ట వంకర్లతో నున్నదనినాడు. శత్రుఘ్ను డామాటకు

'అలాగు ననరాదు అన్న రాఘవులు
ఆదిలక్ష్మి సీత ఆ లోకమాత
ఇది ముహూర్తము వేళాయె యేమిమాటలు'

అని వదినగారిపై గౌరవము చూపిన శత్రుఘ్నుడే వదిన మాటలను హేళన చేసినాడు. సీత తన చెల్లెళ్ళను మరదులకు వప్ప చెప్పినది. శత్రుఘ్ననికి శ్రుతకీర్తి నప్పగించుచు మాకు మరదులైన, సహోదరులైన మీరే. అన్నలు లేని కన్యలము మేము. ముగ్గురి వెనుక పుట్టిన అబల శ్రుతకీర్తి. మూడుమాటలకు మీరు తప్పు పట్టవద్దు.

'ఒకమారు తాంబూల మియ్యవచ్చినను
వద్దని శ్రుతకీర్తి వూరికేయున్న
గర్వియని తోచకుమి నీ మనసులోన
రెండవమాటికే పలికినగాని
గంభ్రదని తోచకుమి మీ మనసులోన'

అని పలుకుచున్నంతలో శత్రుఘ్నుడు—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ముగ్ధలుగారటో మీరు జానకి
మీవెనుక చెల్లెళ్ల ముగ్ధలేగార
కురులుగూడని ముందు కుంకట్లు కురుచా
పతితోను అడవులకు యేగినదానవు
మాయామృగమును బట్టితెమ్మన్నదానవు
ముగ్ధలుగారటో మీరు జానకి
మీవెనుక చెల్లెళ్ల ముగ్ధలుగారా ? "

అనుటతోడనే సీతాదేవి సిగ్గుపడి తలవంచుకొన్నది. తలవంచుకొనిన కోడలిని చూచి కౌసల్య

'ముగ్గురు వెనుకను నుండేటి వీడు
మూడుమాటలు ఆరు తప్పలెరుగాడు
గాండ్రిపు పలుకులు పలుక నేటికి
అని యిట్లు జానకిని ఆడనేటికి '

అని మందలించినది. తప్పు తెలిసికొని వదినకు నమస్కరించినాడు శత్రుఘ్నుడు.

అక్కనట్లు అన్నందుకో ఏమో ! శ్రుతకీర్తి నాడు శత్రుఘ్నుని పడకటింటికి పోక ఆటలలో మునిగినది. శత్రుఘ్నుడు కౌసల్యవద్ద కేతెంచి-అమ్మ నీకోడలిని పంపుమని వేడగా-ఎత్తుకొని పోవోయి అని మేలమాడి - ఆటలోనున్న శ్రుతకీర్తిని చయ్యని పిల్చుకొనివచ్చి శత్రుఘ్నుని వద్దకంపినది.

శత్రుఘ్నుడు కోపముతో త్రోయగా మూర్ఛపోయినది శ్రుతకీర్తి. వెంటనే పశ్చాత్తాపపడి మూర్ఛ తేర్చి

'శత్రుఘ్న కోపదారియని
ఎవరినోటిపైని వినిజడిసితివేమో
ఎవరికైన కోపదారినేగాని
నీకు శాంతుడ సుమ్మి నిజము నామాట '

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని సతిని బుజ్జగించినాడు. శత్రుఘ్నుడిట ఇట్టి హడావిడి చేయగా సీతమ్మకు అక్కడ కలవచ్చినది. శత్రుఘ్నుడు శ్రుతకీర్తి నేమి చేసెనో అని లేచి కూర్చున్నది. సీతకు శత్రుఘ్నునిపైని అనుమానమే. రాముడామెకు ధైర్యము చెప్పినాడు. శ్రుతకీర్తి నేమియు చెయ్యడు.

'ఆర్భాట మారుపాళ్లు అని సతికి చెప్పె'

అతనికి ఆర్భాటమేగాని ఏమియు లేదని సర్ది చెప్పినాడు. శత్రుఘ్నునిపై సీతకుగల అనుమానమే చిత్రమయినది,

కుశలవులతో యుద్ధము చేయునపుడతనికి వారు సీతా తనయులని తెలియదు. లక్ష్మణుడు గాని, భరతుడు గాని అతనికి చెప్పినట్లులేదు. అతని మాటదురుసుతనమునకు భయపడి వారు చెప్పియుండరు.

ఋష్యశృంగుడనినట్లు - ఎద్దులకు తమ్ముడైన ముద్దు శత్రుఘ్నుడు గంగిరెద్దువలె తిరుగునట్టివాడు.

సుమిత్రా తనయుడతడు. కాని జానపద కవులదృష్టిలో ఆమె పోలిక వచ్చినది కాదు అతనికి.

ఋష్యశృంగుడు

శ్రీరాముల జననమునకు ఋష్యశృంగుడే సూత్రధారుడు. ఈ విషయము వాల్మీకియు వర్ణించెను. అతరువాత మరి ఆ ఋష్యశృంగుని విషయము వాల్మీకి తలపెట్టలేదు. పుత్రికామేష్టి పూర్తియగుట ఋష్యశృంగుని పాత్ర మరుగున పడుట జరిగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద కవులతనినట్లు మరువలేదు. ఇంటియల్లుని మరచుట వారికి మర్యాద కాదుకదా !

శాంత గోవిందనామములలో శాంతతోడి అతని వివాహము వర్ణింపబడినది. అతరువాత సీతారాములు అరణ్యావాసము పూర్తి జేసికొని వచ్చిన వెనుక ఋష్యశృంగుడు బావమరదులతో హాస్యచతురుడై వర్తించును.

శ్రీరాముడు సీతాసమేతుడై అయోధ్య కేతెంచుచున్న వార్తను శాంతకు జెప్పి ఆమె చింతదీర్చి ఆమెను పల్లకిపై రామున కెదురు కొనిపోయిన సహృదయుడు ఋష్యశృంగుడు.

(గుహ భరతుల అగ్నిప్రవేశము)

శ్రీరాముని పట్టాభిషేక సమయమున ఋష్యశృంగుడు సీతకు వచ్చిన కట్నమును జాగ్రత్త పెట్టినాడు.

‘ సీతకు జదివినాకట్నముఁన్నీ
శాంతపతి తాపోగులుంచగా దొఁగే ”

మహర్షియగు ఋష్యశృంగుని సాంసారిక విషయములలోనికి దింపినారు జానపదకవులు.

పట్టము గట్టుకొని శ్రీరాఘవుడు వశిష్టుని తరువాత- శాంతపతికే మొక్కినాడట. ఆవెనుక తల్లులకు. రాముడు శాంతపతికిచ్చిన గౌరవము సాటిలేనిది.

“ కోటిమునులు తనుకొలుచు కొనిరాగా
ఋష్యశృంగుడేతెంచె తానారగించా !
అల్లుడు యుష్యశృంగుడామునుఁతో
చంద్రికాంతపు వేదికమీద తీరికూర్చుండెనట ’

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అల్లు డెక్కడనున్నది ఒక కంట కనిపెట్టుట జానపదకవులు మరువలేదు. శ్రీరాముడును ప్రత్యేకము అక్కను పిలిచి

" అక్క ! ఋష్యశృంగునకు చాలవడ్డించు
తేనె తొనలిడ్డెనలు దివ్యాన్నములనూ "

అని ఆజ్ఞాపించినాడు.

ఆనాటి విందులో "గిరిజ" శాంతతో నీకతన కదా ఋష్యశృంగుడు గలిగె-ఆతని వలననేకదా యింత వేడుకలా మెనని రామకథకు ఋష్యశృంగుని ప్రాధాన్యమును వివరించినది.

విందయిన వెనుక తాంబూలములనిచ్చు సమయమున శ్రీరాముడు లక్ష్మణునితో ఋష్యశృంగుని కొమ్ములకు గంధము పూయుమనినాడు. అంతతో ఆగక మనబావ సాదెద్దు అనికూడ మేలమాడినాడు. ఈ హాస్యమునకు సమాధానముగ ఋష్యశృంగుడనినమాటలు హాస్యస్ఫోరకములే గాక సత్య నిరూఢములు. ఋష్యశృంగునిలో సహృదయత ఉన్నది. అన్యాయధిక్కారము ఉన్నది. అతని హాస్యచతురత శ్రీరాముని మాటాడకుండ చేసినది. అతడు అన్నదమ్ములందరికి పక్షపాతములేకుండ బిరుదములిచ్చినాడు. హాస్యముచేయటలో అత్తగార్ల ప్రసక్తి వచ్చినను వారి గౌరవము భంగము కాకుండ వారిని ఉపమించుటలో ఉన్నతు డనిపించినాడు. ఔచితీపరిపూర్ణు డనిపించుకొనినాడు. ముందాతడు రాముని కే సమాధానమిచ్చినాడు.

శ్రీరాముని మాటలలో

" ఏమంటి రఘుపతీ ! యింద్రవరాక్ష !
ఏగుణమున నేను యెద్దుగానైతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎరిగిన్ని యెరుగను యిల్లాలునగ్ని
బొరచేసినయట్టి నరపశువు నేగాను "

ఇల్లాలిని అగ్నిలో తోసిన నరపశువునా ? అని ప్రశ్నించినాడు. రాముడు అవనత ముఖుడు కావలసిన ఘట్టమిది. అంతతో ఆగలే దాతడు

' పొంచుండి వాలినీ పోనీక అచీ
పొడిచివేసిన నరేంద్రుడగాను '

అని వాలివధను విమర్శించినాడు. తన స్వభావమును గూర్చి

' నెల మూడువర్షములు నేనున్నచోటా
కురియ పండించేటి పరపతిని నేనూ
అగ్నిహోత్రుని వేడి అత్తగారలకు
యజ్ఞపాయసము నెయ్యి వండించిపెట్ట
కౌసల్య అను కామధేనుకుదయించి
కంసారి నినుబోలగలదె కర్రెద్దూ
కైకమ్మ అను కామధేనుకుదయించి
భరతుడ నిను బోలగ దె బర్రెద్దూ
సుమిత్రి అను కామధేనుకుదయించి
సౌమిత్రి నినుబోలగఃదే వాదెద్దూ
ఎద్దులకు తమ్ముడవు ముద్దు శత్రుఘ్నా
ఎద్దులలోను గంగిరెద్దు వైతిరుగూ '

అనినాడు. అత్తలనట్లు కామధేనువుతో పోల్చుట అతని సమయోచిత చమత్కారమునకు ప్రతీక. సాదెద్దుగా రాముడు భ్రమపడిన ఋష్యశృంగుడు ఇట కవివృషభుడైనాడు. రామాదులెల్ల నవ్వుకొనినారు.

శాంత పరిహాసములను సీత త్రిప్పి కొట్టగలిగినది. ఋష్య శృంగుని పరిహాసమునకు రాముడు ప్రతి సమాధానమీయ జాలనివాడైనాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఋష్యశృంగుడు గేలిచేయునేమోయని ఆ అన్నదమ్ము లకు అనుక్షణము అదుకే.

" లక్ష్మణ దేవరనవ్వు " లో నిదురించి లేచిన వెనుక తమ్ముల స్థితిచూచి రాముడు –

" భరతునిపై రెండు పసుపుడాగులు
సౌమిత్రి లలాటమున కుంకుమబొట్టు
శత్రుఘ్నుని చెక్కిట కాటుక రేఖా
ఆకుంకుమబొట్టు అమరియున్నది
ఋష్యశృంగుడు చూచితే గేలిచెయ్యడా ? '

అనినాడు.

గేలిచేయుటే కాక ఆబావ ధైర్యము చెప్పుటయు గలదు. లక్ష్మణుడు సంహరింపక వచ్చిన సీతకు ధర్మోదకము లిడుటకు అంతఃపురకాంతలను వెంటబెట్టుకు నదికి కొనివెళ్ళిన వాడు ఋష్యశృంగుడు. యాగము చూడవచ్చిన కుశలవులను హరి ఎదుట పడవద్దని హెచ్చరించిన మేనమామ అతడు. కుశలవులను తోడ్కొని శాంతాదేవి మేడలకు వచ్చి ఆమెకు మేనళ్ళులను చూపిన సహృదయుడాతడు. ఆబాలురు మేము ఒదగమని తీవ్రముగ పలుక " మొలక నవ్వులు వచ్చెను ఋషికి " అని జానపదుల వర్ణన.

కుశలవుల యుద్ధములో తమ్ములందరూ మరణించిరని చింతించుచుండగా ఋష్యశృంగుడు వచ్చి –

" చింతబాపి శ్రీరాముల కిటులనె
మనముండగ వారికి మరణములెక్కడ
వరుసగ నవి మూర్ఛలుకాబోలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒంటిగ సహించలేకా మిమ్ము
రణ సహాయం రమ్మన్నారు
అంతటి మాటే నిజమని బలికె "

అవి మూర్ఛలే కాని మరణములు కావని శ్రీరామునకు ధైర్యము చెప్పి యుద్ధోన్ముఖుని జేసినాడు ఋష్యశృంగుడు.

మా "అన్న ఋష్యశృంగూ ఓ వదిన !" అని జానకి అన్నగా గౌరవించిన ఋష్యశృంగుడు జానపదులకు ఇంటి అల్లుడు.

ఈతనిని గూర్చి మరొక విశేషము.

విభండక మహర్షి పుత్రుడగు ఋష్యశృంగుని - అంగ దేశపు రాజు రోమపాదుడు తన దేశమున అనావృష్టిని నివారించుటకై తీసికొనివచ్చినాడు. ఋష్యశృంగుని రాకతో వానలుపడి అనావృష్టి తొలగినది. ఆ ఆనందముతో ఆతనికి తన కూతురు శాంత నిచ్చి వివాహము చేసినాడారాజు. ఇది రామాయణము నందలి విషయము.
ఇది పురాణగాథ.

జానపద కవితలో ఋష్యశృంగుడే స్వయముగ

'నెలమూడు వర్షములు నేనున్నచోటా
కురియ పండించేటి వరపతిని నేనూ '

అని చెప్పినట్లు ఆతని శక్తికి అక్షరరూపము.

ఉత్తర దేశపు అంగరాజు వర్షమునకై ఋష్యశృంగుని తన రాజ్యమునకు కొనిపోగా—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దక్షిణ దేశీయులు – పశ్చిమ కనుమలలోని మల్నాడు ప్రాంతమున తుంగానదీ తీరమున విభాండక ముని ఆశ్రమమనియు, ఋష్యశృంగుడు నివసించినకొండ ఋష్యశృంగ గిరియనియు, అదియే వాడుకలో శృంగేరియై నేటికిని పూజా భాజనమై ఉన్నదనియు చెప్పెదరు.

తుంగానది ఉపనదియగు నందినీ తీరమున కిల్గ అను జనపదమున 'శృంగీశ్వర' అను పేరిటి దేవుని ఆలయము కలదు. ఆతావు ఋష్యశృంగుడు తపస్సుచేసిన తావు. దేవాలయము అతిప్రాచీనమయినది. అందు ఏడవ శతాబ్ది నాటి శాసనములున్నవి.

ఆ దేవళములోని లింగము రుద్రాక్షపూస ఆకారము గలది. పైభాగమున నొక శృంగము. ఆ లింగమును దీక్షతో అర్చించిన పన్నెండు యోజనముల పరిధిలోని ప్రదేశమునందంతట వానలుపడి కరువు పోవును.

ఆ దేవాలయ స్తంభ శిల్పచిత్రమున జింకలు మోయు పల్లకి యొకటి కలదు. అట్టి పల్లకిపైన ఋష్యశృంగుడు రోమపాదుని యింటికేగి యుండును.

ఆ పురాణవచనములోని అంగదేశము ఉత్తరాదిది. ఈ శిలాశిల్ప విశేషము దక్షిణాదిది. ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలనడిమి ప్రదేశమైన ఆంధ్రదేశానికి చెందిన జానపద కవులు ఋష్యశృంగుని యోగ్యతను అక్షరరమ్యముగ నిషేపించుకొనిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుశలవులు - లవకుశులు

వాల్మీకి రామాయణమును శ్రీరాముని కీర్తించుటకై వ్రాసెను. శ్రీ రామ శీల నిరూపణమే వాల్మీకి పరమార్థము. శ్రీరామునిపై గల చూపు వాల్మీకికి తదితర పాత్రలపై కాన రాదు. శిష్ట వాఙ్మయమున కవులందరికి శ్రీరాముడు ఉత్తమ నాయకుడు. తమ కవిత ఆనాయకుని ఆశ్రియము పొందవలె నని వారి అహమిక. కాని జానపద కవులదృష్టి రాముని మీద కాదు. వారికి మొదట సీత అనిన అభిమానము. ఆ వెనుకనే రామయ్య. అందరిమెడల మించిన అభిమానము వారికి కువలవులనిన. కుశలవులను వారు అమితముగ ప్రేమించిరి. కుశలవుల కిచ్చిన స్థానము వారి హృదయములలో శ్రీరామునకు లేదు. కుశలవులను వారు మనసారా ప్రేమించిరి. కుశలవుల పక్షమున నిలచి వారు శ్రీరామునే ధిక్కరించి నారు. శ్రీరాముడు సీతను పరిత్యజించి నాడను కోపమును వీరు కుశలవులద్వారమున తీర్చుకొనిరి.

వాల్మీకి ఆశ్రమమున సీత పుత్రుని ప్రసవించినది. వాల్మీకి లవుడని నామకరణము చేసినాడు. పుత్రుని ఊయెలలో నుంచి సీత మునుల కప్పగించి యొకనాడు చెలికత్తెలతో ఆడ బోయినది. అంతలో ఆమెకు పుత్రుడు గుర్తుకు రాగా వెళ్ళి తనతో తీసుకొనివచ్చినది. ధ్యానము ముగించిన మునులు ఊయలలో పాపడు లేకుండుట గాంచి కుశను మంత్రించి బాలు నిగా చేసి అందు పరుండ బెట్టిరి. సీత తిరిగి వచ్చు సరికి చంకనొక బిడ్డడు ఊయలలో నొక బిడ్డడు కానవచ్చిరి. మునులు విషయము నెఱిగించి ఆబాలుని గూడ పుత్రునిగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వీకరింపవేడిరి. సీత ఇట్లు ఒక్క పుత్రునిగని ఇరువురు పుత్రులకు తల్లియైనది. వాల్మీకి రామాయణమున సీత ఇరువురు పుత్రిలను కవలలను ప్రసవించును.

వాల్మీకి శిక్షణలో వారు "ఆరు శాస్త్రములు, నాల్గు వేదములు, పదునెనిమిది పురాణములు, చతురార్థములు, పంచ కావ్యములు" శ్రద్ధతో చదవి "పత్తిరి పుడకలు చేత బట్టుక ఒనరగ రామాయణమ్ములు చదువుచు వనములో ఒదిగి యుండిరట". "పండ్లు ఫలములు" కొనివచ్చి వారు అమ్మరో నీవు ఆకొంటివి తినుమని పెట్టిరి. వారి స్థితిని గాంచి దుఃఖంచినది సీత. సీత దుఃఖమును మునికాంతలు వారింప ప్రయత్నించిరి. ఆ స్థితిలోనున్న తల్లి కుశలవులకు రాజ సతివలె తోచినది. విషయమేమి ? నీ వెవరవని అడిగిన ఆమె చెప్పినది కాదు. దానిపై ఆ అన్నదమ్ములు

> "రాజ పతీలాగున్నది చూడ అక్కడనేమో నేరము జేసితే
> చంప బంపితి రతిసాహసమునను దేవికి నేరము లేక యుండగ
> కాచిరి కాబోలు యీమునులు ఇద్దరె బాలురము పుడిలిమి మనము
> ... ...
> ఊరక చెప్పరు ఆడవారలు ఉగ్రము చేసితె మేలని పలికె"

ఉగ్రము చూపదలచినవారు తల్లియొద్దనున్న స్త్రీలను బెదిరించిరి. వారు చెదరిపోగా తల్లిని చెప్పుమని నిర్బంధించిరి. ఆమెపుట్టిల్లు, అత్తిల్లు, అత్తమామల, తల్లిదండ్రులగూర్చి చెప్పినది. బాలురకు చిత్తెత్తినది.

'అందరు తాతలేగాని అయ్యయేడే యిందరి లోపఃను' అని తిరుగ ప్రశ్నించి శ్రీరాముడని తెలిసికొనిరి. పినతండ్రులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పినతల్లుల, మేనత్త విషయములనుకూడ నెఱింగిరి. సీతారాముల జన్మమాదిగ గల వృత్తాంతమునుకూడ చెప్పమనిరి. సీత శివునివిల్లు విరచిన శ్రీరామునకు నన్నిచ్చి నా తండ్రి వివాహము కాపించెనని ఉత్సాహముతో చెప్పుచున్నది. ఈ విషయమువిని బాలకులు పకపక నవ్విరట 'శివ విల్లువిరచిన మాత్రాన సీతరో నిన్నిచ్చెనె జనకుడూ', ఆ వెనుక ఏవిధమైన అమె' నని ప్రశ్నించిరి. 'వనమేఘందమ్మల వచ్చిందే' అనిరి కైక విషయము సీత చెప్పగా విని

" ఆడదాని పంతము చెల్లించి
తనయుల నడవులకంపించి
యెంత కీర్తివాడే దశరథుడు
సిగ్గుమాలిన వాడే దశరథుడు "

అనుచు నిందించిరి. సీత అగ్నిప్రవేశము చేయుట ఎరిగి తండ్రిని దూషించి.

" నిన్ను రాఘవుఁను గూర్చెదనువ్మా
నమ్మికుండుమీ అమ్మరో అనిరి "

తల్లికిట్టి ధైర్యమును కలుగజేసిన బాలవీరులువారు.

కుశలవుల యుద్ధమను గేయమున శ్రీరామునకీ బాలకులు తల్లితోగూడి కలలో కనపడుదురు. రావణు మాయలు ఎత్తి గుండియ సీతను సంహరింప బంపుదురా ? సీత కపవాదములు వేయుదురా ? మీతల్లులు మిమ్ము తపము చేసి కనగా మీరు అయోధ్య నేలుచున్నారు. తపములేక మాతల్లి కన్నది గావున మేము అరణ్యమే గృహముగ నుంటిమి. " మీ ధనములకూ, మీ ఋణములకూ కర్తలమయ్యేడి పుత్రులమనికీ".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ కలకు అబ్బురపడి రాముడు స్వప్నశాంతికి అశ్వమేధ యాగము నారంభించెను. ఆ యజ్ఞమునకు వాల్మీకిమహర్షికి ఆహ్వానము రాగా లవకుశలు పయనమైరి. సీత ఎన్నోవిధముల వారింప జూచినది. తనపుత్రు లయోధ్యకేగిన యేమి కీడు వాటిల్లునోయని తల్లడిల్లినది. కాని ఆ పుత్రులు వాల్మీకుల ఆజ్ఞతో అయోధ్యకు పయనమైరి.

యజ్ఞశాలలో మునులెల్ల కొలువైయుండ వాల్మీకి లవకుశులకు కనుసంజ్ఞ చేసెను. "అన్నదమ్ములు ఆలోచించుకొని అందుకొనిరి రామాయణము". కుశరాజు రామాయణము చదువ లవుడు అర్థ ప్రసంగము చేసెను. వారి అద్భుత వాగ్ధార విని శ్రీరాముడు వీరు మునిబాలురు కారు రాజపుత్రులు కావలెనని శంకించెను. అంతియే గాక వారి- "రూపురేఖలు మమ్ములబోలు, దేహచ్ఛాయ జానకిబోలు, బాహుపరాక్రమము భరతునుబోలు, చక్కదనమున జనకుణ్ణిబోలు, నడక యంతయు దశరథునిబోలు, కన్నులు కౌసల్యనుబోలు, చూపులు సుమిత్రనుబోలు, సన్నపుమాటలు శాంతబోలు, చెక్కులు మన శ్రుతకీర్తిని బోలు, ఉగ్రము చాల ఊర్మిళ బోలు, మాటలయిన మరి మాండవిబోలు" అని శ్రీరాముడు రినిగూర్చి వాల్మీకిని నిలదీసెను. హడలుతు వాల్మీకిమహర్షి మా ఆశ్రమమున పుట్టిరని మాత్రము చెప్పెను. పరిస్థితిని గ్రహించిన ఈ బాలకులు.

" ఇక్కడుండ మనకిరువుగాదనుచు
గ్రక్కున లేచిరి బాలురు గనుక
వచ్చలు చెక్కిన పావలు తొడిగి
బంగారు బెత్తము చేతబట్టుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నరో అతివేగంబున రమ్మనుచు
యప్పటి తమ నిజపల్లెకు జనిరి"

బాలురు సమయజ్ఞులనుటకీ ఉదాహరణ మొక్కటి చాలును. రామాయణము చంకను పెట్టుకొనివచ్చిన కుశలవులు పచ్చలు పొదిగిన పావలు తొడిగి వెళ్లిరని వర్ణించినాడు జానపదకవి. అది కవి అభిమానమును వ్యక్తము చేయుచున్నది. వారు ఆశ్రమము చేరి అందందు ఆటలాడుచుండిరి. కుశుడు ఫలములు తేబోగా లవునకు యజ్ఞహయము కానవచ్చినది. ఆ హయము ముఖపట్టికపైనున్న రాముని బిరుదుల చూచుటతోడనే రోషము గలిగినది. కౌసల్య కడువీరులకంటే. జానకి కడుచోరుల గనెనా, అర్కవంశము వారిది అయితే విప్రవంశము మాదే అవును అనుకొనుచు హయమును పంతముతో పట్టి కౌపీనముతో కదళీవృక్షమునకు గట్టి మరల ఆటలలో మునిగినాడు. మునిబాలకులు అశ్వమును విడువుము నీకేల అని వారించిరి. తాను క్షత్రియుడననియు, వాల్మీకులు నేర్పిన విద్యలు గలవనియు "వెలచి గుఱ్ఱమును విడుచుట కంటె వెఱవక ప్రాణం విడిచితె మేలు, చచ్చితే వారిచే చావగవలెను. ఉంటేను అయోధ్య ఏలగావలెను. ఊరికే హయమును విడువను నేడేవచ్చెనా వారి గెలువనోపెదా! గెలువక పోతే చచ్చెదపొండీ" అని తీవ్రముగ పలికినాడు. శౌర్యపరాక్రమములు వారి ఇంటనున్నవిగదా !

గుఱ్ఱమునకై ఎవరు వచ్చెదరా యని బాలుడు ఎదురు చూచుచుండెను. రాముని సేనలంతలో చుట్టుముట్టి లవుని గుఱ్ఱము విడువమనిరి. "అడవిలో మేమున్నది యెరుగక అయోధ్య నేలగ గలడా రాజు ? నాబొందిని విడువక ప్రాణములుండ పోరక యశ్వంబు విడువను నేను, సూర్యచంద్రులు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుక్కలు మల్లినా, సురకోటి దేవతలొచ్చినను, శతృకోటి చీకటికమ్మినను పూరకై అశ్వము విడువను" అనినాడు. లేగపెయ్యలలోని పామువలె సుడిగుండము తిరుగుచు లవుడు అక్షౌహిణి బలమును ఎదిరించినాడు. ఇకనయినా మీరాజును తలచుకొని నన్ను శరణు వేడుడు-అని లవుడు సేనతో పల్కెను. రామమాతలు ప్రాణముల కాశింపరు అని గొప్పగ పల్కిన రాముని సేనతో లవుడు – "రవి వంశమున రాముడెవ్వరు సేసుగొప్ప చాలాగలిగింది, ఆలిని తమ్ముడిచే చంపబంపినా యతన్ని గొలిచేబంట్లుమీరు" అని అవహేళన చేసినాడు. శ్రీరాముని సైన్యము తిరుగు ముఖము పట్టి విషయము రాజున కెఱింగించిరి. ఆ బాలుని రూపురేఖా విలాసములు మిమ్ము, సౌమిత్రిని, జానకిని. భరతుని బోలునని విన్నవించిరి.

శత్రుఘ్నుడు వాదమునకు వచ్చినాడు. హయము విడువు మనినాడు. చెప్పుకో నీఅన్నతో పోయి హయమును విడువననినాడు. పండిన చేనులో పశువుమేసితే, దూడలు గట్టున నిలుచుటగలదా-అన్న యాలిని అడవులకంపి, అన్న దమ్ములు యందరొకటయి ఆయోధ్యపలుటకాదు అని ఎత్తిపొ డిచినాడు. నీపేరేమని యడిగినాడు. శత్రులవైరిని శత్రుఘ్నుడ నని సమాధానమిచ్చిన శతృఘ్నుని గాంచి లవుని పరిహాసము హృదయ రంజకమైనది. శతృఘ్నుడంటే నీవే నటర నీచే జచ్చిన శత్రువులెవరు ? నిన్ను చంపక విడువననెను. బాలుని పలుకులకు శత్రుఘ్నునికినీ ముచ్చట వేసినది. నీ తల్లిదండ్రు లెవరు అని అడుగగా-నీతో వియ్యమందినపుడు చెప్పెదనులే అనినాడు లవుడు. లవుడు పసివాడు. కాని వానిచే వయస్సునకు మించిన మాటలనిపించినారు జానపదకవులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిన్నవాడవు నీతో యుద్ధము చేయుటెట్లు అనిన శత్రుఘ్నునితో చిన్నవాడనని చూడవలదు, మేము వరదీసిన కత్తులమని పలికినాడు.

యుద్ధమారంభమైనది. నారాయణాస్త్రమునకు లవుడు మూర్ఛిల్లినాడు.

లవుని శత్రుఘ్నుడు అయోధ్యకు కొనిపోయినాడు. అచట కుశుడు ఉంగరమేసిన నీళ్లుపోయగా బ్రతికిన లవుడు మంథరను సంహరించి వంశాచారము నిలిపితిననెను.

అన్నదమ్ములిరువురు హయమును వెదకి పట్టుకొని దానిని విప్పుకొని పోవుచు 'లేడా ఈవూరను లేడా రాజు రాడా మాతో యుద్ధమునకు, రాజయితే యుద్ధానికి రావలె గాని మూలనే దాగున్నాడనిరి, వారూ పతిలేని సతి చందంబుగను దాగియుండుటకు కారణమేమి' అనిరి. 'మంథర చచ్చినది. దినవారమ్ములు చేసుకొమ్మని చెప్పమనిరి వొప్పుగ రామునికి ఈ విధముగ అరచుచు వారు కైకనగరు కేతెంచి రభసచేయగా పట్నము లోపలి ప్రజలందరు అత్యాశ్చర్యపడిరి. మునికాంతల బాలురు వీరు మాట్లాడిన శపింతురనుచు ప్రజలు గుసగుసలు వోయిరి.

అన్నదమ్ములు హయమును దెచ్చి యెప్పటివలె కదళీ వృక్షమునకు గట్టిరి.

అయోధ్యలో మంథరను చంపి లవుడు అశ్వమును గొని పోయెనని ఎఱిగి శత్రుఘ్నుడు మునిపల్లె కేతెంచినాడు. అన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దమ్ములగు బాలవీరులు యుద్ధము చేయగా లవునిచే శత్రుఘ్నుడు కూలినాడు.

ఫణిహారు లేతెంచి రామునికి విషయమెరిగించిరి. రాముడు భరతుని యుద్ధమునకంపినాడు. యుద్ధమున కేతెంచుచున్న భరతుని గాంచి లవకుశులు

'అన్నను వదినను అడవులకంపి
యెన్నగ రాజ్యంబేలినవాడు
యితదే భరతుండనగాను
పతిని జంపించిన కయిక సుతుడితదేరా
నందిగ్రామములోవున్న చందము
పావాలు తొడుక్కోకుండాను
పావాలు గుత్తగొన్నట్టి
ప్రతాపమూర్తి యితదే నోరి'

భరతు డీమాటల కలిగి 'ఏమిరా! బాలుడా! యితి హాసములవగా, వారు తిరిగి పైమాటలనే రెట్టించి

'గర్భిణి స్త్రీని చంపించిన వారసుగామూ
వరమడిగి పతిని చంపిన సతులముగామూ'

అని త్రిప్పి పలికిరి.

శత్రుఘ్నుని దీనస్థితి గాంచిశోకించు భరతుని గాంచి యుద్ధరంగమున కూలిన వారికై యిటువలె శోకింతురా యని పకపక నవ్విరి లవకుశులు. వారి చిన్నతనమట్టిది.

అరువదికోట్ల హయముల నిత్తుము ఈ అశ్వమును విడువుడని వేడినాడు భరతుడు తొలుత. మా యజ్ఞమున కేతెంచి వివిధ భక్ష్యములను భుజింతురు రమ్మనినాడు - హయము నిమ్మని బుజ్జగించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ మాటలకు సమాధానముముగ లవకుశులు కైకను కూడ ఎత్తి పెట్టగ, తల్లుల తలచగనేల యనిభరతుడు వారించి నను వినక సీతల్లిని తలచిన తప్పేమున్నదనినాడు. అన్న యాలిని అడవులకంపి పంచభక్ష్య పరమాన్నములను మీరు ఆరగించుచున్నారు మాకేల వలదనినారు.

భరతునితో తలపడి యుద్ధమున నాతనినికూడ మూర్ఛా గతుని గావించినారు.

శ్రీరాముడు లక్ష్మణుని కయ్యమున కంపినాడు. జ్ఞాన పదుల లవకుశులకు లక్ష్మణుడనిన గౌరవము మెండు. తల్లిని చంపక విడిచినాడను విశ్వాసము గలవారు. యుద్ధమునకు వచ్చిన లక్ష్మణునకు వారు నమస్కరించి శరణనినారు.

లక్ష్మణుడు బుజ్జగించి ప్రేమమీర అశ్వమును విడువ మనినాడు. కానివారు

'వెరచి యశ్వం విడుచుటకంటె
వెరవక ప్రాణం విడుచుటమేలు
చస్తే హరిచే చావగవలెను
ఉంటే అయోధ్య ఏలగవలెను'

అని చెప్పిరి. లక్ష్మణునకు ప్రాణ సంకటమైనది. అటు అన్న గారు-ఇటు పిల్లగాండ్రు.

అందరినీ కూలవేసిన వెనుక నన్నుకూడ కూలవేయుడని లక్ష్మణుడూరకుండెను. మిమ్ముల కూలవేసినచో మాకు అయోధ్య రాజ్యమేల, అశ్వము గట్టి పోరగనేల అని ప్రశ్నించి చిన్నబుచ్చుకొనిరి. సుతుల చేతులో స్వర్గముగలదని శాస్త్రములగలదు కావున కానిండని తాను యుద్ధము చేయక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎదట నిలిచి రణమున కూలినాడు. ఆ సేనలోగల హను మంతుని గాంచి మన 'అమ్మకు వనచరములనిన ప్రీతి' వీనిని కొనిపోదమని మూపున పెట్టుకొని తల్లియొద్దకు కొనిపోయిరి.

లక్ష్మణుని కూలవేసినందులకు సీత వారిని చాల నిందించినది.

శ్రీరాముడే స్వయమున యుద్ధమునకేతెంచి తొలుత అంగదుని పంపినాడు. అంగదుని పేరువిని అంగములు లేని వాడవా! హాయమును పట్టినవేళ మంచిది నిన్ను చూడగలి గితిమి. తండ్రిని చంపిన తామసమెరుగక దాసుడవైయున్నావు రామునకు. అతడు గర్భిణీస్త్రీని చంపినవాడు. అనగా అంగ దుడు చేయునదిలేక రామునితో విషయమంతయు చెప్పినాడు.

ఈమారు రాముడు సుగ్రీవుని పంపినాడు. ఎవరు నీవని ప్రశ్నించినారు బాలకులు. ఇంద్రతనయుడనని సమాధాన మీయ, పవనసుతుడు నీకు బంటుగదా! నీకు మారాజుకు చెల్లినది. అన్నను చంపించి కిష్కింధ ఏలుచుంటివాయని ఈసడించగా సుగ్రీవుడును తలవాల్చిపోయినాడు.

విభీషణుని వంతు వచ్చినది. నీకు సూర్యచంద్రులున్నంత వరకు మరణము లేకుండ దీర్ఘాయువిచ్చెదను వెళ్ళుమని రాముడు విభీషణునంపినాడు. 'లంకగుట్టు రామునకెరిగించి ఆయుపు చెప్పి యన్నను జంపి లంకరాజ్యమున కధికారివయితివి, రామునిచే అన్నను జంపించి లంకపట్నము యేలినవాడవు నీవు, తమ్మునిచే ఆలిని చంపించి అయోధ్య ఏలుచున్నాడారాజు, ఆరాజుకు, ఈబంట్లకు చెల్లినది. తిన్నగపోరా తన్నులబడక అని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గౌరవించినారు. విభీషణుడు శ్రీరాముడు ఆదివిష్ణు అవతార మూర్తి యని యేమో చెప్పబోగా ఆదిలక్ష్మిని చూపుమని నిలబెట్టినారు. విభీషణుడు రాముని చేరవచ్చినాడు రాముడు ఆశ్చర్యముతో 'విప్రబాలలకు వెరచివస్తివి విభీషణా నీ శౌర్యముయేది?' అనినాడు. బాలురుకారు పరబ్రహ్మముల మించినవారని సమాధానమిచ్చినాడు విభీషణుడు.

రాముడు సుమంత్రుని రాయబారిగా నంపినాడు. 'సీతను అడవులకంపిన నాడు రథము తోలిన పాపకర్ముడా యమకింకరుడ బట్టిద్రుంపక మానను నిన్ను' అనిన అన్నకు తమ్ముడు 'నిమ్మళిస్తుడు నీతిమంతుడు దూతను ద్రుంచుట ధర్మంకాదని' చెప్పెను. అశ్వమును విడువుడను రాయబారము వారి చెవి కెక్కలేదు. మీరాజు గాజుల తొడిగించుకున్నట్లు మూలల దాగినాడేల రమ్మనుడు కయ్యమున కనిరి. ఊరకే హయమును విడుచుటలేదు. యెవరు గెలిచితే వారిది అయోధ్య. రణభిక్ష వేడుచుంటిమి కయ్యమునకు రండనిరి. సుమంత్రుడు రాముని యొద్ద కేతెంచి మీరు యుద్ధముచేయుట తప్పదని తెల్పినాడు.

శ్రీరాముడు తమ్ములను పట్టుపరుపులపై పరుండబెట్టి యుద్ధమునకు విచ్చేసినాడు. వచ్చెడి రాముని చూసి తమ్ముడు కుశుడు తల్లిదండ్రులు దైవస్వరూపులు తప్పనాడుట ధర్మము గాదు మ్రొక్కెదమనగా, అన్న లవుడు వెంటనే- 'అరణ్యంబులో అమ్మని నాడు జంపిరమ్మనినవాడే కాడా, అలవిగాని బ్రహ్మాండము వంటి అగ్నిలో త్రొక్కించలేదా! నేడు చక్రధరునికి మ్రొక్కవద్దు' అని నిశ్చయించుకొనిరి.

బాలురను గాంచి రాముడు మోహపడినాడు. వారి న దేపనిగ చూచుచున్న రామునిగూర్చి ఆ సోదరులు 'చెట్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాటుననుండి వాలిని చంపినవాడు, సేనలచే వారధి గట్టిన వాడు, ఆయువు తెలుసుకు చంపినవాడు, ఆలిని అడవికి అంపిన వాడు. తమ్మునిచే ఆలిని చంప బంపినాడు ఇతడేరా శ్రీ రాఘవులనెను'.

పసివారల ఈ పెద్దమాటలకు రాముడు ఆశ్చర్యపడి మీ గురువులెవరు, మీవంశమెద్ది యని యడుగగా మా గురువు వాల్మీకి, మా వంశమేల మీకు. వియ్యముకాదుగ చేయునది కయ్యముగద యనినారు.

కయ్యము చేయజాలను మీతో కావున మీరు అశ్వ మును విడువుడనెను. 'శివుడు చెప్పినను మేము విడువము. చెప్పుకోర నీ అబ్బతోపోయి' అని మొరాయించినారు. అంతట శ్రీరాముడు ఇది యుద్ధము. 'జపము తపములు చేయుటగాదు, జాముకొక స్నానం చేయుటగాదు, దర్భాసన ములు వేయుటగాదు, జారీ చెంబులు పట్టుటగాదు, పలుమారు భుజించుట గాదు, బ్రాహ్మణ బాలలు యేమెరుగుదురు, క్షత్రియధర్మం ఎరుగరుమీరు' అనినాడు. బాలకులు వెంటనే చెట్టుచాటుననుండి చంపుట, సేనలతో వారధి కట్టుట, ఆయువు తెలుసుకు చంపుట, ఆలిని అడవులకంపుట, తమ్మునిచే చంపించుట ఇవియా క్షత్రియధర్మములు అని ఎదురు ప్రశ్న వేసిరి. సీతను మరదిచే చంపించుటతో ఆబాలకులకు పట్టరాని కోపము వచ్చినది. అవకాశము వచ్చినపుడెల్లవారా విషయము నెత్తిపెట్టుచునే యుండిరి,

మీ పేరేమి మహారాజా! అని వారడిగిరి. రాముడు శ్రీరాఘవులనెను. రఘుపతి యనగా ఎవరనిరి ? నేనేననినాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముడు. సహస్రనామములు కలవానీకు, శతనామంబులు గలవానీకు–అవియన్నియు ఏల 'ఆలిని తమ్మునిచేత చంపించిన అతడిపేరు నా పేరనరాదా?' అనినారు. రాముడు కోపించి నేను ఆదివిష్ణు అవతారమూర్తిని ఏమనికొనిరో అనగా అయిన ఆదిలక్ష్మి యేడ? ఆదిలక్ష్మిని చూపిన హయమును వదలెద మనిరి. రాముడు సిగ్గుపడి తలవంచుకొనెను. కొంతవడికి యజ్ఞాశ్వమును మా తాత తండ్రుల తరములనుండి విడచుట గలదు. యజ్ఞఫలము దక్కునట్లు హయమును విడువమని బ్రతిమాలినాడు రాముడు.

'నీవు మండలాధిపతివి గనక చెల్లినది. కనకపు సీతతో యజ్ఞమేమిటి? పరమ పతివ్రత సీతనాడినఫలమే చాలును రాఘవానీకు, పదివేల యజ్ఞంబుల ఫలమో, గర్భిణీస్త్రీని జంపిన ఫలమో, శతక్రతువులు చేసిన ఫలమో ఆఫలములు చాలు నీకనిరి. యుద్ధము చేయక హయమును విడువుమందువు – 'అర్కవంశముగాదా నీది, అభిమానంబులు లేవా నీకు' అనుచు మరల సీతాదేవిని తమ్మునిచే చంపించుటను తీవ్రముగ ఎత్తి పెట్టిరి. ఆహృదయము జానపదకవిది. రామునిపై గల అక్కసును వారట్లు తీర్చుకొనిరి. ఆవాగ్ధోరణి అద్భుతమైనది.

'తమ్మునిచే చంపించడమేమి
సతినేరము చాలచేసితే
పతితా చంపగవలెనే గాని
పతికడ చచ్చుట సతులకు ధర్మము
సతులను చంపుట పతులకు ధర్మము
మరుదులు జంపుట ధర్మంగాదా
మానాభిమానంలేవా నీకు
అర్ధరాత్రమున కేళీగృహమున
సతితో సంభాషించినమాట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యనఃజుడికీ యెరిగింతుర యెవరైనా
అను గ్రహముఏలా ఆగింది
అయోధ్య అంతా రాజ్యముండగ
అడవిలోనికి పంపింకడమేమి
తమ్మునిచే ఖంపించడమేమి
నీవేచంపగ రాదాయనిరి
భూపతివి గనుక నీకుచెల్లును
మావంటివాళ్లకు చెల్లదుసుమ్మి '

అనిపలికి అంతలోనాగక కైకను, దశరథునికూడ దెప్పిపొడిచి నాడు. చిన్నతనమున గాజులు తొడిగించుకొనిన దశరథరాజ కుమారుడవు నీవు అందులకే యుద్ధమునకు వెరచుచుంటివనిరి.

రాముడు ఉగ్రుడై నా బాణమునకు తిరుగులేదనుచు తల్లిదండ్రులను తలచుకొనుడని యుద్ధసన్నద్ధుడయ్యెను. మా తండ్రులు తలుచుకొనతగినవారు కారు లే కానిమ్మనినారు. "రాకే మాపై రామబాణమా !" అని జోడు తుమ్మెదలై మ్రోగుచుయనిరి. కుశుడు వేసిన బ్రహ్మాస్త్రము రాముల హస్తమ్మునదాకెనట. కుశుడు బాణము వేసినపుడే దుందుభి మ్రోగెను. లవుడు రాముని ఆగ్నేయాస్త్రము మీదికి వారుణాస్త్రము ప్రయోగించెను. రాముడహంకారముతో బ్రహ్మాస్త్రమును విడిచెను. "రాకే మీదకు రామబాణము, మూకమూక సంహారమైపొమ్మి" అనినారు. లవకుశలపై రాకుండుటేకాక రాముని సైన్యమంతయు కూలునట్లు చేసిరి వారు. "రాముడి బాణువగూలగా చేతిలోను చేయివేసుకు బాలలు చలమమీరగ నవ్విరిసుసులు."

రాముడు కోపించినాడు, తెల్లబోయినాడు. వారి పలుకులకు మెచ్చుకొనినాడు. మా రాజ్యమునకు రండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనయులవలె చూచుకొందు ననినాడు. బాలకులు గెలిచిన రాజ్యమేగాని అట్టిదయ వలదనినారు. బాలకులమని చూడ వలదనినారు. రాముడు చివరకు బాణము వదలినాడు. బాలకులు మాతల్లి జానకి పరమ పతివ్రిత అయిన "మాపైకి రాకే రామబాణమా" అనిరి. ఆ బాణము వృథపోవదు గదా! తనయులపై ప్రయోగించిన బాణము 'మళ్లేను శరము మహిమలకొలది, తన శరము తనకు తిరిగినను ధరణి నొరిగిరి శ్రీరాఘవులు".

కూలిన రాముని గాంచి లవకుశులు "వీరిని కనిమెడి అప్పుడు తల్లి నిద్రిబోతుకన్నది గావలె" అనుకొనిరి.

రాముని సైన్యములోని హనుమంతుని, జాంబవంతుని మూపునపెట్టుకొని తల్లియొద్ద కేతెంచి తమరాజు యుద్ధము చేయగా వీరుపడియుండిరని తెల్పిరి. సీత వెంటనే మీరు బాలకులని మిమ్ములను రక్షించిరి వీరు అనినది. మేము హనుమంతుని అణచితిమనిరి. రాముడుండగా మారుతి కూలుటేమి యని సీత సందేహింపగా, రాముడు కూలిన వార్తనుకూడ చల్లగ వినిపించిరి.

సీత మూర్ఛిల్లి లేచి పాముకు పాలుపోసినట్లయినది. తండ్రిని చంపిన తనయులు మీరని నిందించి ఏమి చేయుదునని వాల్మీకులచెంత కేగి విషయము వివరించినది. సీత పలుకులు విని వాల్మీకుండు "నవ్వేచు జానకి కిట్లానిబలికె జానకి వినుము తనయులు యనగ జగతికి చాలినజాణలువీరు, తేజోవంతులు, రాజపుత్రిలు, శౌరత్వములు మానవుసుమ్మి" రామునకు భయములేదని పలికిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరామునకు శివుడు, బ్రహ్మ, ఇంద్రుడు సహాయులై ఏగగా వారిపత్నులు బాలురపక్షము వహించిరి. బాలుర వధింపతలచిరా అని వారు పతులను నిలదీసిరి. పార్వతి, విఘ్నేశ్వర కుమారస్వాములవెంట నిడుకొని వచ్చినది. శారద నారద, తుంబురల కొనివచ్చినది.

పార్వతి బాలుల పిలిచి బెదరక భూమిని ప్రార్థించు డనినది. బ్రహ్మాదుల దేవేరులిట్లు భర్తలకు విరోధి పక్షమున నిలిచి పోరాడిరి. బాలకులను సంహరించుట తగదని వారించిరి. బాలకుల పంతము చెల్లకుంటె పార్వతి ప్రాణములు విడుతునన్నది.

హరి బ్రహ్మాదులు ఆలోచించి "ధరణి సహాయం బాలలకుంది, శక్తి సహాయం బాలులకుంది, గెలువగలేరు బాలులమీరు వలదని వారించిరి వారంతా".

ఆ సమయమున సరస్వతి బాలురచే ముందుగా భూపతి మాకు మొక్కిన మేము భూపతికి మొక్కుదుమని పలికించినది,

రాముడు కొలువుండుట జూచి, లవకుశులు అశ్వము పట్టినందులకు రాముని కొలువు చూచుటయినదని హరబ్రహ్మదులుసంతోషించిరి. లవకుశులు రాముని రూపము గని ఆశ్చర్యపడిరి. లక్ష్మిని గూడియున్న మరినిందుగానుండు ననుకొనిరి. సీత యిట్టి పతినిబాసి ఎట్లు జీవితము నిలిపెను. "పతినెడబాసి బ్రతుకుటకంటె సతులకు ప్రాణం విడుచుటమేలు" అనుకొనిరి. ఈ సమయమున స్వామిని జూడని జన్మములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎత్తిన ఫలమేమి ? యనుకొనిరి. కాని రాముడు తమకు మొక్కిననే గుఱ్ఱమునిచ్చుట యని కట్టడిచేసిరి.

సభలోని వారందరును వారు మొక్కుట ధర్మము గాదని చెప్పిరి. సూర్యుని అడుగుడు కర్మసాక్షికదా ! అనిరి. ఆమాటకు సీతాపుత్రులు నవ్వుచు " రాముడు సూర్యవంశపు రాజుకదా వంశాభిమానం యుండకమానదు " సూర్యుడు చెప్పుట నమ్మికలేదనిరి. పోనీ చంద్రుని యడుగుడనగా రాహు కేతువుల విషయమున విష్ణుసహాయము చంద్రునకున్నది. చంద్రుడు చెప్పుట నమ్మికలేదనిరి. అటులయిన యింద్రుడో యనిరి. పాలసముద్రమును త్రిచ్చినప్పుడు అమృతమంతయు విష్ణువు ఇం దునకిచ్చినాడు. కావున ఇంద్రుడు చెప్పినను నమ్మికలేదనిరి. విష్ణుని పొగడి కావ్యము వ్రాసెగావున వాల్మీకి మాటయు నమ్మమనిరి. ఋష్యశృంగుని అడుగుమన ఏడుసముద్రముల నడుమ అరణ్యములోనున్నవానిని తెచ్చి శాంతనిచ్చి వివాహము చేసిరి. పక్షంబులు పలుకకమానడు. వలదనిరి. బ్రహ్మ విష్ణువు నాభికమలమున బుట్టుట, సాంబ శివుడు , త్రిమూర్తులలో నొకడగుట, లక్ష్మణుడు అన్నమాటను పాటించువాడు కావున వారు చెప్పిన నమ్మికలేదు. [మొక్కుక హాయమును వదలుట లేదని కచ్చితముగ పలికిరి.

ఇక రాముడు చేయునదిలేక ఇందరముంటిమికదా పోరాడి గెలిచెదమనినాడు. యుద్ధముచేసి బాలురను సంహ రించుటకు నేను ఒప్పను " మొక్కుట మీకు మోవాసులైతే' అశ్వమేధము కట్టిపెట్టి అయోధ్య బాలలకిందు మీరు అడవుల నుండుడని పార్వతి హుంకరించి పలికినది. ఆ సమయమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
లక్ష్మణుడు మనము బాలురను యుద్ధముచేసి గెలువలేము. "శక్తి సహాయం బాలురకుంది, సరస్వతి సాయం బాలురకుంది, లక్ష్మిసాయం బాలురకుంది, మునుల సాయం బాలురకుంది" కావున యుద్ధము విరమించుట మంచిదనినాడు. అంతట రాముడు బాలురను చేరబిలిచి మిమ్ములజూడ ముచ్చటగు చున్నది. ఎన్నితపములు చేసి కనిరో మీతల్లిదండ్రులు ? వారెవరో చెప్పుడనగా లవకుశులు మా తల్లినోములు నోచి కనలేదు, వ్రతములు చేసి కనలేదు. అరణ్యవాసము చేయుచు కనినదని మాత్రమె చెప్పిరి. రాముడు అయోధ్యకు రావలసినదని లవకుశులను పిలచినాడు.

అప్పుడు లక్ష్మణుడు బాలకులను పిలిచి భయపడవలసిన అవసరములేదు. మీరు మీ తల్లిదండ్రులను చెప్పివేయుడని నాడు. కాని వారు మత్స్యావతారుడు మా తండ్రి మహాలక్ష్మి సీతమ్మ మా తల్లి యనుచు అవతారములను వరుసగా పేర్కొ నిరి. శ్రీరాముడు మరల యుద్ధము ప్రకటించినాడు. లక్ష్మ ణుడు రాముని పాదములపై బడి బాలురను రక్షింప వేడుకొని నాడు. మహర్షులందఱును కులగురువులను తలుచుకొని బాలలకు నమస్కరింపవచ్చుననిరి. రాముడు దానికి సిద్ధపడి వారి పాదములపైబడి కౌసల్యా చరణారవిందములకు శరణు అని పలికెను. ఆసమయమున లక్ష్మణుడు చేసిన సంజ్ఞల ననుసరించి కుశలవులు హయమును తెచ్చి శ్రీరాముని శరణు శరణనిరి. రాముడు వారలను మరల మీతల్లిదండ్రులెవరని యడుగగా వారు ఈ మాటలు తీవ్రముగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

" వేరుచేసి మరి మీరడుగనేలా
వేయివిధముల చెప్పగనేల
మరి సీత అతిక్లేశంబులుపడుతు
మమ్ముల సీతకనె కానలలోను
అక్షర విద్యలు గుణమంత్రములు
వనములో వాల్మీకులు చెప్పె "

ఆకులలములు తిని యడవిలో మేముంటిమని వివరించి పలికి నాకు.

బాలకుల యీతీండ్రి గల వచనములకు హరబ్రహ్మాదులు ఆశ్చర్యమొందిరట.

శ్రీరాముడు ఆశ్చర్యమొంది పుత్రిమోహంబును దాచుకొనలేక చేరబిలచెను. ఆ బాలకులు "హంసలువాలిన చందంబులను హరి తొడలపై వాలిరి". తండ్రికి తన ముఖలకు కూడ ఆనంద బాష్పములు అవధి లేక జారినవి. జనక భూజావనీజము చల్లనినీడ పిల్లలకు కలిగినది. పుత్రిగాత్రి పరిష్వంగసుఖము, పుత్రికామేష్ఠి ఫలముగా పుట్టిన వానికి కల్గినది.

సీతను చూపుడని శ్రీరాముడు వాల్మీకులను వేడెను. వాల్మీకిమహర్షి యందులకు సన్నాహముగావించెను.

శ్రీరాముని తొడలపైనున్న కుశలవులు తమతల్లి "అబల ఏమియు ఎరుగదు తాతవెంట చనుదెంచునోఏమో" అని చివ్వున శ్రీహరి తొడలడిగి వాయువేగమున ఋషిపల్లె వచ్చిరి. సీతాదేవి సర్వాభరణభూషితయై సంతోషస్వాంతయై వచ్చుటను చూచి బాలకులు ముక్కుపై వ్రేలువేసికొనిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశ్చర్యపడి తల్లితో "ఎంత వెర్రిదానవే అమ్మ నీవు ఏమన వచ్చును అమ్మరొనిన్ను, మునుపటి - ముడుకాడా అమ్మా, గర్భిణీస్త్రీపని కరుణలేక వధించ వనములకంపెనా, అలని గాని బ్రహ్మాండమువంటి అగ్నిలో త్రొక్కించడ యానాడు" తల్లిదండ్రులు ధర్మస్వరూపులే, తప్పనాడుట ధర్మముకాదు. అయినను నీవే తొలుత ఏగి బ్రతిమాలిన ఘనత యుండదు. శ్రీరాముడు దశరథపుత్రుడైన నీవేమి గొల్లవారి బిడ్డవా! రాముడు బ్రతిమాలు వరకు, తన తప్పు ఒప్పుకొనువరకు నీవు పలుకవలదు. నీకేమి కొదువ. దిగ్గజమువంటి పుత్రులము లేమా? అని తల్లిని లోని కంపిరి.

ఇంతవరకు కుశలవుల పాత్రకొంత సమంజసముగనే యున్నది. కాని వాల్మీకి చెంతకేగి వారాడిన పలుకులు ఔచితీ దూరములు. వాల్మీకిని వారు "మీరు సర్వజ్ఞులు కదా! ఆడుబిడ్డ నత్తవారింటికంపునపుడు సతిపతుల అనుకూల దాంపత్యము, సఖ్యముచూసి పంపవలయు ననుధర్మము నెఱ గరా అని ప్రశ్నించిరి. ఆ మాటకు వాల్మీకి నవ్వుచు రాముడు అచ్చటికిరాడు. అతనికి కరియావులనేయి, రత్నాల ప్రమిదలు కావలయు ననినాడు. కుశలవులు వెంటనే "లక్ష్మి గావలసిన వచ్చును. లేకున్నపోనిండు, ఇన్నిదినములు పెంచిరిగదా" ఇప్పుడు పెంచలేరా, అయోధ్యరాజ్యము గెలిచి మీకు అగ్రహారము లిచ్చెదము, అని సమాధానము చెప్పిరి. రాముడు మునిపల్లెకు వచ్చుటకు చిన్న అభ్యంత రము చెప్పినాడు-యజ్ఞము పూర్తికానిదే ఎచ్చటకు పోరాదని. బాలురు కోపించి యిచటికెట్లు వచ్చితివి అని ప్రశ్నించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హాయమును మునిపల్లెకు కొనిపోయి అచ్చటివచ్చి తీసికొనుడు లేనిచో పొండు అని వెడలిపోయిరి.

శ్రీరామాదులు పెద్దతడవు ఆలోచనలు జరిపి లక్ష్మణుని బాలకులను పిలువమనిరి. లక్ష్మణుడు బాలురను పిలిచి శ్రీరాముని మీరు పిలువుడని పలుకగా శ్రీరామునికీర్తిని గానముచేసి శ్రీరాముని ఆహ్వానించిరి. వారి ఆ పిలుపునకు జనులెల్ల, మునులెల్ల ఆశ్చర్యపడి ముక్కుపై వేలువేసుకొనిరి. తండ్రులు మీరు తనయులము మేము తప్పులున్న క్షమించుడని వారు వినయముతో నమస్కరించిరి. సమయోచిత వర్తనులు కుశలవులు. హారబ్రహ్మాదులతో శ్రీరాముడు పయనమై ఋషిపల్లె కేతెంచినాడు.

భోజనముల సమయమున శ్రీరాముడు తిరిగి సీతను సహపంక్తికి కొనిరమ్మని అరుంధతితో పలికెను. అరుంధతి బాలకులకు వెరచి " చిన్నవాడవా రాఘవా నీవు, సీత నేను తనయులుగన్నట్టితల్లి " కావున లవుని పొత్తున బెట్టుకు భుజింపుమనినది.

చిన్నబోయిన రాముడు భోజన మారంభించినాడు. ఎంతవడికిని సీత సడిగాని, సీత విషయముగాని ఎచ్చటను కానవచ్చినదికాదు. బాలురను బుజ్జగించి " జానకి ఎక్కడ యున్నది మిమ్మకన్న మీయమ్మెదని " అడిగినాడు. బాలకులు తండ్రిని మించినవారు. "మాయమ్మను మేమెరుగమనిరి". మిమ్ముల నెవరు పెంచిరని ప్రశ్నింపగా వాల్మీకులని సమాధానమిచ్చి యూరకుండిరి. ఈపట్టున తండ్రితో వారాడు హాస్యము ఔచితీ సుందరమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భోజనములు ముగిసిన వెనుక మరల రాముడు వాల్మీకిని, అరుంధతిని బ్రతిమాలినాడు. వాల్మీకి సీతను చూపుట కనుమతించెను. అప్పుడు రాముడు బాలలను జూచి యికనైన సీతను జూపుదురా యనగా "తమచిత్తమె మాకనుమతులనిరి". సమయోచితముగ పలుకుట వారు ఆదికవి శిక్షణలో అలవరచుకొనిరి.

తండ్రియొద్దనుండి వారు తల్లిని జూడబోయిరి. సర్వాలంకారశోభితయగు జానకిని చూచి వారు ఆశ్చర్యముతో అద్భుతపడి వారిలో వారు "ఇన్ని దినములనుంచి అమ్మను జూచితే యింత వింత కనుపించగా లేదు, ఆదిమూర్తి నెడబాసి యిచ్చట అంధకారము వలెయున్నదియమ్మా, ఆదివిష్ణు చను దెంచిన వెనుక ఆదిలక్ష్మి ముఖపదంచూడు, ఇన్నికళలుగల మనజానకి ముఖము అజుడెట్లు వ్రాసెను అడవుల తిరుగ" అనిన లవుని మాటలకు కుశుడు "అడవులలో తిరిగిన అమ్మకేమి లోపము అజ రుద్రాదులు మెచ్చగలేదా"? అని సీతాదేవి కీర్తిని వివరించినాడు.

ఇట్టి విచక్షణాజ్ఞానము గలిగిన బాలురు ఇంకను పాలు త్రాగెడి పసిబాలలని జానపదకవి వర్ణన. పాలుత్రాగెడి వయసున వారి మాటలు ఔచితీపూరములనిపించును. పాలు త్రావుచు వారు తల్లితో నీవురామునితో పలుకవద్దనిరి. ఈ పలుకవద్దనినది కుశలవుల రూపములోనున్న జానపదకవులు. పతి పలిచిన పలుకకుండుట పతివ్రత ధర్మముకాదనినది. సీతతో ఆ రామునిపై నీకు యెక్కువ ప్రేమలు కలిగుంటేను, యప్పుడె చెప్పగరాదా అమ్మా; తాత వెంట బంపింతుము నిన్ను, నిష్ఠూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రములు మాకుయేటికే, నీకు చెప్పమేమెంతటివారము రాముడి చ్చటికి రానేమిటికి, యంత పంతము మాకేటికే మ ము విడనాడేనట్లయితే మాటాడవే రాములతోను, మాపయి చాలదయగలిగుంటె చెప్పినట్లు చెయ్యవెలమ్మా, రాముడొచ్చి బ్రతిమాలేదాకా, శరణని రాములు పిలిచేదాకా మాటాడక యుండవెయమ్మా, అని మొగమాటము లేకుండ చెప్పిరి. పాలుతాగ్రివు ప్రాయములోని పసిబాలల పలుకులింత గంభీరము లుగ నుండుటకు ఆస్కారములేదు. కుశలవుల వెనుకనుండి జానపదకవులు తమ హృదయగత భావముల నిట్లు గుమ్మ రించిరి.

చిలుకలతెర అడ్డువేసి రామునికి సీతకానరాని విధముగ పాన్పు నేర్పాటు గావించిరి. సీత జాడలు కానరామికి రాముడు నీవు పలుకకపోయినచో సన్యసించెదనని తనఅభిప్రాయములు వెల్లడిచేసినాడు. ఆసమయమున సీత తనయులతో 'పతి బ్రతి మాలిన తరువాతనయిన సతులు యోచింపకయుంటే పాపములు ప్రాప్తించుననినది. వారును, తల్లడిల్లి "యికమీదట మాట్లా డకయుంటె-ఆదిలక్ష్మి యేతెంచకయుంటె పాపంబులు ప్రాప్తిం చును అనిరి" అప్పుడు సీత పతిని జేరవచ్చినది. తల్లిని తమ మాటపై నడిపించిన తనయులు వారు,

సీతతో రాముడు "చిన్న మన సంతానం యాగపు యశ్వం బట్టుకు కట్టి మెన్నిచిక్కులు బెట్టిరెనన్నా" అని ఆనంద ముతో పలికినాడు. బాలురు తన్నాడిన పలుకులు, మధుర కావ్యములవలె మరల మరల సీతతో చెప్పినాడు. సీతయు బాలలు తనను అడవులకు రాగల కారణమడిగిన విషయము పూసగుచ్చినట్లు చెప్పినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీవు పెంచిన తీరువది అని రాముడనగా సీత కాదు తండ్రిల పోలిక తనయులకని చమత్కరించినది. ఎవరి పోలికయిననేమి బాలురను రక్షచేయకు మని వాడు రాముడు. నేను చేయుటకేమున్నది యుద్ధమే చేసినదని గడుసుగా సమాధాన మిచ్చినది సీత.

కుశలవులు తాను పిలచిన పలుకరని రాముని నమ్మకము కావుననే సీతను పిలువమనినాడు. సీత పిలువగా నిద్రలోనుండి లేచిన కుశలవులు తల్లిని తండ్రియేమి చేసెనోయని భయమందిరి. పరెగెత్తి వచ్చి సతిపతులు కూడియుండుటగని కుశుడు మనము వెళ్లుట భావ్యము కాదనినాడు. లవుడు అమ్మ పిలచినది వెళ్లుదము రమ్మనగా, అమ్మ పిలువలేదు నీవు కలగని యుందువని కుశుడు సమాధానమిచ్చినాడు. తర్క-వితర్కములతో చివరకు సీతారాములను చేరవచ్చిరి. శ్రీరాముడు పుత్రగాత్ర పరిష్వంగ సుఖమును తనవితీర అనుభవించినాడు.

తెల్లవారినది. రాముడు అయోధ్యకు ప్రయాణము కట్టించినాడు. అందరు సిద్ధముగనున్న సమయము. కుశలవులు మేము అయోధ్యకు వచ్చుట లేదనిరి. ఆనాడు తల్లి గర్భములో నుండగ చంపింపదలచిరి కదా ! ఇప్పుడు మమ్ముల రమ్మను టేల, ఎవ్వరు చెప్పిన వినమని పలికిరి. సీతాదేవి తనయుల చేరబిలచి "దారు-- పంతము తండ్రితో మీకేల" నేను పతిని నెడలచను దేరంపోతే తిగదందురు. మీకెవ్వరుగలరు తనయులారా రండని చెయ్యిబట్టి యడిగినది.

"సుతులను విడిచిన శోకంబొందినా పతితోటి యిడుములు సతులకు ధర్మం" నీవు రామునితో నేగుము. మేము రామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిరి. సీతకు ప్రయాణము తప్పలేదు. రామునియొద్దకు కేగినది. అజరుద్రాదులు శచీదేవి పార్వతీదేవులు, వశిష్టాది మునులెంద రెన్నివిధముల చెప్పినను బాలురు పంతము వీడలేదు. శ్రీరాముడు ప్రాణములయిన విడుతును గాని బాలుర విడిచి అయోధ్యకు రాజాలననెను. ఇట్టి విషమస్థితిలో లక్ష్మణుడు బాలురను బుజ్జగించి, మీరు రాకున్న మేమందరము ప్రాణ ములు విడుతుము. అందఱు పోయిన . వెనుక ఒంటిగానుండ కోరికగలదా! దైవ వశమున నేటి కందఱము కలిసికొంటిమి మీరిట్లుచేసిన అ:యే ఫలితము. మీకోరిక అదియేమైన సరియే అని యూరకుండగా లవకుశులు - మా జీవములు నిలిపినవారు ప్రాణప్రతిష్టలు చేసినవారు గనుక మీమాటకు మారాడవెర తుము. మీరు చెప్పినట్లే నడచెదమని లక్ష్మణుని మాటకు ప్రాధాన్యమిచ్చిరి. ప్రాణము నిలిపిన వాడని లక్ష్మణునియెడల వారికిగల గౌరవము మితిలేనిది. చెడునెంత తీవ్రతతో ఖండించ గలరో మంచిని అంత మక్కువతో గౌరవించగల జానపదకవి హృదయమున సృష్టింపబడిన బాలకులు సీతా తనయులం.

అయోధ్య ప్రవేశించిన తరువాత లవుడు బెత్తము పట్టుక మూగిన జనుల వారింపబోగా లక్ష్మణుడు వారు మిమ్ముల చూచు వేడుకతో వచ్చిరి. వారికి వరహాలిచ్చి, పంపుడు. "వేడుకచూడ వచ్చిన వారిని హింసచేయుట తగదని " పలికి హితబుద్ధులు చెప్పినాడు. పినతండ్రిమాట వారికి వేదవాక్కు గదా!

అంతఃపురములోని స్త్రీజనంబుల నందరిని జూచి బాలలు "అమ్మా! యీ స్త్రీలందరిలోనూ అడవులకంపిన అవ్వేదనిరి" అంతమాత్రమని వారూరుకొనలేదు. "నాడు బంపుట నమ్మిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేదు నేడు బంపితే మేము జూతుము, ధరణిజను ఎవరేమైనాను అంటేను తలతుంతుము మేము, నాడు సీతకు దిక్కెవ్వరులేరు నవ్వుతుబంపిరి వనములోకి". అని నవ్వుతు పలికిరి.

సీతాదేవి కన్నెఱ్ఱజేసినది. శాంత వారల కోపింపనేల దైవవశమట్లుండెనని సమాధాన పరచినది.

లవకుశుల వాగ్ధాటి జానపద సాహిత్యమున సాటిలేనిది. సూటిగా వాడిగా వేడిగా హృదయమును తాకునట్లు బాణ ప్రయోగముతోబాటు వాక్ప్రయోగమును వారు చేయగలరు. ఆనేర్పును జానపదకవులు వారికి వెన్నతో బెట్టిరి.

వాల్మీకిమహర్షి బాణప్రయోగమును నేర్పగా జానపద కవులు వాగ్ధాటిని నూరిపోసిరి, లవకుశుల యెడల, సీతాదేవి యెడల వారికి ఆదరాభిమానములు మెండు. వీరిచాటున నిలచి శ్రీరాముని జానపదకవులు కసిదీర నిందించిరి.

తల్లిని చంపబంపిన తండ్రిమాటను ఆ తనయులు వినరాదని వారికోరిక. ప్రాణములు నిలిపిన పినతండ్రిమాటను గౌరవించవలెనని వారి అభిలాష.

జానపదకవులు ప్రత్యేకము తీర్చిదిద్దుకొనిన రమణీయ మూర్తులు లవకుశులు.

వాల్మీకి లేఖినిలో రామలక్ష్మణులవలె జానపదకవితలో లవకుశులు జంటబాయని అపూర్వసహోదరులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హనుమంతుడు

రామభక్తి సామ్రాజ్యము నేలిన భక్త చక్రవర్తి ఆంజనేయులు. రామాయణమున సగము కథ నడుచువరకు హనుమంతుని ప్రస్తావనయేయుండదు. రామగాథ రసపట్టున పడగా-సీతకై వెదకుచు పయనించు రామ సౌమిత్రుల నతడు చేరవచ్చి సుగ్రీవునితో రామునకు సఖ్యముగూర్చి కిష్కింధా కాండారంభమునుండి రామకథకు సూత్రధారియైనాడు.

సుందరకాండ ప్రత్యేకము ఆ సుందరునిదే. సుందర శబ్దమునుగూర్చి, సుందరకాండ ప్రత్యేకతనుగూర్చి పెక్కు వివరములు వేదాంతాది విశేషపద్ధతిలో వెలసియున్నవి. అం మెల్ల అటుండ జానపదుల కాపట్టమున నచ్చిన ట్టులు రావణుని కొలువుకూటమున ఆంజనేయుని సంభాషణము, లంకను ఆతడు తగులబెట్టిన విధానము అనునవి.

సీతాదేవి ఆనవాళ్లు, లక్ష్మణదేవర నవ్వు, సీత సురటి, లంకాయాగము, సంక్షేప రామాయణము, సేతు మహాత్మ్యము మున్నగు గేయములలో హనుమన్న పాత్ర అత్యంత మనో హరముగ తీర్చిదిద్దబడినది.

సీతాన్వేషణకై బయలుదేరుచు అతడు రామునితో

'శ్రీకాంత రూపమ్ము మాకు యెరిగించి
అతివ మెచ్చేటట్టు ఆనవాలిమ్ము !'

అని అడిగి సీత రూపురేఖలు తెలిసికొనినాడు.

లంకలో ఆ వానరుని చూచి సీత వెనుకటికి మొన్నడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయోధ్య మెరుగవు యేలాగు వస్తివన్న ' అని ప్రశ్నించినది. అప్పుడాతడు

' వాలి సుగ్రీవులకు మేనల్లుడను నేను వల్లభుల బంటునమ్మా
ఆ వాయుసుతుడను హనుమంతు నాపేరు సీతమ్మ నమ్మవమ్మా '

అని ఆమెకు నమ్మకము కలుగునట్లు పలికినాడు. ఆతని మాట తీరులో ఆ సీతాదేవికెంతటి ఆదరణము లభించినదో ! ఆమె తన కష్టములను ఆతనికి ఎఱిగించు తీరున వ్యక్తమగుచున్నది. జీవమ్ము లేకుండ ఘటమున్నదని చెప్పుమన్నా ! అనియు

' దినదిన గండాలు దెయ్యాలతో పోరు హనుమమన్న చెప్పవయ్యా
రాముణ్ణి బాసి నే పడరానవస్థలూ పడితి నసురచేతను
చెప్పరాదోయన్న చెల్లెలాయంటేను చెడ్డమాటలు పుట్టును. '

అని (సీతాదేవి ఆనవాళ్లు) సీత హనుమంతునితో చెప్పుకున్నది.

సీతావిరహముతోనున్న రామునకు లక్ష్మణుడు తోడు నీడై యున్నాడు. రావణుని చెఱలో భీకరరాక్షసుల నడుమ నున్న సీతకు నా అనువారు లేరు. తన దుఃఖము నామె దిగ మ్రింగుచునున్నది. హనుమంతుని ఎదుట ఆమెకు దుఃఖోప శాంతి దొరికినది. విరహిణియై శోకరూపిణియగు సీతకు కొండంత ధైర్యము నిచ్చినది కోతిరూపపు హనుమన్నయే. సిజమారసినచో సీతమ్మ దుఃఖమును రామ లక్ష్మణులు ఊహించుకొనిరంతియే. హనుమంతుడు ప్రత్యక్షముగ చూచి నాడు. ఆమెకు అదునులో దుఃఖోపశమనమును గావించిన పుణ్యాత్ముడు అతడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతా హనుమంతుల కది తొలిపరిచయమే అయినను ఎంతో ఆప్తులుగా సంభాషించుకొనిరి. ఇక్కడ జానపదకవుల జవిలి సరుకు ఒకటి.

ఆంజనేయుడు తన కాకలియగు చున్నదనియు, అశోక వనమునగల చెట్ల పండొక్కటి తీసుటకు అనుతియ్యమనియు అడిగినాడు.

'పట్టితెచ్చినవాని పండ్లు మనకేటికి పదిలాన వెళ్లుమన్నా'

అన్నది సీత.

'ఒక్కపండూ నాకు సెలవిచ్చితేగాని వెళ్లనే జానకి'

అనుచు ఒక పండుకై వెళ్లినాడు. హనుమంతుడు తన వీర విహారప్రదర్శనమునకు చోటు ఈరీతిగా కూర్చుకున్నాడా ? అనిపించు సందర్భమిది.

లంకలోని రాక్షసులు హనుమంతుని వీర విహారములు చూచి రావణునితో విన్నవించు సందర్భములో

'అదికోతి కాదయా అలవిగాదెవ్వనికి అహంకార పురుషుడేమో
అవతార పురుషుడో అతడెవ్వడోగాని అలవిగా దెవ్వరికిని

అని చెప్పి ఆతని పరాక్రమమునకు హడలిపోయిరి.

బ్రహ్మాస్త్రముతో బంధించి రాక్షసరాజు కొలువునకు ఇంద్రజిత్తు కొని పోయినపుడు హనుమంతుడు రావణునిచూచి "అహోరూప ! మహో ! ధైర్యం" అనుచు రావణుని ఠీవికి ఆశ్చర్యచకితుడయినట్లు వాల్మీకి వర్ణన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపదకవులట్లుగాక రావణుని సింహాసనము కంటె ఉన్నతముగ తన తోకతో ఆసనమును ఏర్పరచుకొని దానిపై కూర్చొనినాడని వర్ణించిరి.

> 'ఘనముఖ్యులు కొల్వగా కొల్వుపై కూర్చున్న ఘనునిముందరనిడిరిదేవా
> ఘనవాలమునుజుట్టి గద్దెగా గూర్చుండి ఘనశౌర్యముననుంటివా దేవా!

అని రామునితో హనుమన్న స్వయముగా చెప్పినాడు. తాము అభిమానించిన హనుమంతుని రావణునికంటె ఉన్నత స్థానమున కూర్చుండబెట్టిన ఉచితజ్ఞులు వారు.

'లంకా సారథి' అను గేయమున రావణ హనుమానుల సంభాషణము సునాటకీయముగ సాగినది. అందలి పదముల కూర్పు జానపదుల రచనా విధానమునకు తీర్పు.

> 'ఏడేసు సముద్రాలు యేకమైపారగా యేలాగు వస్తివోరి
> నా కేడు సముద్రములు నీకేడు కాలువలు నిజమనుచువస్తినోరి
> ఏడుసముద్రములలో మకరి నిను మ్రింగక రానిచ్చెరా
> ఏడుసముద్రములలో మకరులు నీవు నా వేలు వంచగ లేరురా
> దక్షిణ పు యీలంక దానవులకేగాని తరమటర యితరులకునూ
> నన్నును నీలంక నిముషమాత్రములోన నిర్మూలనముగ జేతును
> ఎదిరించి నాతోను యింత మాటలు పలుకయేరాజు బంటురోరి
> కృత త్రేత ద్వాపర కలియుగములేలేటి గురురాము బంటురోరి
> నీరాజు కొలువులో నీపాటి బంట్లు యేపాటి కద్దు చెప్పరా
> నా వంటి బంట్లును నీవంటి తృణములు కోటానుకోటరోరి
>
> ... ...
> బలిమి చెడి లంకలో పడిపోను వస్తిని పంతంబులే రోరి
> బంగమైన యీలంక భస్మంబు చేసి నిను పట్టుకుపోదురోరి
> రావణుడ! నినుజంపి లంక భూతములకురణ విందుచేయింతునూ

నిజమునకు రావణుని చంపగల సామర్థ్యముగలవాడే హనుమంతుడు. కాని రాముని ఆజ్ఞ లేకపోబట్టియే తా నాపని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేయలేదని సీతతో విన్నవించినాడు, తన శక్తి ప్రదర్శనమును రాముని ఆజ్ఞ కోరుట ఆతని పద్ధతి. అతని స్వామిభక్తి పరాయణత అట్టిది.

రావణునితో సీతను దెచ్చుట పాడి గాదని ఎంతగానో వివరించినాడు. "సీతను దెచ్చుట నీతి కాదురా, దొరవని సించుకొని దొంగతినమేలా. అనుచు ఆమె నిచ్చి రాముని శరణు వేడుమని హితబుద్ధులు చెప్పినాడు.

హనుమంతుని కార్యజ్ఞతకు నిదర్శనము కాదగిన ఘట్ట మొకటి జానపదకవులు కూర్చినారు. హనుమంతుని జూచి రావణుడు-ఆతని వాక్చాతుర్యమునకు, కార్యనిర్వహణ చాక చక్యమునకు ముచ్చటపడి

> 'మారురాజ్య మనక మావద్ద కొన్నాళ్లు కొలిచినిలిచేయుండుమా
> రాజ్యంబులో సగము రాజ్యమిచ్చెద నీకు నమ్మి నా చెంతనుండూ,

యముని చెఱలోనుంచిన రావణుని వంటి పరరాజుచే-సగము రాజ్యమిచ్చెదను నా కొలువుననుండుమని ప్రార్థితుడైన ప్రజ్ఞా మతి అతడు.

కావుననే ఆతనిని రాముడు 'నీవు మా పాలిటి ఆత్మ బంధువుడవనినట్లు జానపదకవుల మాట.

రామునకు హనుమానుని యెడలగల అభిమానమును' ఆత్మబంధుత్వమును జానపదకవులు సమయము వచ్చినప్పుడెల్ల చాటుచునే వచ్చిరి. సేతుమహాత్మ్యమున భోజన సమయమున రాముడు ప్రత్యేకముగా, హనుమంతుని పిలచి పలికిన పలుకులు హనుమంతుని సమాధాన వచనములు స్వభావోక్తిరమ్యములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'హస్తంబు చాపియూ హనుమంతు బిల్చి
ధీరుడవు సుగుణగంభీరుడవు నీవు
పుత్రుడవు మిత్రుడవు సౌమిత్రికంటె
జలరాశి కట్టించి లంక సాధించి
రావణుస్నీ జంపి రామదేస్తివి
నీ ఋణము యెన్నటికి తీర్చంగలేను
కోరి నా పొత్తు నాకుడవరమ్మ నగ—
ఇట్లానతిత్తురా యినకులాధీశ :
వానర దగమునో నేనెంతవాడ
మీ పాదసేవకుడ మీపాలిబంటు
వనచరుల నేలేటి మనుజపతిగలడ ?
మా పూర్వ పుణ్యము మా పూజఫలము
నేటికి పండెనూ కన్నులా జూడ !'

వనచరుల నేలెడి మనుజపతి లేడనియు రాముడు తమ్ము ఈ రీతిగా సమ్మానించుట తమ పూర్వజన్మ పూజా ఫలమనియు ఉప్పొంగినాడు హనుమన్న.

లక్ష్మణుడు ఇంద్రజిత్తుతో యుద్ధము చేయుతరి హనుమంతుడు శరీరమును పెంచి ఆతనిని యెత్తుకొని మేఘమండలమున నిలచినట్లు జానపదకవి వర్ణన.

యుద్ధభూమిలో మూర్ఛిల్లిన సౌమిత్రికై సంజీవినీ పర్వతమును పెకలించి తెచ్చిన వీరుడతడు. సౌమిత్రి ప్రాణములు నిలబెట్టినవాడును అతడే. కావుననే కదా సంజీవి పర్వతం బెత్తిన అతని హస్తముల సుమిత్ర పచ్చల కడియాలు ప్రియమార బెట్టినది. కౌసల్య బంగారు అందెలు పెట్టినది.

హనుమానునికి రామునితోడి సాన్నిహిత్యమును గాని రాముని కుటుంబ సభ్యులతో అతనికిగల పరిచితినిగాని వాల్మీకి తడవ లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద కవులట్లు గాక అతనికి రాముని కుటుంబ సభ్యులతో నడచిన సంభాషణమును కూడ మురిపెముగ గ్రంథస్థము చేసిరి. ఉన్న విషయమును సూటిగా ప్రశ్నించుటలో ఆంజనేయునికి నదురు బెదురు లేదు. అరణ్యా వాసానంతరము రామాదులు తల్లులకు మ్రొక్కుచుండగా హనుమంతుడు ఈ తల్లులలో అడవుల కంపిన అమ్మయెవరని అడిగినాడు. లక్ష్మణుడు నయన సజ్ఞతో కైకను చూపినాడు. వెంటనే హనుమన్న నాడు రాముడొకడే కాపున పొమ్మంటివి నేడింద రము గలము నెలతరో వినుమమ్మా! అనినాడు.

"గుహ భరతుల అగ్ని ప్రవేశము"ను గేయమున రాముడు వానరసేనతో రాక్షసరాజుతో నందిగ్రామమునకు సీతా లక్ష్మణులతో కూడి వచ్చెను. వారిరాకలు తెలిసి బావ ఋష్యశృంగుడును నందిగ్రామమునకు వచ్చినాడు.

దీర్ఘ కాలానంతరము సీతారాములను చూడుటతోడనే మునికిని మనస్సు ద్రవించినది. అరణ్యా వాసమున వారు పడిన కష్టముల కతడు సాను భూతి చూపదొడగెను. ఎండ కన్నెరు గని జనకరాజపుత్రి అట్టి ఇడుములు కుడిచినదా ? కానిండు. కష్టము:లు గడచిరని సముదాయించినాడు. ఇంతవరకు సీతా రామలక్ష్మణులు పరస్పరము ధైర్యము చెప్పుకొనుటేగాని స్వజనుల యెదుట వారి కష్టముల ప్రసక్తి రాలేదు. ఋష్యశృంగుడు పెద్దవాడు. స్వజనుడు. సానునయ వాక్యములు పలుకుచున్నాడు. " స్వజనస్యహిదు:ఖమగ్రతో వివృత ద్వారమివో పజాయతే " అని కాళిదాసు మాట. స్వజనుల సమక్షమున దు:ఖము కట్టలు తెంచుకొని ప్రవహించునట. ఋష్యశృంగుని సమక్షమున సీతారామలక్ష్మణు:లకు అట్టిస్థితి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ పరిస్థితి చూచి ఆంజనేయుడు.

'ఎందరైనా మునులు యేతెంచిరి గాని
ఏడిపించేటిమునిని యెక్కడాచూడ '

మనినాడు. ఏడిపించెడి ముని అని ఋష్యశృంగునికి హనుమంతు డిచ్చిన గుర్తింపు బిరుదు. హనుమంతుని మాటలకు అంకురిత మందస్మితయై సీత తనకంఠమాలను తీసి హనుమంతునకిచ్చినది. దుఃఖనిర్భరమగు ఆసన్నివేశమున తన వాక్చాతుర్యముతో సీతను నవ్వించగలిగినాడతడు.

రాముని కుటుంబమువారు హనుమన్నను తమయింటి వానిగా తలచిరని జానపదకవి వర్ణన. "లక్ష్మణదేవరనవ్వు" అను గేయమున హనుమన్నను ఆరగించుటకు రమ్మనుట మర చిరి. ఆతనికి కోపమువచ్చినది. పులుతు పులుతు మనుచు వచ్చినాడు, 'ఇంటి వాడవు గనుక ఊరకుంటిమి. లెమ్మనా పొత్తున కూర్చొనుము ఉత్తమ పురుష' అన్నాడు రాముడు.

హనుమంతునకు కోపము తగ్గలేదు. అప్పుడు రాముడు.

'నీవుండగాగదే తమ్ములపంక్తి
భుజించగలిగితిని హనుమన్నవినుమ '

హనుమన్నయే లేనిచో లక్ష్మన్న మూర్ఛ తెలిసెడి వాడో లేదో! హనుమన్నయే సమయమునకు రానిచో భరతుడు అగ్ని ప్రవేశము చేసెడివాడే. సమయమునకు ఏతెంచి రామాగమనపు వార్త తెలిపి ఆప్రయత్నమాపినాడు. రామునకిట్లు తమ్ముల పంక్తిని భుజించు అదృష్టము కూర్చినాడు. ఎంతగా కోరినను పొత్తునకు భుజింప హనుమన్న రాలేదు. రాముడు భోజనము తాకగా చూచి ఆ పళ్ళెమును గొనపోయి అవిసి చెట్టెక్కి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాడు. రాఘవులు ప్రతిమాలగా రామచిలుకవలె రాముని చేతిమీద వ్రాలినాడు.

రాముని యింట హనుమంతుని తోడి తక్కిన కపుల సంతర్పణమును గూర్చియు, ఆతని ఉస్తి కాయ కూరను గూర్చియుగల కథనము ఈ సందర్భమున తడవ తగినది.

కపులందరు బారులు తీర్చి భోజనమునకు కూర్చుండిరి. ఉస్తికాయ కూర వడ్డించిరి. ఒకడు ఉస్తి కాయను నొక్కగా అది పైకి ఎగిరినది. వాడు నీకంటె నేను ఎత్తు ఎగురగలనని ఎగిరినాడు. ఆతనిని చూచి మరియొకడు ఎగిరినాడు. ఇట్లు ఒకరిని మించి ఒకరు ఎగిరి అయోధ్యా నగర మధ్యమమున కిష్కింధ వాతావరణమును చూపినారు. అందరికంటె చివరగా హనుమంతుడెగురబోగా సముద్రము దాటిన చతురుడవు కావా! నీ శక్తి నేనెరుగనా, శ్రమపడకు మని రాముడాతనిని పట్టి అతని ఆవేశమునును అదుపులో పెట్టినాడు.

ఈరీతిగా లౌకిక విషయములనే గాక భక్తివిషయము నను జానపదకవుల హనుమన్న పెద్దగా నిలచినాడు.

పట్టాభిషేకసమయమున రాముడు సీతతో రత్నాలహార ములుముత్యాలసరములూ ఈరాణువకు ఇమ్మనగా ఆమె చిరునవ్వుతో ఒకహారమును తీసి వాయుసుతుని మెడలో వేసినది. ఆవానరవీరుడు వృక్షమునెక్కి పణుగురాతిపైని పతకంబు నుంచి బద్దలుగొట్టి చూచినాడు. అందుతారకము లేదని రాముని చెంతచేరి—

> దాసునిదరి జేర్చు తారకంలేని
> యీతావళంబేల పతకంబులేల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని కాళ్ళపై బడిన హనుమను లేవనెత్తి కరుణా సముద్రుడగు రాముడు కపికులోత్తము కర్ణములో తారకమంత్రము చెప్పి నాడు. ఈ సృష్టిలోని సకల పదార్థములందును రామ నామ ముండితీరవలెనని ఆంజనేయుని కోరిక. అదిలేని వస్తువు వృథా యని ఆతని భావన. రామునికంటె రామనామమే మహాత్మ్యము గలదని ఆతని విశ్వాసము.

అది సేతుబంధన సమయము. కపులెల్లరు తెచ్చిన పెద్దపెద్ద బండరాళ్ళపై హనుమంతుడు శ్రద్ధతో 'రామ' అని చెక్కుచుండెను. ఇంతలో రాముడటు వచ్చెను. తానును వారధి నిర్మాణమునకు రెండు రాళ్ళను అందించి సాయపడవలె నని తలచి రాయి నెత్తినాడు. హనుమంతుడు ఆ రాయి వలదని వారించినాడు. ఏమని రాముడడుగ ఆ రాయిపై ఇంకను నేను రామనామము చెక్కలేదు. అది తేలదనినాడు. అదేమి రాముడను నేనే కదా ! నేనే స్వయముగా వేసిన ఏల తేలదనెను. హనుమన్న వెంటనే

'రాముడయినాగాని రామ వ్రాయక తేలదూ'

అనెను. ఐనను రాముడు రాయివేసి చూచినాడు. అది మునిగి నది. తన నామ మాహాత్మ్యము తనను మించినదని అప్పుడు రాముని కెరుకపడినది. ఆభక్తుని అప్రగాఢ విశ్వాసమునకు పరమాత్ముడు పరమానందభరితుడైనాడు.

హనుమంతునికి హారము నిచ్చుట, అందాతడు తారక మునకై వెదకుట పెక్కు గేయములలో ప్రస్తావితమైయున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాలమునకు నిప్పుపెట్టుటకు గుడ్డలుచుట్టు సందర్భమున తోకను అదేపనిగ పెంచినాడు హనుమన్న. సీత చీర తెచ్చి చుట్టుడనగానే పెంచిన తోకను చిన్నగా కుంచించుకొన్న ఉచితజ్ఞుడతడు.

భరతుని చూచి వచ్చి అట్టి భక్తుడు లేడని నొక్కి చెప్పిన సద్విమర్శకుడతడు.

సంజీవి పర్వతమునకై వేగినపుడు దారిలో ఎదురయిన కాలనేమి, మకరి, మునులిచ్చిన విషజలముల బారి నుండి తప్పించుకొని పెక్కు కష్టములకోర్చి ఆ పర్వతమున సంజీవి కరణికై అచ్చటి రాళ్లను ప్రశ్నింప అవి పలుకకపోగా–

' అడిగినా యెరుగునా యీరాళ్లకరుగునా యీలోకమందు నిపుడు
పెద్దపెట్టున జుట్టి పెల్లి పెల్లగించె సంజీవిపర్వతమ్ము

పరత్వమునే పెల్లగించి సూర్యోదయము కాకుండ వేళ తప్పకుండ తెచ్చినాడు. సౌమిత్రి ప్రాణముల నిలిపినాడు.

వేళతప్పకుండ పనులు చేయగల హనుమన్న కాశీ నుండి లింగమును తెచ్చునపుడు మాత్రము ముహూర్తము దాటబెట్టినాడు. రాముడు సైకతలింగము ప్రతిష్ఠించినాడు. ఇంతలో లింగముతో హనుమన్నరాగా – నీలింగము కూడ ప్రతిష్ఠించెద. నీలింగము దర్శించనిదే నాలింగము చూడ ఆజ్ఞ లేదనికట్టడచేసెదను. విచారించకుమని బుజ్జగించినాడు– సేతుమాహాత్మ్యమను గేయమున.

' హనుమంతులింగంబుదర్శించిగాని
రామలింగనిజాడ సంహంబులేదు
తీర్థఫలము లేదు త్రిలోకములను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాశీయాత్రికులు కాలభైరవునర్చించిగాని విశ్వనాథుని సేవింప నట్లై. రామేశ్వర యాత్రికులు హనుమంతులింగమునర్చించిగాని రామలింగని సేవింపరు. ఈకట్టడి నాటినుండి నేటికినిసాగుచు నేయున్నది. హనుమంతుని యెడల సీతారాములకు గల అభిమానము, గౌరవముకొలలేనివి. ఆతనినివారు ఆత్మబంధుడా! అనియు జీవరక్షకుడా! అనియు ప్రియమార పిలచి తృప్తినొందిరి. సీతకు హనుమన్న యెడలగల ఎనలేనిగౌరవమునకు, కృతజ్ఞతా భావమునకు అద్దము పట్టు సన్నివేశమొకటి జానపకదవులు కూర్చికొనినారు.

పట్టాభిషిక్తుడయిన శ్రీరాఘువులకు సుగ్రీవమహరాజు భక్తితో మాణిక్యములతోగుచ్చిన సరము తెచ్చికానుకగా నిచ్చి నాడు. ఆసరమును రాముడు తన దేవేరికిచ్చుచు

ఎవ్వారిమూలాన వృద్ధిబొందితివోవారి కిమ్మని పలికే

వెంటనేసీత—

'నా యాత్మబంధుడ ! జీవరక్షకుడా
మాయన్న హనుమంతు రమ్మనుచు బిలిచే !

హనుమన్నను ఆదరముతో, పుత్రివాత్సల్యముతో మాయన్న హనుమంతూ ! అని పిలిచినదా తల్లి. లంకలో చొరబడి ఆమె ప్రాణము నిలబెట్టిన ఆత్మబంధుడు ఆంజనేయుడే గదా !

హనుమన్న కారణముగా ఆమెకు ఆజాతియే ప్రీతి పాత్రమైనది. కుశలవుల యుద్ధమున హనుమంతుడు కూలగా ఆ బాలకులు అమ్మకు కోతులనిన ప్రీతి వీనిని కొనిపోదమని తల్లి యొద్దకు కొనిపోదురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హనుమన్ననట్లు చూచుటతోడనే సీత బాలకులను మందలించినది. నా ప్రాణరక్షకుని ఇట్లు పడవేసితిరా ? అని పరిపరివిధముల పరితపించినది.

అయోధ్యానగరవాసులు అంతఃపురకాంతలు అందరును హనుమన్నకు కృతజ్ఞతలు చెప్పువారే. ఆతని మేలును కీర్తించువారే. ఎవరెన్ని విధముల అభినందించినను చిరునవ్వు నవ్వుచు చిద్విలాసముగ తిరుగాడుహనుమన్న శ్రీరాముడు కృతజ్ఞతను వ్యక్తపరుచు నెడచూపిన వినయసంపద విస్తార ప్రశస్తిగలది.

లక్ష్మణుడు మూర్ఛనుండి తెలివొందగానే రాముడు తమ్మునితో 'నెరవకులక్ష్మణా నెరపెల్లదీర్చెను వేగమెవాయు సుతుడూ, అని చెప్పుచూ

> 'హనుమంతునిదిక్కు అప్పుడె చూచియు అతిహితుడవౌదు వనియె
> హస్తములు ముకుళించి దక్షిణపుతట్టుకు హనుమంతు కదలిపోయె

రాముని మెచ్చుకోలువినుచు ఆతడక్కడ నిలవలేకపోయినాడు. హస్తములు ముకుళించి అటనుండిమర్యాదగా తప్పుకొనినాడు.

ఇట్టి సన్నివేశములు జానపదసాహిత్యమున ఒకటికి మించియేయున్నవి.

> 'దూషకులనందరినీ ఖండించ బుట్టినాదొడ్డ వాడవు నీవయా
> అనదక్షిణపు తట్టుదానవులువచ్చిరని హనుమంతు కదలిపోయె

హనుమంతునకిట్టి వినయసంపద అమర్చిపెట్టినది ఆంధ్రజానపద కవుల జాణతనము. అదిమెచ్చతగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హనుమంతుని పాత్రచిత్రణమున ఆంధ్రజానపద కవులు జాణతనమునే కాదు తెనుగుతనమును లెస్సగ ప్రస్ఫుట మొనర్చిరి ఆంధ్రజానపదకవుల రచనమున రాముడు రామన్న, రామయ్య ఆయెను; లక్ష్మణుడు లక్ష్మన్న, లక్ష్మయ్య అయినాడు.

హనుమంతుడు హనుమన్న అయినాడు. ఇక్కడ మరొక విశేషము ఈ'హనుమన్న, అనునామమునే జానపదకవులు ఆమ్రే డితముగా వాడిరి.

అయోధ్యకు రాకమున్ను అరణ్యావాసమున లంకకు, నందిగ్రామమునకు పంపునెడ హనుమన్న అనుపిలుపే. అంతఃపుర ములో రాణివాసపు స్త్రీలనగరులకు పంపునెడను రాముడు–.

'రావోయి హనుమన్న పోవోయి వేగ
కౌసల్య నగరికీ నీవు వేంచేసి......

అనుచు–హనుమన్న! అనియే సంబోధించినాడు.

'అన్న' అను తెనుగుపదము చివరచేర్చుటచే హనుమ శబ్దము తెలుగైనట్లు హనుమంతుడు చనువు మానముగల దగ్గర బంధువైనట్లు పిలుపు ద్వారా వ్యక్తముచేసినారు ఆంధ్రజానపద కవులు. వారి తెనుగుతనపు గడుసరి గరువమట్టిది.

ఊర్మిళ

ఊర్మిళ జనకమహారాజునకు ఔరసపుత్రిక. లక్ష్మణుని దేవేరి. వాల్మీకి రామాయణము ననుసరించి ఊర్మిళగూర్చి పాఠకులకు తెలియనగు విషయమింతియే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామాయణము రాముని చరితమగుటతో మరదళ్ల గూర్చి యందుప్రసక్తి, ప్రాధాన్యము లేకపోవుటలో దోషము లేదు. మాళవి, శ్రుతకీర్తులు సీతారాములు అరణ్యవాసమున కేగినపుడు తమ తమభర్తలతో అత్తలతో పొత్తుగలిగియుండి నట్లు మనమూహించు కొనవచ్చును. కాని భ్రాతృ సేవా పరాయణుడగు లక్ష్మణుడు సీతారాముల వెన్నంటి యరణ్యమున కేగినాడు ఆ యేగునపుడు తల్లివద్ద యనుమతి వేడినాడు. సుమిత్ర మహాజ్ఞానివలె 'మాంవిద్ధి..........' యని తెలిపి పంపినది. ఏదో రాచకార్యముపై రెండుఘడియలలో తిరిగివచ్చు ప్రయాణము కాదది. పదునాలుగేండ్ల దీర్ఘప్రవాస యాత్ర అది. అట్టితఱి ఊర్మిళతోకూడ ఒక్కమాట చెప్పి వెళ్ళుట కనీసధర్మము. తల్లినుండి పొందిన యనుమతిని సతినుండిగూడ పొందవలెను గదా! మహాకావ్యరచనా దురంధరుడగు వాల్మీకి రామునియందే దృష్టిగలిగి ఊర్మిళను మరచియుండ వచ్చును. తాళిగట్టిన భార్యను లక్ష్మణుడే విస్మరించుట విస్మయావహము. భ్రాతృసేవా తత్పరత ప్రియురాలిని మరపించినది. అట్లే యనుకొందము. అక్క, బావ. భర్త అరణ్యవాసమున కేగిన విషయము ఆ తరువాత నైన ఊర్మిళకు తెలియునుగదా! అట్టియెడ ఆ యమ మనస్థితిని వర్ణింపవలసిన యవసరమెంతేని గలదుగదా! ఆమెకర్మమున కామెను వాల్మీకియు, భర్తయు, పాఠకులును విస్మరించిరి. కాని ఆంధ్రజానపదులామెనట్లు వీడలేదు. సానుభూతి చూపుటలో వారికి సాటిరాగలవారులేరు.

వారు తీర్చిదిద్దిన ఊర్మిళ అంధేతర విమర్శకులనుగూడా నమితముగ నాకర్షించినది. లక్ష్మణనేవరనవ్వు, ఊర్మిళాదేవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిద్రియను పాటలను - శ్రీ దేవేంద్రసత్యార్థి ఆంగ్లభాషలోనికి పరివర్తించెను. ఆసందర్భమున వారివిమర్శక వాక్యములుకొన్ని.

Lakshmana's Laughter is a significant Telugu ballad...The only Telugu ballad that challeng s comparison with this is *Urmila's Sleep*...Lakshmana is an ideal brother and Urmila an ideal wife.

Lakshmana and Urmila are ideal characters. The Andhra woman is proud of them. It may be noted that Rabindranath Tagore in one of his early essays in *Prachin Sahitya* strongly blamed the poet Valmiki, for showing indifference towards Urmila and the contemporary Hindi poet Maithilisaran Gupta, taking his cue from Tagore wrote *Saket* a new Ramayana, laying stress on Lakhmana and Urmiia in place of Rama and Sita. The Andhra Ballads are more remarkable in this light......the interest is maintained by an unstudied poetry.

"*Meet My People*"—

ఊర్మిళాదేవిని గుఱించి శ్రీవిక్రమదేవవర్మ ఇట్లు వ్రాయుచున్నారు.*

కథిత పాత్రములను యథోచితములుగా వర్ణించిన వాల్మీకి మహర్షి సాధ్వీశిరోమణి యయిన యూర్మిళాదేవి నుపేక్షించుట యత్యంత శోచనీయము.

* శ్రీ మహారాజ విక్రమదేవవర్మ రచనలు, పుట 102-104.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయమ దేనియందును వినుత గుణగణ యయిన సీతాదేవికి దీసిపోవునది కాదు. ఆమె జనకరాజ నందని దశరథేశ్వరునికోడలు అద్వితీయవీరుడును, భ్రాతృభక్తుడు నయిన. లక్ష్మణస్వామికి సహధర్మిణి, నవయౌవన; మఱి నూతనవధువు ఆమెయొక్క వనవాస క్లేశముకంటె పతివిరహమె యధికతర బాధాకరమని తలంచి పతినెడబాయజాలక యతని వెంట వెళ్ళగా దాను పతియానతి శిరమునదాల్చి సకలోపభోగ పరిపూర్ణమయినరాజ భవనమునందు సఘవలయిన తోడికోడండ్రతోడ నివసించుచు చతుర్దశాబ్దములు పతివిరహ దుఃఖమును సహించియుండుట సామాన్యకార్యం కాదుగదా! ఆమె యింద్రియ సంయమమును, మనోదార్ఢ్యమును లోకోత్తరము లనకతప్పదు. అట్టి సాధ్వీలలామ యేకారణమువలననో వాల్మీకి మహర్షిదృష్టికి దూరమయినను స్వభావ వర్ణనాప్రియుండయిన కాళిదాస మహాకవి దృష్టికిని శ్రీకంఠపద లాంఛనుండయిన భవభూతి దృష్టికిని, దక్కిన కవివరుల దృష్టులకును దట్టకుండుట మిక్కిలి విషాదకరమయిన విషయమే'.

వాల్మీకి, కాళిదాసు, భవభూతి మున్నగు సంస్కృత కవులే కాక భాస్కరుడు, గోపీనాథుడు మున్నగు ఆంధ్రకవులు కూడ తమ కావ్యములందు ఊర్మిళాదేవిఊసు ఎత్తవలసిన రీతిని ఎత్త లేదు. కాని తెనుగు జానపదకవులు మాత్రము ఊర్మిళ వృత్తాంతమును అక్షరరమ్యముగ అభివర్ణించి యున్నారు.

పతి లక్ష్మణుడు అన్నయగు రాముని వెంట వనమునకు వెడలి అయోధ్యకు తిరిగివచ్చునంతవరకు ఊర్మిళ ఇతరవ్యాపారములన్నియు కట్టిబెట్టి మైమఱచి నిదురపోవుచుండెననియు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంతకాలము అడవిలో లక్ష్మణుడు నిద్రపోక యుండెననియు జానపదరామాయణ కథనము.

ఊర్మిళతో చెప్పి లక్ష్మణుడు రాముని వెంట అడవికిపోవు ఘట్టమును లంకాయాగము అనుపాట ఇట్లు వర్ణించుచున్నది.

'ముందర శ్రీరాముడు వెనుకను లక్ష్మన్న
వనములకు పైనమయిరి
తనవెనుక తమ్ముణ్ణి తాతిరిగిచూచి
'యోతమ్ముడా! యనిపిలచెను
,ఒప్పుగా నీభార్య ఊర్మిళతోపోయి
ఒకమారు చెప్పిరమ్మి

... ...

అప్పుడు లక్ష్మన్న అతివేగిరమ్ముగా
అతివ నగరికి వచ్చెను
ఒప్పుగా ఊర్మిళ జాలరిగుంటలో
జలకములాడుచుండె
పతినిచూచి తానుఎదురుగావచ్చెను
ముందరా నిలచుండెను

... ...

పెద్దదానవునీవు యోబుద్ధిశాలిరో
యింతిరో వినుమానెను
'మాయన్న మావదినె పదునాలుగూయేండ్లు
వనప్రవేశమానెను
వారివెంటనునేను కొలువనే పోతాను
వనితరో! వినుమానెను

... ...

'మిమ్ముబాసి నేనుయెట్లు తాళుదును
మీవెంట వత్తుననెను
నిలువవుప్రాణాలు నిజముసుమి నామాట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నమ్మ ముమ్మాటికిని'
'దావ నడచిన మార్గాన నడువరాదందురూ
యేలాగు వేగింతును ?
దావమాటాధ్వని భూమిపై వినరాదు
యేలాగు వేగింతును ?
కాంతరో! నీవింత శోకించనేటికి
నాకు వెళ్ళకతీరదు
పచ్చనీ పోకలూ తెల్లని ఆకులు
గాలించినా సున్నము
పట్టుమని ఊర్మిళా దోసిటాబోసెను
ఏడుగిరులే వాగ్రెను
అప్పుడు లక్ష్మన్న అలివను చూచుచు
అన్న వద్దకువెళ్లెను.
... ...
అప్పుడు ఊర్మిళా వారువచ్చినదాక
నొకవ్రితము పట్టుండెను
ఆహారముమాని ఆదేవి పాన్పునా
పవళించి తానుండెను
వీపునా నెమలిపురి కసువులే మొలచెను
నెత్తి వెదురుకొమ్ములు
గెడ్డాన గేచంగిగూడులు పెట్టెను
చంక వెదురుబోదెలూ
గుండెల్లమీదనే గూళ్లబెట్టెను
ఒడలెల్ల పుట్టదట్టె
అంతట ఊర్మిళవారు వచ్చుదాక
నొకమానుయై యుండెనచట!.

పదునాలుగు సంవత్సరములు ఆమె మాగ్రినుపడి ఇట్లుపడి యున్నది.

ఆమె తరువాత వృత్తాంతము 'ఊర్మిళాదేవి నిద్ర' యనుపాటలో నిట్లుగలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయోధ్యకు తిరిగివచ్చిన తరువాత వదిన సిఫారసుమీద అన్నగారు యాజ్ఞ సేయగా లక్ష్మణుడు ఊర్మిళవద్దకువచ్చినాడు. ఆ భార్యాభర్తల కది చిరవియోగానంతర సమావేశము. లక్ష్మణుడు కేళీగృహము చొచ్చినాడు. పాన్పుపైని ఊర్మిళని చూచినాడు. తాకుచు ఆమెకోక సవరించినాడు. ఆమె మేని మీద చల్లని తళ్లు పూరించినాడు. ఆ పాన్పుమీద కూర్చుండి సంభాషణ ప్రారంభించినాడు. అమృతధారలు కురియగా పలికి ఆత్మ చల్లన చేయ'మని యర్థించినాడు.

ఆమె తన్నుతాను మఱచియున్నది. ఈ సద్దుకు ఒకింత తెలివి వచ్చినది. ఆ అఱకొఱ తెలివిలో ఆమె తమకమున వణక దొడగినది. వచ్చినవాడు లక్ష్మణుడే యని యామె పొత్తి పట్టలేదు. 'అయ్యో! మీరెవరయా? ఆగడములకు వచ్చినారు, అని అడిగినది. హెచ్చయిన వంశమునకు అపకీర్తి వచ్చినది' కీర్తి గల యింటబుట్టి అపకీర్తి తెచ్చితి నని అఘోరించినది. బుట్టరా? నావంటి తల్లి లేదా మీకు?' అని, ఉల్లము ఆడతోడున ఉచ్చిపోనాడినది.

మీరింత కానిపని చేసిరిగాని - 'మా అక్క బావవిన్న మిమ్మిపుడు బ్రతకనివ్వరు జగతిలో' అనినది, అంతటితో ఆగలేదు. "మా అక్క మరది విన్నా మీ ప్రాణములకు హాని గలుగు' అన్నది. ఆ శ్మేశ్వరుని అక్క మరదిగా పేర్కొనిన ఉచితజ్ఞురాలామె. ఊర్మిళ పలుకులు మంచి ముత్తెముల వరుసలు.

అందుమీద లక్ష్మణుడు తాను శ్రీరాముని తమ్ముడ నని జనకుని అల్లుడనని సీతకు మరదినని, నీ పేరు ఊర్మిళ అని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనవాళ్లు చెప్పినాడు. 'నిన్ను పాసినది మొదలు నిద్రాహారము లెఱుగను. ఇంకను నీవు గుర్తింపక పోయినచో కత్తి ఒర తీసి కంఠము తెగవేసుకొనెద 'నని తెగువ ప్రదర్శించినాడు.

ఊర్మిళకు ఉవ్వెత్తుగ తెలివి వచ్చినది. దద్దరిల్లుచు ఆమె లేచినది. వచ్చినవాడు ప్రాణవల్లభుడని తెలియగా ఆమెకు ప్రాణములు తేజరిల్లినవి.

తోడనే ఆమె పతి పాదపద్మములపై పడి మ్రొక్కినది. అంతట లక్ష్మణుడు ఆమెను కరముల లేవనెత్తి గ్రుచ్చి కౌగిట చేర్చుకొనెను. పదునాలుగేండ్లు తనను విడచియుండెనను దుఃఖమొక్కసారిగా ఊర్మిళకు భరింపరానిదయ్యెను. లక్ష్మణునిపై యామెకు అణచుకోలేనంతగా కోపము వచ్చినది. వెంటనే-

'మా తండ్రి జనకరాజు మిమునమ్మి మరచి కల్యాణమిచ్చె
మానవంతుడల్లుడనుచు తెలియకా మదిని యుప్పొంగుచుండి
చిత్తమొక దిక్కునుంచి సమయమున చిన్నబుత్తురు యింతులా"

జనకమహారాజు తన అల్లుడు మానవంతుడను భ్రాంతితో ఉప్పొంగుచుండెనని తండ్రి వెఱ్ఱితనమునకు చింతించినది. కాని లక్ష్మణునకీ మాటలు గట్టిగనే తగిలినవి. అయినను దుఃఖ వశమున పలుకు సుదతి భావము తెలసి అతడు -

'తరుణి పదునాలుగేండ్లు నిను విడిచి ధరియిస్తినే ప్రాణము
ఆహార నిద్రలను యెరుగనే అతివ ! నీమీదయాన
పుణ్యపురుషుల స్త్రీలను యెడబాపి పూర్వజన్మమున మనము
ఎన్నెన్ని యుగములైనా ఇది మనకు అనుభవించక తీరదు'

సతిపతుల ఈచింత చూచి కౌసల్య కలగచేసుకుని వారిని లేవదీసి అభ్యంగనము చేయించి, అలంకరించి ఆహారము పెట్టినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ దంపతులకు పదునాలుగేండ్ల పస్తునకు పిమ్మట అదే అన్నప్రాశనముహూర్తము. ఈ పదునాలుగేండ్లుగా ఊర్మిళ అన్నము మానినది కాని, నిద్రపోయినది; లక్ష్మణుడు ఆహారమును ముట్టలేదు, నిద్రయుపోలేదు.

అంతటి సంయమ శక్తిగల ఆదంపతుల చిరవియోగానంతరమైన ఆ సమావేశమునకు ఊర్మిళ జడలో బొడ్డుమల్లెలు, జాజులు - శయ్యమీద మల్లెపువ్వులగాలి - గదిలో సంపెంగ పూవులగాలి. పచ్చిపోకలతో, పండుటాకులతో, ముత్యాల సున్నముతో తాంబూలము.

శయ్యపై కూర్చుండి లక్ష్మణుడు-ఊర్మిళ కీలుకొప్పమర విడచి నేర్పుతో జడలల్లెను. బొడ్డుమల్లెలు జాజులు జడపైని శృంగారముగ జుట్టెను. ఏ పతిబంధకన్యయు నోచుకోని యదృష్టమిది ఊర్మిళకు పట్టినది.

ఇట్టి శృంగార వైభవమునడుమ ఊర్మిళ భర్తను వేసిన మొదటిప్రశ్న తనకు సంబంధించినది కాదు. సమయమునకు సంబంధించినది కాదు. లక్ష్మణునకు సంబంధించినదియు కాదు - 'సింహవిక్రములు మీరుయుండగా సీతెట్లు చెరబోయెను ?' అని

సీత జనకుని పెంపుడు కూతురు. ఊర్మిళ జనకుని ఔరస పుత్రి. అయినను ఆయక్క-చెల్లెండ్రపొత్తు అవధిలేనిది. ఊర్మిళవద్ద ఆత్మార్థమన్నదే లేదు.

కావుననే శ్రీ విక్రమదేవవర్మ 'నిష్పక్షపాత బుద్ధితోడ రామాయణమును జదువువారు సీతాదేవికంటె నూర్మిళాదేవి యధికతర యని యనక మానరు' అనగలిగిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయిన నిక్కడ యొక్క శంక. రామాయణమున ఊర్మిళ ప్రశంసయుండవలసినంతగా లేనికదా శ్రీ వర్మగారు మొదటలో చెప్పినారు. సీతాదేవికంటె నూర్మిళా దేవి యధికతరమనుటకు వాల్మీకి రామాయణముకంటె లంకా యాగము, ఊర్మిళాదేవి నిద్ర అను ఈపాటలే ఆధారములని యనవలసియుండును.

ఊర్మిళాదేవి ఉబుసు ఎత్తు చక్కసి పాట మఱియొకటి యున్నది. అది లక్ష్మణదేవర నవ్వు' అనునది. ఇందు చమత్కార మైన చక్కని సన్నివేశమొకటి గలదు. మరదళ్ళకు తెలియ కుండ మాటుగానుండి రాముడు వారిని చూచును. ఈచూచుట మునుల ఆజ్ఞ పొంది, సీత అనుమతితోను.

" సభలోనుఉన్న మహాసనుల జూచి
మరదళ్ల జూడవచ్చునా యని తానుబలికె

ఇది రాముని ప్రశ్న

' తరుణలకళ్లాను తమరు బడకుండా
తరుణులను జూడవచ్చు తప్పేమిలేదు

ఇది మునుల ప్రత్యుత్తరము.

ఆమీద రాముడు సీతను "మరదళ్ల నేరీతి జూపెద" వని యడుగును. దానికి సీత

' రాణివాస స్త్రీలను రాజు చూచుటకు
ఇటువంటి కోరికలు నేచూడ లేదు '

అని విస్తుపోవును. అంతట రాముడు
' అతివరో అందుకూ అడ్డాడబోకు
పెద్దలు మహామునులు ఒప్పుకున్నారు '

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని బ్రతిమాలినాడు. సీత అంగీకరించును.

చాటున శత్రుఘ్నుడు రామునకు మరదళ్లను చూపించి చెప్పను.

> ' గవాక్షమార్గాన కనుదృష్టియుంచి
> రెప్ప వేయకను కనువిప్పె మోహమున
> అట్టె తొలకరి మెరుపు హంసనడకలది
> పుత్తడి నడబొమ్మ లేడివలెచూపు
> కాంతకు చందనం బూయుచున్నది
> అదేవి యెవ్వరు ? శత్రుఘ్న ! అనెను
> ... ...
> సౌమిత్రి భార్య ఊర్మిళ అనెను '

లక్ష్మణునివలె ఊర్మిళయు ఎట్టినిది.

ఊర్మిళ ప్రస్తావన మరల కుశలవ కుచ్చలకథలోవచ్చును శ్రుతకీర్తివలె యీామెకు ప్రతిఘటించి మాటాడు నేర్పులేదు. అక్కపైగల మక్కువతో చదురునకేగి అవతారపురుషుని కీర్తించి అక్కను కావుమని కంబము మాటునుండి వేడుకొని వత్తిగిలినది.

కొలువులో కంబము మాటుగా సిగ్గరికత్తెగానున్న ఊర్మిళ అక్కను సంహరించి వచ్చిన లక్ష్మణుని ఎదుట నిలచి "అక్కను చంపిన ఖడ్గముతోడనే తనను కూడ చంపుమని నిలదీసినది". సీతను చంపలేదని లక్ష్మణుడు నిజము చెప్పువరకు ఆమె ఆ పతికి అడ్డు నిలచియే యున్నది. సీత యెడల ఆ చెల్లెలికి గల ప్రేమయట్టిది. అక్కయెడలనే గాక అక్క సంతానము ఎడలను ఊర్మిళకుకల ప్రేమ అగ్గలమయినదని జానపదకవుల వర్ణన. ఊర్మిళ జనకుని యింటనుండగా ఆడుకొనిన ఆటవస్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వులను అత్తవారింటికి తనవెంట అరణము తెచ్చుకొన్నదట. ఆటవస్తువులను అంతగా పదిలపరచుకొని అత్తింటికి తెచ్చుకొన్న ఊర్మిళ వస్తువులు నిరర్థకము కాలేదు. మునిపల్లెలో సీతకు తనయులు కలిగిరని తెలియుటతోడనే తనవస్తువుల నామె యథాకాలమున లక్ష్మణునకిచ్చి వారికి పంపినది. అంతఃపుర ములో ఆటవస్తువులు క్రొత్తగ చేయించిన యెడల నెవరికయిన ననుమానము కలుగ వచ్చును. కాని ఇట ఆటవస్తువులు ఆమె చిన్ననాటివి. చెడిచప్పుడు లేకుండ ఆమె తీసి పంపినది. ఊర్మిళకు వస్తువులపై గల జాగ్రత్తకు, అక్కపిల్లలపై గల మమకారమునకు ఈ ఆటవస్తువులు ఉదాహరణములై నిలచినవి మునిపల్లెలో తనయుల జోలపాటను సీత,

> ' ఉంగరములేగొనుచు ఉయ్యాల గొనుచు
> ఊర్మిళా పినతల్లి వచ్చెనేడవకు

అనుచు ఆరంభించినది. ఆటవస్తువులే కాక ఉంగరముల వంటి ఆభరణములు, ఉయ్యాలవంటి ఉచితసామాగ్రి కూడ ఊర్మిళ తేగలదని సీతభావనగా 'కుశలవుల తొట్టె' అనుపాట చెప్పు చున్నది.

సీతా రాముల పునస్సమాగమానంతరము లక్ష్మణుడు ఊర్మిళ వీరి సంభాషణమున ఊర్మిళ మాటకారితనము తేట తెల్లమగును.

సీతను చంపిరమ్మనిన యన్నమాటను ధిక్కరించి యామెను ప్రాణములతో నిలిపినందులకు రాముడు లక్ష్మణుని ప్రశంసించి దీవించి పంపెను.

> ' కేళీగృహమునకు చనుదెంచెను యపుడు
> ఊర్మిళ వచ్చె లక్ష్మణు సన్నిధికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
వచ్చిన సతిని చూచి యప్పుడు
సరసములాడుతు సంతోషముగ
కలకలంనవ్వుతు యిట్లని పలికె
అక్కను చూస్తివ యతివరో నీవు
తనయుంజూస్తివ తరుణిరో యనెను

అంతట ఊర్మిళ –

'జూస్తిమి మీ కృపజాల గలిగుండగ
కలిసితిమి మేమందరమనెను.'

కాని యామెకా అన్నదమ్ములమీద నమ్మకము గలుగలేదు కాబోలును. వెంటనే

'అడలగరాదు మీవెంట నెప్పుడు
చంపనున్నది దిక్కెవ్వరు మాకు'

అనినది. వెంటనే లక్ష్మణుడు –

'దిక్కెయెక్కడ గలదని దలిచెదవా
యన్నదమ్ములూ మేముండగను'

అనెను. కాని ఊర్మిళ

'నమ్మరాదు మీయన్నదమ్ముల
నవ్వుతును చంపించె రాఘవులు
అంయూర్మిళ బలికిన పలుకులకు
చిరునవ్వు నవ్వెను లక్ష్మణుడు'

'నవ్వుతును చంపించె రాఘవులను' మాట ధర్మరాజు మెత్తని పులి యన్న తిక్కన పలుకులకు సాటియైనది. అన్నదమ్ముల నిల్లు సూటిగా ఎత్తిపెట్టిన మాటలకు చిరునవ్వు నవ్విన లక్ష్మణుడు నిజముగ సహృదయుడు. సతి పలుకులకు కోపింపని సహృదయుడు. నేర్పుతో జడలల్లగల సరసుడు లక్ష్మణుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ సతిపతుల సామరస్యమట్టిది. కావుననే వనవాసము నకు పోవుచు లక్ష్మణుడు ఊర్మిళ ఉనికిపట్టున ఏడుగిరులు వ్రాసెను. వానిని ఆమె దాటలేదు పతి మాటయేగాదు పతి గీసినగీటులు గూడ జవదాటని సాటిలేని పతివ్రిత ఆమె. సీతను ఒంటిగ విడచి వెళ్లుచు లక్ష్మణుడు పర్ణశాలవద్ద 'ఏడుగిరులు వ్రాసినాడు' సీత వాటిని పాటించలేదు. పాటించనందుకు ఫలితము అనుభవించియుండ వచ్చును. అది వేరుసంగతి. కావుననే సీతకంటె ఊర్మిళ మఱింత ఉత్తంసురాలనుట.

సీతది పది మాసముల చెరమాత్రమే. ఊర్మిళది పడక గదిలోపదునాలుగు నిండు సంవత్సరములు ఒళ్లు తెలియని చెర.

బావ నడచిన మార్గమున నడవరాదను, బావమాట చెవిని పడనీయకూడదను సంప్రదాయమును లక్ష్మణుడు చెప్పుట తోడనే ఊర్మిళ లక్ష్మణుని పోనిచ్చి తాను పట్టణముననే యుండుటకంగీకరించినది. పతికి మారాడని పతివ్రిత యామె.

ఆమె ఉత్తమ గుణము అట్టిది.

పచ్చిపోకలు, పండుటాకులు, గాలించిన సున్నముతో దీవెన విడెమిచ్చి భర్త వెళ్లినాడు. పదునాలుగేళ్ళ అనంతరము భర్త వచ్చినపుడు అత్తలామెకు పచ్చిపోకలు, పండుటాకులు, ముత్యాల సున్నముతో తిరిగి దీవెన విడెమిచ్చినారు.

ఆమె అప్రతిమాన పతివ్రత.

మాండవి

మాళవి యనికూడ వ్యవహారమున నున్నది. ఈమె భరతుని భార్య, కుశధ్వజుని కూతురు. కుశధ్వజుని కూతుండ్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యిన మాండవి, శ్రుతకీర్తులు వరుసగా భరత శత్రుఘ్నులకు భార్యలైరి. భరత శత్రుఘ్నులు భిన్నోదరులగుటచే ఈ వివాహములు శాస్త్రసమ్మతములయినవి.

లక్ష్మణుని భార్య ఊర్మిళ జానపదకవులను మహనీయముగ ఆకర్షించినది. శత్రుఘ్నుని భార్యయగు శ్రుతకీర్తియు కొంత ఆకర్షించినది. ఊర్మిళ – శ్రుతకీర్తులంతగా మాండవి యాకర్షించినట్లు కానరాదు.

పదునాలుగు సంవత్సరముల తరువాత పంచమినాటికి చెప్పినట్లుగా రాముడు రాకపోగా గుహ భరతులు అగ్నిప్రవేశమునకు ఆయుత్తలయినట్లొక పాటగలదు. ఆసందర్భమున గుహుని భార్య పతితోపాటు తానును అగ్నిలోపడుదునన్నట్లు కలదు. భరతుని నిదానించమని చెప్పుటకు కౌసల్య వచ్చినది-కాని మాండవి రాలేదు. ఆమె చాల సిగ్గరికత్తెయైనట్లు జానపదకవుల భావన కావలయును.

"లక్ష్మణదేవర నవ్వు" లో రాముడు

" చిగురుటాకులబోలు చిన్నపాదములు
అట్టె తొలకరిమెరుపు హంసనడకలది
శాంతమ్మకును సురటి విసరుచున్నది
అదేవి యెవ్వరో ?

అని అడుగును. ఆమె భరతుని పట్టపుదేవియని యతడు చెప్పును

ఆపాటలో మాళవిని ఆశీర్వదించుచు సీత చెప్పిన మాటలు :

" మాళవి నీవెంత బుద్ధిశాలివి
భరతునివంటి పతిగలుగుటకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీవుచేసిన పూర్వపుణ్యమే తల్లి !
అతిపరాక్రమశాలి అమ్మ ! నీవిభుడు
మనసులో మరిజాణసుమి అతడు
మనసులో మరికాణసుమి అతడు
భరతుని చిత్తాన గురుతెరిగి తిరుగు"

రావణుని పటము మూలలమున రేగినరభస సందర్భమున చదురుకు పోవుటకు తెగువ చూపినప్పటికి ముందుకు పోవుటలో ఆమె అడుగడుగున సందేహించుచునే ఉండినది.

చదురులోనికి వెళ్లినతరువాత కూడ ఆమె పసిడిస్తంభము మరుగున నిలిచినది కాని ఎదురై మాటాడలేదు. తమలపాకులవంటి చేతులు ఊచుకొనుచు సీతను కావుమని ముక్తసరిగ చెప్పి ముందుకు సాగినది,

ఈవిషయమున మాళవికిని, శ్రుతకీర్తికిని చాలతేడ గలదు. మాళవి శ్రుతకీర్తి యంతటి మాటకారి కాస తెగువ గలదిగాని కాదు. ఏకోదరులయినను ఆ అప్పచెల్లెండ్రి కంతటి యంతరువు.

శ్రుతకీర్తి

సీతామహాదేవి చిన్నారి చెల్లెలు-కుశధ్వజుని ముద్దుల కూతురు- దశరథుని కడపటి కొడకగు శత్రుఘ్నుని భార్య-శ్రుతకీర్తి.

వాల్మీకి రామాయణము వలన శ్రుతకీర్తిని గురించి మనకు తెలియవచ్చెడు విషయము ఇంతమాత్రమే.

కాని జానపదసాహిత్యమున ఆమెను గురించిన అనేక విషయములు వివరణమునందినది. లక్షణదేవరనవ్వు, కుశలవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుచ్చులకథ మున్నగు పాటలలో ఆమె ప్రస్తావన పరువముగ గలదు.

“లక్షణదేవర నవ్వు” అనుపాట రాముడు వనవాసము నుండి వచ్చి పట్టాభిషిక్తుడయిన క్రొత్తలో జరిగిన బంధు సమాగమమును ప్రస్తరించుచున్నది.

మరదళ్ళకు తెలియకుండ మాటుగానుండి రాముడు వారిని చూచును. ఇట్లు చూచుటకు కారణము –

‘ వివాహములయ్యేటినాడు వీరు చిన్నలు వారు బాలలే సుమ్మి
ఈవెనుక పదునాలుగేండ్లు అడవులలో తిరిగెవ్వరో మరి గుర్తెరుగరైరి
వీరికిని వారికిని తగునోలేదో జూడవలెనని తనకు అభిలాష పుట్టె ’

అట్టియెడ శత్రుఘ్నుడు వివరములు చెప్పుచుండ రాముడు గవాక్షమునుండి మరదళ్ళను చూచుచుండును. ఊర్మిళ, మాండవి అటు వెళ్ళిన వెనుక శ్రుతకీర్తి వచ్చును. అప్పుడు రాముడు నిజమునకు ఆమూడవ వనిత యెవరని యడుగనక్కర లేదు. కాని తమ్ముని మేలమాడు తలంపుతో –

నల్లని మేనుదీ నగుమోము గలది ఆదేవియెవ్వరు శత్రుఘ్న !’

అనెను. తనదేవిని చెప్పక శత్రుఘ్నుడు తానూరకుండెను. సిగ్గుపడి నిలుచున్న తమ్ముని చూచి శ్రీరాముడు చిరునవ్వు నవ్వెను.

ఆతరువాత మరుదులు ఒకొక్కరే సీతాదేవి చెంతకు వచ్చెదరు. భరతుని, లక్ష్మణుని దీవించిన పిమ్మట సీత శత్రుఘ్నుని దీవించును.

‘శత్రుఘ్నుడ ! నీవెంత బుద్ధి శాలివీ
తమ్ములు అయినను మీరెసుమి తనకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరుదులు అయినను మీరె సుమిత్రనకు
సహోదరులులేక తాము ఇప్పుడును
ఆభ్రాతృ కన్యకలము అయివుటిమనిరి
ముగ్గురు వెనుకను అబలసుమ్మి అన్న
మూడు మాటలమీరు తప్పలెన్నకుమి
ఒకమారు తాంబూలమిర్యా వచ్చినను
వద్దని శ్రుతకీర్తి పూరికేయున్న
గర్వియని తోచకుమి నీ మనసులోన
రెండవమాటికే పలికినగాని
గండ్రిని తోచకుమి నీమనసులోన'

అగ్రాములగు మాటలతో మాళవి, ఊర్మిళలను అప్పగించినప్పుడు ఆ మరుదులు సీతకు మారుపలుకలేదు. ఇప్పుడు శత్రుఘ్నుడు మాత్రము ఇట్లననాడు.

'ముగ్ధలుగారటో మీరు జానకి !
మీ వెనుక చెల్లెళ్లు ముగ్ధలేగార ?
కురులుకూడనిముందు కూకట్లుకురచ
పతితోను అడవులకు యేగినదానవు
మాయ గమృగమును బట్టి తెమ్మన్నదానవు
ముగ్ధలుగారటో మీరు జానకి !
మీ వెనుక చెల్లెళ్లు ముగ్ధలేగార !'

మీరు ఎంతటి ముగ్ధలో మీ చెల్లెళ్లును అంతటి ముగ్ధలే అని శత్రుఘ్నుడనినాడు. గత విషయప్రస్తావనతో సీత సిగ్గిలి తలవంచుకొన్నది.

తలవంచుకొన్న కోడలిని చూచి కొడుకు దిక్కు మొగమై కౌసల్య

'ముగ్గురీ వెనుకను నుండదెవీడు
మూడుమాటలు ఆరుతప్పలెరుగాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంద్రపు పలుకులు పలుకనేటికి
అనియిట్లు జానకిని ఆడనేటికి '

అని ముదలకించినది. తల్లి ఇట్లు అనగా శత్రుఘ్నుడు తన అవినయమును మదిలో భావించి సీతకు మొక్కినాడు. ఈ లోగ కౌసల్యా సీతతో –

'ఎందుకూ ? జానకీ వప్పగిస్తావు
చెల్లెళ్ల నిన్నేమి యుద్ధరిస్తారు '

అనిఅనును అయిసను ఆ పిమ్మట సీత చెల్లెళ్లను వరుసక్రమముగ దీవించును. ఆ సందర్భమున సీత శృతకీర్తితో అనిన మాటలు –

'నీకేమి జెపుదును నేను ? శృతకీర్తి !
నీవు యెరుగవటమ్మ ? బుద్ధిశాలివి
పుయ్యమనక చందనము పుయ్యబోకుమి
పుయ్యమంటే నీవు వూరుకోకుమి
ఒకమారు తాంబూలమియ్య వచ్చినను
వద్దని శ్రుతకీర్తి వూరికేయుండు
రెండోమాటికి బిలచినగాని
పలుకుమీ శ్రుతకీర్తి పద్మాయతాక్షి '

మాళవి, ఊర్మిళ వారివారి పడకగదులకు వెళ్ళినారు. శృతకీర్తి మాత్రము పోలేదు. ఆసంగతి శత్రుఘ్నుడు కౌసల్య చెవిని వేసినాడు.

'చెలికత్తెలతో ఆడుకొనుచున్నది ఎత్తుకొని పొమ్మని చెప్పుచునే కౌలస్య ఆమెను తోడుకొని వెళ్ళి లోనప్రవేశ పెట్టును.

'శ్రుతకీర్తి వచ్చేటితేజమ్ము చూచి
కంచుశ్రీ స్తంభాలు కాంతులను మణగె
మాణిక్య దీపాలు మరి వెలగవాయె '

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంతలో ఆడపడుచు శాంతమ్మ సతిపతులను గదిలో ఉంచి బయట 'మాణిక్యాల ఘడియ' పెట్టినది.

అక్షితలు ఇచ్చి ఆశీర్వదించి కౌసల్య, శాంత మున్నగు వారు వారికి ఏకాంతము కల్పించినారు. అయినను జానపదకవి వారి ఏకాంత గోష్ఠి ఎల్లరకు చాటినాడు.

ఒకమారు తాంబూలమియ్య వచ్చిన వద్దని శ్రుతకీర్తి యూరకె యుండెనట. శత్రుఘ్నుడు, బలవంతము చేయగా ఆమె మూర్ఛలో మునిగినదట. ఆమెను పర్యంకముపై నుంచుకొని ఆమె కర్ణములలో కర్పూర రజముచల్లి, ఆమె కళ్ళను అచ్చుపన్నీటితో కడిగినాడట. ఇట్లు లాలించినాడట.

'శత్రుఘ్న కోపదారి యనుచు
ఎవరినోటా నైనవిని జడిసితివేమొ?
ఎవరికైనా కోపదారినే కాని
నీకు శాంతుడసుమ్మి నిజము నా మాట'

ఈ పాటలో శ్రుతకీర్తి కొత్తడిగా శత్రుఘ్నుడు కోపదారిగా చిత్రితులయినారు.

శ్రుతకీర్తి ప్రస్తావన తిరిగి కుశలవ కుచ్చల కథలో వచ్చును. రావణుని పటము చేసిన రభస మూలముగ రాముడు చూలింతరాలగు సీతను అడవికి పంపు ఆజ్ఞ చేయును. అంతిపురపు అతివలలో నిది కలగుండు రేపినది. కౌసల్య, సుమిత్ర, కైక సీత పక్షము వహించి రామునితో చెప్పిచూచిరి. కార్యము లేకపోయినది. శాంతవచ్చిచెప్పినది. ప్రయోజనము లేకపోయినది.

చెల్లెళ్లు ముగ్గురును చదురుకుపోవుదమని బయలుదేరిరి. చదురుకుపోవుట తమకు తగదనుకొనిరి. మరల నంతలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అక్క చావగ అణకువలేటికి ?' అనుకొనిరివారు. తుదకు శాంతను తోడుచేసికొని వెళ్ళినారు.

వారిరాక అల్లంత దూరాన చూచి రాముడు చదురులో తలవంచుకొనినాడు. అడుగు ముందుకు వేయుటకు అక్కలు సందేహించుచుండగా శ్రుతకీర్తి –

'ఇదే సమయము చదురుకు పోవగ
పదరే చదురుకు పోదాము వేగ
అక్క చావగ అణకువలేటికి ?
మీరంతా యిక్కడయుండ
నేనైనా చదురుకు పోయెదను'

శ్రుతకీర్తి మాటలు మిగిలినవారికి చురుకు పుట్టించినవి.

చదురులోనికి వెళ్ళి మాళవి, ఆ పిమ్మట ఊర్మిళ పసిడి స్తంభముచాటున నిలిచి మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, భార్గవ, రామావతారములను పేర్కొని అక్కను కావుమని కోరి తప్పుకొనిరి.

శ్రుతకీర్తి తరుణము వచ్చినది. ఆమె అందుకొనినది. అక్కలవలె ఆమె కంబము చాటున నిలబడలేదు. శాంత వెనుక నిలిచి మాట్లాడినది. 'గొప్ప గళమునా బలికి గ్రుక్కనా కోకిల స్వరముతో' నిట్లనియె యని కవి వర్ణన. కోపవేగమున ముందు గొంతుక పెద్దదిగ వచ్చినది. ఇంతలో చదురు సంగతి జ్ఞప్తికిరాగా స్వరస్థాయి తగ్గించినదా ఉచితజ్ఞురాలు.

'తాటకాంతకా ! ధర్మపాలనా !
శివచాపభంజనా ! లోకేశా !
అహల్య పావనా ! అంబుధిబంధనా !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక్కయింటనె పుట్టినవారము
ఒక్కయింటనె చొచ్చినవారము
రావణునిపయి మోహములిప్పుడు
అక్కకిమాత్రమె కాదు చూడండి
మాకందరికి కలిగున్నది దేవ !
గంధరిని తెగటార్చుడి యనెను
సీత జేసిన నేరము చెప్పక
చెండనీయము మిమ్మని పలికె
యభ్యంతరకన్యలమై యుండగను
చెల్లగద మీకీలాగునను '

లక్ష్మణదేవర నవ్వు నాటికి అనగా రామ పునరాగమనము నాటికి కొత్తడిగా వన్నెతమయిన శుభ్రితకీర్తి కుశలవకుచ్ఛల కథనాటికి అనగా సీత గర్భవతి యయిననాటికి ఎంతటి ఖండితగా అయినదో !

అక్కలవలె ఆమె అవతారముల ఊసుఎత్తలేదు. ధర్మపాలనా ! అన్నది. ప్రికరణమునకు సముచితములైన సంబుద్ధులవి. పటము మూలముగా పుట్టిన ఈగొడవలో సీత యెంతటి దోషురాలో మేమును అంతటి దోషులమే యని యామె మాటలు. మేము రాణివాస స్త్రీలమైయుండుట చేత మీకిది చెల్లుచున్నదని యొక్కసారిగా తిరగబడినది. అక్క మీదప్రేమచే, ధర్మముపట్ల అభిరతిచే ఆమె ఇట్లనినది.

రాముడు తలయెత్తి చూచినాడు. తలవంచవలసిన స్థితియది. ప్రక్కనున్న మహామునులతో

' జనక చక్రవర్తి కూతుళ్ల మహిమలు
తెలిసెకదా మీకందరకు అనెను
యేమి ఎరుగని అబలల మనుచు
యెటుల చెప్పెదరో తమరైతేమ ? '

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మునులు దీనికి సమాధానము చెప్పులోపుగనె శ్రుతకీర్తి మజల అందుకొనినది. అకారణ నిందల కామెలో ఆవేశము కట్టలు త్రెంచుకొని ప్రవహించినది. నిర్దోషియగుటతో నిలదీసి యడుగుచున్నది.

'అడవులలోపల కసురవచ్చితే
మన్ననతోడుత మాట్లాడనేల?
యంగదు సాహాయ్యమిచ్చి పంపగనేల?
యసురునిలోపల కంపినవాడు
యేమయెనని యడుగగరాదా?
యంతఃపుర కన్యలమయియుండగ
చెల్లెగదా మీకీలాగునను
మరియెవ్వరికి చెల్లదుయనెను'

దీనికి రాముడు సమాధానము చెప్పలేదు. చెప్పలేకపోయి నాడన వచ్చును. శ్రుతకీర్తి కాకలుతీరిన న్యాయవాదినివలె మాట్లాడినది.

రాముడు తలయెత్తి చూచినాడు. లక్ష్మణుని పిలిచి సీతను కొనిపోయి తెగటార్చి రమ్మనినాడు.

మీరరాని రాజాజ్ఞకు శ్రుతకీర్తి లొంగక తప్పినదికాదు ఆమె వాక్చాతుర్యము ఆస్థానపతితమయినది. పాటలలో ఆమె ప్రత్యేకత ఇట్లు పరిస్ఫుటమైనది.

'చెల్లెళ్ల నిన్నేమి యుద్ధరిస్తారు?'

అని కౌసల్య లక్ష్మణదేవరనవ్వులో సీతతో ననినది. కుశలవ కుచ్చలకథలో ఆచెల్లెళ్లు చేసిన ఉద్ధరణకార్యము ఇట్లైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెల్లెళ్లందరిలోనికి సీత తరపున సూటిగను, ఘాటుగను మాట్లాడినది ఈమెయే.

ఆమె ఈ దిట్టరితనము మొదటినుండియు శత్రుఘ్ను నకు తెలిసియుండవలయును. సీతతో నాతడు

'ముగ్ధలుగారటో మీరు జానకీ
మీ వెనుక చెల్లెళ్ల ముగ్ధలుగార'

అనినవి వ్యంగ్యవాసనా విలసితములు. ఈమాటలాతడు కోపముతో ననినవికావనియు, తనకోమలి నైజమెఱిగి పలికినవియే యనియు మన మనుకొనవచ్చును.

శాంత

వాల్మీకి రామాయణమున శాంత పాత్రకొక ప్రత్యేకత కానరాదు. ఋష్యశృంగునకు తమకూతునిచ్చి వివాహము గావించి దశరథుడు అల్లుని ఆధ్వర్యమున పుత్రకామేష్టి జరిపించినట్లు మాత్రమే అటగలదు. శాంత అచట నామమాత్ర. వివాహమైన వెనుక ఆమె అత్తవారింటికేగి మరి రామాదుల జీవితముతో సంబంధ బాంధవ్యములే లేనట్లనిపించును. రామ కథకు శాంతకథ అనావశ్యకమని వాల్మీకి తలంపు. ఊర్మిళ పాత్రనే విస్మరించిన వాల్మీకి శాంతను విస్మరించుటలో వింత లేదు. వాల్మీకి చూపు రామకథపైననే. అతనిదృష్టివేరు. రామునిపాత్రకిచ్చిన ప్రాముఖ్యమునతడు తక్కిన పాత్రముల కీయలేదు.

వాల్మీకి నామమాత్రముగా వదిలిన శాంత, ఊర్మిళ, శ్రుతకీర్తి, మాండవి మున్నగు పాత్రలు జానపదసాహిత్యమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవము పోషికొనినవి. వీనిలో శాంత అగ్రిస్థానము వహించినది ఆడబిడ్డఅగుట అటిస్థానమూ మెకు ఆంధ్ర జానపదకవులు అందించినారు.

శాంతాదేవి నలుగురు తమ్ముళ్లకు అక్క, నలుగురు మరదళ్ళకు వదిన. ఆడపడుచుగా శాంతమ్మ ఈగేయములలో దశరథుని రాణివాసము వదలి తెలుగింటి బిడ్డగా అవతరించినది. ఈశాంత అచ్చముగా ఆంధ్రుల ఆడపడుచు.

శాంతాదేవిని అత్తవారియింటికి అంపుసమయమున దశరథుడు ప్రేమతో చేరదీసి, తల్లీ! నీకేమి కావలయునో కోరుకొమ్మనెను. ఆసందర్భమున శాంతకోరిన కోరిక వినినచో ఆమెకు తన తమ్ముళ్ల ఎడగల ప్రేమయెట్టిదో వ్యక్తము కాగలదు. నలుగురు తమ్ములకు సరిపోలునట్లుగా నాలుగు పసిడి బొమ్మలు చేయించి యివ్వమనినది.

కుటుంబ సభ్యుల ఫోటోలను తమ వెంట తీసికొని వెళ్లుట నేటిపద్ధతి. అట్టి అవకాశము లేని ఆనాళ్లలో శాంత ఇట్టిబొమ్మలు చేయించుకొని వెళ్లినది. ఆమె భ్రాతృ వాత్సల్యము కొలలేనిది.

'శాంత గోవిందనామము' లను ప్రత్యేక గేయమొకటి సుదీర్ఘమైనది. శాంతాదేవిని దశరథాదులు కోకిలాదేవి నడిగి తెచ్చికొని ఋష్యశృంగునకిచ్చి వివాహముచేయు పర్యంతము విపులముగ వర్ణింపబడినది. సీత అప్పగింతలు, సీత దాగుడుమూతలు మున్నగు పాటలలో శాంతపాత్రి ప్రాముఖ్యముగలది. వీనికంటె వనవాసానంతరము సీతారాముల జీవితములో పాలుపంచుకొనినది శాంత. శాంతపాత్రయిచ్చట సరస

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములతో, ధిక్కారములతో నిలచినది. ఆడపడుచుల దౌష్ట్యము శాంతకంతగా అంటలేదు. ఆమెకు జానకిపైనిగల అభిమానము అవధిలేనిది. మరదళ్ళనిన ఆమెకుగల మమత మరువరానిది. సీత సురటి, లక్ష్మణదేవరనవ్వు, ఊర్మిళాదేవి నిద్ర, కుశలవ కుచ్చులకథ – కుశలవుల యుద్ధము – ఈపాటలు శాంతపాత్ర వినా అందమే లేదనిపించునట్టివి. "సీత అప్పగింతలు" అనుగేయములో జనకమహారాజు జానకిని శాంతమ్మకు అప్పగించి కన్నీరు పెట్టినాడు అత్తలకప్పగించునెడ ఆగిన కన్నీళ్లు ఆ మహారాజునకు ఆడబిడ్డకప్పగించునెడ నాగినవి కావు. అప్పుడు శాంత.

> 'జనకుడా మీబిడ్డకేమి కొదువయ్య
> అలరుపాన్పుమీద అమరుండగలదు

అని ధైర్యము చెప్పినది. అలరుపాన్పుపై నుంచులేకాక శాంతమ్మ సీతను పూవువలె జూచినదని చెప్పవలసియున్నది. జానపదసాహిత్య ఉత్తరకాండకథా ఘట్టములలో శాంతను జూచిన ఆమాట నిజమని తెలియగలదు.

శాంత ఆడపడుచునని అధికారము నెరపెడిదికాదు. మరదళ్లతోకూడి ఆటలాడెడిది. "సీత దాగుడుమూతల" లో శాంతదే ప్రధానమెనపాత్ర. సీతతోబాటే ఆమె ఊర్మిళను, మాళవిని, శ్రుతకీర్తినిగూడ పిలుచుకొని వచ్చినది. ఓడితే శాంతవద్దనుందుమని సీత ఆటకు నియము చేసినది. శాంత సీతకు కనులు మూసినది. ఆటసాగుచుండగా రామచంద్రుడు వచ్చినాడు. అతివలు బెదిరి వడిన మాటున దాగిరి. శాంతకు తమ్మునిపై కొంచెముగా కోపము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చినది. "ఇదేమి రామచంద్రా! నీకు ఏమిపనులురా? ఇచట" అని ప్రశ్నించినది. నీమరదళ్లు ఆడుచుండ ముచ్చటపై చూడ వస్తినని నాడు. మరదళ్లు సిగ్గుపడగా శాంతవారిని వారివారి మేడలకు పంపి, సీతారాములను ఆడమని ఆనందముతో నవ్వినది. ఆటమధ్యలో సీతను పిల్చి చెవిలో రహస్యము చెప్పి, కనుసంజ్ఞలతో సీతకు దొంగను చెప్పి సీతనే గెలిపించినది. గెలిచినందుకు కోట్లధన మడుగుమనినది. రామునకు చోద్యమయినది. అక్క! నీవు చెప్పినట్లుగ ఆడి సీత గెలిచినది, నేనేమి యియ్యనని నాడు. ఓడినందుకు కోపగించినాడు. అప్పుడు శాంత చేయిబట్టి చేరదీసి నవ్వుచు రామ! నీదు ధనము కాద ఈ సీత అని సీతయే నీ ధనముకదా! సీతకు ధనమీయ మనిన కోపింతు వేల అని సమాధానపరచినది. సతిపతునుల సంతోషపెట్టినది.

ఇట్లు శాంత సీతారాములతో ఆటపాటలతో అనునిత్యము ఆనందముగ దినములు గడిపినది. కావుననే రాముడు లరణ్యావాసమున కేగినపుడు చిన్నబోయిన మనస్సుతో వారి రాకకు ఎదురు చూచినది - తండ్రి మరణించిన వార్తలెట్లు చెప్పుటా అని చింతించినది. వారి రాకలు తెలిసిన ఋష్యశృంగుడామెను అందల మెక్కించి ఎదురుకొనిపోయినాడు. 'అల్లంతట శాంతమ్మరాగ జూచి రాఘవుడు - భక్తితో శాంతకు కేలూత నిచ్చినాడు' అక్కయెడ ఆ తమ్మునికిగల భక్తి అట్టిది.

శ్రీరామ పట్టాభిషేక సమయమున ఆమె వచ్చిన పెద్దలందరకూ గద్దెలు శ్రద్ధగా ఏర్పాటు చేసినది. ఆఉత్సవానంతరము పెద్దమెత్తున విందుభోజనములు జరుగుచున్నవి. శాంత ఉత్సాహముతో వడ్డన గావించుచుండగా శ్రీరాముడామెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిలిచి ఋష్యశృంగునకు వడ్డింపుమని హెచ్చరించుచున్నాడు. 'అక్కా! ఋష్యశృంగునకు చాల వడ్డించు.'

వడ్డన పూర్తయిన పిదప మగవారి భోజనములు పూర్తయిన వెనుక సీత శాంతను రత్నపీఠముననుంచి తాను ముత్యాల గద్దెపై కూర్చున్నది మాళవి, ఊర్మిళ, శ్రుతకీర్తి శాంత కూడి సీతపంక్తిని ఆరగించిరట. ఆ వదిన మరదళ్ల భోజనపు ముచ్చట్లకికకొదువలేదు. ఆపంక్తిలోనున్న సీత తల్లితో శాంత 'అత్తగారో వినవే మా అమ్మ ఉపచారంచేయనేందు వలసిన పదార్థములు అడిగి వడ్డించుకొన్మనినది' శాంతమాటకు ఆ జనకుని రాణి 'మాకు వెలితేమిలేదు, తల్లి! దశరథుడులేని వెలితియే మిగిలిన' దనినది. అత్తగారితో మాటలయినవి. శాంతదృష్టి మరదళ్ళపైనబడినది. అందునా పదునాలుగేళ్లుగా నిద్రిలోనున్న ఊర్మిళపైబడినది. అంతలో ఆమెకేదో భావము దయించి మొలక నవ్వుదయించినది. పదునాలుగేళ్లుగా భుజించకున్నావు- 'చాలసుపాయసము మేలైన పిండివంటలు కల వంటవంటరాసులను, సంతుష్టిగా కుడిచి సరయూనదినీళ్లు వాంఛతో తాగవే, లక్ష్మణుడు వచ్చెకదా, ఇక నిర్విచారము నిద్రిలేదు యీ రాత్రి, సరసమాడవలె సౌమిత్రితోనూ' అన్నది. ఆమాటలు విని ఊర్మిళ చిరునవ్వుతో ఊరుకున్నది. కాని జానకి ఊరుకొనలేదు. చెల్లెల నన్నందుకు మాటకుమాట అప్పగించినది.

'సతుల రూపెరుగనీ ఋషితల్పమందూ
ఋష్యశృంగుడూ అన్న మీభ్రవనుండి
ముగ్ధరాలవుచున్న ముగ్ధవో వదినే
బుద్ధినీ వెనుకసుమ్ము పణతులాకెల్లా
మీరు పెద్దలు మీకుప్రతి యుత్తరములూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచ్చేటివారు యెంతటివారు గలరూ ?
వదినెగారట మీరు మరదిళ్లతోనూ
నవ్వేటి భాగ్యమెంతటివారికి గల దూ ?
మీఎంటీ వదినగార్లూ గంగిఖమిడి
పువులపూజిస్తిమో పురుషోత్తములనూ
అని శాంతనూ మన్నించె' -

శాంతవంటి వదిన గల్గుటకు భమిడిపువుల పూజించవలసినదే. భోజనములయిన వెనుక ఆశాంత ముత్తైదువులకు స్వయముగా కురులలో పూలుతురిమినదట. ఊర్మిళచే బొట్టు పెట్టించినది. భరతుని దేవిచే గంధము పూయించినది. ఇంటిపనులలో ఆమెకు ఎంతటి శ్రిద్ధయో !

శాంతకు మరదళ్లు సురటివేయుటలో శ్రద్ధగలవారు. సీత తానువేయు సురటిని శ్రుతకీర్తి కిచ్చినదట శాంతకు వేయుమని. ఆవదిన హృదయమెరిగినవారు గాన ఆ అక్క చెల్లండ్రింత వేడుకతో ఆమెకు సురటి వేసిరి.

"లక్ష్మణ దేవర నవ్వు'లో లక్ష్మణుడు నిద్రిలేచిన వెనుక రాముడు హనుమంతునిచే శాంతకు కబురుపెట్టినాడు. ఆమె ముత్యాల పల్లకీనెక్కి వచ్చినది. వచ్చిన అక్కకు ఆ అన్న దమ్ములు ప్రిదక్షిణములుజేసి సాష్టాంగ నమస్కారములుచేసిరి. శాంతకు గద్దె బెట్టించి కొలువై కూర్చుండినాడు శ్రీరాఘవుడు. అక్కతో మెల్లిగా తన కోరికను చెప్పుచున్నాడు. రామునకు అంతఃపురమున నెట్టి కోరిక తీరవలెనన్నను శాంతను సంప్రదించ వలసినదే. కావున-అక్క-' వివాహములయ్యేటినాడు వీరు చిన్నలు వారు బాలలే సుమ్మీ.' వీరు - తమ్ములు. వారు - మరదళ్లు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఈవెనుక పదునాల్గయేండ్లు అడవులలో
తిరిగెవ్వరోమరి గుర్తెరుగరైరి
వీరికిని వారికిని తగనోలేదో
జూడవలెనని తనకు అభిలాషపుట్టె'

ననినాడు. గవాలీ మార్గమున చూడుము. భోజనపుశాలలో చూడుమనినది. తన ప్రక్కనయుండి చూడుమనినది. ఈ విషయమేమియు తెలియని సీత రాముని కోరిక విని 'ఈ కోరికేమి రాజులకిట్టి కోరిక నేజూడలే దనినది'. వెంటనే రాముడు ధైర్యముగా 'అందుకూ మాఅక్క హర్షించినాది' అనినాడు. అక్క పరేయనిన అడ్డులేదని అతని ధైర్యము. అక్కమాట శాయింట తిరుగులేదని అతని భావము. అక్క హర్షించినదనుటతో సీతయు సంతసించినది.

అలంకరించుకొని తనను చూడవచ్చిన మరదళ్లను చూచి శాంత "తొడుగులు తెమ్మనవే జానకీ, వీరికని ఆజ్ఞాపించినది. గౌతముడిచ్చినవి, అగ్నిహోత్రుడిచ్చినవి ఏరి యేరి మరదళ్ళకు అలంకరించినది శాంత. శాంతకు ఇరుప్రక్క గల మరదళ్లు సురటివిసరు వారొకరు, చందనము పూయు వారొకరు. ఆకు మడచు వారొకరు-"చుక్కలలో బాలచంద్రునివలె కూర్చున్న మన అక్కచూడు" అని శత్రుఘ్ననికి చూపినాడు శ్రీరాముడు. శ్రీరామునకు ఎవరెవరో అడుగుటకు వీలుగా వారు చేయు పనులు కలిసివచ్చినవి. శత్రుఘ్నుని

సహాయముతో శాంతను చేరెయున్న మరదళ్లను చూచినాడు శ్రీరాముడు. మరదళ్లను చూచినవెనుక తమ్ముల నలంకరింప వేడుకపడి శ్రీరాముడు తమ్ములకు అభ్యంగనము గావింపవలెనని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్కకే హనుమంతుని ద్వార కబురంపినాడు. తమ్ములకు తల అంటుటకును శాంతయే పెద్ద.

తమ్ములు మొక్కగా ఆ అక్క "దేవవాక్యముగ" దీవించెడిదట.

"దీవించె శాంతమ్మ దేవవాక్యమున" - ఆ అక్క దీవెనకు శ్రీరాముడు నివ్వెరపడిన ఘట్టమొకటి కుశలవుల యుద్ధమున గలదు.

జానకిని ప్రత్యేకము అలంకరించు అలవాటుగలది శాంత అలంకరించుకొనుచున్న జానకికి శాంత "గంధమ్ము కస్తూరి కలపంబుజేసి అలదినది". జానకిని అలంకరింప వేడుకపడు శాంతకు ఊర్మిళను మేలమాడ వేడుక. "ఊర్మిళాదేవి నిద్రలో నిద్రలేచిన ఊర్మిళ భోజనాదికములు పూర్తయిన వెనుక ఊర్మిళను చూచి శాంత సీతతో పదునాలుగేళ్లు పానుపున సొలసియు నీచెల్లెలికి కళ తరగకున్నది. "కుందనపు ప్రతిమ కళలూ ఈ కళలు యెందుండి దాగున్నవో" దృష్టి తగులకుండ నీలాల నివ్వాళు లివ్వరమ్మా" అనినది. సీత వెంటనే మా చెల్లెల్లకేల లోకములు వలపించు మీ తమ్ములకే దృష్టితగులకుండ నీలాల నివ్వాళులిమ్మన్నది. తమ్ములనుసరికి శాంతకు పౌరుషము వచ్చినది. "అక్కచెల్లెండ్రు మీరు మిక్కిలీ సౌందర్యశాలులమ్మా" మా తమ్ములూ నలుగురిని వలపించు జాణలకు దృష్టితగులు అన్నది. వలపించు జాణలనుటతోడనే సీత 'మాయన్న ఋష్యశృంగునీ వనములో కూడి ఎడబాయకున్న, ఏమి మొనగని తపసినీ ఒవదిన కేళించివిడిచినావు" అని ప్రతి సమాధానమిచ్చినది. శాంతకు సమాధానమీయగల మరదలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతమాత్రమే. ఆ వదినా మరదళ్ల ముచ్చటలు, హాస్య సంభాషణలు జానపదకవుల సుకుమారభావ సంపదకు ఉదాహరణములు.

కుశలవుల కుచ్చెలకథలో శాంతపాత్రకు ప్రాధాన్య మధికము.

అరణ్యావానము చేసివచ్చిన సీతను జూచుటకు ఊరి వారందరు వచ్చిరి. సీత వారిక్షేమ సమాచారములడుగుచున్నది అంతలో శాంత అక్కడకు వచ్చి వారితో సంభాషించి సీతకు తనయులు లేరని విచారించినది. వచ్చిన వనితలు తప్పక పుత్రులు కలుగుదురనిరి. వారిని సీతకు 'ముద్దుల సుతులు కలుగునట్లుగా దీవనలీయుడి' అని వేడినది. సీత సంతానవతి కాలేదని ముందు బాధపడినది శాంత.

ఊరి వారలతో సంభాషింపుచుండగ చాలతడవయినది. రాముడు జానకికై అంతఃపురమునకు రాగా శాంత ఏమిర తమ్ముడ జానకి క్షణమైన ఎడబాయకున్నావు "అడవులలో జానకి పెట్టిన మందులు తలకెక్కినవా?' అని హాస్యమాడినది. పతిచెంత నుండుటనో ఏమో సీత ఈమారు వదినగారికి సమాధానమిచ్చినది కాదు.

రాముడు సీత శాంత లక్ష్మణులు కలిసి అప్పుడు సొగటాలాడ మొదలిడినారు. శాంత రాముని పక్షము. సీత పక్షము లక్ష్మణుడు. దాగుడమూతలలో కనుసంజ్ఞలతో జానకిని గెలిపించినది శాంత. నేడు స్వయముగనే శాంతను గెలిచినదిసీత. సీత గెలుపునకు రాముడు ఉడికినాడు. 'ఎంతదానవే జానకినీవు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
అనుచు ఆమె శివుని విల్లెత్తుటాదిగ ఏకరువు పెట్టినాడు. జానకికి గెల్చిన సంతోషముపోయి కన్నులనీరు జిమ్మినది. శాంతకు తమ్ముని వరుస నచ్చినది కాదు.

"చిన్నవాడవా రాఘవనీవూ. సీతతోనూ పంతము లేలర! ఆడమన్నదా జానకి నిన్నూ, ఓడమన్నదా జానకి నిన్నూ, ఆడవారితో ఆడగనేలా, వోడిన ధనమడిగితె కోపములా!" అని రాముని కూకలేసినది. రాముడు తన అంతఃపురమున కేగినాడు. సీత శాంతతో ముచ్చటలాడుచు రాముని చేరలేదు. రాముడు కోపించి అస్త్రమ్ములను అతివ లుగా చేసినాడు. అప్పటికి వచ్చిన సీత జూచి ఏడువ జొచ్చినది. విషయమెరిగిన శాంత తమ్ముని చదురున కేగి రాఘవుని మరల మాటలతో దండించి సీతకు సత్యమెరుక పరచివచ్చినది. సీత యనిన ఆమెకు ప్రాణము.

ఇప్పుడు సీత గర్భవతి అయినది. శాంతకు పట్టలేని సంతోషమయినది. వేవిళ్లతో తినకున్నదని తల్లులతో మీరు పెట్టుడు. ఆభయమున నయిన భుజియించునని చెప్పినది. జానకిని పుట్టింటికి పంప తానై సంకల్పించినది. పట్టణములోని కాంతలెల్లరు సీతను చూడరాగా వారందరను కాళ్లు కడుగు కొనుడని ఆ వెనుకనే సీతను చూపినది.

జానకి తనకు తల్లిదండ్రులను చూడవలెనను కోరిక గలదని శాంతకే చెప్పినది. శాంత తగు ప్రయత్నము వెంటనే జేసినది. రాముని కొలువునకు తల్లులతో గూడి వెళ్లినది. అక్క కొలువుకు రాగా ఏమి కార్యమని రాముడు ప్రశ్నించి నాడు. సీతను పుట్టింటికి పంపవలెనని చెప్పినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆతమ్ములు జనకునే యిటకు పిలిపించిరి. జనకుడు వచ్చిన వార్త ముందుగా శాంతయే ఆ అక్క చెల్లెండ్రి కెరిగించినది.

లంతటి సంతోష సమయములలో రామునకు వేటపై వేడుక కల్గినది. అచ్చట శూర్పణఖ యతినై వచ్చినది. ఆమెను అయోధ్యలో శాంతకడకు పంపినాడు రాఘవుడు. ఆ యతిని జూచి శాంత ఏలవచ్చితివని ప్రశ్నించినది. తనకు వచ్చిన విద్యల నేకరువుపెట్టగా శాంతకు సందేహము కలిగినది. యతులకు విద్యలేమి పొమ్మన్నది.

'యతులకు విద్యలు ఏమి చేయునె
గారడివారికి విద్యలు కాని' –

శాంతకు కలిగిన సందేహము రామున కేలకలుగ లేదో? శాంత వివేచనాశక్తి గలిగినట్టిది. యతిని పొమ్మన్నది. నీవంటిదాని ముక్కు చెవులు మా తమ్ములు కోసిరనినది. కాని రాము డంపగా వచ్చిన యతి యనుటతో గౌరవింపక తప్పలేదు. లేనిచో శాంత ఆ యతిని అయోధ్యలో కాలిడ నిచ్చెడిదికాదేమో ?

'రాముడు పంపగ వచ్చినదాన్ని
తమ్ములనుచు బెదరించేవేమే'

అని శూర్పణఖ యనగా రాముని అవివేకమునకు ఆశ్చర్య పడినది. 'ఆహా! రాముని ఏమనవచ్చు - ఇక్ష్వాకువు, దిలీపుడు, భగీరథుడు, దశరథాదు లేరికిగాని ఎవరి కాలముననూ యతుల నెరుగము. ఈనాడు కలిగినది. చేసేది మర్కట సహవాసము, రాజులనీతులేరీతి తెలియును. చెట్లు చెడు కాలానికి పిందెలను సామెత నిజమయినది అనుకొన్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యతిని చూచుటకు వచ్చిన కాంతల సంరంభమును జూచి 'అత్తయింటి కోడండ్రికార ఆజ్ఞ శిక్షలు లేవా, పసి బిడ్డలు పాలకు నేడవరె, బావమరదుల ఆజ్ఞలులేవే, రాచ నగరుల కడ్డులేదామెనే, సంతచావడి యామెను మీకెల్ల, దశరథుడు చచ్చిన వెనుక సంత చావడి యైనదని కంటక పడినది. ఎక్కడివారక్కడికి సర్దుకొనిరి. అంతలో కౌసల్య, సుమిత్రి, కైక - యతిని చూడవచ్చిరి. వారిని చూచుట తోడనే శాంతకు మరింత కోపము వచ్చినది. 'దశరథుడు చనిపోయిన వెనుక, యతిపూజలు చేతురు చేయదలచి వచ్చితిరా ?' అనగా వారు చిన్నబోయి ఆవలికి చనిరి.

శాంత వాగ్ధాటిని చూచి శూర్పణఖ 'అందరిని ఆజ్ఞలు పెట్టెదవు-కూటికి చేరిన బాపన పడుచువు కూతలేటికే శాంతరో నీకు' అనినది. యతి మాటలకు శాంతకు చిఱ్ఱెత్తినది. జానకితో ఏదో యిచ్చిపొమ్మనమనక దీనితో నేమిటనినది. యతి రావణు పటము కోరగా సీత రావణు నెరుగ ననినది. రావణు పటముదక్క అన్యము వలదన్నది యతి. అంతలో రాముని భేరీ వినిపింపగా 'రాము చిత్త మేరీతి నున్నదో వ్రాయవె జానకి పటమని పలికి' నది. రాముడు స్వయముగ పంపిన యతి కదా! అతడేమనునో అని జానకిని త్వర పెట్టినది.

చుప్పనాతి ఆ పటమునకు ప్రాణము పోయించి తెచ్చి జానకి నెత్తిన పడవేసినది. దానిని చూచి శాంతాదులు కంగారుపడిరి. అగ్నిహోత్రము జేయించి పటమందులో వేయించినది శాంత. నూతిలో పడవేసినది కాని ఆ పటము చచ్చినది కాదు. చేయునదిలేక రాఘవులపై ఆనలు పెడుదుమని నిశ్చ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యించినది. కాని పట్టము 'కాపురము కూలద్రోసినది. ఏకాంత గృహమున రాముని ఎదుట నిలిచినది. రామునికి సీతపై అనుమాన బీజము క్షణములో మహావృక్షమైనది.

ఎందరో ఎన్నోరీతుల ప్రయత్నించిరి. కాని రాముని అనుమానము తీరలేదు. శాంత రాముని చేరి - సీతకు నేరము లేదు. నేరమున్న నివారించినదాక నిలుపుదునా, 'నీదే అర్క వంశంబైతే, నీదే క్షత్రియ ధర్మంబయితే' అని ఏమో చెప్ప బోయినది. రాముడామెకా అవకాశమీయలేదు. నాది కానిచో నీదా అర్కవంశము నీకు క్షత్రియ ధర్మమేటి? 'కూటికి చేరిన బాపన పడుచువు కూతలేటికే అక్కరో నీకూ నాడు పెద్దలు తలచి తెచ్చిరె, నేడు పంపెదను నెలతరో పదవె' కంచము ముంత కట్టుకో బట్ట ఇచ్చి పంపెదయిక పదమనెను.,'

కూటికి చేరిన దానవనుచు రాముడామెను అక్కా! అని సంబోధించినాడు. సీతపై క్రోధముతో ఇట్లనినాడు గాని ఆమెపై ఆతనికి అక్క అను గౌరవము పోలేదు. కావుననే అంతటి స్థితిలోకూడ కంచము ముంత యిత్తుననినాడు. శాంత చేయునది లేక ఏడ్వదొడగినది. ఆమె విచారము తమ్ముడు చీదరించుకొనినందుకు కాదు చిన్నబుచ్చినందుకు కాదు. జానకి కొరకు జానకి ప్రాణముల కొరకు. ఇంతగా తమ్ముడు తిరస్కరించినను - సీత చెల్లెండ్రు తనయొద్దకు చదురు నకు పోదుమని రాగా స్వయముగ కొనిపోయినది. వారసలు ముందు శాంతకడకు పోదామని. శాంత తోడుకు పోదామని వచ్చిరి. వచ్చుచున్న మరదళ్ల గని శాంత అతిగా దుఃఖించి నది. మరదళ్లే ఆమెకు ధైర్యము చెప్పవలసివచ్చినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'చిన్నదానవా యమ్మరో నీవు
మీరు పెంచిన తమ్ములు లేరా
యెక్కడ బుద్ధలు వచ్చెను చెపుమ'

అనుచు శాంత పాదములపై బడిరి. శాంతకు మించి యిక రక్షించువారు లేరని అభిప్రాయపడిరి. శాంత వారిని లేవదీసి 'నాతోటి యేమున్నదె మీకు చదురులోకి చనుదెంచరె యనినది' నామాట కిక విలువలేదు. మీరు చదురులోని కేగి ప్రభువునే వేడుడని వారిని చదురుకు కొనిపోయినది. ఎవ్వరి పలుకులు రామునిపై ప్రభావము చూపలేక పోయినవి. సీతను సంహరించుటకు లక్ష్మణుడు అరణ్యమునకు కొనిపోయి నాడు. సంహారమునకు ముందు సీత 'సహస్ర జన్మముల మెత్తి యైనాను శాంతకు మరదలినయ్యెదనని వేడు' కొన్నది. శాంతకు మరదలగుట కామె సహస్ర జన్మముల నెత్త వేడు చున్నది. ఆ వదినా మరదలుల అన్యోన్యాను రాగము అనుపమానమైనది.

సీతను సంహరించి వచ్చిన లక్ష్మణుని రాముడు సీతకు దినవారము లెట్లు చేయవలెనో శాంతను పిలుచుక రమ్మని నాడు. నాడు పొమ్మన్న రాముడు నేడు పెద్దరికమునకు పిలచినాడు. రాముడైతే పిలచినాడు గాని ఆ అక్క – 'సీతను అడవికి పంపుటకు నాతో నాలోచించిరా – పంపినవాడు రాఘవుడు. చంపినవాడవు నీవు మీరే చేయుడనినది.' అక్క తిరస్కారమున కాతమ్ముడు చింతించుగాక. కాని శాంతకు తమ్ములమీద కంటె జానకిపైననే ప్రేమ హెచ్చు. అదిగాక సీత అప్పటున నిర్దోషి కదా! నిర్దోషిని నిష్కారణముగా ముందు వెనుక లాలోచింపక చంపించిన తమ్ముని ఆమె క్షమించలేక పోయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మోదకములు విడుచునాడు కూడ యమునా తీరమున శాంత దుఃఖములను తీర్చలేక పోయిరట.

ముత్తైదువులకు అక్షతలు వేయుట ఎట్లో తెల్ప రాముడు మరల శాంతను పిలచినాడు. 'చంపిన చేతులతోడనే-చేతులారగ చెయ్యుడి మీరే' అని ఆమె సమాధాన మిచ్చినది. ఆమె క్రోధమింకను చల్లారినది కాదు.

ఆ రాత్రి లక్ష్మణుడు చేరరాగా 'నీది అర్కవంశ మయిన, అన్నకు తప్పని తమ్ముడవయిన సీతను చంపిన ఆయుధమ్మున నన్ను చంపు మనినది.' ఇట్టి ఆడబిడ్డ ఆంధ్ర జానపదుల సృష్టిలో గాక మరెందయిన వింటిమా? కంటిమా?

సీతను సంహారించలేదని లక్ష్మణుడనుటతోడనే శాంత మనసున కానందమయినది. సీతకై శాంత మంచము పట్టినది. నిద్రాహారములు మానినది. సీత చెల్లెండ్రెవరును రాని స్థితికి వచ్చినది. శాంత దినములుపై బడినవని ఎల్లరు రామునకు వివరించిరి. రాముడు అక్క సన్నిధికి వచ్చి 'అబల బాలుడ ఎరుగనివాడను అక్కరో నేరము కావవె అనెను', నీ వారగించక ఆరగించనని అక్కపాదములపై బడినాడు. సీతా విరహముతో రాముడు కృశించి నీరసుడు కావలసియుండగా శాంత ప్రాణములపైకి తెచ్చుకొన్నది. శాంతకు సీతపైగల ప్రేమ వర్ణింపతరమా? అవధిలేని అపారమగు అనురాగ మామెది. మెరమెచ్చులకు కాక మనసార ప్రేమించినదామె సీతను. రామునికంటె శాంతయే సీత నధికముగ ప్రేమించినదా అనిపించు రీతిలో శాంతపాత్రను జానపదకవులు తీర్చి దిద్దిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాంతకు సీతపై గల ప్రేమ నెరిగినవాడగుటనే భరతుడు సీతకు తనయులు కల్గిరని శాంతకే పరుగున వచ్చి చెప్పినాడు. సీత జీవించియున్నదని చెప్పిన ఆమె ఏకట్నమయిన యిచ్చునని భరతునికి తెలియును. అందుకే కట్నమడిగినాడు.

మునిపల్లెలోనివారు పురిటినూనె పంచుటకు రాగా వాని చాటుకు పిలచి సీతకు మీరే తల్లి తండ్రి సమస్తము మీరేనని నది. శాంతకు సీతపై గల అభిమానము అడుగడుగున నిట్లు ప్రదర్శించుచునే యున్నారు జానపద కవులు.

పసిపిల్లల నెత్తుకొని సీతయు – 'యే విధమున లాలించునో శాంత ' అని చింతించినది. అయోధ్యలో నుండిన శాంత తన తనయులను నెంతగా లాలించెడిదో కదా అని బాధ పడినది సీత. జోలపాడుచు సీత 'బంగారు గిన్నెలో పాలు నెయ్యిపోసి శాంతమ్మ మేనత్త వచ్చె నేడువకు ' అని కుమారులను జోకొట్టినది.

'కుశలవుల యుద్ధము ' అను గేయమున రామునకు కలలో సీత, తనయులు కానవైరి. ఆ విషయము రాముడు అక్కతో చెప్పినాడు. 'పుట్టిన మొదలు ఎన్నడును ఏ స్వప్నము లెరుగను – సతీ తనయులు వచ్చిరి నేడూ, అక్క యేమి ఆలోచన లనెను.' ఆ అక్క పలుకలేదు. తాను అశ్వమేధము చేయ తలబెట్టితినని చెప్పినాడు. శాంత ఉలుకలేదు. చేయవలసిన పనులున్నవి నీవు ఆలోచించి చెప్పుమని ప్రియాణము కాగా 'తప్పక చెయ్యుమి రాఘవ, బిరుదులు చెప్పన వచ్చెద నేను ' అని పలికినది. ఆ పలుకులు శాంత ఈసడింపుతో అనినవి. అవి నిజమని భావించి రాముడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిరసంటుటకు రమ్మని తమ్ముని చే కబురంపగా 'రామ లక్ష్మణులు మీరు వుండగా మా కెందుకు యీ యాగముల నెనూ, అన్నదమ్ముల ఆలోచనలుండగా, మా కెందుకు యజ్ఞము లనెనూ, వదినను చంపగ పంపేటి నాడు యడిగెనె రాముడు ఒక్కమాటైనా, జానకి సుఖముగ నున్నదని చెప్పితివా నీవు, ఆరగించగ అడలుతు ఉంటె అక్కరో వద్దని అంటివ నీవు' - అడవులలో జానకి సుతులతో ఎక్కడో నుఖముగా నున్నది చాలు. నేను రానననది. లక్ష్మణుడు అక్క తిరస్కారము నకు అడలినాడు. అన్నతో 'ఎవరిని పిలచిన వత్తురు గాని అక్కను పిలిచితె రాదని' కచ్చితముగ చెప్పినాడు. శాంత కోపమును లక్ష్మణుడెదుర్కొనవలసి వచ్చినది. పాండురంగ మాహాత్మ్యమున నిగమశర్మ అక్క - తన సహోదరుడు చేయు యజ్ఞమున గౌరవింప బడవలెనని యెంతగనో వేడుక పడినది. రాముని అక్క యజ్ఞమునకు పిలచినను వచ్చినది కాదు. తమ్ముడు చేసిన కాస పనిని క్షమింపలేక పోయినది. అట్టి తమ్ముడు చేయు యజ్ఞమున తనకు పెద్దరికము పిలిచి యిచ్చి నను వలదన్నది. 'తొలుత ఇంతగా తిరస్కరించిన శాంత చివరకేమను కొనినదో యజ్ఞమోల్లును సాగుచున్నది నేను వెలితిపడనేల అను కొనినదేమో బిరుదులు చెప్పుటకు వచ్చి నది. రాముని బిరుదములు చెప్పి అశ్వాలలాటమున 'వీడుడు రఘుపతి విడిచిన హయము' అనుచు సగర్వముగ వ్రాయించి నది.

చెప్పకుండ సీతను అడవికి పంపినందులకు శాంత తీవ్ర ముగ కోపించుట ఎరిగిన రాఘవుడు కుశలవుల యుద్ధములో తమ్ములు ముగ్గురు పడిన వెనుక తాను యుద్ధమున కేగుతటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్కకు చెప్పి నమస్కరించి మరి కదలినాడు. నమస్కరించిన తమ్ముని ఎత్తి శాంత 'ఆదిలక్ష్మినీ తనయులతోను బదిలము గాను రారా నాతండ్రి యనుచు దీవించె. అనుజులు సేనలు తురగములు కొలువా సీత తోటి సింహాసనమెక్కి రాజ్యంబే లుమి రాఘవ యనెను.' అక్క దీవనకు రాఘవుడు నిఘ్రాంత పడినాడు. ఇవేమి దీవెనలు. ఇట్లసత్యము పలు నేటి కనినాడు. 'సత్య వాక్యములు తనవేషూను, తనయుల నెత్తుకు వత్తువు అనెను.' నిర్మలమయిన అంతఃకరణగల ఆ అక్క వాక్యములు సత్యములే యగును. తమ్ముని అట్లు దీవించుటలో ఆమె భావికథా సూచన చేసినది. రామునకు, పాఠకులకు - ఆమె మాటలలోని సత్యమెరగ వలెనను కుతూహలము గలిగినది.

యుద్ధమున కేగు రాముడు సగర్వముగా "శాంతకు తమ్ములని భేరి వేయించినాడట". శాంతకు తమ్ముడనని చెప్పు కొనుట ఆ తమ్మునికి గొప్ప. శాంత ఎడల శ్రీరామునకు గల ప్రేముడిని వ్యక్తపరచు ఘట్టమొకటి జానపదకవులు వర్ణించి యుండిరి.

వాల్మీకాశ్రమమున సీతారాములు సమాగమయిన రాత్రి రాముడు నిద్రలేచి తనయుల స్థితిని తలచుకొని కన్నుల నీరు నింపుకొనినాడు. ఆ రాముని జూచి సీత ఎందులకిట్లు దుఃఖించుట "శాంతపయిని స్వప్నములాయెనా" అని అడిగినది. శాంతపై స్వప్నము వచ్చినను రాముడు భరింప లేడన్నమాట. ఇతః పూర్వము అనుభవైకవేద్యమగుటనే సీత రాముని ఆనాడు కూడ అట్లు ప్రశ్నించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానకి తనయులతో వచ్చుచున్నదన్న వార్త శాంతకు చెప్పుటకు అందరును అహమికతో నున్నారు. అంతలో ఋష్య శృంగుడు వచ్చి చెప్పినాడు. "నేను జానకి సుఖముగా నున్న దని చెప్పగా నమ్మితివి కావు. నేడు చూచి ఏమిత్తువని అడిగినాడు". ఆ సతి తనపతికి "వెన్న అరసెలు అప్పడములు చేసి ఆరగించ బెడుదును మీకన్నది". ఆ తపసికి వెన్న అరసెలు ప్రియము కాబోలు! శాంత స్వయముగా చేసి పెడుదునన్నది.

సీతాదేవి తనయులతో అయోధ్య చేరినది. ప్రజలెల్లరు సీతాతనయుల సౌందర్యమునకు ముగ్ధులై చూచుచుండిరి. శాంతకు తన మేనల్లుళ్లకు ఎక్కడ దృష్టితగులునో అని వారిని లోపలికి పొమ్మన్నది. శాంత భయమును పసికట్టిన స్త్రీలు "జానకి తనయులకు చారెడు వరహాలు దిగదుడిచి శాంతా నీవు మాకందరికి యియ్యవేలనిరి". శాంతట్లనగా సీత అడవుల తిరిగే నాతనయులకు అంగరక్ష లెందుకు? శాంత తమ్ములకు తీయమను డన్నది. శాంత వెంటనే మాతమ్ములకేల అక్క చెల్లెళ్లు చక్కనివారు మీకే దిగదుడుతునని జానకితో సరస మాడినది. జానకి శాంత సరసములధోరణి ఏళ్లు గడచినను మారలేదు. ఇన్నేళ్లు గడచినను అవి పాఠకులకు క్రొత్త క్రొత్తగా అనుభూతిని కలిగించుచున్నవి. శాంతా సీతా సరసమాడగా అందరును ఆనందించిరట.

ఆ స్త్రీలు సీత కష్టముల నడగుచుండిరి. సీత ఓపికతో సమాధానమిచ్చుచు మధ్యలో శాంతమ్మ మమ్మ్మ మరచినది కాని నేను మీ ఎవరినీ మరువలేదనినది. సీత మాటలకు శాంత - శాంతముగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'తనయుల జూచుచు నేనుమరస్తిని గాని
తానే విధమున మరువం గలదు '

అనినది. సీతకు వ్యంగ్యము అర్థమైనది. వెంటనే

'తమ్ముల చూచుచు మఱచితివి
కనకపు సీతను కన్నుల చూచి మరచితి '

అనినది. కనకపు సీతను నేను చూసితినా ? నేడే చూసితిని. నా కనకపు సీతవు నీవే అనినది శాంత.

రాముడు చేయించిన స్వర్ణ సీతను శాంత చూడనేలేదు. శాంత చూచిన స్వర్ణసీత ప్రాణములు గల పుత్తడి బొమ్మ.

శాంత శీలమిట్లు జానపదకవులు కడుంగడు రమణీయముగ తీర్చిదిద్దిరి.

సీత-శాంత ఏనాడో సరసములాడుకొని యుందురు గాక! నేటికిని వారి హాస్యపు మాటలు హృదయాహ్లాదకారులై తెలుగునాట నిలచి యున్నవి.

శాంత వంటి ఆడపడుచును తీర్చిదిద్దిన ఆంధ్రజానపద కవులు అత్యంత గౌరవనీయులు.

ఆంధ్రుల ఇంటి ఆడపడుచులెల్ల శాంతలయిన నాడు సీతాదేవి కష్టముల వంటి కష్టములనుకూడ స్త్రీలు ఆనందముతో అనుభవించగలరు.

ఆంధ్రుల ఆడపడుచులు శాంతకు వారసులగుదురు గాక!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌసల్య

శ్రీరామునికి 'కౌసల్యా సుప్రజారామా !' అని మహర్షి యగు విశ్వామిత్రుడును 'కౌసల్యా నందవర్ధనా !' అని మహాకవియగు వాల్మీకియు పాడిన సంబుద్ధులు. శ్రీరామునికి కీత్రాబు తెచ్చి తల్లి కౌసల్య. కృష్ణుని కనుటయేగాని పెంచుటకు నోచుకొనలేదు దేవకి. కనుట పెంచుట రెంటికీ నోచుకున్న అదృష్టవంతురాలు కౌసల్య.

కౌసల్య పాత్రను తన కావ్యమున వాల్మీకియు కొంత వరకు పోషించినాడు. అచట ఆమె రాజాంతఃపురస్త్రీ కాగా జానపదకవులామెను తెలుగు తల్లిగా తీర్చిదిద్దినారు.

కౌసల్య వేవిళ్లు, కౌసల్య బైకలు అని ప్రత్యేకము ఆమె పేరిట పాటలు కూర్చిరి.

కౌసల్య సీమంతమున శ్రీరామ జననమును ప్రత్యేక శ్రద్ధతో వర్ణించిరి. ఆ పాటయందే కౌసల్య రామునకు రత్నాలరావిరేక పెట్టినది. దృష్టితగలకుండ 'నొష్ట' చుక్కను బెట్టినది. 'తళుకు చెక్కుల ముద్దుబెట్ట కౌసల్య తపమేమి చేసెనో' అని తెలుగు పదకవి త్యాగరాజామె తపమునకు కైమోడ్చినాడు.

సీత అప్పగింతలపాటలో సీత తల్లి ఁయపరాలు కౌసల్యను చెయిపట్టి పిలచి, కుర్చీపీటలు వేసి కూర్చుండబెట్టి చేతిలో చేయివేసి తాగాంగలించి, కూతునొప్పగించి నేకిస్తి పాలలో ముంచెత్తవమ్మ, పాలనే ముంచెత్తు' మనగా -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఎలనాగ నీబిడ్డకేమి కొదవమ్మా
అలరుపాన్పుమీద అలరుండగలదు'

అని హామి యిచ్చినది కౌసల్య. ఇచ్చినట్లే తనచెంతనున్నంత కాలము కౌసల్య సీతను పూలలో పెట్టి పెంచినది.

అత్తవారింటనే సీత 'సమర్త' జరిగినది. కౌసల్య పంచాగమ్ములు చూపించి చిమ్మిలి తొక్కించి పెద్దపెట్టున పేరంటము చేసినది.

ఆ వెనుక శోభనము జరిగినది. రాముని కేళి గృహమున కౌసల్య మేలిమయిన వస్తువులు చాల పెట్టించినది.

వాసనగల వెలగపండ్లు సీతకు ఇష్టమని రామచంద్రునితో ప్రత్యేకముగ చెప్పినది. అపరంజి పన్నీరు చాల తెప్పించినది. మొక్కివచ్చిన కొడుకు కోడలులను మనుమలగనమని దీవించినది. కోడలిని పక్కకు పిలిచి

'ఓ కాంతామణి నీతో నీ కాంతుడు పలికినను
పరకాంత కెరిగించకు'

మని బుద్ధి చెప్పినది. పాలనే ముంచెత్తినది. ఈనాడే కాదు. సీతారాముల దినచర్యలలో ఆమె సీత పక్షము.

సీత వసంతమను పాటలో సీతాదేవి బొమ్మరిళ్లతో వేళ యెరుగకుండ ఆడుచుండగ అత్త కౌసల్య

"అన్నపానాదులు అటు యెరుగకుండా
యిటువలెనె ఆటలు యటుమరగినావె
ఆ కోడలిని యెత్తుకొని అత్త కౌసల్య
అంతఃపురమ్ములకు అటువేగవచ్చె
పయిడి పళ్లెమ్ములో భక్ష్యభోజ్యములు
ఆరగించాబెట్టె అత్త కౌసల్య"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌసల్య సీతను కన్న కూతురగు శాంతకు మారుగా చూచు చున్నదన వచ్చును. మారుగా మాత్రమే కాదు శాంతకు మిన్నగా చూచుచున్న దనవలసియున్నది.

అత్త ఆరగించబెట్టగా వెళ్లి సీత తీరికగా రామునిపై వసంతము జల్లి పరిగెత్తి వచ్చినది. పరిగెత్తి వచ్చి

'అత్త కౌసల్యను అటు కౌగలించె
ఓయమ్మ నీ గుండెలదురుచున్నావి
నీతోడి ఆడిన చెలికత్తె లెవరు
నిను బట్టుకొనవస్తె పరిగెత్తి వస్తివా ?'

అని విషయము కౌసల్య అడుగుచుండగా శ్రీరాముడు కొప్పెర్లతో వసంతము చేయించి చిమ్మ వచ్చినాడు – వచ్చి విషయము తల్లితో –

'ఓయమ్మ మామీద వసంతములు జల్లి
ముచ్చువలెనే వచ్చి దాగియున్నాది
అంపుమని శ్రీరాముడటు పలుకగాను
అంపనని కౌసల్య యిటు పలుకగాను'

కోడలిపై ఈగ వాలనీయకపోవుటే గాదు గట్టిగ వసంతము కూడ చిమ్మనీయని అత్త కౌసల్య.

మరొకనాడు సీత వచ్చుట ఆలస్యమైనదని రాముడు గడియవేసి తలుపుతీయక నిద్రనటించినాడు. సీత పలువిధ ముల మేల్కొల్పగ లేచియు తలుపు తీయడాయెను. నీకు పరుపు మంచము తోడుగలరు. అని సమాధానము చెప్పగా సీతకు అత్తగారు గుర్తు వచ్చినది.

'అంకించిపోయెనే అత్త వాసమునకు
అత్త కౌసల్యకు అన్ని దెప్పగను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తల్లి కౌసల్య వచ్చె రాము దగ్గరకు
దశరథుని పుత్రుడవు జనకులల్లుడవు
భూదేవల్లుడవు బుద్ధటర నీకు
సీత జేసిన తప్పు శీఘ్రాన జెప్పు
నాకు యెరిగించరా నను గన్న తండ్రి '

ఈ రీతిగా కౌసల్య ప్రియమార ప్రశ్నింపగా 'చిరునవ్వు నవ్వుచూ సూర్యవంశజుడు రాముండు తీసెను రత్నాల గడియ' సీత గడియ అను పాటలోని ఇతివృత్తమిది.

కోడలి నేరమును మరి పదింతలు చేయు అత్తలు వేవేలు. కోడలి నేరమును చిటికెలో నేరము కాదనిపించగల అత్తలు అరుదు. అట్టివారిలో కౌసల్య అగ్రగణ్యురాలు. కొడుకులకంటె మిన్నగా కోడళ్లను ప్రేమించిన అత్త కౌసల్య. తనకోడలే కాదు తమ కోడళ్లందరూ ఆమెకు ప్రేమపాత్రులే.

'ఊర్మిళాదేవి నిద్ర'లో ఊర్మిళా లక్ష్మణులు చింతించు చుండగా కౌసల్య వెంటనే వారిని లేపి సంపెంగ నూనెతో తలంటినది. సుమిత్రకంటె ముందుగా కౌసల్య వారి క్షేమ మారసినది.

'సతిపతుల చింతజూచి కౌసల్య
సంపెంగ నూనెదెచ్చి
రత్నపీఠముల నుంచి కౌసల్య
దంపతులకు శిరసంటెను'

శిరసంటుటే కాదు సుమిత్ర భోజనము వడ్డించగా కౌసల్య స్వయముగా వారికి 'వెండిగిన్నెల నేతులు వేడుకతో వడ్డించి' నదట. శాంత లక్ష్మణుని – 'కౌసల్య గారాముల పట్టి' వని సంబోధించినది. కౌసల్యకు రాముడే కాదు అందరును గారాము పట్టులే. గారాబు కోడలులే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాళవిని తీసికొని కౌసల్య కనక దండందనా లెక్కించిడిది.

గర్భవతి అయిన సీతకు ఆమె స్వయముగా వండి పెట్టెడిది.

> 'అనుదినము కోడలికి తా వడ్డించే
> అత్తపెట్టిన భయమున సిగ్గునా
> రుచులతోడ నన్నము భుజియించె'

ఆటపాటల మరగినపుడు ఎత్తుకొని వచ్చి భోజనము పెట్టిన కౌసల్య, నేవిళ్లనాడు వివిధ రుచులతో భోజనమమిరించినదట. 'భోజ్యేషుమాతా' అనుట అందులకేగదా ! ఆమె ఈ గుణము నకు రామపరమయిన ఒక ఘట్టము.

పదునాలుగేండ్ల దీర్ఘ కాలము వెనుక రాముడు వచ్చి తనకు నమస్కరించగా కౌసల్యకు దుఃఖమాగినది కాదు. కన్నుల జలము కారుచుండ ఆమె-రాజాన్నములుగాని తినలేని. మీరు ఏ వనముపళ్లో, యేయేరునీళ్లో తిని తాగి ఎట్లా గడిపిరి తండ్రీ అని దుఃఖించుచుండ రాముడు ఆ తల్లితో నిర్లిప్తముగా

> కూరేమి నారేమి క్షుత్తు దాపుటకు
> నారేమి చీరేమి నడుము గట్టుటకు
> అడవయెనేమి అయోధ్యయెనేమి
> ఏ రాజ్యమాయెనేని తమకుండుటకును
> పూరిపాన్పాయెనేమి పాన్పాయెనేమి
> పట్టెమంచమ యెనేమి పవళించుటకు

అనుచు అడవుల ఇడుములు తేలికగ తీసివేసెను. భోగము లనుభవించవలసిన తరుణ ప్రాయమున తనయుని వైరాగ్య వచనములను వినుటతోడనే ఆ తల్లి మూర్ఛిల్లినది. తల్లి ప్రాణమెట్లు తల్లడిల్లునో, ఎంతగా కటకటపడునో జానపద కవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహజముగ వర్ణించినాడు. కౌసల్య మాతృత్వమునకీ సంఘట నము మరియొక గీటురాయి.

రావణ పటముజూచి రాముడు సీతను సంహరించ నున్నపుడు కౌసల్య రామునితో నన్నమాటలు ఆమెకు సీత యెడలగల ప్రేమకు పరమ నిదర్శనములు.

'ఓరా ! రాఘవ ! అని తాబిలచే
సీతకు నేరము లేదు జూడుమి
సీతను కావుమి శీఘ్రమ్మునను
తల్లిననుచునే యుడిగితిగాని
తలదుంతును యింక యెవరయినా'

సీతకు నేరములేదు. నీవు చేయు కార్యము నాకు సమ్మతము కాదు. తల్లినైయుంటచే బ్రతికిపోతివి. మరొకరయిన తలదుంచి యుందుననినది. తనయుడు కదా అని తల్లి దయదలచినది యిప్పట్టున. కాని తల్లి చెప్పినది కదాయని రాముడు ఆమె మాటను గౌరవించలేక పోయినాడు. రాముడు పితృవాక్య పరిపాలకుడేగాని, మాతృవాక్య పరిపాలకుడు కాలేక పోయినాడు - జానపద కవుల రచనలో.

యజ్ఞ సంరంభములో తమ్ములు ముగ్గురు మూర్ఛిల్లగా రాముడే యుద్ధ సన్నద్ధుడై వెడలుచు తల్లి అనతికై హను మంతుని పంపినాడు. విషయము తెలిసి కౌసల్య

'రాముడేమి ? వైనంబేమి ?
యజ్ఞవేదికాయగ్నిహోత్రింబులు
విడిచి యెక్కడికి వెళ్లట ?'

అనుచు అగ్నిహోత్రము విడిచి వెళ్లుటేమి ? ఇటు రమ్మని చెప్పుము అని ఆంజనేయున కాజ్ఞ యొసగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధమున కేగివత్తుననిన తనయునితో ఆతల్లి

" వద్దువద్దు ఆ యుద్ధభూమికి
వెళ్లవద్దు రాఘవ యనెను "

తల్లివి నీవట్లు పలుకుట అపజయము కావున అట్లనవలదని రాముడు వేడుకొనగా – కౌసల్య వెంటనే

'అపజయంబులు గాక యిప్పుడు
జయమయియుండెనా రాఘవ నీకు
యిరువురి తమ్ముల కయ్యమునకు
కప్పగించితిమి అంతే చాలు
బ్రతికియుండెను బహునాళ్లకు
యరయగు సుఖములు పొందగవచ్చు
సౌమిత్రిని నేనలతోను శీఘ్రముగాను
రమ్మని బంపు హయము వద్దు
అయోధ్యలో యుండుమి నీవు అనెను'

కౌసల్య మాటలలో సత్యము లేకపోలేదు. ఇద్దరిని రణభూమికి అప్పగించి యిక జయమేమి? యాగము కట్టిపెట్టిఉన్న వారయిన తిరిగిరండు అని ఆమె ఆవేదన. ఆమె వీరమాత వలె ఆజ్ఞాపించియుండక పోవుగాక. మాతృ హృదయము మాత్ర మీా ఘట్టము నిట్టిమాటనే పలుకును.

మహావీరుడయిన రాముని కన్నతల్లి ఆమె. కాని యిట్టి క్లిష్ట పరిస్థితిలో ఆమె యుద్ధము, యాగము రెండును నిలిపి కళ్ల యెదుగ నిలువమనినది.

కన్నకొడుకునిట్లు కట్టడి చేయుటే కాదు. సవతి పుత్రుని అఘాత్యమును కూడ నామె ఆరీతిగనే అడ్డుపెట్టినది.

'గుహభరతుల అగ్నిప్రవేశము' అను పాటలో పంచమి నాటికి శ్రీరాముడు రాలేదని భరతుడు అగ్నిప్రవేశము చేయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోగా కౌసల్య – 'కడుమోదుకొనుచు' వచ్చినది. కన్నతల్లి కైక జాడయే అట కానరాదు. వచ్చి భరతుని జూచి 'ఇది యేమి భరతుడా యిట్లేల దలచ ఈ అగ్ని చొరగాను ఇదినీకు తగునా' – మీ కొరకు దశరథుడెంత తపస్సు చేసెనో, ఎన్ని యజ్ఞములు చేసెనో అనుచు వారి జన్మక్రమ మంతయు చెప్పినది. నేను కన్న రాముడు ఋషులకు దక్కినాడు. నీవైన మాకు దక్కుము. 'సవతాలి సుతుచావు సంక్రాంతి' అందురు. కాని నేనట్టిదానను కాను. నీవు బ్రతికి యుండుము. నీతల్లి నాకు చేసినయెగ్గు మరువలేనిదే కాని నీవు లేకున్న నీతల్లి బ్రతుకలేదు.

'కైకమ్మ రఘురాము చేసిన చేత
ఇహములు గుర్తించినా మరపురాదయ్యా
నీవగ్ని జస్తేను నీతల్లి నేడు
బ్రతికెడి విధమేమి భరతుడ చెప్పుమా ?'

అని ప్రశ్నించి నీవెట్లు బ్రతికితివని ప్రశ్నింతువేమో

"నాకేమి భరతుడా నీవుండగాను !"

అని సమాధాన మిచ్చినది. భరతుడుండగా తాను పుత్రవతినే అని భావించిన మాతృదేవి ఆమె. నీవు అగ్నిపడనున్న నన్ను పడవేయుము. నాఅంత నేను పడుదమన్న నాశరీరము 'కదలకున్నది భరత పాషాణమయ్యా' అని వాపోయినది.

అంతలో ధైర్యము తెచ్చుకొని నీఅన్న వదిన తప్పక వత్తురు. మీ అన్నను నీకు చూపు భారమునాది. అగ్ని చొరకుము అనినది. ప్రమాణమేమని అడిగినట్లయిన నాకు ఎడమకన్నదరుచున్నది– "వేగిర పడకు భరత ! వ్రతమోపి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నట్లు'' అని అడ్డుపడినది. భరతునికై రాజ్యమును కోరిన కైక అతని ప్రాణములు నిలుపు ప్రయత్నమేల చేయకున్నదో? కైక అనిన జానపదకవులకు కంటగింపు.

కౌసల్య మాత్రమిట భరతుని కడ్డుపడుట కమనీయ ఘట్టము. పోతన్నగారి ద్రౌపది "ద్రోణునితోడ శిఖింబడక ద్రోణకుటుంబిని యున్నదింట'' కావున అశ్వత్థామను పుత్రహంత కుడైనను క్షమింప వేడినది. అచ్చట ద్రౌపదితోడి స్త్రీపైగల జాలితో అశ్వత్థామను ప్రాణములతో వదలమనినది. అదిగాక ద్రోణకుటుంబిని యట నిర్దోషి. ఏమెరుగని అమాయిక.

ఇట కైక స్వయముగ శ్రీరాముని అరణ్యములకంపినది. తన పుత్రునకు రాజ్యమిప్పించుకొనుటతో ఆగలేదు. రామునకు అరణ్యవాసమును కల్పించి కౌసల్యకు కన్న పుత్రుని దూరము చేసినది. కైకమ్మ ఆ కోరికల ఫలితముగా దశరథుడు మరణించి నాడు. ఆ కారణముగ తమ పసుపుకుంకుమ నాశనము చేసిన పుణ్యము ఆమె కట్టుకొన్నది. అన్నిటిని మించి ఆమె తన సవతి. అయ్యు కౌసల్య భరతుడు జీవించనిచో ఆమె బ్రతుకజాలదని ఆమెకై తాను భరతుని బ్రతిమాలినది.

పోతనగారి ద్రౌపది కంటె జానపదుల కౌసల్య స్థాయి మించిపోయినది. ఆహా! కౌసల్య అనిపించినది. ద్రౌపది స్త్రీహృదయము చిందించగా కౌసల్య మాతృవేదన వర్షించినది.

'సత్యపురుషులగన్న సాధ్వికౌసల్య' అని కదా జానపద కవి బిరుద వాక్యము. బిరుదందిన ఆసాధ్వి చేతలెంతటి మహనీయములు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుమిత్ర

దశరథుని రాణులలో సుమిత్రి వివేకవతి. వాల్మీకి ఆపాత్రిను ఉదాత్తముగ చిత్రించెను.

సౌమిత్రిని కన్నతల్లి ఆమె. శత్రుఘ్నుని గన్న వీరమాత ఆమె. ఆమె మాటకారి. జానపదులు కూడ ఆపాత్రిను ఆ ఉదాత్తతకు భంగము లేకుండ పోషించిరి.

శాంతాదేవిని పెంచుకొనుట కేగు సమయమున ఎవ్వరెన్ని విధముల చెప్పినను కైక ప్రయాణమైనది కాదు. కౌసల్య వెళ్లి పిలువ నీవు పుత్రిలను కనుము. నేను గొడ్రాలనై యుండు వెళ్లుమనినది. ఇక చేయునదిలేక పతితోడ చెప్పినది. దశరథున కప్పుడు సుమిత్రి గుర్తుకు వచ్చినది. 'మాట మాటలు గలది, సుమిత్రిను పంపుమనినాడు-సుమిత్రి కైక దగ్గరకు వచ్చి రమణి రమ్మని రహస్యముగ జెప్పె, సుమిత్ర చెప్పగా సుదతి సమ్మతించె'' నట.

ఆనాడు సుమిత్రి రహస్యముగా కైకకేమి చెప్పినదో కాని కార్యసానుకూల్యమయినది. సుమిత్ర చాకచక్యము తెలియ వచ్చినది. దశరథుడు కదల్చలేని కైకను సుమిత్రి ప్రయాణ మొనర్చినది.

ఋష్యశృంగుని రూపము గని శాంతకు తగిన వరుడు కాడని కంటనీరు బెట్టిన స్త్రీహృదయము సుమిత్రిది.

శ్రీరాముని లాలిపాట అను గేయములో రామాదుల జననము నామకరణము, తొట్లెలో బెట్టుట వర్ణింపబడినవి. ఆనాటి పేరంటాండ్రికు సుమిత్రి స్వయముగా-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పసుపు గంధము పువ్వు-లా వేర్లైన పన్నీరు పసిడితామలపాకులు
పసిడితబుకుల నుంచితే సుమిత్రి పణతులకు తానిచ్చెనూ
పది దినుసుల వాయినాలు ఘనమైన పడుచెంకాలు
సుమిత్ర పణతులకు తానిచ్చెను"

సుమిత్రి ఇట్లు స్వయముగా నీయ కైకమ్మ వాయినా లిప్పించి నదట. వాయినమిచ్చుటలో సుమిత్రి వినయము, ఇప్పించుటలో కైకమ్మ అహంభావము వ్యక్తము చేసినారు జానపద కవులు.

"సీత అప్పగింతలు" అనుపాటలో సీతను జనకుని భార్య, కౌసల్యకు, కైకకు, శాంతకు, సుమిత్రికు అప్పచెప్పినది. వారికి అప్పచెప్పినప్పుడేమి చెప్పినదో కాని "సుమిత్రిచేతిలో చేయొప్పగించి ఆతల్లి తన ఆవేదనంత వెల్లడించుకొన్నది. సుమిత్రి ముఖము చూచి, ఆమె నెమ్మదిచూచి జానకి తల్లికి తనకూతుళ్లను ఈమెకు అప్పగించిన భయము లేదనిపించినది కావలయును.

"నెయికాచ నేరదు నేర్పుతో పనులెల్ల నేర్పవమ్మా, బుద్ధివచ్చినదాక దిద్దుకోవమ్మా మెల్లగా నేర్పుతో పనినేర్ప వమ్మా, అడుగనేరదు నీవు యడిగి పెట్టుము, అన్నాన బెంచుమీా, అమృతాన బెంచూా, చిన్నపిల్లను నీచేతి కందిస్తి- అనినది.

"సిరివంటి కోడలు హరివంటి కొడుకూ
మ బాలకాదుసుమి మీబాలసుమ్మి"

అని అప్పగించగా సుమిత్రి

'తల్లిదండ్రాదులు అత్తమామలును
యెల్ల బాంధవులును ఆయింతికిపుడు
ఎ.నాగ మీబిడ్డ కేమి కొదవమ్మా
అలపాన్పుమీద యటు పవ్వళించు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ధైర్యము చెప్పినది. ఆమాటపై ఆతల్లి మరల

'కొమ్మ చేనుగువంటి కొమాళ్లగనుసూ
ఆడపడుచులగన్న అలపుసొలపెరుగరూ'

అనినది. ఆడపిల్లను కన్నవారు కాదు కదా అలపు సొలుపు లెరుగరుకదా అనినది. సుమిత్రి వెంటనే

'మీరేల ఆమాట ఆనతిచ్చేరు
నాకు వక్కాడపడుచు నగరాన గలదు
దశరథు కూతురు శాంతగిరి కన్య
కౌసల్య గారాబుపట్టి సుమి వదిన
మీ సీత మా శాంత సమముగా నుండు
నమ్ముమా పూబోణి నలినాయతాక్షి
చెప్పిన పది మాటలు వినిపించుకొని
కాగలించుకొని కన్నీరు నించె'

సుమిత్ర చెప్పిన పదిమాటలతో ఆమె సుమిత్రిను కౌగలించు కొన్నది. సీత రాముని భార్య. కౌసల్య కోడలు. కాని సీత తల్లి సీతను ప్రియమార అప్పగించినది సుమిత్రికు. సుమిత్రి ఆ తల్లికి ధైర్యమును కలిగించినది. సుమిత్రి మాట నేర్పరి - అన్న దశరథుని అభిప్రాయము సర్వథా సత్యము. సుమిత్ర సహృదయురాలు. ఆమె కప్పగించిన మేలని గ్రహించినది సీత తల్లి, అది చాలును సుమిత్ర శీలమును వ్యక్తము చేయుటకు.

లక్ష్మణుడు అన్నతో గలసి అరణ్యవాసమున కేగుదు నని చెప్పవచ్చినప్పుడు సుమిత్ర - సంక్షేప రామాయణమను గేయమున

'బాలప్రాయపువాడ చిన్నిలక్ష్మణుడ
పన్నెండుయేళ్లదియా జనకసుత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పలుకంగనేరడు పనులు నేర్వదు
రాము జూతామంటె బలురాజసుండు
ఎండవానలు తాను యెఱుగడు ఎన్నడూ
అడవులలో నెట్లు చరియింపనేర్చు
అడవులకేగుమని యెట్లు దీవింతు
ఎన్నడు చూలాయె యెన్నడూగంటి
యెన్నడు పెంచితిర నిన్ను రఘురామ
యెన్నడు పెండ్లాయె భూమేలు టెపుడు'

అని చింతిల్లినది. మొన్న మొన్ననే గదా పెండ్లయినది. జనకజను అప్పగించుకొనినది మొన్ననే గదా! నేను ఆమె అడవులకు వెళ్లుట చూడవలసి వచ్చినది. అడవులకేగుడని యెట్లు దీవింతునని చిన్నబోయినది. ఈ భావములు అవాల్మీకములు. సీతారాములతో అరణ్యవాసమున కేగు చుంటినని లక్ష్మణుడు తల్లితో చెప్పినాడు. ఆతల్లి - వలదన లేదు. వాల్మీకి రచనమున సుమిత్రి

'రామందశరథమ్ విద్ధి, మాం విద్ధి జనకాత్మజామ్
అయోధ్యామటవీమ్ విద్ధి, గచ్ఛ తాత యథా సుఖమ్. (అయోధ్య 40-6)

అనినది. ఈ శ్లోక భావముతో బాటు జానపద కవుల సుమిత్రి లంకాయాగమను గేయమున ఇంకను మరికొన్ని విషయములు జోడించినది. లక్ష్మణుడు చేయవలసిన పనులను ఆమె వివరించి చెప్పినది.

'శ్రీరాములు తండ్రిగా సీతమ్మ తల్లిగా భావించు లక్ష్మయ్య
ప్రొద్దు ప్రొద్దునలేచి వదినె పాదమ్ములకు దండమయినా బెట్టుమీ
తోటపండ్లన్ని దొన్నెల బెట్టుకొని ముందుగా దెచ్చియిమ్ము
పదునాలుగేండ్లు తర్లిపోయిన మీరు కలయి రమ్మని పలికెను'

వదిన పాదములకు ప్రొద్దుప్రొద్దున లేచి నమస్కరించుమన్నది. అన్నకు ఎట్లును అతడు నమస్కరించునని ఆమెకు తెలియును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్న యెడల ఆతని భక్తి యట్టిది. ఎంత భక్తి లేకున్న తానై అరణ్యావాసమునకు అన్న వెంట ఆనందముతో బయలు దేరును. కాగా సుమిత్ర వదిన పాదములకు మొక్కుమని ప్రత్యేకముగ చెప్పినది. అంతేకాక తోటల పండ్లన్ని దొన్నెల బెట్టుకొని ముందుగా తెచ్చియిమ్మ అనియు చెప్పినది. ఇక్కడ 'అన్ని', 'ముందుగా' శబ్దముల వాడుక అర్థమహితమైనది. 'అన్ని' అనిన అన్నిరకములనియు, 'ముందుగా' అనిన తాను తిన కుండననియు ధ్వని.

తోటలలోని వివిధ ఫలజాతులను-ఆకు దొన్నెలు కుట్టి వానిలో పెట్టి ముందుగా నీవు భుజింపక - తెచ్చి వదినకిమ్మ అనినది. ఈ తల్లి మాటలను సౌమిత్రి 'అక్షరాలా' పాటించి నాడు. ఒకనాడును అతడు భుజింపలేదు. తెచ్చి వదినకే ఇచ్చినాడు.

ఋషుల ఆశ్రమమను గేయమున

'ఖర్జూర ఫలములు కదళీ ఫలంబును
అంజూర ఫలము అమృతఫలములు
సారపప్పును మంచిసారమౌ పండ్లు
అరగామగ్గిన అరటిపండ్లనూ
కందమూలంబులు ఘనముగా దెచ్చి,
వందనుని లక్ష్మణుడు వదినెకు నిచ్చె.'

అతిరుచికరములగు ఆపండ్లను ఆరగించుచు సీత రాముని తో లక్ష్మణునకు కూడ పెట్టుడనినది. ఆమాటకు రాముడు ఇన్నిపండ్లు సేకరించినవాడు రుచిచూడకుండునా? తినకుండునా? నాతమ్మునకు బ్రతుకనేర్చినవాడె లేయని సమాధానమిచ్చినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ తమ్ముడు రాముడనినట్లు బ్రతక నేర్చిన వాడ గునేమోగాని - వనవాసకాలమున తినిబ్రతికిన కుక్షింభరుడు కాలేదని ఇంద్రజిత్తు వధాఘట్టమున వెల్లడైనదికదా !

తనయుని నట్లు తీర్చిదిద్దిన ఆతల్లికి జోహారు లర్పింప వలసినదే. సుమిత్ర బాగా చదువుకొన్నది. శుభగుణములు గలది. కావుననే జానపదకవులు ఆమె పాత్రకంతటి ఉదాత్తత చేకూర్చినారు. యుద్ధమున సౌమిత్రి మూర్ఛ సందర్భమున రామునికి శుభగుణమ్ములుగల సుమిత్రి జ్ఞప్తికివచ్చినది. "పంచభాషలు చాలనేర్చిగున్న" సుమిత్రకు ఏమి చెప్పుదునని దుఃఖించెను.

సర్వశుభ గుణపరిపూర్ణుడగు రామునిచే

"శుభగుణమ్ములు గల సుమిత్ర" అని పించుకొన్న ఆ తల్లి జన్మము ధన్యము.

శ్రీరామ పట్టాభిషేకమను గేయములో పట్టాభి రామునకు సుగ్రీవుడు నడుమమాణిక్యము నమర్చిచ్చిన సరమొకటి మైథిలికి చదివించగా రాముడందుకొని సీతకిచ్చి ఎవరి మూలమున వృద్ధిబొందితివో వారికిమ్మ నగా ఆమె హనుమంతుని చేరబిలిచి హారము నిచ్చినది. వృద్ధిపొందినందుకు జానకి హారము నీయగా, సుతుని ప్రాణములు నిలిపిన హనుమంతునకు సుమిత్ర స్వయముగా కానకలందించినది.

> ' సంజీవి పర్వతం బెత్తిన హస్తములా
> సుమిత్ర పచ్చలా కడియాలుబెట్టె '

సంజీవి పర్వతము లెత్తిన చేతులకు ఏమిచ్చినను ఆ తల్లికి ఋణము తీరుననిపించలేదు. కాని పచ్చల కడియముల నిచ్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞత వెల్లడించినది. సుమిత్రి అంతటి కృతజ్ఞురాలు. 'సీత సురటి' లో సీతా శాంత కొలువుండగా

'శాంతకు సీతకు ఖ్యాతకీర్తి సురటి
విసరగ చేతిభూషణాలరయ
మాళవే సీత పాదిరవి దములు
మవపత్తగా ఊర్మిళాకు మణిచివ్వా
సరసమాడేటి సతులు సౌభాగ్యవతులూ
కొలువిచ్చేటి సతులు కొలిచేటి సతులూ
క్షీరకన్యక చుట్టు వారధీ నడుమా
కోరి కెందామరలు తీర్చినట్లుండా
తనుతామరలు కొన్ని వికసించినట్లు
తగినపుష్పాల చేతావిగొన్నట్లుండగా'

సుమిత్ర చూచుట తటస్థించినది. సుమిత్రకు ఆ సీత శాంత అల్లు కొలువై చెల్లెండ్రితో కూడియుండ చూచుటతో ఆనందము అవధులు దాటినది వెంటనే కౌసల్యకు చెప్పినదట.

'సుమిత్ర తనకనుల జూచి తాబోయి
కౌసల్య కిట్లనెను సంతోషమునను
అక్కచూస్తివే మనావక్రిధరుల సతినీ
కందువ మాటల కనకగిరినున్నా
కమలజుని సతిమొదలు కామురతి వెనుకా
ఇంద్రి సతిసహితముగ చంద్రిసతిజేరీ
ఇంద్రాది దేవతాంగనలెల్ల కొలువా
మన గృహంబింత పావనమాయేనేడు
జానకిని రామచంద్రుడు పెండ్లియాడా
శాంత కూతురుగానూ సీత కోడలుగాను
నోచిన నోములన్నియు సఫలమాయే'

సీతవంటి కోడలు గలిగియుంట నోము ఫలమని మెంచిన సుమిత్రవంటి అత్తలు అరుదుకదా! కౌసల్యకు తోచని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావము సుమిత్రకు కలిగినది. సుమిత్రి సవతులేని ఆనందమును చూచి కౌసల్య సంతసించినది.

'చల్లని చూపులా సౌమిత్రి గన్నా
చెల్లెల నినుబోల గలరె చెల్లెళ్లు'

అని సుమిత్రను చెల్లెళ్లకు మిన్నగా గౌరవించినది. సుమిత్రకు ఈర్ష్య అనుపదమే తెలియదు. ఇక దాని అర్థము తెలియుట కవకాశమే లేదు. జానకి కౌసల్య కోడలని ఆమె భావించలేదు. తమ కోడలనయు ఆనందించినది.

చిన్నకోడలయిన శ్రుతకీర్తిని ఆమె స్వయముగా తనతో కొనిపోయెడిది. రాముని కొలువునకు, సుమిత్రి శ్రుతకీర్తిని దీసికొని సువర్ణంపు పల్లకీనెక్కినది.

కౌసల్యయెడ గౌరవము, కైకయెడ చనవుగల సుమిత్రి తనకోడళ్లకును అత్తలయెడ మాతుభావము లేకుండ తీర్చిదిద్దినది. ఊర్మిళ కైకమ్మ పల్లకీ నెక్క వచ్చినదట.

ఊర్మిళాదేవి నిదరిలో ఆమె ఊర్మిళను స్వయముగ కొడుక పొత్తునునుంచి బంగారు పళ్లెరముల పంచభక్ష్య పరమాన్నములను వడ్డించినది. ఆవు నెయ్యి, అతిరసములూ వడ్డించినది.

అలసి వచ్చిన కొడుకుకు సుమిత్ర హంసపానుపు బరచినది. పట్టు తలగడలు పరచి పాన్పుపై పన్నీరు చిలికించినది. వట్టివేళ్ల సురటీనీ, గంధము, కస్తూరి, పునుగు, జవ్వాది, గిన్నెలతో తెప్పించినది. పచ్చిపోకలు, ఆకులు, ముత్యాల సున్నము అక్కడ పెట్టించినది. కొడుకు, కోడలు శయనించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టకు ఆ రాజగృహమున పాన్పమరించుటకు వేలాది సేవకు లున్నను ఆతల్లి స్వయముగా అరగించబెట్టి, పాన్పమరించినది. రావణు పటము జూచి రాముడు సీతను చంపదలచినపుడు కౌసల్య 'సీత తప్పులేదు. నీవు చేయుపనికి కొంకుకువని ఊర కుంటిని మరొకరయిన తల వెగవేయుదు' ననినది. అయినను రాముడు మారలేదు. సుమిత్రి మరింత నేర్పుతో సీతదే తప్పయిన యెడల నీవు వచ్చువరకు ఉంచుదుమా? ఆమెను మేమే శిక్షించెడివారము: శిక్షితులను రక్షింప నవసరములేదు. సీత నిర్దోషి. 'చిన్నవాడవా రాఘవ నీవు! సీతకు నేరము కలిగియుండిన నిలుపుదుమా నీవొచ్చినదాకా?' అని ప్రశ్నించి నది. తప్పుచేసిన వారిని వెంటనే శిక్షించుట సుమిత్రి లక్షణ మన్నమాట. ఆమె మాటనేర్పు ఇట్టి క్లిష్ట సమయమునను డిందు పడలేదు.

రామాయణము నందలి స్త్రీపాత్రిలలో ఆమె ఉన్నత మైనది. సుమిత్రి పుత్రుడగువుననే లక్ష్మణున కంతటి సౌశీల్య మబ్బినది. ఆతల్లి పుత్రునిగా ఆతడు సౌమిత్రిగా ప్రసిద్ధ కెక్కినాడు.

తల్లి పేరుమీదగా ప్రసిద్ధి కెక్కిన పుత్రిలలో సౌమిత్రి ప్రధానుడు కావచ్చును.

సుమిత్రి – సౌమిత్రి – రామకథకు రెండు నేత్రిములు.

కైక

జనసామాన్యమున కైక పాత్రికు గౌరవము లేదు. కైక నిర్దోషియని నిరూపించుటకు సంస్కృత నాటక కర్తలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొంత ప్రియత్నము చేసిరి. వారి ప్రియత్నము ప్రియత్నముగనే మిగిలిపోయినది.

జానపద కవితలో ఆమె స్థితి మరింత దిగజారినది. ఆదినుండియు ఆమెను వారు నిర్దయురాలిగా, క్రోధమూర్తిగా చిత్రించిరి.

"శాంతా గోవిందనామము" లలో కైకపాత్ర బొత్తిగ అవాల్మీకముగ నున్నది. శాంతను తెచ్చుకొనుటకు రమ్మని దశరథుడు వేడినను, కౌసల్య వేడినను ఆమె వచ్చినది కాదు. ఎట్లో సుమిత్ర మాటపై కదలి వచ్చినది.

రానన్న కైకనుగూర్చి దశరథడు-

'నాకు వశముకాదు గోవిందా
నల్లరాయి అది గోవిందా
పాషాణమని పల్కె గోవిందా'

దశరథునే యింతగా కలవరపెట్టిన ఆమె కౌసల్యను గౌరవించునా ?

కైకకు మంథరతో గలిసి ముగ్గురు బానిసల మనుకొనినారు కౌసల్య సుమిత్రలు.

ప్రియాణములో రథము విరిగినది. వెనుకకు మళ్లిన ఈ ప్రియత్నమంతయు వృథాయగును. రాజు కైకను కోరిన వరమిత్తును రథము నెత్తు మనినాడు. ఆమె భమిడి కలము తెచ్చి బంగారు పట్టామీద "శ్రీరామము చుట్టి గోవిందా, రాము వనవాసము గోవిందా, భరతు పట్టంగట్టి గోవిందా, పదునాలుగేండ్లని వ్రాసె'- కైకకు రాముడు జన్మించకముందే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యిట్టి కోరికగలదని కల్పించి ఆమెపై పాఠకులకు మరింత రోత పుట్టించినారు జానపదకవులు.

ఆమె చిటికెన వ్రేలితో తేరు ఎత్తినదట.

శాంతను తీసికొనివెళ్లు సంబరములో దశరథుని పరివారము కైకను మరచినారు. పందిట్లో ఆమెను చూచి శాంత తండ్రి దశరథునకు కబురంపగా సుమిత్రి కౌసల్య వచ్చి ఆమెను తీసికొనివెళ్లి రాజునకు అప్పగించినట్లు ఇందలి వర్ణన. కైకను మరచుట ఏమి? ఆమె వీరితో బాటుగా నుండి, వెడల వలెను గాని? సుమిత్రి, కౌసల్యకంటె ఆమె శీలమును తక్కువ చేయుటకై జానపద కవులిట్లు వర్ణించినారు. ఇందే పుత్రకామేష్టి యాగమునకు కైక హారములు తెంపుకొని, హోరున ఏడ్చుచు వచ్చినదట. ఆమెను చూచి ఋష్య శృంగుడు నావివాహపునాళ్లలో ఈ యింతిని చూడలేదు. ఎవరీమె అని అడిగినాడట. రాజు మూడవ భార్య అని చెప్పగా ధర్భలతో రాజు నడుమునకు అతికష్టముతో కట్టినాడట.

పాయసమును కౌసల్య సుమిత్రికు ప్రియమార పెట్టినా. కైక సుమిత్రిను చూచి 'సవతిపాలికడికి తప్పకా వస్తినది' అని మండిపడినదట.

జానపద సాహిత్యములో కైకనుగూర్చి చులకన చేయుచు - ఆంజనేయుడు, శ్రీరాముడు, కుశలవులు పలికిన పలుకులు ఆమె శీలమును మరింత లాఘవ పరచుచున్నవి.

'గుహాభరతుల అగ్ని ప్రవేశము'లో రాముడు నీకోర్కె తీర్చితినని తెల్పుటకు ముందుగా కైక నగరుకే వచ్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొక్కినాడు. కైకమ్మ లేవనెత్తి అతి ప్రేమతో దీవించినది. ఆ సమయమున ఆంజనేయుడు

'అనాడొక్కడు రఘురాముడుండగను
పొమ్మని పంపగా పోయెసుమీ తల్లి
నేడిందరము గలము నెలతరో వినవే'

అనగా కైక సిగ్గు పడినది. ఆ వెనుక రాముడు సమర్థించినను ఆంజనేయునకు కూడ ఆమె అలుసయినది.

సీతను సంహారింప నిశ్చయించుకొన్న రామునితో సీత నేరములేదని చెప్పవచ్చిన కైకను శ్రీరాముడు అనరాని మాటల నవమానించినాడు.

'నీ తల్లి నీ తండ్రిని జంపె
నీవే మాతండ్రిని జంపితివి
నీ కోడలు నను జంపదలిచినదీ!
సరిపోయెను ఇకపాలిక్కడికి
కైక వచనామంతా యెఱుగుదురు
చాలు ఆపలికిక చనుదెంచవెను.'

కైకపై జానపదులకుగల క్రోధమిట్లు రామునిచే వెడల గ్రక్కించిరి.

కైక రామున కరణ్యావాసము కల్పించినదను కోపము జానపదులకు కుశలవులతో సీత అయోధ్యకు తిరిగివచ్చిన వెనుకకూడ పోయినట్లులేదు. అంత. పురకాంతల మధ్యలో నున్న తల్లివద్దకేగి కుశలవులు

'అమ్మా యీ స్త్రీలిందరిలోను
అడవులకంపిన ఆ ప్వేదనిరి
నాడు బంపుట నమ్మికలేదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేడు బంపితె చూతము మేము
ధరణిజను ఎవరేమైనాను
అంటేను తలతుర్రింతుము మేము
నాడు సీతకు దిక్కెవ్వరు లేరు '

అనుచు పలికిరి. బాలుర మాటలకు సీత కనులెత్తి జేసినది. ఆ స్థితినిజూచి శాంత బాలల దండింపనేల ఇంతకు నిట్లు జరుగ వలసి యున్నది. జరిగినది.

' కైక జేసినదే మున్నది
కారణమీలాగున యుండగను '

అని సమాధాన పరచినది. దశరథుని కుటుంబములో కైక చేసిన దేమియు లేదన్నది శాంత యొకతయే.

కైకను పల్లెత్తుమాట అనక నిలచినదియు శాంతయే.

' కైకమమ్మింత చేసెగా ' అని సీత పలుతడవలు కైకను స్మరించినది.

కటకటా దయలేక కష్టురాలైన కైక, అని కాంతలలో నెల్ల కష్టురాలైన కైకకు చెప్పరే కాకుస్థుని రాక – అనియు

కైక నల్లనాడు కంటకాలాడగా – అనియు జానపద కవులు కైకను నిందించియున్నారు.

కాని కైక అంతటి నిందనీయ యగునా ?

నిండుచూలాలిని సీతను సంహరింప బంపిన రాముని కంటె ఘోరమైనదా కైక ? కైక కోరినది పదునాలుగేండ్లు అరణ్యవాసము మాత్రమే. సతితోగూడి విహరించినాడు రాముడు. తమ్ముడు తోడునిలచినాడు. మరి ఈ సౌకర్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లకు కైక అడ్డుపడనే లేదు. కాని కైక యనిన జానపదులకు కుత్తుకబంటి కోపమున్నది.

రామునిపై కోపమును వారు దిగత్రావినారు.

జానపదకవితనే విమర్శించుచో సీత శిక్షను మాన్ప జూచిన కైక కంటె సీతను చంపనెంచిన రాముడే నిర్దయుడు. కాని జానపద కవుల నిందకు కైక ఒక్కతరగా గురియైనది. అది ఆమె దురదృష్టము. ఆమె స్వభావము నిందనీయమే అగుచో భరతునివంటి ఉత్తముడుదయించునా ?

కైక తనయునిగా భరతునకు ప్రతిష్ఠ తగ్గినను, భరతుని తల్లిగా కైకకు పేరు వచ్చినది.

సంస్కృత నాటక సాహిత్యమున ఆమె నిర్దోషియని నిరూపింప కొంత ప్రయత్నము సాగినట్లే, జానపద సాహిత్యము నను సాగినది. ఆ విషయముకూడ వివరింపదగియున్నది.

జానపదులు పరంపరగ చెప్పుకొను కథ యొకటి కైకకు బాలరామునిపై గల వాత్సల్యమును వెల్లడించుచున్నది. ఒకానొక పున్నమి నాటి చంద్రునిచూచి రాముడు ముచ్చటపడి, ఆడుకొనుటకది కావలెననినాడట. మంకుపట్టు పట్టినాడట. ఎవ్వరెన్ని రీతుల బుజ్జగించినను పట్టు విడువలేదు. అప్పుడున కైక యించుక యోచించి, ఒక పెద్ద అద్దమును తెప్పించి చంద్రబింబమందు పడునట్లుగా అమర్చినది. అద్దములోని చంద్రబింబమును రాముడు చూచినాడు. తోడనే ఏడుపు మానినాడు. కొండమీది చందమామను క్రీడా చపలుడైన కొడుకు కోసము తన ఉపాయముతో చేకొని వచ్చినది కైక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ మాతృమూర్తి ప్రేమమూర్తియై కుమార రామునికి రామచంద్రుడనే సంబుద్ధిని సమకూర్చినది.

వనవాస కాలమున సీత అరణ్యము నందలి మునిపత్నులతో సంభాషించు నెడ తమకీ కష్టములు కైకచే కలిగినవని చెప్పుట రామునకు గిట్టుడిది గాదు. కైక యెడ ఆతని మానసాంతరమున గల గౌరవము కొలలేనిది.

ఋషుల ఆశ్రమమను గేయమున సీత మునిపత్నులతో కైక విషయమంతయు చెప్పినది. ఆ ఋషి పత్నులు అత్తల తీరు అంతిగే కదా! అని అర్థాంతరన్యాసము చేయగా రాముడు వినినాడు. వెంటనే సీతను పిల్చి నిన్ను అడవుల కేగుమని మాతల్లి అనినదా! నిజము చెప్పుము అనుచు-

'కైకదూరుట చాల కాని పనులయ్య
నిన్ను నడవులకు బంప పన్నెనా కైక
ననుబట్టి నీ వాస్తివి నను విడలేక
కైకను దూరుట ఘనపాపమౌట
ఆమాట తలపెట్ట నాణెంబుగాదు'

అని అసలు ఊసు చెప్పి ఆ తల్లిపై ఈగను వాలనిచ్చినాడు కాడు రాఘవుడు.

ఆనాడే కొంత సేపటికి సీత తామరకొలనులోని తామరలు తెచ్చి రేకులు విప్పి రామునిపై జల్లనారంభించినది. అప్పుడు రాముడు నాకు ఏపూజలు వలదులే. నాతల్లి కైకను ఏమియు అనకుండ నున్నచో నేనే నిన్ను పూజిస్తుననినాడు.

'అతిశ్రమలపడి పూవులతివరో దెచ్చి
మా శిరసు పూజించ మగువ నీకేల
మా తల్లి కైకను మాటేమి యనకు
నిన్ను పూజింతునే నీరజనేత్ర.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కైక రాముని మనసున ఎట్టి స్థానమును పొందినదో వాల్మీకి ఇంతగా వివరించి యుండలేదు.

రామ చరిత మానసకర్త తులసీదాసు రాముడు తన పెంపుడు చిలుకకు కైక పేరు పెట్టుకొనినట్లు వర్ణించినాడు.

మన జానపద కవులు కొందరు కైక విషయమై రాముని భావములనిట్లు ఉత్తంసముగా తీర్చినారు.

కావుననే వనవాసానంతరము రాముడు భార్యానుజులతో ముందుగా కైకనగరుకే విచ్చేసినట్లు గుహభరతుల అగ్ని ప్రవేశమును గేయమున వర్ణింపబడినది. ఆ సందర్భమున కైక చేయించిన ఏర్పాట్లు ఆమె అతిలోక వాత్సల్యమునకు అద్దము పట్టునట్టవి.

'ముత్యాల ముగ్గులు పెట్టించె కైకమ్మ
రత్నాల రంగవల్లి రాయించె కైకమ్మ
మాణిక్యముల దివ్వెలెత్తించె కైకమ్మ
మకర తోరణములు కట్టించె కైకమ్మ
తన కెదురు వచ్చేటి తనయులమీద
భామినుల యెదురు సేసలు చల్లించె కైకమ్మ'

తనను మొక్కిన కొడుకులను, కోడలిని లేవనెత్తి

'చిరంజీవులై పదకొండు వేలేండ్లు
ఎదురులేని రాజ్యమేలు కొమ్మనెను.'

మంధర

కైకకు "రామవనవాసదాత్రి" అను ప్రసిద్ధి వచ్చుటకు కారణభూతురాలయినది మంధర.

శ్రీరామాయణ విశేషార్థ వివరణలో నిట్లుగలదు –

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కైకేయీ అహంకృతిః మంథరాతమః
కైకేయీ మంథరా రామ వనవాసదాత్రీ
అహంకృతిః బ్రహ్మాత్మికా అపితమసా
వృత్యామంథరయా అతిపీడితా సతీ
శ్రీరామం పట్టాభిషేకార్థం
వనవాసం కారయామాస ...'

"పరమేష్ఠి మునులతో నారాయణుడు మనుష్య భావమున రాముడై పుట్టగలడని చెప్పుచు వారి సముఖమున దుందుభి యను గంధర్వ కామినిం బిలిచి నీవు కుబ్జరూపంబున మంథర యనుపేర భూలోకంబున నుద్భవించి నీనేర్చు విధంబున దేవ కార్యంబులు నిర్వహింపుమని పనిచె" అని భారతమున గలదు.

ఈవిశేషార్థ, జన్మాంతర గాథలనటుంచి, ఘన్త కథతో ఆమెకుగల సంబంధమును పట్టి ఆమెపాత్రను పరామర్శింతము.

మంథర కైకేయి యొక్క దాసి. అంతఃపురదాసియగు నది ఒకానొక రాజ్య చరిత్రను ఎట్లు మార్చగలదో మంథర చెయ్దము మహనీయముగ చాటుచున్నది.

మంథరనుగూర్చి భోజుడు—

'యామేహహూర్నిశిచర కులోన్మూలనే మూలహేతుం
యస్యాశ్చిత్తం ప్రకృతి కుటిలం గాత్రమిత్రిబభూవ
అంభోజిన్యాశ్శిర సరసం కాసరీవాచ్ఛమంథః
కైకేయ్యాస్సాహృదయ మదయం మంథరా నిర్మమంథ'

అయోధ్య – 20 –

నిర్మలకాసారమును 'గేదెగొడ్డు' కలచి వేసినట్లు కైకమనసును మంథర కలచి వేసినదని చక్కని యుపమానముతో చమత్కరించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతాంతర్గత రామాయణమున మంథర యనునది భరతుని దాదిగ పేర్కొనబడినది. స్థలద్గమన వయస్సు నుండియు భరతుని యెత్తుకొని పెంచిన దాది యామె. భరతుని దాది కావున ఆమె భరతునిపట్ల వలపక్షము వహించుట సహజము. తనచేతుల మీదుగా పెరిగిన భరతుడు రాజగుటను ఆమె అభిలషించుటయు క్షంతవ్యమే అగును.

అదియునుగాక రాముడనిన ఆమెకు అప్రియము. దీనికి కారణము ఇట్లు చెప్పబడుచున్నది.

'రాముడు బాల్యమున చెండాడుచుండగా మంథర ఆ చెండును తట్టివైచెను. అందుకు రాముడు కోపించి దానిని కాలితో నేల బడతన్నెను. అది ఆక్రోధమును మనసున నుంచుకొని రామునికి యువరాజ్యపట్టము కట్టనియ్యక విఘ్నము చేసెను' - పురాణ నామ చంద్రిక.

రాముడు మంథరను కొట్టుటయేగాక నొక కాలు విఱుగ గొట్టెనను విషయము రంగనాథ రామాయణమునను గలదు.

'ఆ మంథరవడి నేగుదెంచి
చిట్టంబు చేతల జండుదట్టుటయు
కట్టల్క రాముడా కాష్ఠంబు చేత
నడచిన నొక్క కాలప్పుడే విఱిగె...''

రంగ-1, బాల -

తాను భరతుని దాదియగుట, రాముడు తన్ను తన్నియుండుట- ఈ రెండు హేతువులచే ఆమె నేర్పుమెయి రామపట్టాభిషేకమును భంగించినది. రాముడు లోకాభిరాముడగుట చేతను, భరతుడే మంథర కార్యమునకు కంటగించుకొనుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేతను, ఆమె చేసినపని కానిపని అయినది. పుట్టుకచేత గూనుకలది, వికార రూపముకలది అయిన ఆమె తన ప్రవర్తన చేత కూడ గూనిది, కురూపిణియైనది.

వాల్మీకి రామాయణమున మంథరపాత్రకు ప్రవేశమే కాని నిర్గమనము లేదు. అది ఒక ఉదాత్తత. కాని జానపద సాహిత్యమున ఆమెకు తగిన నిష్క్రమణము చూపబడినది. అది చమత్కార కవితమై యున్నది.

జానపదసాహిత్యములోని కుశలవ కుచట్ల కథ ఆమె అంతమును అభివర్ణించుచున్నది.

యాగాశ్వమును కుశలవులలో లవుడు వాల్మీకి ఆశ్రమముచెంత కట్టివేయును. వెంటవచ్చిన శత్రుఘ్నుడు యుద్ధము చేసి లవుని అయోధ్యకు కొనిపోవును. ఆ నగరికి లవుని బలివేయుటకు సన్నాహము. బందీ అయి బలికాబోనున్న సోదరుని విడిపించుకొనుటకు కుశుడు అయోధ్యకు వెళ్లును.

వెళ్లుచు సీత నడిగి హనుమంతుడామెకు లంకలో ఇచ్చిన అంగుళీయమును కూడ రక్షగా తీసికొని వెళ్లును. దీవించి అస్త్రములు ఇచ్చుచు సీత కుశునితో రథముపోయిన చాలులో పోవుచు సాకేతపురము ఎక్కడని వాకబు చేసికొనుచు వెళ్లుమని చెప్పును.

అతడట్లే చేయును. సాకేతపురమునందలి ఒక నీలాటి రేవులోని అమ్మలక్కలు ముందుగా అతనిని చూచి 'ఎవరి బాలుడవు ? ఏలవస్తివి ?' అని కుస్తరించెదరు. దానిమీద తానువచ్చిన పని అతడు వారికి చెప్పును అప్పుడు వారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అల్లదుగో జూడుమి బాలుండు
యభిషేకపు జలములు నిలిపేరు
యదుగో మంధర బిందెలు ముంచెను
వేగంబుగనూ వెళ్లర తండ్రి!'

అనినారు, నీళ్లుముంచుకొని లవుని బలిపీఠము వద్దకు పోనుండగా మంధర పొడగట్టుచున్నది. వెంటనే కుశుడు మంధరవద్దకు వెళ్లినాడు. అప్పటికి ఆమె నీళ్లుముంచి బిందెయెత్తి మోకాటి మీద ఆనుచుకొనుచున్నది.

బిందెయెత్తెదననుచు కుశుడు చేర వెళ్లినాడు. తల్లి యిచ్చిన అంగుళీయకము మెల్లగ అందు జారవిడుచుచు ఆమెకు బిందెయెత్తినాడు. బంధముననున్న బాలుని లేచు నట్లు ఆ ఉంగరము చేయుననుచు స్వగతముగ అతడు ప్రమాణీకరించుకొనినాడు.

బిందెమోచుకొనుచు మంధర వెళ్లుచున్నది. పోను పోను బిందె బరువగుచున్నది.

"బిందెమోయు మంధరకపుడు
నింటమీదపడ్డ భంగిని
మోయ్యలేక తడబడెనప్పుడు
సింహద్వారము కడకేతెంచి
తిట్టుకొనుచు చనుదెంచెను
దుష్టపు జీవము గష్టపు జంతువా!
వట్టుమనియుదకం పైబడపోసె"

మంధరకు లవుడు దుష్టపు జీవము, కష్టపు జంతువు అయినాడు. అతడు రాముని కొడుకని ఆమెకు అప్పటికి తెలియక పోవచ్చు. అయినను పసిబాలు డొకడు బలిపీఠముపై నుండినందుకు ఆమెకు కనికారము పిసరంతైన లేకపోయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'దుష్టపు జీవము, కష్టపు జంతువు' అని తిట్టుచు బలి కానున్న బాలునిమీద జలము వారపోసినది. అప్పుడు

'అంగుళ్య యుదకంబు నతనిపయిసోక
హాయని శ్రీయని నతడెలేచే
అంగుళ్యమందుకొని వేలధరించుచు
నాల్గుదిక్కులు జూచెను రాజు'

ఇచ్చట 'రాజు' శబ్దముచే సూచితుడైన వాడు లవుడు. నాల్గు దిక్కులు చూచిన లవునకు ఎదురుగ మంధర కనిపించినది. ఆమె అతనికి రాక్షస స్త్రీగా అనినది. వాల్మీకి రామాయణ గాయకుడైన లవునకు మంధర వృత్తాంతము తెలిసినదే. కాని తన ఎదుట నిలిచియున్నది మంధరయని యతనికేమి తెలియును? తెలియనక్కరలేదు. తెలుప వలసిన యక్కర జానపద కవికి లేదు కూడ.

'తన్నుచేరినా దానవ నాలిని
కరచరణంబులు గొబ్బుద్రుంచె
చుప్పనాతిని చీరినట్టుగా
చీరినాడు మంధరనవ్వుడు
బలి బలి మంధర బలిమా పురికి'

అనినాడు లవుడు.

మంధరను పేరెత్తి పేర్కొనుట - అయోధ్యను 'మాపురి' యనుటతో తాను రాముని సుతుడగుట చెప్పివైచినాడను కొనవచ్చును. లవుడు చేసిన పనిని

'సురలు మంత్రులు ప్రధానులును
చూచుచు వుండిరి చోద్యంబుగాను'

వారితో లవుడు ఇటులనినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

" ఆడదానినే చంపితిని యనుచు
వంశాచారం తప్పకుండగను
నిలిపితి ననుకొండి మీరానెను "

'మాపురి' అనినప్పటికంటె 'వంశాచారము' అనినప్పుడు అతని అభిజ్ఞత మఱింత స్పష్టముగ వాచ్యమైనది.

రాముని వనప్రవేశము వాల్మీకి మంధర మూలకముగ చేయించినాడు. లవుని అయోధ్యా ప్రవేశము జానపద కవి మంధర మరణమునకు కారణముగా వర్ణించినాడు.

ఇంకొక చిత్రము. తండ్రి రాముడు బాల్యమున మంధరను పడతన్నినాడు. కొడుకు లవుడు బాల్యమున మంధరను చావతన్నినాడు. తండ్రి తాపునుండి బ్రతికి బయటపడి ఆమె రామాయణ కథనంతను తన తలమీదుగా నడపినది. కొడుకు తాపువల్ల ఆమె కథావశేషురాలయినది.

పాఠక సామాన్యమునకు ఇది పరమ సంతోషమును కలిగించు విషయము.

విశేషజ్ఞులు మాత్రము రాముని లబ్ధప్రతిష్టకు, లవుని ప్రాణప్రతిష్టకు ఆమె కారణ భూతురాలగుట గుర్తింపకుండ నుండగలరా !

శూర్పణఖ

రామాయణకథను క్రొత్తమార్గములోనికి త్రిప్పిన పాత్రలలో శూర్పణఖ ప్రధానమైనది. రామ రావణయుద్ధమునకు బీజమును వేసినది ఆమెయే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండురంగ మాహాత్మ్యములో తెనాలి రామకృష్ణుడు "కర్ణునౌదలనె భారత సంహిత నిల్పుచాడ్పునన్" అని భారతమునకు కర్ణుడే ప్రధానుడనినాడు. దానికంటె శూర్పణఖ ఔదలనే రామకథాసంహిత నిల్చుననుట ప్రత్యక్షర సత్యము కాగలదు. రామకథలో కథాగమనమున కత్యంత ప్రధానమైన పాత్రలలో శూర్పణఖపాత్ర ముఖ్యమైనది.

శూర్పణఖపాత్రను సంస్కృత నాటక కర్తలు వివిధ రీతులలో పరిపోషించిరి. ఆ నాటక కర్తల సృష్టిలో శూర్పణఖ సీతరూపమును దాల్చును, మంథరలో ప్రవేశించి కైకచే వింత వరమును కోరునట్లు చేయును, మాయా కైక యగును. ఇట్లొకొక నాటకమున ఒక్కొక్కరకమైన పాత్రగా రూపొంది ఒక్కొక్క ప్రయోజనమును సాధించును.

కాని వారెల్లరును పూర్వరామాయణ కథానిర్వహణమునకే ఆమెను ఆలంబనముగా గొనిరి. ఉత్తర రామకథలో వాల్మీకి, ఆనంధ్యాత్మరామాయణకర్తలే గాక సంస్కృత నాటక కర్తలును శూర్పణఖ ప్రసక్తి నిచ్చేలేదు. శిష్టవాఙ్మయములో ఆమెపాత్ర పూర్వగాథతో సరి. కాగా ఉత్తర రామగాథ కాపాత్ర వాసనయే లేదు. జానపద వాఙ్మయమున ఉత్తర రాము కథకు మూలము శూర్పణఖ. శూర్పణఖ మూలముననే సీతా పరిత్యాగమని వారి వర్ణన.

ఈవిషయమును ప్రస్తరించుటకు పూర్వము పూర్వ రామకథలో శూర్పణఖపాత్ర విషయమై కొంత ప్రస్తావించుట అవసరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వరామాయణమున శూర్పణఖపాత్రనైజమును గూర్చి ఆధునిక విమర్శకు లొకరు ఇట్లు వివరించుచున్నాడు.

"When Surpanakha saw Rama by chance she fell in love with him and solicited his hand. There was nothing wrong in this. Rama did not reciprocate her love. There was nothing wrong in this either. The brothers at first cut iokes at her expense when she continued to exhibit her excessive love for Rama they punished her for her impertinence by cutting off her nose and ears.

'Sri C. Rajagopalachary' justifies this behaviour of the brothers in the following sentences :

'Some critic might ask whether it was proper thus to torment a woman, especially a woman in love. But if we exercise our imagination and have before as a monster of ugliness we can understand the situation. It is true that she could assume a charming form if she chose but in her intoxication of lust, she seems to have omitted even this allurement'.

(His Ramayana. chapter 31)

Is ugliness a crime ? Is ugliness an object for merrument ? If Surpanakha was really ugly was it her fault or of her creator ?

If Surpanakha was in truth a 'monster of ugliness' the brothers, if they were kind hearted being Avathars, should have changed her in good looking girl, and not cut off her nose making an ugly girl uglier.

This incident shows that the princes had neither culture nor chivalry. After all Surpanakha was a woman, whatever might be her looks and whatever might be her race".

Some believers in the Avathara aspect of Rama and Lakshmana. Silently or openly approve this most dis-graceful conduct of the brothers, presumably on the ground that avathars could do no wrong. If faith and

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

hero-worship deprives a man of his reason, and excess of these virtues deprives him of even his common sence *

యాదృచ్ఛికముగా రాముని జూచుటతోడనే శూర్పణఖకు వలపు పుట్టినది. తన అభిలాష అతనికి తెలిపినది. ఇందులో తప్పేమియులేదు. రాముడు ఆమె ప్రేమను అంగీకరింపలేదు. ఇందును తప్పేమియులేదు. ఆమె అదియే పనిగ వలపుమాటను పలుకుటతో ఆ సోదరులు ఆదిలో ఆమెను అపహాస్యము చేసినారు. అప్పటికిని ఆమె మంచిదారిని పడక పోవుటతో వారు ఆమె ముక్కు, చెవులు కోసినారు. శ్రీ సి. రాజగోపాలాచార్యులు వారు ఈ చేష్టను ఇట్లు సమర్థించు చున్నారు. 'ఒక స్త్రీని - అందును వలపుగొనియున్న దానిని-ఇట్లు భావించుట భావ్యమా అని విమర్శకుడొకడు అడుగ వచ్చును. బాగుగా ఆలోచించదగు ఘట్టమిది. కురూపి యగు రాక్షసి ఉదుటై ఎదురైయున్న సందర్భమది. ఆమె కామరూపిణియగుట నిజమే. కోరుకొనినచో ఆమె మోహన రూపమును ధరింపగలదు. కాని వలపను పాపమున పడి ఆమె ఈ ఆకర్షణ విషయమైనను శ్రద్ధ పెట్టలేదు. రాజాజీ రామాయణము 31 ప్రకరణము అందగత్తె కాకుండుట ఒక నేరమా? కురూపము అపహాస్యము చేయతగినదా? శూర్పణఖ కురూపియే యగుచో అది ఆమె తప్పా? అది సృష్టికర్త తప్పా? నిజమునకు శూర్పణఖ అనాకారి రాక్షసి యగుచో ఆ సోదరులు అవతార పురుషులు కావున దయార్ద్ర హృదయులై ఆమెకు కర్ణ నాసికా విచ్ఛేదము చేసి, మఱింత

* My studies in the Ramayanas by P. H. Gupta, Bar-at-law, page 162-163.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనాకారిగా చేయుటకు బదులు సుందరిగా చేసియుండ వలసి నది. ఈ సంఘటన ఆ రాజకుమారులు సంస్కృతీ సంపన్నులు కాని, నాగరక హృదయులు కాని కారని నిరూపించుచున్నవి. ఏ జాతిదైనను, ఏయాకారము గలదైనను ఆమె స్త్రీయేగదా! అవతారములందు నమ్మకముగల కొందఱు అవతార పురుషులు అపరాధములు చేయజాలరు కాబట్టి రామ లక్ష్మణులు అవమానకరమైన ఈచేతను బహిరంగముగనో మఱియొక విధముగనో సమర్థించుచున్నారు. వీరారాధన,

మతవిశ్వాసము మానవుని వివేకహీనుని చేయును. అవి మితి మీరిన వానికి సామాన్యపరిజ్ఞానముకూడ లేకుండ చేయగలవు'.

అవతార పురుషులగుటతో రామలక్ష్మణులు శూర్పణఖ ముక్కు చెవులు కోయుట సమర్థించుచున్నారు. కాని శూర్ప ణఖ నేరమేమియు కానరాదు. ప్రేమించుటలో తప్పేమి గలదు ? అబలనట్లు హింసించుటలో ఆ అన్నదమ్ముల యభి ప్రాయము నిట్లు ప్రశ్నించుటలో తప్పులేదు. విమర్శక లోకమున పుట్టు ఇట్టి ఈప్రశ్నకు సమాధానముగా జనశ్రుతిలో పౌరాణిక గాథ యొకటి గలదు. అది శూర్పణఖ పూర్వజన్మ గాథ.

'శ్రీమహావిష్ణువు శేషతల్పమున శయనించి యుండాగా లక్ష్మీదేవి పాదము లొత్తుచున్నది. ఇష్టాగోష్టిలోనున్న లక్ష్మీ నారాయణుల సన్నిధికి ఒక అప్సర వచ్చి నిలచినది. ఆ అచ్చర సౌందర్యమునకు నారాయణుడు అచ్చెరువొందినాడు. దృష్టిని లక్ష్మిపై నిలుపక అచ్చరపై కేంద్రీకరించినాడు. లక్ష్మిమాట లకు పరాకు చిత్తగించినాడు. తనసన్నిధిలో నాథుడిట్లు పరస్త్రీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యామోహియగుటతో లక్ష్మీదేవికి ఆగ్రహము కల్గినది. ఆమె కాగ్రహము కల్గిన మరలనేమి వింతలు పుట్టునో యని శేషుడు తనపడగలతో విష్ణువునకు అచ్చరకు మధ్యగా తెరవేసినాడు. నారాయణ దర్శనమునకు అడ్డుపడినాడను కోపముతో అప్సర వానిపడగలను పట్టి ముక్కలు నలిపివేసినది. తనకు మేలుచేయ జూచిన శేషునట్లు హింసించుట గాంచిన లక్ష్మి కోపముతో ఆ అచ్చరను అసురకాంతవై జన్మించుమని శపించినది.

ఆ అచ్చరయే శూర్పణఖ. ఆశేషుడే లక్ష్మణుడు. నాడు అచ్చరగా చేసిన పనికి ప్రతిగా ఈనాడు శూర్పణఖ శేషునిచే ముక్కు చెవులు కోల్పోయినది.

పూర్వజన్మగాథలకు తిరుగులేదు కదా! వాటిని ప్రశ్నించుటకును హక్కులేదు. కాబోలు అనుట కర్తవ్యము. ఈగాథ అభూతకల్పనమనిపించక సమంజసమేమో అనిపించునట్లే యున్నది.

ఈపూర్వజన్మగాథకేమి గాని శిష్టవాఙ్మయమున ప్రాయకముగ పూర్వ రామాయణమున శూర్పణఖ తన వికృత రూపముతోడనే ప్రేమకలాపములు సాగించినట్లు కలదు.

లంకాయాగమనుగేయములో శూర్పణఖ రామలక్ష్మణుల కడకేతెంచునపుడు వికార రూపిణిగా వచ్చినట్లు లేదు. ఆమెకై సేసికొనివచ్చినది.

'కాంత కావిచీర నడుమునగట్టెను చెంగల్వకీలుగంబూ
చిన్నదీ తన నదుట పీఠకస్తురి శాఖసోగ చక్కగ దీర్చెనూ
అప్పుడు చుప్పనాతి అతివేగమునా'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద సాహిత్యమున శూర్పణఖ చుప్పనాతిగా వికృతి నొందినది. శబ్ద వికృతియే గాని రూపవికృతి ఆమెకు లేదు. రామలక్ష్మణుల కడకామె ఏతెంచుటకు కారణమున్నది. తపస్సుగావించుకొను తనసుతుని చంపిన లక్ష్మణునిపై పగ దీర్చుకొనుటకు ఆమె వచ్చినది. 'కొడుకును జంపిన వాని కొన్నాళ్లకయినాను కూల్చకపోయెదనా' అనుకొనినది. శూర్పణఖ ఈరీతి పాత్రప్రవేశము రంగనాథ రామాయణమున కెక్కినది.

కొడుకును చంపిన పగతో పూర్వ రామాయణమును నడిపిన శూర్పణఖ అన్నను చంపిరను పగతో ఉత్తరరామ కథకు సారథ్యము వహించినది.

యుద్ధానంతరము శ్రీరాముడు సీతతో గలసి ఆనందించుచు రాజ్యమేలుచుండెను. సీత గర్భము దాల్చినది. ఇంటిలోనివారికెల్ల పండుగవలెనున్నది. శాంతి సౌఖ్యములతో నున్న సీతారాముల జీవితములోనికి శూర్పణఖ ప్రవేశించి తుఫాను లేపినది.

శ్రీరాముడొకనాడు సుగ్రీవాదులతోడను, తమ్ముల తోడను వేట కేగినాడు. మార్గమున ఆనందముతో ఆట లాడుచున్న వారిని చూచినది శూర్పణఖ. తన అన్న చచ్చుటేమి? వీరిట్లు ఆనందించుటేమి? ఆ స్త్రీ హృదయము మూల్గినది. నేను పురుషుడను కానైతిని లేనిచో పగదీర్చు కొననా? ఆడదానినైతి యేమిసేతునని పెద్దతడవు విలపించి సీతారాముల నెడబాపుదునను నిశ్చయమునకు వచ్చి యతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేషముదాల్చి రాణువను చేరినది. శ్రీరామునితో యతి ఏతెంచెనని విన్నవించిరి. ఏ దేశము మీదని రాముడడుగ ఆ యతి (శూర్పణఖ) అన్ని దేశములు తనవేయనియు తన వద్ద పెక్కు విద్యలు కలవుగాన వేడుకతో చూడుమని

"ఒడిగట్టి చుక్కలు ఏరగ నేర్తు
ఏరిన చుక్కలు విడువగ నేర్తు
పారెడు పిడుగులు పట్టగ నేర్తు
పట్టి పిడుగులు పిలువగ నేర్తు
మంచు గుంచాన బోసి కొలువగ నేర్తు
మాయలెల్ల రథము గావింపగ నేర్తు
అరచేయి పాత్రగ వాడగ నేర్తు
వాన తాడుగా పేనగ నేర్తు
మడుగుపై జెంగునువేసి నిద్రింపగ నేర్తు
సముద్రము జెంగున దాటగ నేర్తు
చెరువు చేటగ చెరుగగ నేర్తు
చట్టాట పత్తి కొయ్యగ నేర్తు
చటాత్రిని నారల వొలువగ నేర్తు
బోడితలకు బొండుమల్లెలు ముడువ గనేర్తు
మోకాలు పగిలి పరువగ నేర్తు
ఇసుకలపొయి బెట్టి వండగ నేర్తు
వుసిరికాయదొంతి పెట్టగ నేర్తు
ఆనపకాయదొంతులు పెట్టగ నేర్తు
అలిమగల నెడదాపగ నేర్తు
చింతలెక్కి చిగురు కోయగ నేర్తు
సీతారాముల నెడబాపగ నేర్తు'

శూర్పణఖ చెప్పిన విద్యలన్నియు విచిత్రములే యగుగాక! అన్నిటిని మించిన విద్య 'సీతారాముల నెడబాపగ నేర్తు' ననుట స్వగతమో, వాచ్యమో! తెలియరాకున్నది. శూర్పణఖ ఆమాట పైకి యనినచో రాముడామెను సీత, శాంతల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొద్దకు పంపించియుండకు. పైని చెప్పిన విద్యలు వింత లగుటచే వానిని అంతఃపురమున ప్రదర్శింపుమనినాడు. ఆ మాటకు లక్ష్మణుడు యతులను అంతఃపురమునకేల వద్దని వారించినాడు. కాని యతి ఆడదేగద పంపుమని రాముడు ప్రోత్సహించినాడు.

శూర్పణఖ యతి వేషముతో అయోధ్యకేగి అర్ఘ్య పాద్యములనందుకొని సింహాసనమున కూర్చొని జానకిని పిలువ మనినది. చెల్లెళ్లతో సొగటాలాడుచున్న సీత ఈ వార్త విని తెల్లబోయినది. నాపై మోహమేమి? యతులేమి? శాంతను పిలువుడనినది. శాంత రాజఠీవితో వచ్చినది. యతులకు విద్యలేమి గారడివారికి గాని యని గద్దించి పొమ్మన్నది.

నీవెవతవు అడుగుటకు? నాకు రావణ పటము వ్రాసి యిచ్చిన గాని కదల నన్నది యతి. ఇంతలో రాముని భేరి వినిపింపగా శాంత

'రాఘవుని చిత్త మేరీతినున్నదో
వ్రాయవె జానకి పటమని పలికినది'

సీత పది నెలలు చెఱయుంటెని గాని ఆ పాపకర్ముని కన్నుల చూడలేదనియు, అంగుష్ఠ మొక్కటే యెరుగుదు ననినది. అంత మాత్రమే చాలునని 'యతి' వ్రాయించినది. తక్కిన భాగమంతయు తానే పూర్తిచేసి, ఆ పటమును బ్రహ్మ వద్దకు గొనిపోయి శూర్పణఖ

'అన్న చచ్చి ఆరునెలలాయెను
నాటనుండి అన్నసు తాగానను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నమారుగ చూచుకొందును
పటమున కాయువు పోయుమనియెను
పటముకు నాయుస్సు బ్రహ్మపోసె'

శూర్పణఖ మాట నేర్పు గలది. ఆ నేర్పులో అటు రాముడు, ఇటు బ్రిహ్మ ఇరువురును ముందు వెనుక లాలోచించిరికారు. రావణుని పటమునకు ప్రాణము పోయించుకొనుటకామె దీనాతి దీనముగా వేడుకొనినది.

తానెఱిగిన విద్యలను వివరించుతఱి నామె ప్రౌఢముగ పలికినది.

పటమును పట్టుకొని వేగముగ సీతను చేరవచ్చి -

"నీపటము నీనెత్తి పొడుచుకో
ఆకాశవీథుల బోయెను అసుర"

నీ పటము నీవే తీసికొమ్మని సీతముందు పడవైచి ఆకాశవీథుల బోయినదట. వచ్చినపని పూర్తయినది. ఇకమీద కార్యక్రిమమును పటమె తీర్చగలదు.

ఆ పటము జానకిని పట్టుకొని లంకకు పోదము రమ్మని అంతఃపురజనము విస్తుబోవ కలకలము రేపినది. దాని నన్నో రీతుల నశింపజేయ దలచిరి. చివరకు విసిగి ఆ పటము పరుపు క్రింద దాచిరి. సీతారాములు సరసమాడుచుండ వారిని క్రింద బడదోయుటతో రాముని కాగ్రహముకలిగి సీతను పరిత్యజించుట జరిగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శూర్పణఖ యొక్కటియే వేసిన విషబీజము మహా వృక్షముకాగా అంతఃపుర కాంతలెల్ల కట్ట కట్టుకొని కదల్చ లేకపోయిరి.

రావణ పటమును గీయించుటలో శూర్పణఖ చూపిన నేర్పు సాటిలేనిది. ఉత్తర రామకథకు ప్రధానాంశము సీతా పరిత్యాగము. దానికి జానపద సాహిత్యమున మూలకారణము రావణుని పటము. అది శూర్పణఖ జతనము.

ఆ పటమున సీత గీచినది రావణుని ఒక కాలిబొటన వ్రేలు మాత్రమే. కాలి బొటనవ్రేలిని ఇంగ్లీషులో 'great toe' అందురు. గ్రేట్ శబ్దమునకు గొప్ప, పెద్ద అని రెండర్థ ములు. కాలి పెద్దవ్రేలు ఇక్కడ గొప్ప సంఘటనకు తావల మైనది.

కాలి బొటనవ్రేలు అనుటతోడనే పాదముల ప్రస్తావన స్ఫురణకు రాకమానదు. రామాయణమున పాత్రలపాదముల ప్రస్తావన సందర్భము లక్ష్మణుని, భరతుని పాత్ర చిత్రణమున కొంత వివణమందియున్నది. ఈ సందర్భమున మరికొంత వివరణము చేయవలసియున్నది.

వాల్మీకి రామాయణమున రాముని పాదముల ప్రస్తావన ముందే వివరించడమయినది. కావ్యనాయకుడయిన రాముని పాదముల విషయము-వలెనే కథానాయిక అయిన సీత పాదముల విషయముగూడ వాల్మీకి చెప్పియున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముని పాదములు మహత్తుకలవి, తేజస్సు కలవి. అహల్యాశాపవిమోచన, పాదుకాపట్టాభిషేకములు ఈ విషయమును నిరూపించుచున్నవి.

ఇక సీత పాదములను గూర్చి పాత్రిద్వయముచే వాల్మీకి చెప్పించును. ఆపాత్రిద్వయమున ఒకడు లక్ష్మణుడు, రెండవ వాడు రావణుడు.

సీతపాదములకు లక్ష్మణుడు దినదినము మ్రొక్కువాడు. ఆ సందర్భమున ఆమె పాదకటకము ఆతనికి సుపరిచితమయినది. ఇక్కడ సీత పాదగ్రిహణము మంచి అదనున పాదపట్టము గుర్తించుటకు అక్కరకు వచ్చినది. ఇది లక్ష్మణుని విషయము. ఇక రావణుని విషయము-సీతను రావణుడు మోహించుటకు ప్రిబల కారణము ఆమె పాదముల అందమేయని వాల్మీకి వచనము. సీత పాదముల అరుణ తలమును, వాని మీద సుప్రితిష్ఠములైన తామ్రినఖములు తన్ను అతిశయముగ ఆకర్షించినవని రావణుడు మంత్రులతో చెప్పికొనినాడు.

రాముని పాదములు మహత్తుకు, తేజస్సుకు పేరు మోసినవి. సీతపాదములు లోహిత వర్ణమునకు, అందమునకు పేరెక్కినవి. ఆనాయికా నాయకుల పాదములు పూర్వరామాయణ కథానిర్వహణమున ఎంతయొ అతిశయప్రియోజనము సాధించినవి.

వాల్మీకి రామాయణ రచనా కేలమున పాదముల మీద ఆనకొను ఆచార మొకటి అమలులో ఉన్నట్లుతోచుచున్నది. ఈ ఆనపెట్టు సంప్రదాయము పెద్దలు పిన్నలను నిషేధించు సందర్భముననే కననగును. లక్ష్మణుని నిషేధించుచు రాముడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండు సారులు, సుగ్రీవుని నిషేధించుచు వాలి యొకసారియు ఈ పాదముల మీాది ఆనను అనుసరించి నట్లు వర్ణన.

పెద్దల పాదములపై పడి పిన్నలు నమస్కరించు పద్ధతి నాడుగలదు. పెద్దలు ఆపని అనగా పిన్నల పాదములకు నమస్కరించుట నాడును శాస్త్రచోదితముకాదు. కాని ఆంధ్ర జానపదకవులు తమ రచనము లందు పిన్నలకు పెద్దలు పాదసేవ చేయు ఘట్టములను కూర్చిరి. ఇది యొక ఒడ్డారము.

లక్ష్మణుని పాదములను రామునిచే ఒత్తించుట, కుశలవుల పాదములకు రామునిచే మొక్కించుట అను విడ్డూరపు విషయములను జానపదకవులు వర్ణనా విషయములను చేసిరి.

ఇందు లక్ష్మణుని విషయము పట్టాభిషేక కాలమునకు చెందినది. కుశలవుల విషయము సీతాపరిత్యాగానంతర కాలము నకు చెందినది.

రామపట్టాభిషేక, సీతాపరిత్యాగ సమయములకు నడుమ దాపురించినది రావణపాద-పాదాంగుష్ఠమాత్రి-ప్రస్తావనము. అది తెచ్చినది చుప్పనాతి.

సీతారామ లక్ష్మణ, కుశలవుల పాదముల ప్రస్తావనలో వరుసగా అందము, తేజము, ఆప్యాయత, ఆర్ద్రిత ద్యోతమాన మగును. కాని రావణుని పాదాంగుష్ఠ ప్రవేశమునన్నో ? అవి ఏవియు కానరావు. శూర్పణఖ చుప్పనాతితనమే గొప్పగా చూపట్టును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావణుని పాదముల ప్రస్తావన తొలుత జైన రామాయణములో కనిపించును. జైన కవి హేమచంద్ర సూరి రచన మది. చిత్రమేమనగ అందు పాదుకాపట్టాభిషేక విషయము లేదు. అంతేకాక రాముడచట ఏకపత్నీవ్రతుడు కాడు. అయోధ్యకు తిరిగి వచ్చి అతడు మరిముగ్గురు మగువలను పెళ్లాడినాడు. మైథిలి (సీత) పట్టపురాణి. ప్రభావతి, రతినిభ, శ్రీదామ-ఆమె సవతుల నామములు. వారు సీతను బుజ్జగించి రావణుని పాదము చిత్రీకరించునట్లు చేసిరి. సీత ఆ చిత్ర లేఖనము సాగించు సమయమున రాముడచటికి వచ్చెను. మత్సరపూర్ణమతులైన సవతులు సీత ఏకాంతమున రావణ పాద పూజ చేయుచున్నదని కొండెములు చెప్పిరి.

ఆదిలో రాముడు అంతగా పట్టించుకొనలేదు. అప్పుడు సవతులు సీత చేయుచున్న రావణ పాదపూజ వార్తను తమ తమ దాసీలచే నగర మందంతట ప్రాకించిరి. కాకులవంటి లోకుల కానిమాట జలతైల బిందువైనది. పలుగాకి ప్రజల పదరుపలుకు మూలముగ రాముడు సీతాపరిత్యాగమునకు తలపడినాడు. లక్ష్మణుడు వలదని ఎంతగా చెప్పినను రాముడు వినిపించుకొనలేదు.

హేమచంద్రసూరి కథనమున రావణుని పాదము మాత్రము చిత్రితము. అది సవతులు వ్రాయించినది. సవతులకల్పన రాముని ఏకపత్నీవ్రత నిష్ఠను భ్రష్టు పట్టించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చున్నది. రాముని ఏకపత్నీవ్రత శీలమునకు చ్యుతిలేకుండ ఆంధ్ర జానపద కవులు జాణతనమున శూర్పణఖను పాత్రగా ప్రవేశపెట్టి పసందు చేసినారు.

రావణుని పటమును పూర్తి చేసినది ఆ పాత్ర. ఈ సందర్భమున మరొక విశేషమేమన - సీత వ్రాసినది పాద మంతయు కాదు. అంగుష్ఠము మాత్రమే.

రావణుని పటము గీయుట, ఆ కారణముగా సీతను రాముడనుమానించుట సమంజసముగ సమర్థనీయముగ నున్నది. ఈరీతి కల్పనము బెంగాలీ రామాయణములలో నున్నది. అచ్చట గీయించినది 'కుకయ' అని కైక కూతురు. ఈ 'కుకయ' పాత్ర చంద్రావతి అను కవయిత్రి సృష్టి. కుకయ-రావణుని చూడవలెనని పట్టుపట్టి విసరు కఱ్ఱపై గీయించి అలసి నిద్రించిన వదినగారి ఎదపై ఆ పటముంచి రామునితో నీ భార్యకు రావణునిపై మోహము గలదని చెప్పిన ఆడపడు చామె.

భారత దేశమున ఆడపడుచు అధికృతను దాష్ట్యమును ప్రదర్శించు పాత్ర కుకయ.

చంద్రావతి సీతా పరిత్యాగమునకు ప్రత్యేకము కైక కొక కూతును సృష్టించగా తెనుగు జానపద కవులు శూర్ప ణఖచే ఆ కార్యమును తీర్చిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుకయకంటె శూర్పణఖ కీ కార్యమున ప్రయోజన మున్నది. ఆమె పగ తీరినది. తనకు రాముడు దక్కలేదు. దక్కకపోయిన పోవుగాక పరాభవ మెదురైనది. ముక్కు చెవులు పోయినవి. తన అన్న సీతను కామించి నిండు ప్రాణములు కోల్పోయినాడు. అన్న సంతానము ఆహుతియై పోయినది. అంతఃపుర జనము అగ్నిపాలైనారు. తమ నాశనమునకు కారకులయిన సీతారాములు సుఖసంపదలతో నుండుట శూర్పణఖ సహించలేక పోయినది. ఎటులైన సీతారాముల నెడబాప నెంచినది. సాధించినది.

శూర్పణఖ నిట్లు ఉత్తర రామకథకు బీజప్రాయముగా మలచినారు జానపద కవులు.

పదునారు రామాయణ పాత్రల విషయమున జానపద కవుల దృష్టిఎట్టిదో వివరణ మందినది. ఇవియన్నియు మానవ పాత్రలు. వాల్మీకి రామాయణమున నే గాక జానపదుల రామాయణముననను పశుపక్ష్యాదులుకూడ కొన్ని పాత్రలుగ నున్నవి. ఇక ఆ పాత్రల యెడల జానపదుల దృష్టి యెట్టిదో పరిశీలన మందుటయు ప్రకరణోచితమగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. పక్షులు వృక్షములు

పక్షులు

మురారికవి అనర్ఘరాఘవ నాటక నాద్యంత నేపథ్యమున

" యాన్తి న్యాయప్రవృత్తస్య
తిర్యంచోపి సహాయతాం
అపంథానంతుగచ్ఛన్తమ్
సోదరోపి విముచ్యంతి "

అను శ్లోకమును చెప్పియున్నాడు.

రామరావణులకథకు ఇదియొక విధమైన పిండితార్థము. రామునివలె న్యాయపథమున నడచు వానికి తిర్యక్కులు పశుపక్ష్యాదులు-కూడ తోడుపడును. రావణునివలె నన్యాయ పథమున నడచువానిని సోదరుడుకూడ విడనాడును.

రావణుని విభీషణుడు విడనాడుట యిట సూచితము. ఇది సులభముగనే స్ఫురించును. సోదరుడని యేకవచన ప్రయోగము.

రామునకు తోడుపడిన తిర్యగ్జాతివిషయమున బహు వచనము వాడబడినది. 'తిర్యక్కు' అను శబ్దమునకు సాము దాయకముగ పశుపక్ష్యాదులను నర్థము చెప్పుకొనవచ్చును. భాసుని ప్రతిమా నాటకమున సుమంత్రుడు భరతునితో 'కిష్కింధ' యని వానర నివాస దేశముగలదు. తిర్యగ్జాతు లయినను వానరు లుపకారము నెఱిగి వర్తింతురని చెప్పినట్లు గలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామాయణగాథకు సంబంధించిన పశుపక్ష్యాదులలో కోతులు, ఎలుగుబంట్లు, లేడి, ఉడుత, గ్రద్ధ, కాకి మున్నగునవి కలవు.

ఇందు గ్రిద్ధ, కాకి మున్నగునవి పక్షులు. రామునకు తొలుత సీతాపహరణ వృత్తాంతమును వినిపించినది జటాయు వను గ్రద్ద. జటాయువు రాముని తండ్రియగు దశరథుని స్నేహితుడు.

అసలు దశరథశబ్దమునకు పక్షి వాహనముగా గలవాడని అర్థము చెప్పబడుచున్నది.

ఆంధ్ర భాగవత వ్యాఖ్యాత శ్రీ పాలపర్తి నాగేశ్వర శాస్త్రి ప్రస్తరణము పరికింపుడు. దశరథుడనగా పక్షియే వాహనముగా గలవాడని. పక్షి యనగా పక్షములు గలది. పక్షము లనగా ఱెక్కలు గనుక పక్షి శబ్దమునకు జ్ఞానకాండము, కర్మకాండము అనెడు రెండు ఱెక్కలుగల వేదమర్థము. పక్షి వాహనుడనగా ఆవేదమున నుండువాడని యర్థము. వేద ప్రతి పాదకుడని భావము. మఱియు పక్షి శబ్దమునకు శుక్లపక్షము, కృష్ణపక్షము అను ఱెక్కలుగల కాలరూపమైన మాసమును; అగ్ని, చంద్రుడు అనెడు ఱెక్కలుగల కాలరూపమయిన హంసయును; చేతులనెడు ఱెక్కలుగల శరీరమును; ఱెప్పలనెడు ఱెక్కలుగల నేత్రమును; దశేంద్రియములకు రాజై సంకల్ప వికల్పములనెడు ఱెక్కలుగలదైన మనస్సును అర్థము.

ఈ ప్రస్తరణమున కేమిగాని వాల్మీకి రామాయణమున రామగాథతో సంబంధపడిన పక్షులు మూడు కనిపించుచున్నవి: జటాయువు, సంపాతి, కాకాసురుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు జటాయువు, సంపాతి రామునకు జేసిన యుపకారము ప్రత్యక్షమయినది. కాకాసురుడు చేసిన కానిపని యపకారముగా భాసించియు పరోక్షముగా నదియు నొక విధమగు నుపకారమే అయినది. సీతా సందేశమున అది యభిజ్ఞానమునకు అక్కఱకు వచ్చినది.

రామునికి తోడ్పడిన పక్షులలో జటాయువు ముఖ్యుడు. సీతను నపహరించుకొనిపోవుచున్న రావణాసురునితో పోరి మరణావశిష్టుడై సీత విషయమును రామలక్ష్మణులకు చెప్పుట తడవుగా మరణించినాడు జటాయువు.

ఆంజనేయాదులగు పెక్కువానరులు రామునికి తోడు పడినారు. కాని వారెవరును రామునికై ప్రాణములనర్పింప లేదు. యుద్ధభూమిలో మరణించిన వానరులందఱు సంజీవి పర్వతము రాకతో తిరిగి బ్రతికినారు. జటాయువు మాత్రము రామకార్యార్థమై ప్రాణముల నర్పించినాడు. ఉడుత తనపట్ల చూపిన భక్తికి మెచ్చి రాముడు దానిని నిమిరి దాని వెన్నుపై గుర్తులుంచినట్లే జటాయువు చేసినపనికి మెచ్చి రాముడు ఆ పక్షిని తండ్రివలె భావించి దహనక్రియలు జరిపినాడు. ఈ విషయమున రాముని కడుపునకన్న దశరథుని కంటె, రాముని కనులకన్న జటాయువు అదృష్టమే గొప్పదనవచ్చును.

రామకార్యార్థమై జటాయువు ప్రాణముల నర్పింపగా అతని యన్నయగు సంపాతి రామ కార్యార్థులైన వానరుల ప్రాణములను నిలబెట్టినాడు. ప్రాయోపవేశ ప్రయత్నమున నున్న అంగదాదులకు సీత విషయము దెలిపి వారి మరణోద్యోగమును మాన్పించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావుననే ఆ అన్నదమ్ములు రామబంధువులయిరి. ఆనాటి యుదంతమును తలపించుచు జటాయువు, సంపాతి జాతీయులు నేటికిని రామబంధువులని వ్యవహరింపబడు చున్నారు విష్ణువు దశావతారములలో నొకటైన రామావతారమునందేగాక కృష్ణావతార సంబంధిగాకూడ ఈ పక్షిజాతి యొకటి కృష్ణపక్షిగా పేరొ్కనబడుచున్నది. విష్ణువునకు వాహనము గరుడపక్షియైనది.

ఇక కాకాసురుని విషయము.

కాకాసురుడు రామశాప శరావిద్ధుడై యొంటికంటి వాడయినాడు. కాకాసురుడు చేసినపని మేలయినది కాకపోయినను, రాముడు కోపించి శపించిన ఘట్టమిది యొక్కటియే. అయినను - ఆఘట్టమునకు రామాయణములో ప్రత్యేకమయిన ప్రయోజనమున్నది.

లంకలో సీతాదేవి హనుమంతునికి ఆనవాలుగా ఈ కాకాసురుని వృత్తాంతమును వివరించును. ఈ వృత్తాంతము సీతారాముల ఏకాంత గోష్టిలోని రహస్య వృత్తాంతములలో నొకటై యభిజ్ఞానముగా నక్కఱకు వచ్చినది.

కాకి రూపున రాక్షసుడు రాముని యెడల నిట్టి కానిపని చేసినను, కాకి యొకడు దుఃఖార్తుడైయున్న రామునకు ధైర్యము గలిగించినాడు. సీతా వియోగ దుఃఖాక్రాంతుడై యున్న రాముడొక వాయసపు కేకలను విని

'ఇదివరలో ఆకాశాన నెగురుచు పరుషముగా కూసి సీతా వియోగమును సూచించిన కాకి, యిప్పుడు చెట్టుమీద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుండి ప్రావృముగా కూయుచు మరల సీతలో కలియుదువని సూచించుచున్నది. ఈ కాకియే పూర్వము పంచవటిలో సీతా వియోగము కలిగించినది. ఈ కాకియే మఱల నన్నిపుడు విశాలాక్షియగు సీతతో జతకూర్చునున్నది' అనుకొనెను.

“ వాయసః పాదపగతః ప్రహృష్ట మభినర్దతి
ఏషవై తత్ర వై దేహ్యావిహగః ప్రహారకః
పక్షిమాంతువిశాలాక్ష్యా స్సమీపముపనేష్యతి
— కిష్కింధ - 54, 55 ప్రథమ సర్గ -

వాల్మీకి రామాయణములో రామునకు సాయపడినట్లు చెప్పబడిన ఈ నాలుగు తిర్యక్కుల వృత్తాంతముతో ఇద్దరు సంస్కృత కవులకు, ఇద్దరకు మించిన ఆంధ్ర జానపద కవులకు తృప్తి కలుగలేదు. వారు సీతారాముల కథతో హంసను, తుమ్మెదను, చిలుకను, కోవెలను కొసరుగా జతపరచినారు.

ఈ జతనము కథావిస్తృతికి తోడుపడకపోయినను దంపతులుగా సీతారాముల అన్యోన్య ప్రేమకు మానదండముగా వ్రాలుచున్నది.

ముందుగా సంస్కృత కవుల సమాచారము.

సీతారాముల కథతో హంసను జతచేసిన సంస్కృత కవి వేదాంత దేశికుడు—కాళిదాసుని మేఘ సందేశమును మనము నందుంచుకొని ఇతడు 'హంస సందేశము'ను రచియించెను.

వంగదేశీయుడగు కవి ఒకడు 'భ్రమరదూతము' వ్రాసెను. సీతారాముల పరముగా, తుంగభద్రానదిలోని ఒకానొక హంస చేత రాముడు సీతకు సందేశము పంపుట – ఒకానొక సరస్సు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నందలి పద్మములోని తుమ్మెదద్వారా రాముడు సీతకు కబురు పెట్టుట పయి సందేశద్యోతక కావ్యముల ఇతివృత్తము.

ఇక ఆంధ్ర జానపదకవుల విషయము. ఆంధ్ర కావ్యములలో నలదమయంతుల నడుమ హంస, ప్రభావతీ ప్రద్యుమ్నుల కథలో హంస, చిలుక రాయబారము నడిపి యుండుట గమనించి యప్పట్టున కలిగిన స్ఫురణచే నుప్పొంగి జానపదకవులు సీతారాములకథకు పక్షి రాయబార సంపర్కము కలిగించియుందురా?

ఇక్కడ ఒక చిత్రము. వివాహమునకు పూర్వమే సీత రామునివద్దకు తుమ్మెద; పక్షులద్వారమున రాయబారము నడిపినట్లు 'రాఘవ కల్యాణము' అను పాటలో కలదు. ఆ పాటలోని మాటలు పరిశీలింప తగినవి.

> " తుమ్మెదరో ! చెప్పవే నీవందందు తిరుగాడుదూ
> హరుని విల్లూ విరచి శ్రీరామచంద్రులను తన్ను పెండ్లాడు మనవే
> కలికి చిలుకరో ! చెప్పవే కారుణ్య విభునితోనూ
> హరుని విల్లూవిరచి ఆ రామచంద్రులను తన్ను పెండ్లాడుమనవే
> రాజహంసరో ! చెప్పవే మీ రాజీవనాథునితో
> హరునవిల్లూ విరచి ఆ రామచంద్రులతో తన్నుపెండ్లాడు మనవే.

శివుని విల్లు విరచి తనను వివాహమాడునట్లు చెప్పుడని ప్రాధేయపు రాయబారమంపినది. ఈ రీతిగా ప్రాధేయపడుటయే కాక సీత తనకు పక్షి జాతులకువలె రెక్కలు లేవేయని చింతిల్లినది. రెక్కలుగల పక్షిజాతులు ఎగిరిపెల్లి పరమాత్ముని కనులజూడ గలిగినవే యనియు తనకా భాగ్యము లేదనియు కలత పడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

" పక్షిజాతుల్లారా! మీరు పరమాత్మజాతుడుగా
మీ వంటిరెక్కల్లు తనకైన లేవాయె యెగిరిపోయీ జూతునూ "

వివాహోత్పూర్వమేగాక ఆ వెనుకను ఆమె పక్షి జాతులతో రాయబారము నడపుచునే యున్నదని జానపదకవుల వర్ణన.

ఆంధ్ర జానపద సాహిత్యమున 'కోవెల రాయబారము' అని సుమారు ఏబది పంక్తుల పాట యొకటి గలదు. తాను లంకలో అశోకవనమున నున్న పదిమాసములలో కోవెల వచ్చు రోజులలో ఒకానొక కోవెల ద్వారమున సీత రామలక్ష్మణులకు తన యునికిని కబురు చేయును.

కోవెలతో సీత తన పుట్టుపూర్వోత్తరములు చెప్పినది. తన యప్పటి దయనీయ స్థితిని

" మాసిన వస్త్రాలు మైనంపు జడలు
కారినవి కన్నీళ్లు కట్టినవి జడలు "

అనుచు చెప్పి తాను పట్టాభిరామునకు భార్యనని చెప్పినది. ఆమీద రాయబారము నడిపినందుకు

'ముత్యాలు ఇచ్చేను వజ్రాలు ఇచ్చేను' అని కోవెలను ప్రలోభపెట్టినది.

ఆసాధ్వి రాముడు పట్టాభిరాముడగునని విశ్వసించిన దనియు, ఆమె ప్రభ్విమైనపుడు ఆ కోవెలకు ముత్యాలు, వజ్రాలు ఈయగలనని చెప్పినదనియు జానపదకవి భావన.

సీత యిట్లు చెప్పుటతోడనే 'కోవెల వెళ్లెను ఆ పర్ణశాలకు' నిరంతరం వృక్షాగ్రవాసిని యయిన ఆ పక్షికి ఆపర్ణశాల పరిచితమైనదే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్పుడు రామన్న, లక్ష్మన్న రచ్చకూర్చున్నారు. కోవెల వారికి ప్రదక్షిణముచేసి వారి పాదములకు ఒత్తిగినది. ఆ కోవెల 'పొద్దున్న పొన్నవనము' లో తమకు కనిపించినదే యని యా సోదరులు గుర్తించిరి. పొద్దున్న అది తమవద్దకు వచ్చి వాలలేదు. ఇప్పుడు వచ్చి తమ పాదములమీద పడుచున్నది. కాగా వత్సలుడగు రాముడు అది శరణుకోరి వచ్చినదనుకొనినాడు. దానిని నిట్లు ప్రశ్నించినాడు.

"నిన్నెవరు కొట్టారు ? నిన్నెవరు తిట్టారు ?

దానికి సమాధానముగ కోవెల తన్ను ఎవరును తిట్టలేదని, తన్ను ఎవరును కొట్టలేదని చెప్పుచు సీతా సందేశమును ఆ అన్నదమ్ములకు విన్నవించినది.

"విన్నారు రాజులిద్దఱు సీతలేని తాము
సన్యాసులమైతిమి, విరాగులమైతిమి"

అనినారు. రాముడు తన సతికి ప్రత్యేకమిట్లు సందేశము పంపినాడు.

" జువ్విచెట్టుకింద జూదమాడిన చోటు
రావిచెట్టుకింద రహస్యములాడినచోటు
మామిడిచెట్టుకింద మాటలాడినచోటు

జ్ఞప్తికి తెచ్చి

" ఒక శరమున కూలనేసెదనె జానకి !
ఒనరుగ దెత్తునె జానకి !
ఏలాగునైనాను ఏలుదును
ఏల సంశయమ్మ జానకి !

అని యభయమిచ్చినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముని ఈ సందేశమును ఆకోవెల తీసుకువెళ్లి సీతతో చెప్పినట్లు కవి వాచ్యముగ చెప్పలేదు. కవి చెప్పకపోయినను ఆకోకిల ఆ పనినిచేసి తీరినదనియే నమ్మవచ్చును. కథలో ఆపక్షి రామలక్ష్మణులకు పరిచితురాలుగా చెప్పబడియున్నది కదా!

ఇక చిలుక విషయము – ఈపక్షి ప్రబంధకవుల వర్ణనలో వారి నాయికల ముంజేతి చిలుకగా ముచ్చట గొలుపునదిగా నుండును. ఈపాటలో సీతారాములమధ్య రేగిన రవరవలను మాన్చునదిగా నున్నది. ఈపాటకు శీర్షిక 'సీతమ్మవారి అలుక' అని.

గరడి సాధన చేసి యలసిసొలసి చెమటలు కారుకొనుచు రాముడు వచ్చును. చెమటలు తుడువమని యతడు సీతను కోరును. సీత పతిమాటను పాటించలేదు. రామునికి కోపము వచ్చినది. కళ్లు ఎఱ్ఱబడినవి. విసవిసలు పడుచు చేతిలోని పూబంతిని యతడు ఆమెమీదకు విసరినాడు.

ఆ దెబ్బకు ముద్దరాలు సీతమ్మ మూర్ఛపోయినది.

అప్పుడు శ్రీరాముడు సీత చెలికత్తెలచే చల్లని పన్నీరు, తేటనీరు తెప్పించి రమణిమీద చల్లినాడు. ఆమెకు మూర్ఛ తెలిసినది.

మూర్ఛనుండి తేరుకొన్నదికాని ఆమె కోపమునుండి తేరుకొనలేదు. పట్టలేని కోపముతో ఆమె యొంటిస్తంభపు మేడమీది కోపగృహమునకు పోయి ముతక పచ్చడము ముసుగు పెట్టుకొని పడుకున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆసీత పెంచిన ఆరామచిలుక పరిస్థితి పరికించినది. సీత ద్వారములన్నియు బిడాయించుకొనినది తూర్పుద్వారమున కొద్దిగా సందుండగా చిలుక లోపల ప్రవేశించి ఆమె పాదముల వద్ద వాలినది.

సీత మొగమెత్త లేదు. మొక్కు పుచ్చుకొనలేదు. అయినను సరియ యని చిలుక సీతను పలకరించినది. చికాకుతో సీత

" వదరకే ఓచిలుక ! వద్దు లెమ్మనకు
తలపగల కొట్టేను తన్ని చంపేసు "

అని గద్దించి పలికినది.

అప్పుడు చిలుక రాముని వద్దకు పోయి యతని పాదముల మీద వాలినది. అయినను అతడు ఆ చిలుక మొక్కు పుచ్చుకొనలేదు. మొగమెత్త లేదు. అగుగాక ! చిలుక తానే రాముని పలుకరించినది. అప్పుడు రాముడు

" నేను చేసిన తప్పునేచెప్పలేను
మీసీత చేసినది వాసిగాచెపుదు
అలసొచ్చి నేచెమటలార్చమంటేను
ఏమేమి అనదాయె ఎగ్గింపదాయె
నాకు కోపమురాదె న్యాయంబు చెప్పు ? "

అని చిలుకను ప్రశ్నించినాడు. చిలుక కేమియు దోచినదికాదు.

ఆ అలుసుగల యలుక తీర్చుటకు లక్ష్మణుడొక్కడే సమర్థుడనుచు చిలుక లక్ష్మణుని గురించి వెళ్లినది. వేటకు వెళ్లి లక్ష్మణు డప్పుడే వచ్చుచున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆలుమగల యలుక చిలుక యతనికి చెప్పినది. ఇరుగు పొరుగు ఇంతులు సీతమ్మ యలుక తీర్చలేకపోగా తనవలన అగునాయని లక్ష్మన్న తటపటాయించినాడు.

దానిమీద చిలుక 'నీవట్లనరాదు. వారు ప్రేమతో నన్ను పెంచినారు. ఏదో దారిచూపు ఆప్రకారము నేను చేయుదును.' అనినది.

అట్లయినచో నీవు సీతయొద్దకుపోయి, రాఘవులకు ఒంటిలో లఘువు తప్పినదని యధాలాపముగా నని యూరకుండుము. సీత యంతట నిన్ను బ్రతిమాల గలదు. ఆమెను తీసికొని నీవు రామునివద్దకు రమ్ము. మీరు వచ్చుసరికి రాముని అలుక తీర్చి నేనంతయు సిద్ధము చేయుదును అనినాడు లక్ష్మణుడు.

చిలుక అట్లు చేసినది. రాఘవులకు ఒంట లఘువు తప్పినదను మాట చెవినపడుట తోడనే సీత చివాలున లేచి 'పలుకవే వివరమ్ము' అని యాపక్షిని యడుగును. 'చిలుక పలుకక యుండె చిత్తరువులాగు'. సీత యప్పుడు చిలుకను బుజ్జగించ ప్రారంభించినది.

"ఎర్రని ముక్కుకు వేయిస్తువెండి
పచ్చని రెక్కలకు పమిడి పొదిగిస్తు
నీవు పోయెడి త్రోవ సెనగ వేయిస్తు
సెనగ తిని చెయికడగ చెలము త్రవ్విస్తు
నీరు త్రాగి నిలుచుండ నిమ్మతీయిస్తు
పాలు త్రాగి పరుండ పనస వేయిస్తు
అలసికూర్చుండ ఆరుగువేయిస్తు
నీవు పోయి రాముని కావుమని పలుకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విల్లు విరిచిన నాటి వేడ్కలు చెప్పు
వద్దంటె పోతుంద వల్లభా ! యనుము ''

ఆ మాట విని చిలుక యటు పోయివచ్చి

'' రాముని కలకలు రాకూడదెపుడు
వచ్చిన సుఖవుగా వదలవు, నీవు
నాతోటి వేగమె ప్రీతిగా రమ్మ !
లక్ష్మణుండచ్చట లావున్నవాడు!!

అనినది. వెంటనే సీత చిలుకతో కలసి రాముడున్న పన్నెండు స్తంభముల భద్రగృహమునకు వచ్చినది.

లక్ష్మణుడు అక్కడ అన్నకుపచారములు చేయుచున్నాడు. వచ్చిన వదినతో లక్ష్మణుడు నవ్వుచు 'మాఅన్న భూలోకమాంత్రికు' డనెను. సీత తలవంచుకొనినది. శ్రీరామచంద్రులు 'చెలగి నవ్వారు'. ఆ అన్నదమ్ములతో శ్రుతి కలిపి చిలక కిలకిల నవ్వినది.

సీతకు యథార్థస్థితి యప్పటి కవగతమైనది. 'ఏవమ్మ చిలుకమ్మ కల్ల పలుకులు పలికితివి ?' అని తన పెంపుడు చిలుకను ప్రశ్నించినది.

లక్ష్మన్న యప్పుడు కలగజేసికొని

'' నవ్వులకన్నది నలినాక్షి ! చిలుక
దాని గద్దించకు వదినెరో ! నీవు
నీవు పెంచిన చిలుక నీపట్టునుండు ''

అనినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆమాటకు రాముడు 'ఘనముగా' నవ్వినాడు. రాముని హాసముతో సీత అలుకలు తీరినవి. ఆ ఆలుమగల యలుకలు లక్ష్మణుని సాయమున చిలుక తీర్చినది. చిలుకతో రాముడు 'మీ సీత' అనినాడు. సీతతో లక్ష్మణుడు 'ఈ చిలుక నీవు పెంచిన చిలుక' అనినాడు.

ఈచిలుక రాయబారము వనవాసమునకు పూర్వపుది. కోవెల రాయబారము సీత చెఱపోయినప్పటిది. అందును ఇందును సీత ఆయా పక్షులను ఈయగల లంచములతో ప్రలోభపెట్టినది. పెంచిన చిలుకను నెంతగా ప్రలోభపెట్టినదో నంతగా పరిచయములేని కోవెలనుకూడ నంతగానే ప్రలోభపెట్టినది.

క్రౌంచపక్షి మరణముతో పుట్టిన రామాయణ కథతో పక్షులకుగల సంబంధమిట్టిదిగా జానపదకవుల జతనము.

వృక్షములు

రామాయణము అని వినుటతోడనే అశోకవనము సాల వృక్షములు తలపునకు వచ్చును. సీతామహాదేవి అశోకవన మధ్యమున శింశుపావృక్షచ్ఛాయలో బహువారములు పడియున్నది.

రాముడు వాలిని చంపగల ధీరుడే అని నమ్ముటకు సుగ్రీవుడు, రాముని సాలవృక్షములను కూలవేయ మని కోరినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హనుమంతుడు అశోకవనమును భగ్నముచేసి రావణుని దృష్టి నాకర్షించినాడు. రామాయణముతో వృక్షములకుగల సంబంధమిట్టిది.

కాగా రావణాసురుని అశోకవన సౌందర్యమును వర్ణించి నంతగా వాల్మీకి అయోధ్యలోని ఉద్యానవనములను వర్ణించి నట్లు కానరాదు. కాని సుందరకాండమున సీతనుగూర్చి తలపోయు సందర్భమున హనుమాను డామెను – 'వన సంచార కుశల ' అనుకొనినాడు.

సీత 'వనసంచారకుశల' యని సూచనప్రాయముగా చెప్పిన వాల్మీకి వచనమునకు జానపద కవులు వ్యాఖ్యానము చేసినట్లు కానవగును.

సీతకు చెల్లనిన ప్రీతియని 'సీత అప్పగింతల' పాటలో తెలియవచ్చుచున్నది. సీత అత్తవారింటి కేగిన పిమ్మట - తమ ఇంట బంతినారుపోసి ఎవరు పెంచెదరని సీత తల్లి పలవించినది.

అత్తవారింట సీతమ్మ వాకిట నొక సిరిమల్లెచెట్టు నాటి దానిని చితకబూయించినారు జానపద కవులు.

'సీతమ్మ వాకిట సిరిమల్లెచెట్టు
సిరిమల్లెచెట్టేమొ చితకబూసింది
చెట్టు విరుగకుండ కొమ్మ వంచండి
కొమ్మ విరుగకుండ పూలు కోయండి
కోసినా పూలన్నీ రాసిపొయ్యండి
అందులో పెదపూలు దండ గుచ్చండి
దండ తీసుకువెళ్ళి సీత కివ్వండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాచుకో సీతమ్మ రాము డంపాడు
దొడ్డి గుమ్మంలోన దొంగలున్నారు
దాచుకో సీతమ్మ ! దాచుకోవమ్మ
దాచుకోకుంటేను దోచుకుంటారు.'

పూలు పూయించి, కోసి, ఏరి, ప్రియమార దండ గుచ్చినది తామే అయినా రాముడంపాడని చెప్పి ఎనలేని ఔచిత్యాన్ని పాటించారు వారు. పదిలపరచుకోమని హెచ్చరించారు. దొంగిలించాలనే ప్రలోభము పుట్టించునంతటి మనోహరముగా అల్లినారన్నమాట ఆ దండ.

వనవాస కాలములో లక్ష్మణుడు సీతాదేవి అడవిలోని ప్రకృతినిచూచి పరవశించిపోవడం చూచి అన్నగారితో 'ఋషుల ఆశ్రమం' అనే గేయంలో

" వైదేహి లోకంపు వనిత యనరాదు
ప్రకృతి పెంచినబిడ్డ పరమపవిత్ర "

అనగా, వెంటనే రాముడు

' ప్రకృతి పెంచినబిడ్డ ప్రకృతి చిత్రములు
పరగగాంచగ గోరి బయలుదేరింది '

అని సమర్థించినాడు. అంతేకాక వన చిత్రములు చూడ బయలుదేరిన సీతకు రాముడు శ్రద్ధతో ఆయా చిత్రాలను వివరిస్తూ ఉన్నాడనికూడ అదే గేయంలో వివరణ ఉంది.

' అనుజ సమేతుడై అతిపతోకూడి
శ్రీరాములుండిరి చిత్రకూటమున
కందమూల ఫలంబులంద సేవించి
వన చిత్రములనెల్ల వైదేహి కనగ
శ్రీరాఘవుడు వాని చిత్రములజెప్ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతామహాదేవి చెలగి వినుచుండి
... ...
సౌమిత్రి నడువగా భూమీశు డపుడు
వన చిత్రములను దా వైదేహితోడ
చెప్పుచు మార్గంబు నొప్పుమీరంగ '

అడవులబడి నడిచే సమయాల్లో సీత నడువలేక వెనుకబడి నప్పుడు రాముడామెకు ఉల్లాసము ఉత్తేజము కలిగించడానికి, చెట్లను, చేమలను, పక్షులను, పశువులను చూపిస్తూ మార్గాయాసాన్ని మరిపించాడని ఋషులఆశ్రమమనే గేయంలో జానపద కవి వర్ణన

' ఇదిగో వస్తిమి సీత యింపైనదారి
అదిగో చూడుము బాటలమరియున్నవిగా
అల్లదిగో తోపు అదిగో చిరుమావి
అల్లవిదర్భలు ఆవంక జూడు
గోరువంకలు దాదెడారులు తీరీ
గోణంబులు చాల బాగున్నవదిగో '

ఇట్లు వనవాస కాలములోనే కాక సీతకు చెట్లపై గల ప్రీతి నెరిగిన ప్రియుడు గనుక రాముడు, యుద్ధానంతరము - భరద్వాజాశ్రమానికి వచ్చిన సందర్భమునకూడా సీతతో సేతు మాహాత్మ్యము అనే గేయములో

' భామినీ గంటివా భరద్వాజాశ్రిమం
యిందలి వృక్షతతి యెందయిన లేదు
పూలునూ ఒక కొమ్మ పిందెలొకకొమ్మ
కాయలు ఒక కొమ్మ ఫలములొక కొమ్మ
యే కాలమున పండ్లు యెడతెగకనుండు '

అని ప్రత్యేకముగా ఆశ్రిమ వృక్ష సంపదను అభివర్ణించి చూపాడామెకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధరణీదేవి గొప్పదనమునుగూర్చి ఒక సందర్భమున సీత 'ఋషుల ఆశ్రమమనే గేయంలో' రామునికి వివరిస్తుంది.

'ఎల్ల జీవులకును తల్లి మా ధరణి
వివిధములగు వృక్షముల కెల్లయు తల్లి
పుట్టగా పెరగగా భూమి మా తల్లి'

అదే గేయములో ఋషిపత్నులు సీతకు ఖర్జూరములు, కదళీ ఫలములూ, అంజూరలూ, దానిమ్మలూ, నిమ్మలు, గంగరేగు పండ్లు కమలాక్షి కిచ్చిరి. ఆమె వాటిని కొనితెచ్చి విభున కిచ్చినది. వెంటనే ఆ విభుడు –

' పద్మాక్షి యీ వనములో ఫలములన్ని
ఆరగించా నీకు తృప్తగునటవే

అని ప్రశ్నించినాడు. పండ్లు తినడం తనకు ప్రియమే అయినా. ఇప్పటున సీత యిచ్చిన సమాధానం వేరుగా ఉంది.

'కైకకూ మీ తండ్రి యిచ్చినా వరము
ఆకులలమూదిని అడవి బ్రతుకంగ
పిన్నత్త కైకచే చేకూడెగదా
ఫలములకు కొరవేమి పరమాత్మ మనకు

పిన్నత్త కైక చలువవలన ఫలములకు కొదువలేదు పరమాత్మా అని మెత్తిపొడిచినది.

ఫలములయెడ, ఆకలములయెడల ప్రీతిగలది గావుననే అంతఃపురములో ఉన్ననాళ్లలోకూడ ఆమె రాములవారి అలక తీర్చడానికి రాయబారము పంపిన చిలుకకు లంచముగా – లడ్డూ మిఠాయిలుకాక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'నీవు పోయెడి దారి సెనగ వేయిస్తు
సెనగ తిని చెయి కడుగ చెఱువు తవ్విస్తు
నీరు దాగి నిలుచుండ నిమ్మ వేయిస్తు

అని, సెనగతోట, నిమ్మచెట్టు వేయింతుననినది.

చెట్లనింతగా ప్రేమించడమేగాక ఆమె వానిని భక్తితో పూజించిన సందర్భాలుకూడా ఉన్నట్లు జానపద కవులు వర్ణించారు.

సంక్షేప రామాయణము - అనే గేయములో సీత తామర కొలనులో పసుపాడి కొమ్మల్ని నిలిపి పూజిస్తూ,

'పద్నాలుగు యేండ్లు అడవి పాలించి
మరలి అయోధ్యకు మేము చేరితిమ
ముత్యాలతో పూజిస్తు రత్నాల పూజ
మాణిక్యాలతో పూజ మగువ నే జేస్తు
పట్టుచీర యిస్తు పద్మాయతాక్షి'

అంటూ చిలుకపలుకులతో సీత పలుకగ రాముడు చిరునవ్వు నవ్వుచూ -

కొమ్మకు మొక్కితివ, కొలను మ్రొక్కితివ, కొలనులో నున్న యా హంసతతికి మొక్కితివా యని మేలమాడినాడు. ఈ గేయమున సీత చెట్లకు రత్నాలతో, ముత్యాలతో పూజ చేయుదునన్నది. పట్టుచీరలిస్తునన్నది ఈ మొక్కులవలన లభ్యమగు వస్తుతతి చెట్లకేరీతినయిన ఉపయోగపడునది కాదు.

కాని, చెట్లకు మొక్కినట్లు మొక్కినతెనో, ఆ మొక్కువలన చెట్లకూ, మానవులకూ కలుగుమేలు - జానపద కవుల భావనలోగల ఉదాత్తతనుపట్టి యిచ్చు ఘట్టమొకటి "ఋషుల ఆశ్రమము" అను గేయములో నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరణ్యమున తిరుగాడుచున్న జానకి వృక్షతతిని కనుల పండువుగ కాంచినది. వెంటనే ఆమె-

'జానకి యావంక జరుగు వృక్షముల
జూచి యిట్లని పల్కె సొగసు గుల్కంగ
కొమ్మలారా? మీరు కోసలేంద్రుడు
ఏ కష్టములులేక హితవు మీరంగ
అరణ్యవాసంబు కడముప్పునట్లు
జరిపి యయోధ్యకు తరలంగజేయ
వేడుదు నేను మిము వృక్షమ్ములారా!
ఓషధులార! యాయుర్విలో మీరు
సకల ప్రాణులకును చాలగా ప్రాణ
దానంబు చేయుచు తగియున్నవారు
అయోధ్యపట్నమ్ము నందిన వెనుక
ముత్యాల రత్నాల మురువొప్పగాను
పూజిస్తు మిమ్మెల్ల పూబండ్లతోను
తేనెలు పోయుదు తేకువ మీకు
మిమ్మెవరు కొట్టకుండ మేలగలుగంగ
నా విభునితో చెప్పి నేవేవిధమైన
చేయిస్తు మీకును సిరి గల్గునటుల
భాగీరథుని మీకు ప్రాకిస్తునంచు
పరిపరి విధముల ప్రామాలి మ్రొక్క
చూచిరి రాఘవులు సుకతి సొంపెల్ల'

సకల ప్రాణులకూ ప్రాణదానముచేయు వృక్షమ్ములారా! మేము అయోధ్య క్షేమముగా చేరినట్లయిన మిమ్ము పూబండ్లతో పూజింతుననియు, తేనెలు పోయుదుననియు మాత్రమే కాక -

నా భర్తతో చెప్పి మిమ్మెవరు కొట్టకుండ ఏర్పాటు చేయుదునన్నది. చెట్లను కొట్టకుండ ఉండుట చెట్లునకూ, మానవునకూ మేలు కలిగే విషయములు. ఒకప్పుడు చెట్లు ఆకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంపితే శిక్ష వేసేవారు. ఇప్పుడు అడవులుకొట్టి మేడలు కట్టుచున్నారు. వృక్ష సంపద నష్టపోతే నష్టపోయేది మానవుడే అని గుర్తిస్తున్నారు. చెట్లును కొట్టకుండా కట్టడి చేస్తానని సీత మ్రొక్కు మొక్కడం విలక్షణ భావసంపద గలట్టిది. చెట్లు వృద్ధి పొందుటకు వలసినవి ఏవేవియయినను చేయింతు నన్నది. భాగిరథిని పారిస్తునన్నది. పరిపరి విధముల ఇట్లు భక్తి ప్రపత్తులతో ప్రామాలి మ్రొక్కుచున్న సీతను చూచి రాముడు

'ఎవరికి మ్రొక్కితివె యింతిరో నీవు
ఏమని మ్రొక్కితివె యింతిరో నీవు
నీ చేత మ్రొక్కుల నెనసి రెవ్వారు
కొమ్మలకు మ్రొక్కితివ కొలను మ్రొక్కితివ
కొలనందుగల హంసగమికి మ్రొక్కితివ'

అని నీ చేత మ్రొక్కులనెనసిన వారెవ్వరని ప్రత్యేకముగా ప్రశ్నించినాడు. సీత వెంటనే –

'కొమ్మలకు నే మ్రొక్క కొలనకు మ్రొక్క
కలహంసకు మ్రొక్కగాలేదు నేను
వృక్షవర్గమునకు వెలయంగ మ్రొక్కి
అడవుల కష్టంబు లాపదలెల్ల
తొలగించ మ్రొక్కితి తోయజాక్షుండ'

అనినది. వృక్షసంపద యెడల ఇంతటి భక్తిప్రపత్తులేకాక, ఆయా వృక్షసంబంధి రుచులనుకూడ బాగుగా యెరిగినట్టిది సీత. కనుకనే గర్భిణిగా నున్నప్పుడు తన అత్తలవలె దోర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చింతకాయ, దొగ్గలికూర కోరక - ఓకు మానులకు పట్టిన జుంటి తేనెను కోరినది.

జానపద సాహిత్యమున సీతకేకాక రామునకును చెట్లను గూర్చిన తలపులు మహనీయమైయున్నవి. అరణ్యవాస కాలమున సీతతోకూడి చరించిన ప్రతిక్షణము రామునకు జ్ఞప్తియే. ఆమె దండకారణ్య ప్రియసఖి యని కదా భవభూతి భాషణము.

కోసెల రాయబారమున సీత రాయబారమును వినిన రాముడు-

'జువ్విచెట్టుకింద మనమిద్దరమునూ
జూదమాడిన చోటు జానకీ
రావిచెట్టు కింద మనమిద్దరమునూ
రహస్యమాడిన చోటు జానకీ
మామిడి చెట్టుకింద మనమిద్దరమునూ
మాటలాడిన చోటు జానకీ !

అనుచు సీతతోడి అనుబంధమును తలచుకొనెను. జూదమాడినా, రహస్యమాడినా, మాటలాడినా చెట్టు క్రిందనే. ఆరహస్యము, ఆమాటలూ, ఆజూదమూ మాత్రమేకాక అవి ఏయే చెట్టుక్రింద జరిగినవో తలచుకొని తలచుకొని దుఃఖించినాడతడు.

చెట్టునీడవలె పథికుని సేదతీర్చునది మరియొకటి సృష్టిలో కానరాదు. కాగా, సీతతోకూడి రాముడు అరణ్య వాసారంభములో ఇరువింద చెట్టు క్రింద కూర్చొనినాడు. ఆ చెట్టు అందించిన చల్లదన మాతనికి తల్లిప్రేమను తలపించినది. సంక్షేప రామాయణమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఇంతిలో కూర్చుండె ఇరువిందక్రింది
ఇరువింద నీడంత చల్లనై యుండి
కౌసల్యకంటెను కడుప్రేమ జూపితివి.'

ఇరువింద వృక్షము చల్లదనమున కౌసల్యకంటెను ప్రేమ జూపినదట. ఓహో! అనదగ్గ భావన.

సీతారాములకు అరణ్య మార్గమున వృక్షములు సేద తీర్చినట్లే, జానపద రామాయణము మానవ జీవన మార్గమున తల్లివలె సేదతీర్చగల మహనీయ కల్పవృక్షముగా రూపుదిద్దు కొన్నదని ఈ ప్రకరణమునుపట్టి పలుకవచ్చును,

"సీతమ్మ శ్రీరాముడు దారి గడిలితే
పారిజాతంపూలు పరిమళించినవి."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

❋ గురువచనములు ❋

ఆచార్య గంటి జోగి సోమయాజి

రిటైర్డ్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు
ఆంధ్ర విశ్వకళా పరిషత్
వాల్తేరు.

ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో ఎం. ఎ క్లాసు చదువులో కీర్తిని పొంది చిరంజీవిని సౌభాగ్యవతి మలయవాసిని ఇప్పుడు అచటనే రీడర్‌గా నుండి విద్యార్థులకు కావ్యశాస్త్రాదులను బోధించుచు తన చదువునకు తగు ఫలమును పొందుచున్నది. రచనలద్వారా సారస్వత్యుపాసనచేయుచున్నది. రామాయణ పరమైన ఆంధ్ర జానపద సాహిత్యమునుగూర్చి మిక్కిలి చక్కని విమర్శ వ్రాసినది. వాల్మీకి చెప్పిన రామకథను ఆంధ్రమున ప్రబంధ కవులు చేతనైనట్లు పంచి, పెంచి, తుంచి, విరిచి, వెలువరించిరి. జానపద సాహిత్యమున స్త్రీ స్వభావము హృదయంగమముగ చిత్రితమైనది. ఈ సాహిత్యములోని సన్నివేశములు, భావములు, భాష మున్నగు వానిని ఎత్తి చూపుచు ఈ విమర్శక గ్రంథము భావము-భాష-నానుడులు పలుకు బళ్ళు విశదీకృతముగా ప్రదర్శించుచున్నది.

శ్రీమతి మలయవాసిని యొక్క భాషాపాటవము ఔచితీజ్ఞానము, శైలీసౌకుమార్యము మెచ్చదగియున్నవి.

ఈమె చేయు సరస్వత్యుపాసనము ఇతోధికము కావలెనని మనఃపూర్వకముగ ఆశీర్వదించుచున్నాను.

— గంటి జోగి సోమయాజి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రొఫెసర్ కె. వి. ఆర్. నరసింహమ్
రిటైర్డ్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు
ఆంధ్ర విశ్వకళా పరిషత్
వాల్తేరు.

శ్రీమతి మలయవాసిని వ్రాసిన "ఆంధ్ర జానపద సాహిత్యము-రామాయణము" అనే గ్రంథాన్ని ఆమూలచూడంగా చదివి ఆనందించాను. నాకు జానపద సాహిత్యములో అభిరుచి ఉంది, కాని, ప్రత్యేకదృష్టితో దానిని నేను అధ్యయనం చెయ్యలేదు. ఈ గ్రంథం చదివిన తరువాత నాకు జానపద సాహిత్యంలోని విశిష్టత వ్యక్తమైంది. జానపద కవిది, ప్రధానంగా సాంఘిక దృష్టి. దేశకాలాలతో అతనికి సంబంధం లేదు. ఏ కాలం వారినైనా, ఏ దేశం వారినైనా, తనవారినిగా చేసుకునే నేర్పు, అతనికి సహజంగానే ఉంటుందని అంగీకరించాలి. అదే అతని ప్రత్యేకత. ఈ ప్రత్యేకత ఈ గ్రంథంలో బహుముఖాల వ్యక్తం చేయబడి ఉన్నది శిష్ట వాఙ్మయంలో, అప్రధానంగా ఉన్న పాత్రల్ని ప్రధాన పాత్రలతో, ఇంచుమించు సమానంగా తీర్చిదిద్దడం జానపద కవిలోని మరొక విశిష్టత. ఊర్మిళ, శాంత మొదలయిన పాత్రలకి, వాల్మీకీయంలో ఎటువంటి ప్రాధాన్యం లేదు. జానపద సాహిత్యంలో వారికొక విశిష్టస్థానం కల్పించబడింది. ఈ విషయం కూడా ఈ గ్రంథంలో చక్కగా వివరింపబడి ఉన్నది. జానపద సాహిత్యంలోని మాధుర్యాన్ని, ఆంధ్రలోకానికి చవి చూపించిన, శ్రీమతి మలయవాసినికి భగవంతుడు దీర్ఘాయురారోగ్యైశ్వర్య సౌభాగ్యములను ప్రసాదించుగాక!

— కె. వి. ఆర్. నరసింహమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Prof. S. V. Joga Rao
M. A. Ph. D, D.LITT (Hons)
National Professor of Telugu
Past Principal, A C L Colleges
Andhra University - Waltair.

సహృదయ భూమిక

" అచ్చమయిన అమృత మమసులు త్రావినా
రోయిదానికే నసూయపడను
పరమమానిమైన వాల్మీకి కృతరామ
సత్కథాసుధారసంబు ద్రావి. "

అని విశ్వనాథవారి వక్కణ. వారి " రామాయణ కల్పవృక్షము " వాల్మీకమున కొక మహాభాష్యము. మన జానపద రామకథా గేయములు నట్టివే. వాల్మీకమున వాచ్యముగ లేకున్నను వివిధ కథా సన్నివేశ సందర్భపు సంధులందణగి మణగి యున్న వివిధ రసగ్రంథులను విస్ఫారితము చేయుట జానపద కవుల పరిపాటి. గాసట బీసటే చదివి గాథలు త్రవ్వుటయు మనవారికి పరిపాటి. దానికి కారణము వారి రసలాలస. వారి కృతులు చదివి మనము పొందునది చెలమజలవంటి రసలబ్ధి. కవితలో నవత సాధించు కొరకు వర్ణనలలో సరిక్రొత్త కల్పనలు పరిషవింతురు నాగరికులైన ప్రౌఢ కవులు. రసరసానుభవము సాధించు కొరకు కథాంశములలోనే నూత్నకల్పనలను సాళగింతురు జానపదకవులు. రసచర్వణ పరాయణములైన రమ్యాహృదులకు సంచకరువు సంభోగముగా వెలసినదే జగదాద్య వాల్మీకి మునిముఖవినిస్సృత కవితారసాయనము రామాయణము. అసలతడు వట్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపదుడు. అందుచే తన కృతిని మాటవరుసకు రామాయణ మన్నను మనసు వరుసకు "సీతాయాశ్చరితం మహత్" అనినాడు. అలమేలు మంగతాయారు తాళ్ళపాకవారి ఆడపడుచైనట్లు మన జానపదుల కట్టయి పోయినది సీతమ్మ. జానపద రామాయణమున నామె అచ్చట్లను ముచ్చట్లే ఉవ్వెత్తుగా ఉల్లభమెత్తినవి. అది వాల్మీకమువలె బహిరాకృతి పట్టున "పాఠ్యేగేయేచ మధుర" మ్మగుటయే కాదు-అంతస్సారమునను ఆర్ష హృదయ సంవాది యనిపించుకొన్నది.

ఆంధ్రజానపద సాహిత్యములో ఆ రామకథ-కాదు-ఆ రామాకథాశైలూషి వేసిన పలువాలకములను నిసర్గ మనోజ్ఞముగా చమత్కార చారువుగా పరమ రమణీయముగా జానపదకవులెట్లు చిత్రించిరో అట్లు చిత్రించినది తన పరిశోధన నిబంధమున మా మలయవాసిని. ఆయా సన్నివేశములనొక వంక వాల్మీకముతోను, ఆంధ్రపండితోపజ్ఞములైన యితర రామాయణములతోను సరిపోల్చి జానపదకృతుల వన్నెలకు నిపుణముగా నికషోపల రేఖలను నిరూపించినది. మొల్ల చేతిలో రామాయణము, ముద్దుపళని చేతిలో రాధికాసాంత్వనము పడినట్లు ఏవంవిధ పరిశోధన పథకము ఆడుకూతురి చేతిలో పడుట అవశ్యము ప్రశస్యము.

భాషలో పామరులు కావచ్చుకాని భావములో "పామరులు" కారు, సరికదా పరమభావుక పట్టభద్రులైన జానపదకవుల హృదయ కూలంకషమైన సారస్వత కృషికి సహృదయానుశీలనక్షమమైన సార్థకత చేకూరినది.

శభాష్ ! మలయవాసినీ ! శభాష్ !
సరససారస్వత తపస్వినీ ! శభాష్ !

— యస్వీ !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి
ఎం.ఏ, పిహెచ్‌డి, డిలిట్

ఉపశ్రుతి

ఇరవై సంవత్సరాల క్రితం నన్ను పర్యవేక్షకునిగా ఎన్నుకొని "తెలుగులో రామాయణాలు" అనే విషయం మీద పరిశోధన చేసి పిహెచ్.డి. పట్టం పుచ్చుకొంది డాక్టర్ కోలవెన్ను మలయవాసిని. పరిశోధన-పండిత వాఙ్మయానికి పరిమితం చేయకుండా, జానపద వాఙ్మయానికి పర్యాప్తం చేయడం ప్రత్యేక విశేషం. తెలుగు భాగంలో వివిధ ప్రక్రియల్లో వెలువడిన రామాయణ గ్రంథాల్నీ, రామాయణ సంబంధి గ్రంథభాగాలతోనూ తులనాత్మకంగా సర్వంకషంగా పరిశీలించి సంతృప్తి చెందలేదు. రామాయణానికి నాగరకులు తీర్చిదిద్దిన చతుర చమత్కారాలతోపాటు జానపదులు జాలువార్చిన సహజ సంభావనలు కూడా సమీక్షించడం జరిగింది. అదే ముద్రణ యోగం పొందిన ఈ "ఆంధ్రజానపదసాహిత్యము రామాయణము."

జానపద సాహిత్యంలో రామాయణ కథాఘట్టాల్ని రసరమణీయకాలతో రంగరించిన స్త్రీలపాటలు ప్రధానంగా పదహారు వున్నాయి. అవి రాముని షోడశగుణాలూ, చంద్రుని షోడశకళలూ, రామచంద్రుని షోడశసంపదలూను. జానపదులు త్రికాలజ్ఞానులూ, త్రిలోక సంచారులూ కారు. అందువల్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారి ఆలోచనలూ, భావనలూ తమకాలానికీ, తమలోకానికీ పూర్తిగా చెందివుంటాయి. "సీతాకళ్యాణము" లోని సీతారాముల వివాహ ఘట్టం తెలుగు పెండ్లి వేడుక. "రాఘవ కల్యాణము" లోని సీత ముగ్ధత్వం తెలుగు సీమంతిని ముగ్ధత్వం. "శ్రీరాములవారి అలక" లోని రాముని అలక తెలుగు అల్లుడి అలకపాన్పు. "సీత అప్పగింతలు" లోని సీత తల్లి తెలుగుతల్లి. "సీతాదేవి ఆటలు" లోని సాగటాలు, "సీత వామన గుంటలు, సీత దాగుడుమూతలు" లోని వామన గుంటలు, దాగుడుమూతలు, "సీతాదేవి ఊదరగుప్పీలు" లోని ఊదర గుప్పీలు. "సీత వసంతము" లోని వసంతాలు తెలుగు క్రీడా వినోదాలే. "సీత సమర్త" తెలుగు స్త్రీలకి వినోదాత్మకమే గాకుండా విజ్ఞానదాయకం. "సీత గడియలోని ఆలుమగల అలకలు తెలుగు ఆలుమగల అలకలే. అద్దంమీది పెసరగింజలే. "సీత చెఱ" తెలుగు ఔచిత్యం చెఱ. 'సీతాదేవి ఆనవాళ్లు", 'సీతాదేవి ముద్రికలు' తెలుగు స్త్రీల ముగ్ధత్వానికి స్నిగ్ధత్వానికి మూదల. "సీత అగ్నిప్రవేశము" లోని అగ్నిహోత్రుని ఆగ్రహం తెలుగువాడి ఆగ్రహం." "సీత సురటి" తెలుగుఇల్లే. "సీతాదేవి వేవిళ్ళు" లోని దోరచింతకాయ, దొగ్గలి కూర తెలుగుకూరగాయలే." 'లంకాయాగము' 'లంకా సారథి' లోని కథా, కలా, తెలుగు కల్పనే. ఇలా తెలుగుదనం వెలుగు వెల్లువలయిన తీరు ఇందులో చక్కగా, చిక్కగా, రస చిక్కణంగా నిరూపించబడింది.

రామాయణంలో అనేక పాత్రలు వున్నాయి. సీతారాములు ప్రధాన పాత్రలు. నాగరికుల దృష్టి ప్రధాన పాత్రల మీద ప్రసరించినట్లు అన్యపాత్రల మీద అంతగా ప్రసరించ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేదు. ఆలోపాన్ని సవరించినట్లు సాగింది జానపద సాహిత్యం. పురుష పాత్రల్లో లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు, ఋష్యశృంగుడు హనుమంతుడు ప్రముఖ పాత్రలే. కుశలవులు అంత ప్రముఖ పాత్రలు కావు. స్త్రీ పాత్రల్లో కౌసల్య, సుమిత్ర, కైక, మంథర, శూర్పణఖ ప్రముఖ పాత్రలే. ఊర్మిళ, మాండవి, శ్రుతకీర్తి, శాంత అంత ప్రముఖ పాత్రలు కావు. అయినా కుశలవుల్ని సుకుమార మూర్తులుగా, శాంతని ప్రశాంతగా మాండవిని వినమ్రగా, శ్రుతకీర్తిని సుధీరగా, ఊర్మిళని ఉదాత్తగా చిత్రించారు తెలుగు జానపదకవులు. ఊర్మిళ పాత్రని అధికరించి వ్రాసిన ఒక నవ్యకావ్యం హిందీసాహిత్యంలో మహాకావ్యమే అయింది. మరి ఊర్మిళ పాత్రని అధికరించి వ్రాసిన గేయకావ్యం తెలుగు జానపద సాహిత్యంలో ఏనాడో తేజరిల్లింది. అది "ఊర్మిళాదేవి నిద్ర" 'లక్ష్మణదేవర నవ్వు' కూడా అటువంటిదే. ఈ రెండు జానపద గేయాలూ తెలుగు జానపద సాహిత్యానికి గర్వకారణాలు. ఆంధ్రేతరవిమర్శకులికి కూడా పర్వపారణాలు. ఆయా స్త్రీ పురుష ప్రముఖాప్రముఖ పాత్రల్ని జానపదులు ఎలా తీర్చిదిద్దిందీ, ఇందులో సవిమర్శకంగా సువివరంగా ప్రతిపాదించబడింది.

వ్యక్తుల్నేగాకుండా రామాయణంలోని పక్షుల్ని, వృక్షాల్ని జానపదులు ఎలా చిత్రించిందీ ఇందులో వివరించబడింది. "సీతమ్మ శ్రీరాముడు దారిగడలితే పారిజాతం పూలు పరిమళించినవి" అని ముగించిన ఈ పరిశోధన కళాఖండం ప్రతిపుటలోనూ "పారిజాతంపూలు పరిమళించినవి" రామాయణ రసగంగకి ఏతామెత్తి ఆంధ్ర పరిశోధన సాహిత్యకేదారాన్ని సస్యసంపన్నం చేసిన డాక్టర్ మలయవాసినికి ఇతోధికాభ్యుదయ సిద్ధిరస్తు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డాక్టర్ చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి
తెలుగు శాఖాధ్యక్షులు
ఆంధ్రవిశ్వకళా పరిషత్తు
విశాఖపట్టణము

రామాయణం మనల్ని ఉఱ్ఱూతలూగిస్తోంది. భారత ప్రజానీకానికి సీతారాములు ఇలవేల్పులు, కుటుంబసభ్యులు, ఆదర్శవ్యక్తులు. ఇటిస్థితి బహుకాలంగా వస్తూన్నదే, కొనసాగేదే.

ఒక్కొక్క కావ్యంగాని, కావ్యగతనాయికా నాయకులుగాని ప్రజా హృదయాన్ని చూరగొన్నారు అంటే సహృదయులైన పండితులకు మాత్రమే సాధ్యపయ్యే విషయం.

మరిరామాయణం ఉఱ్ఱూతలూగిస్తోంది అంటే, 'మనల్ని' ఉఱ్ఱూతలూగిస్తోందంటే దానికి కారణం వాల్మీకి రామాయణాన్ని పిన్నలు, పెద్దలూ, స్త్రీలూ పురుషులూ, అక్షరాస్యులూ, నాగరకులూ, జానపదులూ అందరూ చదువబట్టి కాదు. రామాయణాన్ని మన అందరికీ అందజేసినది ఆయా దేశభాషల్లో ఉన్న రామాయణాలు. ఆయా దేశభాషల్లో ఉన్న రామాయణాలు వాల్మీకి రచించిన రామాయణంలో ఉన్న విషయాన్నే ఆధారంచేసుకుని ఆయా ఘట్టాల్లోగాని, ఆయాప్రాంతాల్లోగాని మౌలికమయిన మార్పులు తీసుకురాకుండానే దేశకాల పరిస్థితులు ఆధారంగా సముచితమయిన మార్పులు చేసుకుంటూ ఆయాపాత్రలు ఆయాఘట్టాలు చక్కగా రూపుకట్టుకొనేటట్లు చేసాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిష్టసాహిత్యానికి సంబంధించిన ఈ వాఙ్మయం ఆయా భాషల్లో కొందరికి మాత్రమే సన్నిహితం కాగలిగింది. ప్రభావితం చెయ్యగలిగింది. కాని మనల్ని ఉత్రూతలూగిస్తోంది రామాయణం అంటే సమాజంలో ఉన్న అట్టడుగున ఉన్నవారు-వారినికూడా ఉర్రూతలూగించింది జానపదవాణిలో ఉన్న రామాయణకథ. ఈ జానపద రామాయణాల్లో ఉన్న ఘట్టాలు, పాత్రలు మరింత స్పష్టంగా రూపుకట్టుకున్నాయి

అధ్యాత్మానందాదిరామాయణ సంస్కృతగ్రంథాలూ, వాటిఅనువాదాలూ వాటిమీద ఏర్పడిన కథలూ-గాథలూ-ఇవన్నీకూడా లోకంలో వ్యాపించాయి.

వీటన్నింటి ప్రభావాల సమాహార స్వరూపంగానే సీతారాములు మనకు ఇలవేలుపులయ్యారు; ఆదర్శపురుషులయ్యారు; మనకుటుంబసభ్యులయ్యారు.

ఇదంతా రామాయణ మహాప్రపంచం. ఆయారామాయణాలు, వాల్మీకి రామాయణ తత్త్వాన్ని ఆయాభాషల్లో, ఆయావాణిల్లో ఉపబృంహితము చేసినట్టివి.

జైనాది రామాయణాలు మాత్రం కొంచెం భిన్నంగా కనబడతాయి. అవి వాల్మీకి రామాయణ తత్త్వానికి అత్యంతము అనుకూలాలు కావు. వాటి ప్రభావం మన మీద చాలా తక్కువ. అవి మనల్నేనాడూ ఉర్రూతలూగించలేదు.

డా॥ చి॥ సా॥ కోలవెన్ను మలయవాసిని తెలుగులో వచ్చిన రామాయణాల్ని సమగ్రంగా పరిశీలించి ఒక ఉత్తమ పరిశోధన వ్యాసాన్ని సమర్పించి ఆంధ్రవిశ్వకళాపరిషత్తునుండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిహెచ్.డి పట్టాన్ని పొందింది. తెలుగు వారికి ఇంటి దేవుళ్ళు, ఇంటిమనుషులు అయిన సీతారాములు-వారితో పాటుగా కుడియెడమల నిలవదగిన పాత్రలు మనకు జానపద వాఙ్మయంద్వారా ఏరకంగా రూపుకట్టుకున్నారో తనపరిశోధన వ్యాసంలో ఒక భాగమయిన "ఆంధ్రజానపద సాహిత్యము-రామాయణము" అనే గ్రంథంలో నిరూపించింది. సీతారాముల్ని గురించి, ఇతర పాత్రల్ని గురించి సామాన్య ప్రజానీకంలో నెలకొని ఉన్న అభిప్రాయాలకి కారణం ప్రధానంగా జానపదరామాయణాలు; వారిలో నెలకొని ఉన్న ధర్మనిష్ఠకు ప్రధానకారణం జానపద వాఙ్మయం. ఈ విషయాన్ని తన పరిశోధన వ్యాసంలో ఈభాగంలో సత్యసమ్మతంగా సమగ్రి సుందరంగా ఈమె నిరూపించింది. ఈ విషయంలో ఈమెది దాదాపుగా ప్రథమ కృషి, ఇంతేకాదు-ఇది నేటికిని ప్రధానమయిన కృషి.

రామాయణం కలకాలం నిలిచే కావ్యం. పరిశోధన గ్రంథాలన్నీ కలకాలం నిలిచేవి కావు. కాని ఈ పరిశోధనలోని ఈభాగం కలకాలం అని చెప్పడానికి ధైర్యంచాలకపోయినా (ముందు జాగ్రత్త) తప్పకబహుకాలం పరిశోధకులకు ప్రమాణగ్రంథంగాను, సామాన్య పాఠకులను పరవశింపజేసేదిగాను ఉంటుంది అనేది నిశ్చయం.

పరిశోధన వ్యాసంలో మిగిలిన భాగాలుకూడా త్వరలోనే ప్రచురించగలదు అని ఆశిస్తూ మా తెలుగుశాఖ ఉపాధ్యాయ మండలిలో ఒక్కగానొక్క ఆడపడుచును ఆశీర్వదిస్తూ ఉన్నాను.

—o—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిత్రవాక్యము

Dr. V. Narayana Rao
Chairman and Director
South Asian Studies
University of Wisconsin
MADISON - U. S. A.

రామాయణం ఒక కథ కాదు. ఒక భాష. ఉదాహరణకి తెలుగు ఒక భాష. ఈ భాషలో ఎవరు ఏ సంగతి కావాలంటే ఆ సంగతి చెప్పుకోవచ్చు. రామాయణ కథా వ్యవస్థని ఉపయోగించుకుని భారతదేశంలో, ఆమాట కొస్తే దక్షిణ ఆసియా అంతటా, అనేకులు అనేక రకాల సంగతులు చెప్పుకున్నారు. అందమైన కథగా అట్టేపెట్టి ఆనందించకుండా, రామాయణ కథా వ్యవస్థని ఒక భాషా వ్యవస్థగా ఎదిగించారు దక్షిణ ఆసియా ప్రజలు. ఇలా ఎదిగిన కథలు ప్రపంచంలో ఎన్నో లేవు.

రామాయణం అనగానే వాల్మీకిని గుర్తుకు తెచ్చుకోవడం, వాల్మీకి రామాయణం ప్రామాణిక రామాయణంగా ఎంచి, అందుకు తేడాగా కనిపించిన ప్రతి రామాయణ సంఘటననీ "అవాల్మీకం" గా గుర్తించడం విద్యావంతులికి అలవాటు. కాని రామాయణాల్లో వాల్మీకి పేరుతో ఉన్న రామాయణమే తక్కువ మందికి తెలిసిన కథ. లక్షలాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనం రకరకాలుగా చెప్పుకుంటున్న రామాయణ కథల్లో ఒక దానినో, కొన్నింటినో సంస్కృతంలో కూర్చిన రూపం వాల్మీకి రామాయణం. మిగిలిన రామాయణ కథలు అంతకుముందూ ఉన్నాయి. ఆ తరవాతా కొనసాగాయి. అందులో కొన్నింటిమీదే వాల్మీకి రామాయణపు ప్రభావం ఉంది.

వాల్మీకిని రామాయణ కర్తగా ఎరుగున్నవాళ్లు విద్యావంతులే. అయినా చదువుకున్న రామాయణ కర్తలుకూడా, వాల్మీకి పేరు గౌరవసంపాదనకి గుర్తుగా వాడుకున్నారేగాని, ఎవరూ వాల్మీకాన్ని అక్షరాలా అనుసరించలేదు. అనుసరించడం అవసరమని తోచలేదు వాళ్లకి. అక్షరాలా మూల విధేయత ఒక గుణం కావడం, మార్పులన్నీ, "ప్రక్షిప్తాలో" అవాల్మీకాలో అయిపోవడం ఈ మధ్యకాలంలో విమర్శ పరిభాషలో వచ్చిన ముచ్చట.

ఇక చదువుకోని రామాయణ కర్తలున్నారు. వాళ్లకి జానపదులని ఈమధ్య ఒక ముద్దుపేరు పెట్టాం మనం. కాని ఈ జానపదులు ఎవరో కాదు : మనమే. మన ఇళ్లలో ఇరుగు పొరుగులో వున్నవాళ్లంతా "జానపదులే". సంస్కృతము, "సలక్షణమైన" తెలుగూ చదువుకున్నవాళ్లు మనలో వున్నారంటారా ? వాళ్లలోకూడా "జానపదం" అంశ నిండావుంది.

మలయవాసినిగారు సేకరించిన, పరిశీలించిన రామాయణాలు ఈ జానపదుల్లో ఒక కులానికి, ఒక జాతికీ చెందినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇవన్నీ బ్రాహ్మల ఇళ్లల్లో, ఆడవాళ్లు పాడుకొనే రామాయణాలు. ఈ కథల పొడుగుతా చేసిన వర్ణనలన్నీ బ్రాహ్మల ఇళ్లవి. ఇకపోతే అంతకన్న ముఖ్యమైన సంగతి ఇది ఆడవాళ్ల రామాయణం.

మనం-అంటే-ప్రపంచాన్నంతటినీ మొగవాళ్ల కళ్లతో చూసేవాళ్లం గుర్తించం కాని - వాల్మీకి రామాయణము, దాసపేరు చెప్పుకుని వొచ్చిన వందలాది చదువుకున్న రామాయణాలు మొగవాళ్ల రామాయణములే. సీతాదేవికి పిల్లలు పుట్టారనే కబురు మొగవాళ్లకి ఆసక్తిగానే ఉంటుంది. గాని. ఆవిడ వేవిళ్లూ, ఆవిడ గర్భవేదనా మనకక్కర్లేదు. తరువాతి కాలంలో ప్రబంధకాలంలో మొగకవులు, కడుపుతో వున్ననాయిక శరీరాన్ని వర్ణించడం కేవలం మొగకళ్లతోనే. కాని ఈ 'జానపద కవులు' రామాయణ ప్రపంచాన్నంతటనీ ఆడకళ్లతో చూసి, మనకి వినిపించారు.

అయితే తెలుగుభాషలో పేరు తెలియని మనుషులంతా పురుషులే అనుకుని మాట్లాడడం ఒక రివాజు. ఇది మొగ ప్రపంచం కదామరి. అందుకని పద్ధతి. మలయవాసినికూడా ఈ అలవాటు మన్నించి ఈ జానపద కవిని ఏకవచనంలో చెప్పవలసి వచ్చినప్పుడు - "డు" అని పురుష ప్రత్యయమే వాడారు. కాని ఈ "కవు" లంతా ఆడవాళ్లేనని రుజువులతో సాక్ష్యాలతో నిర్ధారణ చెయ్యగలవారు మలయవాసిని గారే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద కథల్లో, గేయాల్లో, - మామూలు సమాజపు ఎక్కువ తక్కువలు తల్లకిందులవుతూండడం ప్రపంచమంతటా కనిపించే విశేషం. నిత్యజీవితంలో ఎప్పుడూ కిందస్థాయిలో వుండే మనుషులు జానపద వాఙ్మయ లో పై స్థాయిలో వుంటారు. ఈ రామాయణంలో. అందుకే, భార్యలూ, చిన్న తమ్ముళ్లు, కొడుకులూ - భర్తకన్న, అన్నకన్న, తండ్రికన్న ఎక్కువ స్థానంలో వుంటారు. లక్ష్మణుడికి రాముడు కాళ్లు పడతాడు, కుశలవుల చేతిధాటికీ, నోటిధాటికీకూడా రాముడు నిలవలేడు ; లక్ష్మణుడీ రాముడికన్నా తెలివైనవాడు, సమయానుకూల ప్రవర్తన కలవాడూ, పలుకుబడి కలవాడూ అవుతాడు.

ఎక్కువ తక్కువలు నిక్కచ్చిగా వుండే సమాజంలో తక్కువ స్థితిలో వున్నవాళ్ల వూహాలు, కోరికలు, కలలూ, కాంక్షితార్థాలూ పండేది వాళ్ల కథలోనే. ఒకజాతి సాహిత్యాన్ని-బయట అందరికీ ఒప్పుదల అయేరీతిలో ప్రకటించబడేది (పబ్లిక్) - లోపల కొందరు కొందరికే తగినట్లుగా లోపాయికారీగా వ్యక్తమయేది (ప్రైవేటు) అని రెండు భాగాలు చెయ్యొచ్చు. రామాయణాల్లో - వాల్మీకి రామాయణం మొదలుకొని వివిధ భాషల సాహిత్యాల్లో ప్రముఖంగా వున్న రామాయణాలు "పబ్లిక్" రామాయణాలు. వీటికి తరుచు వాటివాటి కవుల పేర్లు అందరికీ తెలిసేవుంటాయి. ఈ రామాయణాల్లో విలువలు లోకంలో ప్రబలంగా వున్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్గం ఒప్పుకున్నవి అయివుంటాయి. పితృవాక్య పరిపాలన, అన్నపట్ల తమ్ముళ్లు, భర్తపట్ల భార్యా భయభక్తులతో ప్రవర్తించడం. స్త్రీలు మహాపతివ్రతలుగా పురుషులు మహా వీరులుగా వుండడం ఈ రామాయణాల్లో విశేష విషయాలుగా వుంటాయి.

మరి, మలయవాసినిగారు పరిశీలించిన రామాయణ కథలు అలాంటివి కావు. ఇవి ఒక విధంగా "లోపలి" రామాయణాలు. ఈ రామాయణపు పాటలు పాడేవాళ్లు ఆడవాళ్లు-వినేవాళ్లు ఆడవాళ్లు ఆ సమయంలో మొగవాళ్లెవరూ ఉండరు. ఇవి ఆడవాళ్ల అంతరంగిక మనఃప్రపంచంలో ప్రవర్తించే కథలు. ఇవి వాళ్ల ప్రైవేటు సాహిత్యం. కాబట్టి పాటపాటలో ఆడవాళ్ల. అభిమానో. ఆశలో, కలలో. కోరికలో వుంటాయి. మొగవాళ్లు నిర్మించిన ప్రపంచంలో ఒదిగి వుంటూ అయిన, ఆ ప్రపంచంలో తమకు నచ్చిన పచ్చపట్టు కథల్లో అయినా అల్లుకున్నారు తెలుగునేలమీాది పెద్దకులాలు ఆడవాళ్లు. వాళ్ల కథల్లో పైకి కనిపించే ఆధిపత్యం మొగాళ్లదే. కాని పెద్దకులాల వాళ్ల ఇళ్లల్లోలా, ఆ ఆధిపత్యం వీధిగదిని దాటి లోపలికి పోదు. ఇంటిలోపలి భాగాలలో పెత్తనంచేసే ఆడవాళ్లకున్న వూహాలన్నీ ఈ పాటల్లో రంగురంగుల్లో కనిపిస్తాయి.

ఈ రామాయణాలు - చాలా గొప్ప సాహిత్యం. ఇందులో పాటల్ని ఒక్కొక్కదాన్ని వివరంగా ఉదాహరించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందులోవున్న అర్థాలూ సొగసులూ ఎంతో సున్నితమయిన మనస్సుతో, సూక్ష్మమయిన వివేచతో బోధపరిచారు మలయవాసినిగారు. జానపద వాఙ్మయంలో మంచి కవిత్వం వుంటుందనీ, క్లిష్టమైన నిర్మాణం వుంటుందనీ అనుకోని వాళ్లుండరు—ఈ పుస్తకం చదివితే ఈ పాటల్లో అందాలూ, ఆలోచనలూ వివరించడమే కాదు, ప్రత్యేకంగా ఈ రామాయణంలోవున్న పాత్రల నన్నింటినీ మళ్లా మన కళ్లముందు నిలబెట్టారు ఈవిడ. ఈ పుస్తకం కేవలం మంచి ఆలోచనల్ని కలిగించే పుస్తకమే కాదు, మనస్సుని మెత్తబరిచే పుస్తకం కూడా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుష్పాలు

రచయిత్రి :

శ్రీమతి కోలవెన్ను మలయవాసిని ఎం. ఎ, పి. హెచ్. డి

పువ్వులు అనగానే ప్రతివారి మనస్సులోనూ ఎన్నెన్నో మధురస్మృతులు ముందుకు వస్తాయి. పూలంటే శుభానికి చిహ్నం. ఎంత చిరాకుగావున్న మనస్సైనాసరే పువ్వులను చూస్తుంటే ప్రశాంతత నొందుతుంది. ఆ పూవులలో మనము ఎన్ని రకాలైతే చూస్తున్నామో. చూడని వాటి పేర్లు వింటున్నామో, మల్లె, బంతి, చేమంతీ. జాజి, విరజాజి, కనకాంబరం, నందివర్ధనం, గులాబి, నాగమల్లె, సంపెగ..... ఇంకా ఎన్నో. ఆ పేర్లన్నీ ఒకచోట పొందుపరచి పుస్తకంగా రూపొందించి మనకందించారు. శ్రీమతి కోలవెన్ను మలయవాసిని ఎం. ఎ. పి. హెచ్. డి. గారి ఈ పుస్తకము భారత ప్రభుత్వము యొక్క బహుమతి నందుకున్నది.

ఒక్క పూవుల పేర్లేకాదు, ఆపూవు ఎలావుంటుంది, పూవులు మనకు బాగా రావాలంటే చెట్లుకి దోహద మేం చేయాలి, ఇత్యాదులన్నీకూడా చక్కగా విశదీకరించారు. ఒక్కొక్క పూవువెనుక దాగియున్న రమణీయమైన ప్రాచీన గాథలను క్లుప్తంగా తెలియజేసారు. "పారిజాతాపహరణము" "సౌగంధికాపహరణము" ఏ పూవులవలన సృష్టించబడినాయో అందరికీ తెలుసును. కానీ సీతారాములకూ మల్లె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూవులకు సంబంధించిన 'కుందమాల' శ్రీకృష్ణదేవరాయలచే రచింపబడిన "ఆముక్తమాల్యద, శ్రీనాథుని "హరవిలాసము", ఇంకా వసుచరిత్ర, 'చిత్రభారతము' అను కావ్యాలు కొందరికి తెలియకపోవచ్చు. రచయిత్రి తమ 'పువ్వులు' పుస్తకములో 'పువ్వులు కావ్యాలూ' అన్న శీర్షిక క్రింద పది పేజీలలో ఈ కావ్యాలలోని కథలన్నీ క్లుప్తంగా వ్రాసి ఆబాల గోపాలానికి ఆసక్తినీ ఆనందాన్నీ కలుగజేసే ఈ పుస్తకాన్ని మన కందుబాటులోకి తేవటం మన అదృష్టమనే చెప్పవచ్చు.

సర్వసామాన్యశైలిలో పాఠకులకు అర్థమయ్యేటట్లుండే విజ్ఞాన గ్రంథాలు తక్కువ. ఈ పువ్వుల పుస్తకం ఆలోటును లేకుండా చేస్తుంది.

సీతమ్మవాకిటా సిరిమల్లెచెట్లు, సిరిమల్లెచెట్టేమొ చిలగ బూసిందీ....మల్లెలతో మొదలైన అంశంమీద ప్రాచీనమైన ఈ పాటను గుర్తుచేశారు. ఎన్నెన్నో సామెతలు మరెన్నో వాడుక పదాలు కనిపిస్తాయి. అంతేకాదు మందారమకరంద మాధుర్యమున తేలు మధుపంబు బోవునే మదనములకు అనే పోతనగారి భాగవతపద్యాన్నికూడా జ్ఞాపకం చేసారు, మందారాల విషయంలో. మనం ఒక్కొక్క పూవుని గూర్చి చదువుతూవుంటే అవి మనకు చిరపరిచితాలే అయినా ఏ ఉద్యానవనాలలోనో, కనీసం పెరటితోటలోనో తిరుగుతూ ఒక్కొక్క చెట్టునీ దానికి పూసిన పూవునీ చూస్తూ ఆ వాసన్ని ఆఘ్రాణిస్తున్న అనుభూతి కలుగుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనుషులలోలాగా, జంతువులలోలాగా పువ్వులలో కూడా ఆడమగా పువ్వులుంటాయి. కూరపాదులకు పూసే పూవులలో ఈ విషయం తెలుస్తుంది. ఆనప, బీర, పొట్ల పువ్వులలో ఆడపువ్వు అడుగుభాగంలో పిందెలుంటాయి. మగపువ్వులు రాలిపోతుంటాయి అని వ్రాసారు. పూలలో భేదాలు వివరిస్తూ పూవులలోనుండి తేనె ఎలాగ వస్తుందో చెప్తూ తేనెకంటె తీయనిది సృష్టిలో ఏముంది. తేనె కావాలంటే పువ్వులుండాలి. పూలులేనివాడు తేనెలేదు అంటారు పువ్వులతో చేసే పంటకాలు, సువాసన ద్రవ్యాలకు కావలసిన పూలు, మందులకు కావలసిన పూవులను వివరిస్తూవుంటే ఇన్ని రకాలు సృష్టిలో ఉన్నాయా అనిపిస్తుంది. ప్రకృతిలో అన్నిరకాల పూవులను ఏర్చి కూర్చి మాలగాచేసి ఆమాలికను మనకందచేసిన మలయవాసినిగారు ఎంతో అభినందనీయులు.

"సమాచారము" పత్రికలో జి. కృష్ణకుమారి

Forwarded free of cost and with the
Complements of,
THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA
NEW DELHI

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

* ప్రతులకు *

1. పుష్పాలు

2. జానపద సాహిత్యము–రామాయణము

మలయవాసిని

ప్లాటు నెం. 63

లాసన్స్ బే కాలనీ

విశాఖపట్టణం–17

LIBRARY
T...
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar